

ఆంధ్ర సచిత్ర
వార పత్రిక
దీపావళి సంచిక
ANDHRA PATRIKA ILLUSTRATED W
25 న.పై. * * * * 4-11-'5



ఈ పండుగ కాలములో...
ఒక దివ్యమైన నేషనల్ ఎక్కో
రేడియోతో
మీ యింటిని సంగీతముతో
కలకలలాడేలా చేసుకోండి
మోడలు యు-717: 6 వాల్వులు, 3 బ్యాండులు ఏసి/డిసి సెట్. గోధుమ రంగు బేకలైట్ క్యాబినెట్. రు. 250/-; పేస్టల్ క్రీమ్. రు. 260/-
మోడలు బి-717: రు. 280/-
మోడలు 730: రు. 495/-
మోడలు 722: రు. 335/-
మోడలు ఎ-731: రు. 625/-
మోడలు బి-722: రు. 335/-
నేషనల్ ఎక్కో
రేడియోలు శ్రేష్ఠమైనవి
మాన్‌సూనైక్
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

ఆంధ్రసచిత్ర
వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1903

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 8

4-11-59
బుధవారం

వికారి కార్తిక శుద్ధ చతుర్థి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ఉత్తరాలు

తెలుగు వెలుగులు

ఆర్యా,

"తెలుగు వెలుగులు" శీర్షిక చాల బాగుంది. 21-10-59వ తేదీ పత్రికలో శ్రీ రంగాగార్ని గూర్చిన సమీక్ష మరీ బాగుంది. రంగాగారు స్వతంత్రపార్టీ నాయకులైనా శ్రీ రాజగోపాలాచారిగారు నడిపించెడివారని; మసానీ నడిపే వారని; రంగారు నడిచెడి వారని" వ్రాసిన వాక్యం చాల బాగుంది.

టి. మధుసూదన రావు,
తణుకు.

* * *

'తెలుగు వెలుగులు' శీర్షికలో శ్రీ కాశీశ్వరరావు, శ్రీ సంజీవరెడ్డి, ఆచార్య రంగా మున్నగు ఆంధ్రప్రముఖులను గూర్చి ప్రకటించి పాఠకలోకాభిరుచుల కనుగుణముగా వర్తిలుచున్న మీ పత్రికకివే మా శుభాకాంక్షలు.

పాటిబండ్ల లక్ష్మీనరసింహమూర్తి,
[illegible]

'తెలుగు వెలుగులు'లో శ్రీ రంగా గారిని గూర్చి సహృదయంతో వ్రాసినట్టు లేదు. రచయిత వారిలో నిస్వార్థబుద్ధి, అచంచల కార్యదీక్ష, సంఘటనాశక్తి మొదలగు ఉదాత్త గుణాలను చూడలేకపోయారు. శ్రీ రంగాగారు అహంభావం, పట్టుదలగల అవకాశవాదిగా పాఠకులకు పరిచయం చేయబూనారు.

అధికారములో ఉన్న రాజకీయ పక్షాన్ని నిర్దాక్షిణ్యంగా విమర్శించుచున్న శ్రీ రంగాగారి పట్ల రచయిత సహృదయంతో ప్రవర్తించుటకు సాహసించలేకపోయారేమో!

రంగాగారి స్కెచ్‌తో "తెలుగు చీకట్లు" అన్న వ్యాస గుచ్ఛాన్ని ప్రారంభింపనున్నారా? అయితే, శీర్షికను సరిదిద్దుకుంటారా?

కనకమేడల శారదాబాయి,
రాజకోట.

వెలుగున్నచోటనే నీడలు కూడా పడడం ప్రకృతి సహజం. సం॥

మీయింటి చిన్నతోట

"మీ యింటి చిన్నతోట" (21-10-59) అను వ్యాసములో ఎప్పుడు కనీ, వినీ, ఎరుగని పుష్పముల యొక్క చిత్రములను పరికించగానే ఆ వ్యాసమును చదువుటకు నన్ను ఉత్సాహపరచుటయే గాక, మాకున్న విశాలమైన పెరటిలో ఆ పుష్పజాతులనులో పెంచి మా నందనవనముగా తయారుచేసి, ప్రకృతిని చూచి ఆనందించుదామని అనుకున్నాను. తీరా వ్యాసమును తదేక దీక్షతో చదివిన తరువాత ఏ మొక్కకు ఎటువంటి నేల స్వభావము కావలయునో, ఎటువంటి శీతోష్ణస్థితి అనుకూలమో, ఎటువంటి స్వాభావిక, లేక కృత్రిమ ఎరువులను వాడవలెనో ఏ పద్ధతి ద్వారా ఏ జాతిని ఎట్లు వ్యాప్తి చెందిం

(79 వ పేజీ చూడండి)

—దీపావళి అభినందనలు—

మూడేళ్లక్రితం నవంబరు 1-వ తేదీన దీపావళి దివ్యదీధితులు ఆంధ్రుల విజయోత్సవద్యుతులుగా వెలిగిపోతున్న తరుణంలో, బాణసంచా ఫెళఫెళార్భటులు తెలుగు ప్రజల జయజయార్భటులుగా మారుమ్రోగుతున్న సమయంలో, ఆంధ్రుల చిరకాలపు రుచిర స్వప్నమైన ఆంధ్రప్రదేశ్ అవతరణం జరిగింది.

ఈ అవతరణం అలనాడు భగీరథ మనోరథఫలితంగా గంగావతరణం జరిగినట్లు జరిగింది.

ఈ అవతరణం మూడుకోట్లపైబడిన ఆంధ్రప్రజలను ఒకే గొడుగు నీడకు తీసుకు వచ్చింది; రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ఆంధ్రుల పురోగమనానికి పూలబాట వేసింది.

మూడేళ్లతరువాత ఈసారి ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవమూ, దీపావళి పర్వమూ ఒకరోజు తేడాతో చెట్టాపట్టాలు వేసుకుని కలిసి వచ్చాయి. ఈ శుభ సందర్భంలో, ఆంధ్రరాష్ట్ర గంగావతరణానికి అకుంఠితదీక్షతో, అవిరళ ప్రయత్నంచేసి భగీరథ ప్రతిమానులైన ఆంధ్రమహానాయకులను సంస్మరించటం మన కర్తవ్యం.

50 ఏళ్లుగా తెలుగువారికి సాహితీ సేవచేస్తున్న ఆంధ్ర సచిత్ర వారపత్రికను ఈ సందర్భానికి దీపావళి సంచికగా వెలువరుస్తున్నాము. ఈ సంచికను పురస్కరించుకుని మేము ఏర్పాటుచేసిన కథలపోటీకి 600 పైగా కథలువచ్చాయి. వాటిలో ఉత్తమమనితోచిన మూడు కథలను ఈ ప్రత్యేక సంచికలో ప్రచురిస్తున్నాము. ఇంకా అనేక ఆకర్షణలతో ఈ సంచికను సర్వాంగ సుందరంగా వెలువరించటానికి ప్రయత్నించాము. మా ప్రయత్నాన్ని పాఠకమహాశయులు హర్షిస్తారని ఆశిస్తున్నాము. కథలపోటీలో పాల్గొన్న రచయితలకు మా కృతజ్ఞత, బహుమతులుపొందినవారికి మా అభినందనలు అందజేస్తున్నాము.

ముఖచిత్రం

అట్టమీది బొమ్మలో అమ్మాయి చి|| సుబ్బలక్ష్మి—మీగు వరహాలని పిలుస్తాం లెం మాకేమీ అభ్యంతరం లేదు—చాలా ఉత్సాహంగా కాకరపువ్వొత్తి కిరణాల్లా నవ్వుతూ, కేవలం ఆ కాంతినే చూస్తూవున్నట్లు అభినయిస్తున్నా. నిజానికి ఆ అమ్మాయి దృష్టి అక్కడ లేదు; ఆ అమ్మాయి తనవెనక కనకరాజునే చూస్తోంది. కనకరాజు కనక ఇటుగాక అటు తిరిగిఉంటే (ఉండేడనుకోండి) ఈ బొమ్మ వేసినచిత్రకారుడు బాపూ, మీరూ ఏమనుకున్నా సరే, అటు వేపు తిరిగికూర్చొని, ఇటు వేపు తలపెట్టి, మళ్ళీ అటువేపు ఓరకంట చూస్తూఉండేది. మొత్తానికి సుబ్బలక్ష్మి ఎటు తిరిగి కూర్చున్నా, ఎటువేపు చూస్తున్నట్టు నటించినా ఆమె చూపుల గమ్యస్థానం ఒకటే. కనకరాజు ఈలోకంలో లేడు. అతని హృదయంలో ఈ అమ్మాయి పండుగపూటా ఒక చిన్నదీపం వెలిగించింది. ఆ దీపంతోనే అతను తన లోకాన్ని వెలిగించుకున్నాడు. అందులో ఇద్దరే వుంటారు. తనూ, తనకాబోయే అర్ధాంగి సుబ్బలక్ష్మిని. అంతకు మించి వేరే లోకం లేదు. ఉందన్న వాడుట్ట మాలోకం...


ఇలా అని అతను అనుకుంటే లేకుండా పోతుందా. ఉండితీరుతుంది. ఆసంగతి చెప్పి తీరుతుంది. వెనకాల కూర్చున్న అల్లరి పిల్లలిద్దరూ లోకంతాపున వకొత్తి ప్రుచ్చుకుని ఏర్పాట్లు చేసేశారు. ఇపుడో ఇంకో క్షణానికో హిగో కనకరాజుకొ పక్క రాజుకుంటున్న చిన్న ఓటు టూకీగానే అయినా చాలా ధాటీగా వాళ్ళని మేలుకొలుపుతుంది.



అప్పుడు అమ్మాయీ అబ్బాయీ కూడా ఈ లోకంలోకి ఉలికిపడి, అమాంతం సిగ్గుపడిపోతారు కంగారుగా. ఆ కంగారులోనే సుబ్బలక్ష్మి సిగ్గుపడ్డపుడు కనిపించే కొత్త అందాన్ని కనకరాజూ, అతగాడు సిగ్గుపడ్డపుడు కనబడే వింత దృశ్యాన్ని సుబ్బలక్ష్మి క్షణంలో సగంసేపు చూసి ఆనందిస్తారు. ఆ ఆనందంలో వెనకాల పిల్లల అల్లరి కేకలు వాళ్ళకి వినిపిస్తాయా? ★

చిత్రకారులకు విజ్ఞప్తి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రాలుగా ఆకర్షవంతమైన పెయింటింగ్‌లు ప్రచురించటానికి నిశ్చయించాము. తెలుగువారి ఇళ్ళల్లో, గ్రామాల్లో, బస్తీలలో దైనందినీయంగా జరిగేచక్కని హాస్యసన్నివేశాలను, మనసుకు ఆహ్లాదం కలిగించే చమత్కారఘట్టాలను వస్తువుగాతీసుకుని వర్ణచిత్రాలు పంపవలసిందిగ చిత్రకారులను కోరుతున్నాము. రంగులు సదరుగా, చిత్రలేఖనశైలి నూటికి నూరుపాళ్ళు సహజంగా, వాస్తవికంగా ఉండాలి. సైజు అడ్డం 8'', నిలువు 11''. "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" టైటిల్, వెల, తేదీ ఆవారంసంచికలో ప్రచురించేముఖ్య విషయం "స్ట్రిప్"గా వేసేందుకు చోటు—వీటన్నిటికీ అనుగుణంగ చిత్రం ఉండాలి. చిత్రంలోని సన్నివేశాన్ని వివరిస్తూ, చిత్రకారులే నాలుగైదు వాక్యాలు వ్రాసిపంపాలి. వచ్చిన చిత్రాలలో అర్హమనితోచినవాటిని వీలునుబట్టి ప్రచురించి సముచితమైన పారితోషికంఇస్తాము. మేము ఉపయోగించని వాటిని వెంటనే త్రిప్పిపంపేందుకు వీలుగా చిత్రకారులు తగిన స్టాంపులు జతచేసి పంపాలి—సం||


చలికాలము
అమ్మకము
తేలిక వాయిదా చెల్లింపుపద్ధతిన, అధన ఖర్చులేక కొనండి.
* ఈ పద్ధతి 1959 డిసెంబరు 31 వ తేది వరకు ఉండగలదు.
ఉషా
పంకాలు
ఉచితంగా
ప్రత్యక్ష ప్రదర్శనము
ఉషా
కుట్టు యంత్రము
జే ఇంజనీరింగ
వర్క్స్ లిమిటెడ్.,
కలకత్తా

ఆంధ్రదేశానికి దివ్యదీపావళి

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సందేశం


"మళ్ళీ మనకందరికీ ఆనందకరమైన దీపావళి వచ్చింది. భారతీయులందరికీ ఇది పర్వదినం. అందులో ఆంధ్రులకు మరీ పర్వదినం. ఎందుచేతనంటే ఆంధ్ర ప్రదేశ్ అవతరణ, దీపావళి పండుగ కొంచెం ఇంచుమించు ముందువెనుకగా కలసివస్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ వచ్చాక ఇది నాల్గో దీపావళి పండుగ. ఆంధ్ర రాష్ట్రం వచ్చినప్పటినుంచీ అయితే ఇది అయిదో దీపావళి. పిల్లలకూ పెద్దవాళ్ళకూ కూడా యీ పండుగ ఎంతో సంతోషకరమైంది. క్షేత్ర పర్వమైంది. హృదయానందకరమైంది.

ఈ పండుగ అధర్మంపై ధర్మం జయించిన పండుగని చెప్పాం. పూర్వకాలంనుంచీ నరకాసురుడు చచ్చిపోయినందుకు యీ పండుగను మనం చేసుకుంటున్నాం. నరకాసురుడు చచ్చిపోయి ఎన్నాళ్ళో అయినా ఈలోకంలో మానవ వ్యక్తుల్లో ఆసురిక ప్రవృత్తి పూర్తిగా చచ్చిపోలేదు. దారిద్ర్యము, అజ్ఞానాంధకారము, అనే రాక్షసులు మనల నింకా వదలిపోలేదు. ఈ ఆసురిక శక్తులను సంహరించి మన దేశాన్ని సంపత్సమృద్ధం చేయడానికి కష్టించి పని చెయ్యడానికి, ఈ నాడు మళ్ళీ మనం బద్ధకంకణులం అవుదాం.

మనందరికీ ప్రియతమ నాయకుడు నెహ్రూ చెప్పినట్లు దేశంలో సంపదను పెంపొందించడానికి మనం చిన్న చిన్న దీపాలను పెట్టుకుంటూ వస్తున్నాము. ఈ దీపాలు మహాజ్యోతులై లోకశాంతికి, లోక కళ్యాణానికి దారితీయగలవు.

'లోకాస్సమస్తాస్సుఖినోభవంతు' అని అనుదినము మనం ధ్యానం చేస్తున్నాము. మన ప్రార్థన సత్ఫలితానికి రాగలదనే మన నమ్మకం.

కష్టపడి పోరాడి మనం స్వరాజ్యాన్ని సంపాదించుకుని, రామరాజ్యంగా తీర్చిదిద్దుకోవాలని మనం ముప్పతిప్పలు పడుతున్నాము. మళ్ళీ మనలను పారతంత్ర్యంలో పడవేయాలని కొందరు పొంచి చూస్తున్నారు. మనం వెలిగించే దీపాలను ఆర్పిందాకా వాళ్లు నిద్రపోరు. అలాంటి ఆసురిక ప్రవృత్తిగల వాళ్లను ఇంటికి జెష్ట, పొరుగు శ్రీ మహాలక్ష్మి అయిన వాళ్లను అధః పాతాళానికి త్రొక్కేదాకా



మనం నిద్రపోరాదు, నిద్రపోము, ఇది ముమ్మాటికి నిజం.

మనం సాధించిన మహా కార్యాలేమో ఒక్కసారి ఈ శుభ సమయంలో మననం చేసుకుందాము. నాగార్జున సాగర్ పని అఖండంగా సాగిపోతోంది. దీనిపైన ఇంకా మనం ఎంత డబ్బు వెచ్చించగల్గితే అంత తొందరలో దీని ఫలితాలు మన అనుభవానికి రాగలవు. తుంగభద్ర, మాచ్‌ఖండ్ విద్యుదుత్పత్తి నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి.

ఎగువ సీలేరు, శ్రీశైలం ప్రాజెక్టు చేపట్టబోతున్నాము. తుంగభద్ర దిగువకాల్వ పనిపూర్తి చేశాము. కృష్ణా బ్యారేజి నిర్మాణం దాదాపు పూర్తి అయింది. గోదావరి ఆనకట్ట తలుపులు ఎత్తువెంచే సంగతి ఆలోచిస్తున్నాము. కృష్ణపై నాగార్జున సాగర్, విజయవాడ వద్ద వంతెనలు పూర్తి చేశాము. రంగాపురం దగ్గర వంతెనకు శంకుస్థాపన చేశాము. గోదావరిపై అలమూరు వద్ద వంతెనపూర్తి అవుతోంది. వశిష్ఠ వంతెన పని తీసుకుంటాము. భద్రాద్రివద్ద గోదావరిపై వంతెనకు అంకురార్పణ చేస్తాము.

తెలంగాణా జిల్లాలకు మహోపకారి అయిన పోచంపాడు ప్రాజెక్టుకు ఫిబ్రవరిలో మన ప్రధానమంత్రి పునాదిరాయి వేయనున్నారు. రైతులకు అత్యంత ప్రయోజనకారి అయిన ఎరువుల కర్మాగారాన్ని కొత్తగూడెంలో నెలకొల్పుతున్నాము. రాజమహేంద్రవరంలో పేపర్ మిల్లు ఉత్పత్తి పెంచుతున్నాము. నల్లమల కొండల్లోను నిజామాబాద్‌లోను పేపర్ మిల్లులు పెడుతున్నాము. చోడవరం, ఆముదాలవలస, అనకాపల్లి, పాలకొల్లు, చిత్తూరులలో పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు సహాయం చేస్తున్నాము. భూమి సంస్కరణల అమలు ద్వారా వ్యవసాయం గిట్టుబాటు అయ్యేట్లు చేసి రైతుకు నాల్గువేళ్లూ నోట్లోకి పోయేందుకు భూమిశిస్తు విధానాన్ని మార్చడానికి ప్రతిపాదనలు పరిశీలిస్తున్నాము. వీలైనంత వరకు వ్యయంలో పొదుపును సాధించి, సంపద పెంచడానికి తంటాలు పడుతున్నాము. మా యీ కృషిలో హృదయపూర్వక సహకారాన్నిస్తున్న ఆంధ్ర ప్రజానీకానికి ఈ సందర్భంలో నివాళు లర్పిస్తున్నాము."

ఒక ఏడాది

రాజధాని కబుర్లు

ప్రవీణ్

ఇతరులు పనిచేస్తూంటే, చూస్తూ నిలబడే వ్యక్తిని 'కార్యదర్శి' అంటారని చమత్కరించాడు ఒక మిత్రుడొకసారి. 'ప్రధానకార్యదర్శి' అంటే ప్రధానంగా సూర్డమే పని పెట్టుకు కూచున్నవాడట. ప్రభుత్వకార్యదర్శి అంటే 'ప్రభుత్వం కాగితాలమీద తప్పిస్తే-ఎలాపనిచేస్తుందో చూస్తాగా? నేచూస్తాగా?' అని సవాల్ చేసి, నిలబడేవాడట.

ఈ విధంగా చమత్కరించిన మిత్రుడు, తాను హాస్యంగామాటాడేనని సంతోషించాడేమోకాని, లోకంలో అనేకులు కార్యదర్శులకు అన్యాయం చేశాననడంలో సందేహంలేదు. కార్యదర్శులు అనేకులు కార్య'దర్శులు'గానే మిగిలిపోవచ్చుగాక: చాలమంది తాము కార్యదర్శులుగా వున్న సంస్థలకోసం నిర్విరామంగా కృషిచేస్తారనడంలో సందేహంలేదు.

కార్యదర్శి విధుల్లో ఒకటి సర్వసాధారణంగా 'వందనసమర్పణ'. ఆహ్వానించినంతనే 'దయతో అంగీకరించిన' వక్తల ఉపన్యాసాలు ముగిసినతర్వాత; ఎన్నో పనులున్నా వదులుకుని వచ్చిన అధ్యక్షుని మలిపలుకులు అంతిమైన మరుక్షణం కార్యదర్శి వేదిక పైకి వస్తాడు. అధ్యక్షునికీ, వక్తలకు, కాలాతీతమైనా ఓపికతో వేచివున్న సభాసభ్యులకు, ఇంకా ఇంకా ఇతరులకు కృతజ్ఞతాభివందనాలు సమర్పిస్తాడు కార్యదర్శి.

ఒకవిధంగాచూస్తే, 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' పాఠకమహాశయుల పక్షాన రాజధానినగరంలో 'కార్య'దర్శి'గా వ్యవహరిస్తున్నవాడు ఈ ప్రవీణుడు. వారమంతా రాజధానిలో అవీ ఇవీ చూసి, వారానికొకసారి ఈ పత్రిక ఇచ్చిన వేదిక ఎక్కి కబుర్లు చెప్పడం ఇతని విధి. ఈవిధంగా 'కబుర్లు'లో ఒక ఏడాది గడిచింది. 1958 వ సంవత్సరం నవంబరు 5 వ తేదీ సంచికలో ప్రారంభమయ్యాయి కబుర్లు. మధ్యలో, అప్పుడప్పుడు తంతితపాలాశాఖ సౌజన్యంవల్ల మా నేసిన నాలుగువారాలు మినహాయిస్తే, నలభైఎనిమిది సంచికల్లో పాఠకుల ముందు నిలబడ్డాడు ప్రవీణుడు.

'వందనసమర్పణ'కు ఒకవిధంగా-మరొకవిధంగా క్షమాపణలకు సమయం ఇది. పాఠకుల ఆశీర్వాదాలకు, అక్షతలకు ప్రవీణుడు తలవంచుతున్నాడు.

భాష - శైలి

తెలుగు వాక్యంలో కర్త, కర్మ, క్రియ ఆ క్రమంలో ఉంటాయని, ఉండాలని అంటారు పెద్దలు. లక్షలకొలది వాక్యాలను ఇదే క్రమంలో చదివి, పాఠకులు విసుగు చెందడంలో ఆశ్చర్యం లేదు. పాఠకులకు విసుగు కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో, వాక్య నిర్మాణంలో మార్పులు తీసుకురావాలనే యత్నం 'రాజధాని కబుర్ల'లో పాఠకులు గమనించే ఉంటారు. భావ వ్యక్తీకరణకు కంటె, వాక్యనిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చిన ఉదాహరణలు లేకపోలేదు ఈ ఏడాదిలో. ఈ విధంగా జరిగినప్పుడల్లా, వాక్యాలు కృత్రిమంగా తయారు కావడం సహజం.

చూసినవల్లా మనసు కెక్కదు; ఎక్కింది జ్ఞాపకం ఉండదు. ఆలోచనలు వేగంగా పరుగెత్తుతూంటాయ్; వేగంస్పష్టతనిమింగేస్తుంది ఆలోచనల్లో స్పష్టత వున్నా, అదిరచనలోకి తర్జుమా కావడానికి ఇబ్బందులుంటాయ్. రచయితకి తన వాక్యాల వెనుక భావం గోచరిస్తే, అలా రాయవలసిన అవసరం ఒకలా కనపడితే పాఠకులకు అర్థం మరోలా కనపడవచ్చు. అందువల్ల ఒకఏడాది కబుర్ల తర్వాత విమర్శల వెనుక దృక్పథం ఏమిటో మళ్ళీ సూచించవలసిన అవసరం ఏర్పడింది.

ఈ ఏడాదిలో రాజధాని కబుర్ల పుటల్లో ఎందరో వ్యక్తులు తిరుగాడారు. ప్రధాని నెహ్రూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఒక అంచున నడిస్తే, రాజధాని నగరంలోని దొంగలు, దోపిడీగాళ్ళు, బిచ్చపుదొరలు, మరో అంచున షికారు చేశారు. ఎందరికో ఈరచయిత నివాళి లర్పించాడు. మరి యెందరినో విమర్శించాడు. కొందరిని నిశితంగా విమర్శించడం జరిగింది. ఈరచయిత కలాన్ని కదిపిన హృదయస్పందనం సహృదయుని దని మాత్రమే సమర్థించుకోగలడు అతడు. ప్రావిణ్యత పేరులోనే కాని ఇతరత్రా శూన్యం అతడు గమనించాడు. విమర్శింపబడిన వ్యక్తుల సహృదయతకే నివాళులర్పిస్తున్నాడు.

ఈ విమర్శకి ఉపయోగించిన భాష, శైలిగా అనువుగా వుండాలి. సామాన్యులకు అర్థమయ్యే భాషలో రాయాలి. అలా రాయాలంటే, అమలులోవున్న భాషేతర పదాలను కూడా వాడాలి. రచయితకి అందుబాటులో ఉన్న పదజాలం కొరతని తీర్చలేనప్పుడు, అతని భావ వ్యక్తీకరణకు అనువైన పదాలను సృష్టించుకోడం సహజం. ముందు చూపుగల రచయితలు సజీవభాషలన్నింటిలోనూ శతాబ్దాలుగా చేస్తూన్నపని. భాష నానాటికి పెరిగే పద్ధతే ఇది. ఈ పదాలలో కొన్ని మాయమైపోవచ్చు; కొన్ని భాషాల తాకిడి తట్టుకొని నిలబడవచ్చు. ఉపయోగించిన భాషనుగురించి, శైలినిగురించి, చెప్పకోవలసినది ఇంకా ఏముంది?

అతివృష్టి-అనావృష్టి

సంవత్సరానికి 365 రోజులున్నా అన్నీ ఒకలాగే ఉండవ్; అన్నీ ఒకలాగే నడవ్వు. అలావుంటే, నడిస్తే-ఈ కబుర్ల అవసరమే వుండేది కాదేమో?

వార్తలొకప్పుడు ఒకదానొకటి తోసుకుని వస్తాయ్. ఒక్కొక్కప్పుడు రాయడానికి కబుర్లే ఉండవు. పత్రికలవేవి స్థాపించబడినప్పటి నుంచి, పాత్రికేయులుపడే బాధలే ఇవి. ఆదివారం సూర్యుడిచుట్టూ భూమి తిరగడం మానేసినా, సోమవారంనాడు మామూలు పుటలలో పత్రిక వెలువడవలసిందే. వార్తలతో పత్రికలనునింపవలసిందే.

రాజధాని నగరంలో విద్యార్థులు ఉత్సాహపరులు. ఈ ఉత్సాహపరులు రాజధాని విడిచిపోతారు వేసవికాలంలో. అదే విధంగా ఔత్సాహిక కార్యక్రమాల వెనుక ఉత్సాహాన్ని రూపాయణాపైసలతో సమర్పించే వ్యాపారులు, ఇతరులు. అదే విధంగా, ప్రభుత్వ యంత్రాన్ని ఆపుతూ, నడుపుతూ, ఆపుతూ నడిపే రాజకీయ వాదులు. ఈ కారణంగా రాజధానిలో కార్యక్రమాల వర్షాకాలం అక్టోబరు ప్రాంతంలో ప్రారంభమై, మార్చి ప్రాంతంలో అంతం ఔతుంది. మిగిలిన నెలల్లో కుంభవృష్టి ఉండదు; చెదురు ముదురుగా చినుకులు పడతాయి. వాతావరణం పొడిగా ఉండడం కూడా కద్దు కొన్ని నెలల్లో.

ఒక ఏడాది రాజధానికబుర్లు సింహావ

లోకనం చేసినప్పుడు కనబడ్డ విషయాల్లో ఇది ఒకటి.

'స్టేజి విలనులు':

నాటక విమర్శలు

రంగస్థలం పైన ప్రదర్శించబడుతున్నది ఒక జీవితఖండం అన్న భ్రాంతి కల్పించడం ప్రదర్శన లక్ష్యమై యుండాలన్నది ఆధునికు లందరూ అంగీకరించ గలిగిన సిద్ధాంతము. ఈ లక్ష్యం ప్రాతిపదికగానే నాటక విమర్శ ఈ కబుర్లలో కన బడుతూ వచ్చింది.

ఆధునిక ఔత్సాహిక నాటక ప్రదర్శకులు యాంత్రిక సాధనాల వినియోగానికి అలవడ్డారు. అవి సాధనాలుగా మాత్రమే ఉపయోగపడినంత కాలం నష్టంలేదు. కాని యంత్రానికి కళాకారులు బానిసలుకావడం సహింపరానిది. నాటక కర్త తన రచనలో వ్యక్తంచేసే లక్ష్యం ఒకటి ఉంటుంది. ఆ లక్ష్యం ప్రేక్షకులకు నటనద్వారా అందజేయబడాలి. కంఠస్వరంలో హెచ్చుతగ్గులు నటనలో భాగాలు. కొన్ని వందలమంది ప్రేక్షకులముందు ప్రదర్శించే నాటకాలలో దూరశ్రవణ యంత్రాలు వినియోగించడం, ప్రదర్శకుల నటనా దారిద్ర్యానికి చిహ్నం. ఇదే విధంగా మిగిలిన యాంత్రిక సాధనాలు కూడా.

స్పాట్ లైట్ వినియోగించకోవాలనే తహతహకు, అది ఉపయోగించుకోలేని అసమర్థత మనం చూస్తూనే ఉన్నాం. నటులు సంభాషణలు చెప్పడానికి బదులు టేప్ రికార్డరు ఉపయోగించి పెదవులు కదపడం కంటె, నాటక ప్రదర్శనలు మానుకొని, సినీమాల్లో చేరితే మంచిది.

ప్రేక్షకులకు భ్రాంతి కలిపించాలన్న లక్ష్యం మరచిపోకుండా ఉండాలన్న అభిప్రాయమే స్టేజివిలన్ల శీర్షికకు దారితీసింది. మిగిలిన నాటకవిమర్శల వెనుక ఉన్న ప్రధానాభిప్రాయంకూడా ఇదే! నాటకం నాటకంలా కనపడకూడదు: 'నటుడు ఎంత చక్కగా నటిస్తున్నాడు!' అన్న భావం నాటకం చూస్తూన్న తరుణంలో ప్రేక్షకులకు కలగకూడదు.

* * *

ఇక్కడ ఒకసంగతి మనవిచేసుకోవాలి. ఎన్నో నాటకాలు సమీక్షించబడ్డాయి ఈ పుటల్లో. 'అద్భుతంగా ఉంది'; 'చక్కగా ఉంది', 'బాగానే ఉంది' వంటివి ఎన్నో సాగ్లు దొర్లాయి. ఆ విధంగా దొర్లి, అరిగిపోయాయి. అన్ని హంగులూ ఉండి, అన్ని



తెలుగువారి ఇంటింటా
వెలుగు సిరుల నొలికించే
దీపావళి ! దీపావళి !

చిత్రం : వెల్లటూరు పూర్ణానందశర్మ.

అవకాశాలు ఉన్న సమాజం చిన్న లోపాల వల్ల ప్రదర్శనను పాడుచేసుకున్నప్పుడు, ప్రదర్శనను నిశితంగా విమర్శించడం జరిగింది. మరీ చిన్నవారు అదోతరహా ప్రదర్శన ఇచ్చినప్పుడు, 'బాగానే ఉంది' అని భుజం తట్టడం జరిగింది. సందర్భాన్ని బట్టి విమర్శను అర్థం చేసుకో వలసివస్తుందని హెచ్చరిక చేయడం న్యాయమేమో?


శ్రీ కృ. జ. స్థా. చెప్పిన కథలు


రక్షకభట శాఖోద్యోగులకు

ప్రజల సానుభూతి ఉండడం కష్టం దొంగలు పట్టుకోకుండా మిగిలిపోతే విమర్శించేది వారినే! కాని దొంగల హంతకుల కథలు వినడానికి బాధగ ఉంటుంది మనసుకి.

దొంగ ఫలానా ఇంట్లో దొంగతనం చేయాలని నిశ్చయం చేసుకుంటాడు. అతని మః స్సులో ఉంటుంది ఆ నిశ్చయం. దొంగతన జరుగుతుంది. పోలీసు లెవరో, వారు ఏవిధంగ వ్యవహరిస్తున్నారో అతనికి తెలుసు. దొం

*


వస్తోంది!
కృష్ణకుమారి • రమణమూర్తి
రమణాచలం • మీనాకుమారి
పిరుమాళ్లు • మిక్కిలినేని • ఎ.వి.సుబ్బారావు
రమాదేవి
విఠల్ ప్రొడక్షన్స్ వారి
పెళ్ళిమీద పెళ్ళి
నిర్మాత, దర్శకుడు...బి.విఠల ఆచార్య
రచన..జి.కృష్ణమూర్తి, బి.ఎ. + సంగీతం. రాజన్ నాగేంద్ర + ఈస్టుఇండియా ఫిలిం రిలీజ్





దీపావళి కథల పోటీలో

మొదటిబహుమతి పొందిన సి. రామచంద్రరావు, కూనూరు

రెండవ బహుమతి పొందిన చక్రవర్తి రంగస్వామి, హైద్రాబాద

ఎవరో, అతనేం చేస్తున్నాడో తెలియక బాధపడేది పోలీసువాడు.

అసలు దొంగతనాలు ఎందుకు జరుగుతాయ్? నేరం చేసే మనస్తత్వం ఎటువంటిది? ఏవిధంగా ప్రజలమనస్సుల్లో ఆరోగ్యకరమైన భావాలు ప్రవేశపెట్టాలి? ఈ విషయాలపై పరిశోధనలు జరుగవలసిన అవసరం చాలా ఉంది. ముఖ్యంగా మన దేశంలో, ముఖ్యంగా మనరాష్ట్రంలో.

పోలీసు చర్య తర్వాత అనేక కారణాల వల్ల కొన్ని మతాలకు, కొన్ని కులాలకు చెందిన వ్యక్తులు ఆర్థిక బాధలకు లోనయ్యారు. వారిలో కొందరు అడ్డదార్లు పడుతున్నారు. అవకాశాలందరికీ పరిసమానంగా ఉంటే సమాజంలో నేరాలు ఉండవు. దాదాపు ఉండవు. రాజధానినగరంలో ఇట్టి అవకాశాలు ఏర్పడడానికి, ప్రభుత్వం ఒక పథకం తయారుచేస్తుందని తెలుస్తోంది. సంతోషం. ఈలోగా—

దొంగతనాలు జరుగుతూనే ఉంటాయని, రక్షకభటశాఖ నిద్రపోతూందని ఒక అభిప్రాయం కొందరు రాజధానిపౌరుల్లో ఉంది. సమర్థులైన అధికారులపట్ల ఇది న్యాయం కాదు. ఈ అభిప్రాయం పారద్రోలడానికే ఈ కథలు.

* * *

కుంభకర్ణుడి పునర్జన్మ ఎటుసెటురా

హైదరాబాదు నగరపాలక సంఘం, రవాణా సంస్థ, విద్యాశాఖ, విద్యుచ్ఛక్తి శాఖ - ఇవి తీవ్ర విమర్శకు గురిఅయ్యాయి. ఈ ఏడాదిలో ఈ కబుర్లలో.

ఈ సంస్థల్లో, ఈ శాఖల్లో సమర్థులు, సహృదయులు ఐన అధికారులు లేక పోలేదు. వారు అల్పసంఖ్యాకులై పోడం వల్ల, వారికి అధికారాలు ఉపయోగించుకునే అవకాశాలు లేకపోవడంవల్ల వారికి అన్యాయం జరిగిందేమో అనిపిస్తుంది. ముఖ్యంగా - సమర్థులు నగరపాలకసంఘంలో ఉన్నా, రాజకీయాలసాగరంలో వారిని ముంచివేసే అసమర్థులు నేటి పరిస్థితికి కారకులౌతున్నారు.

మన రాజధానినగరం సుందరంగా ఉండాలి. శుభ్రంగా ఉండాలి. రవాణా సౌకర్యాలు 'సౌకర్యాలు'గానే ఉండాలి. మన రాజధాని మనం గర్వించి, పాటలు కట్టుకు పాడేటట్లు ఉండాలి. ఆ పరిస్థితి తెప్పించుకోడానికి పౌరులు యత్నించాలి. అది తెప్పించుకోవాలనే కోరిక పౌరుల్లో ఉద్భృతం కావాలి. కార్య రూపంలో దిగుతూ కావాలి. నేటి నిస్సహాయ స్థితి అంతం కావాలి. అది ప్రవీణుడవాంఛ.

* * *

1958-59 వ సంవత్సరంలో పదహా పత్రికల్లో పడిన రమారమి పదిహేను వంద కథల్లో, శ్రీ వి. పాండురంగారావు రచించిన 'అపరాజిత' ఉత్తమ మోత్తమమైనదని నవ్య సాహితీ సమితి నియమించి న్యాయాధిపతులు నిర్ణయించారు. ఈ కథ మార్చి 'భారతి'లో ప్రచురితమైం ముఖ్యమంత్రి సముఖంలో జరిగిన బహుమ ప్రదానోత్సవాన్ని పై వారం ప్రస విస్తారు.

ఎప్పుడూ ఇంతే—7

శంకర్





కథ కాని కథ



నేను-చిరుతపులి
మొదటి బహుమతి (రు. 10)

ఈ సంఘటన నిజముగా నా చిన్నతనములో జరిగినది. అప్పుడు నా వయస్సు రెండు సంవత్సరములు. మా నాన్నగారు బొంబాయిలో ఉండేవారు. ఆయనను బొంబాయి సుబ్బరాజుగారు అని అంటారు.

విదేశాలనుండి ఒక సాధువు కొన్ని జంతువులను తీసుకొని వచ్చాడు. అందులో పెద్దపులి, చిరుతపులి, కోతి, ఏనుగు మొదలయినవి ఉన్నాయి. వాటితో అతను సర్కస్ చేయ దలుచుకున్నాడు. ఈ వింత చూడడానికి చాలామందివెళ్ళారు. అందులో మా కుటుంబము కూడ ఉంది.

సర్కస్ మొదలు పెట్టడానికి ఇంకా టైము ఉందని వచ్చిన జనం అంతా ఫలహారాలు తీసుకుంటున్నారు. మగవాళ్లు ఒకవైపున, ఆడవాళ్ళు ఒకవైపున కూర్చున్నారు. మా చెల్లి మా అమ్మదగ్గర, నేను మా నాన్నగారి దగ్గర కూర్చున్నాము. నేను మా నాన్నదగ్గరనుంచి మా అమ్మదగ్గరకి వెళ్ళుతూ ప్రక్కనే ఖాళీ స్థలములో గొలుసుతో కట్టిన చిరుతపులిదగ్గరకివెళ్ళి దానివీపుమీద ఎక్కి కూర్చున్నా. అప్పుడు ఆచిరుతపులి నిద్ర పోతున్నది. మా యింట్లో కుక్కలతో ఆడుకొనేఅలవాటు. కుక్క అనుకొని దానిమీదఎక్కాను అని మా అమ్మగారుచెబుతూ ఉంటారు. ఇంతలో చిరుతపులి మేలుకొని వీపుమీదనుండి నన్ను ఒక్కసారి క్రిందకిపడవేసింది. గభగభా మింగేద్దామని నోరుతెరచి నామీదకిదుమికినది. చిన్నప్పుడు నేను చాలా లావుగాఉండేదానిని. చాలాఎక్కువగా తల వెంట్రుకలు ఉండేవి. (ఇప్పటికీ ఉన్నాయి లెండి!) ఆరోజే తలంటి స్నానముచేయించారు. వెంట్రుకలు వల్ల గాఉన్నాయేమో ఆ చిరుతపులి నోటితో నా గిరజాల జుత్తుని పట్టుకుందట. ఇంతలో నన్ను చూసిన జనంఅంతా గొల్లున కేకలుపెట్టారు. ఇక అంతా నేను చచ్చిపోయాననుకున్నారు. అమ్మకి ఏమి చెయ్యాలో తోచలేదు. పిచ్చి ఎత్తినట్లనిపించిందట. చంకలో ఉన్న మా చెల్లిని అక్కడ పారేసి "నా బిడ్డను నేను రక్షించుకుంటాను" అని కేకలు పెడుతూ చిరుతపులి దగ్గరకువచ్చి చిరుతపులి చెవులు పట్టుకున్నదట. ఏ జంతువుకైనా చెవులు పట్టుకుంటే దవడలు నొప్పి పుడతాయట. ఆ చిరుతపులి వెంటనే నోరుఅదలించింది. నోట్లోనుండి నేను క్రింద పడిపోయాను. మా అమ్మ ఆ కంగారులో చేతులు వదలి పక్కకి ఒరిగిందట. దొరికిందే వందని ఆ చిరుతపులి బాంగా నోటితో నా తొడను పట్టుకుందట. ఈసారికూడ మా అమ్మ మళ్ళీ దాని చెవులు పట్టుకున్నారు. ఇంతలో మా నాన్నగారువచ్చి ఒక చేతితో దానిని కొడుతూ ఇంకో చేతితో నన్ను పులి నోట్లోనుంచి బయటకు లాగినారు. మా అమ్మని కూడ అక్కడనుండి ఇవతలకి తీసుకొచ్చారు. నా కోసం మా అమ్మ, నాన్న ధైర్యంతో పోట్లాడి చిరుతపులి నోట్లోనుండి బయటకు లాగినారు. వెంటనే కారులో ఆస్పత్రికి తీసుకెళ్లినారు. తొడమీద కుట్లు కుట్టినారు. వీపుమీదకూడ కొన్ని దెబ్బలు తగిలాయి. చిత్రం ఏమిటంటే మామూలుగా ఆదెబ్బలు కనపడవు. మావాళ్లంతా నన్ను పులిపిల్ల అంటారు.

ఈ సంఘటన జరిగినప్పుడు అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ రాజుగారు కూడా ఉన్నారు. ఆయన అప్పుడప్పుడు దానిని గురించి చెబుతూ ఉంటారు.

వడింపల్లి విజయలక్ష్మి, కావలి.

* * *

సినిమా హాలులో......
రెండవ బహుమతి (రు. 5/-)

ఒక రోజున నలుగురము ఫ్రెండ్సు సినిమాకి ప్రోగ్రామ్ వేసుకొన్నాము. అందులో నేను ఒకణ్ణి. మిగిలిన వాళ్ళు రాము, బాబ్జి, గోపి. గోపి మా అందరిలోకి చిన్నవాడిలా అగుపిస్తాడు. వాడిని చూచిన వాళ్ళు వాడికి పదకొండు ఏళ్ళే ఉంటాయని ఇట్టే చెప్తారు. కానీ మా అందరిలోకీ వాడే పెద్ద. (వాడికి ఇరవై ఏళ్ళు మాత్రమే వుంటాయి). మాకు పదహారు లేక పదిహేడేళ్ళలోపున వుంటాయి. మేము అందరమూ హాలులోకి వచ్చి కూర్చున్నాము. చివరని కూర్చున్న మాగోపి ప్రక్కన ఒకటే ఒక్క సీటు ఖాళీగా వుంది. కొంత సేపటికి సినిమా మొదలుపెట్టేరు. అంతలో హాలులోకి ఒక పద్దెనిమిది ఏళ్ళ అమ్మాయి, వాళ్ళ అమ్మ (ముసలావిడ) వచ్చి చూస్తే ఒకటే సీటు వుంది. అప్పుడా ముసలమ్మ మావాడినిలేపి, వాడి సీటులో తాను కూర్చుని వాడిని వళ్లో కూర్చోపెట్టుకుంది. ఇది అంతా చూస్తున్న మాబాబ్జి గప్ చిప్ గా వూరుకున్నాడు. కొంతసేపటికి ఇంటర్వెల్ అయింది. మేముందరకు ప్రక్కకి తిరిగేటప్పటికి మా గోపి ఆముదం త్రాగిన ముఖముపెట్టి ముసలమ్మగారి వళ్ళోవున్నాడు. పాపం! ఆమె వాడికి రెండు బిస్కట్లు కూడా కొని పెట్టింది. ఇది అంతా చూసి మాకు నవ్వువచ్చినా ఆపుకున్నాము. ఇప్పటికీ వాడిని చిన్నవాడుగా చూస్తూ, మేము వాడిని ఏడిపిస్తూ వుంటాం.

కే. వి. రంగనాథ్, హైదరాబాదు.

వంటవాడి కథ
రెండవ బహుమతి (రు-5/-)

క్రొద్దిరోజుల క్రిందట నా మిత్రుని ఇంట్లో ఒక వంటవాడుండేవాడు. చాలా మంచివాడు. నా మిత్రుడు కొంచెము రౌడీరకం. ఆవంటవాడు నా మిత్రుడు పెట్టేబాధలకుఓర్వజాలక ఉద్యోగము వదలి వెళ్ళిపోయాడు. ఆ వంటవాడు మా ఇంటివద్దనున్న ఒక ఆఫీసరు ఇంటికిపోయి ఉద్యోగం కావాలని మొరపెట్టుకొన్నాడు. నీదా క్రొత్తవాడవటంవల్ల ఒకసర్టిఫికేటు తీసుకొని రమ్మని ఆఫీసరుభార్య చెప్పారు. వాడు నాదగ్గరకు వచ్చి ఒక సర్టిఫికెట్టు ఇవ్వమన్నాడు. నేను వాని గుణగణాలు, వాని పాకశాస్త్ర నైపుణ్యములను గురించి వ్రాసి ఇచ్చాను. వాడు మరల నా మిత్రుడి దగ్గరకు పోయి ఒక సర్టిఫికేటు అడిగాడు. వాడు ఇదేరా మంచి సమయమని వానికి ఇవము వచ్చినట్లు ఇంగ్లీషులో వ్రాసి, "వీడు దొంగ, డబ్బు కాజేశాడు. వీనికి ఉద్యోగం చేసే అర్హత లేదు" అని వ్రాసి ఇచ్చాడు. పాపం వానికి ఇంగ్లీషు రాదు. తీసికెళ్లి ఆఫీసరు గారి భార్యకు అందచేశాడు. వానికితక్షణమే ఇంట్లో వంటవానిగా ఉద్యోగం ఇచ్చారు. ఈవిషయం నా మిత్రుడు విని అగ్గి పెుగ్గిలమై ఆ ఆఫీసరు ఇంటికి టెలిఫోను చేశాడు. ఆఫీసరు గారి భార్య టెలిఫోను అందుకొని "ఏమండీ మీరిచ్చిన సర్టిఫికేటులో చాల గ్రామర్ స్పెల్లింగ్ తప్పులున్నాయి. డబ్బు కాజేశాడని వ్రాసినారు. ఎందుకు పోలీసులకు అప్పగించలేదు. మీయొక్క సర్టిఫికేటునుబట్టి మీ పాతవంటమనిషికి తక్షణమే ఉద్యోగం ఇచ్చాను. చిన్నతనంలోనే ఇట్లాగ ప్రవర్తించకూడదు" అని మందలించారు. ఇప్పుడు నా మిత్రుడే వంటచేసుకొంటున్నాడు. ★

యస్. శివశంకర్, హైదరాబాద్.

[illegible]

దివ్వీయలో జ్యోతిర్మయి
నవ్వులహో విరిసిపోయె నాకన్నులలో
పువ్వొత్తులా తెలివెల్తురు
పువ్వులోహో విచ్చె నెదల
పూదోటలలో.

వెలుగునీడలు, ఎత్తుపల్లాలు, సుఖదుఃఖాలు నిజానిజాలు, మంచిచెడుగులూ ఎప్పుడూ ఉంటునే ఉంటాయి. మంచికో చెడుకో అభిముఖంగా మానవజీవితమూ సాగిపోతూ ఉంటుంది. వెలుగును లోగొనాలని చీకటీ, చీకటిని చీల్చివేయాలని వెలుగూ అహర్నిశమూ హోరాహోరిగా పెనగులాడుతునే ఉంటాయి. ఈ పెనగులాటలో అంతిమ విజయంకోసం ఎదురుచూస్తూనే ఎన్నో జీవితాలూ, జీవిత చరిత్రలూ కాలగర్భంలోకి తరలిపోతున్నాయి

సంవత్సరానికి ఒక్కరోజున దీపావళి పండుగ జరుపుకుంటాడు మానవుడు. అది అతని ఆశాలాపన కొక నవరాగమూర్ఛన మాత్రమే! [illegible] మాత్రమే.

ఆకసం [illegible] ఆనంద దీపా[illegible] ఆనం [illegible] జీవో[illegible]!

మింటిం[illegible] కోటానుకో[illegible] తాలన్నీ [illegible]దలలో దీపకళిక లే! [illegible] రోజొక్కసారి ఇనుడనే [illegible], ఇందుడనే [illegible] ముద్దనీ వెలి[illegible]టాడు. [illegible] పువ్వొత్తి వెలుగులో [illegible]. చిన్నమున్న వెలు[illegible] మసకపడిపోవు వెల్లగొడుగు[illegible] పువ్వొత్తి పొగలు తెలిమబ్బులతరలి[illegible] ముద్దు ఊదాంగు మబ్బుతునకలు పేలిన టపాకాయలకు [illegible] చెదరిపడిఉంటాయి. ఒక [illegible] వెలిస్తే మరో దిశకు అంటుకు[illegible] చిచ్చుబుడ్డి పువ్వుల్లా [illegible] ఇంద్రధనుస్సు[illegible]

అవనిలో [illegible] వును జరుపు[illegible] కొనకుండా [illegible] వళి అవనిలో[illegible]ంది.

జనన మరణాలమధ్య మిధ్యానాటకం జీవితం. జన్మాత్పూర్వం, మరణానంతరమూకూడా ఎవరికీ తెలియని చీకటిగుటు. ఈ మహాతిమిరంలోనుండి కళ్ళు తెరచి ఆత్మ తిరిగి ఆదమరచి నిద్రిస్తుంది. తిరిగి లేవదు. ఒక మతాబాలా వెలిగిపోతుంది జీవితకాలం.

గృహిణి ముఖచంద్రికో, అపాంగాలలో కనాచిరాంతవో భవతిమిరంలో ధ్రువతారలా తళుక్కుమంటుంది. గృహదీపకుని నవ్వుమొలక సూర్యోదయమౌతుంది. భగవంతుని ప్రతినిధిగా తాత య్యనవ్వే బోసినవ్వు అస్త్రాద్రిపైని అరుణార్కుని కపాయ దీధితివలె మెరసి సదసద్వివేకం కలిగిస్తుంది. జ్ఞానకిరణం ప్రసరిస్తుంది. జీవితంలో ప్రతిష్ఠంభన తొలగుతుంది. భయసందేహాల నరకుడు అంతరిస్తాడు. వెలుగుపుంతలో ముందడుగువేస్తూ—

'అమరాంగనాతుంగ
సంగతోన్నత ప్రౌఢ
[illegible]
[illegible]
[illegible]
[illegible]

అంటూ మానవపురుషుడు [illegible] మానవుడు భావనావ్యోమోత్తుంగ [illegible]

ఒక ఆసామీ 'టాక్సీ'లో పోతుండగా ఉన్నట్టుండి డ్రైవర్ కంగారుపడి 'సార్ బ్రేక్‌లు పని చేయడంలేదండీ ప్రమాదం-ప్రమాదం' అని హెచ్చరించాడు.

'హాక్కో గొడవ. [illegible] అరవు. బ్రేకులు పోతే, [illegible] ముందా మీటర్ [illegible] [illegible]రగా' అని గొడవ [illegible] ఆసామీ.

శిఖరంమీద ఆదమరచి నిద్రిస్తాడు.

సంసారజగత్తులో మరి గృహిణి మందహాసం, గృహదీపకుని మంజుహాసం, ఈ రెంటినీమించి ఆనందదీపాలు వేరే లేవు. 'నాయిరుల బ్రతుకులో నేడె దీపావళి' అని పాడుకొనడానికి అదే కారణం. ఒకటి వర్తమానానికి వెలుగుకాగా, రెండవది భావిదీపం. 'లోకాని కుత్తుత్త దీపావళి — మాకు మాత్రము దివ్య దీపావళి' అని ఎవరికి వారు అనుకుంటారు.

నేటికాలానికి అనుగుణంగా ఈ దీపావళికి మనం కొన్ని క్రొత్త నిర్వచనాలుకూడా చేసుకోవాలి. 'విశ్వశ్రేయః కావ్యమ్' అన్నదానికి విపయీభూతంగా మనం నేటి ప్రణాళికలనే కావ్యాలుగా ఎంచుకోనక తప్పదు. బహుళార్థకాలయిన ఈ ప్రణాళికలు విశ్వశ్రేయాలు గనుక మరి కావ్యాలే కావాలి.

వెనక ఒకసారి శ్రీ నెహ్రూ నాగార్జునసాగర్ ఒక పవిత్రదేవాలయమన్నారు. అది 'మీరు పెట్టిన దీపమే' అని వృద్ధకార్మికుడన్నాడని మరీమరీ ఎంతగానో చెప్ప[illegible]. విద్యేవ[illegible] కాంతి [illegible] మబ్బురారుకున్న[illegible] [illegible]యపడడం [illegible] మే మన[illegible]

[illegible]

[illegible] సాగాలి.

కా[illegible] క్రోధ ద్వేషాంధకార[illegible] కాం[illegible] దీపం వెలిగించి [illegible] నరకాసురుని [illegible] నాశనం చేస్తే, [illegible] కలిగించి[illegible] [illegible]లమై విశ్వ[illegible] [illegible] దీపం కలిగించే దివ్య[illegible] [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]ం.' ★

— [illegible]టూరి



సిం. హెచ్. కామేశ్వర రావు

"రేపేదీపావళి" అంది శేషమ్మ కొంగు పరుచుకుంటూ.

దోమలబాధ భరించలేక దేహంనిండా కప్పుకున్న దుప్పటి తొలగించి గోపాలం తల్లి వేపు చూశాడు.

గదినిండా చీకటి తాండవిస్తోంది. మునిసిపాలిటీవారి వీథిదీపాల సన్నని కిరణాలు గదిముందున్న వరండాలోకి చుట్టూవున్న అంధకారాన్ని చీల్చుకుని వచ్చాయి. కాని ఆ వరండా దాటి గదిలోకి వెళ్ళలేక పోయాయి. గదిలోకి ప్రవేశించాలని గదిగోడతో అవ్యక్తంగా పోరాడుతున్న మసక కిరణాల్ని గోపాలం ఒక్కక్షణం చూశాడు.

"రేపేనా అమ్మా దీపావళి?" అడిగాడు అస్పష్టంగా.

శేషమ్మకి కొడుకు ఏమన్నదీ స్పష్టంగా తెలీకపోయినా ఊహించుకోగలిగింది. లోనుండి వస్తున్న ఉద్వేగాన్ని బలవంతాన అదిమిపట్టి "అవునురా" అంది.

గోపాలం ఒక్క నిట్టూర్పు విడిచాడు. ఆ నిట్టూర్పులో ఏదో నైరాశ్యం, అశాంతి గోచరించాయి.

"ముప్ఫైలో మిన్నదక దీపావళి!" అన్నాడు గోపాలం తనలో తను అనుకున్నట్లుగా— అతని కంఠం కంపించింది.

అతని మూగబాధను తల్లి అర్థంచేసుకుంది. నిజానికి అతని బాధ తెలుసుకునే వ్యక్తి ఆ ఇంట్లో ఆవిడ ఒక్కతే. ఆవిడ దేహంలో ప్రతిఅణువు దహించుకుపోతోంది. కట్టలు తెంచుకు బయటపడదామని ఆవిడలోని ఆవేదన విశ్వప్రయత్నం చేస్తోంది. కాని ఈ జీవితంవల్ల కొడుకు ఎంత సుఖపడుతున్నదీ ప్రత్యక్షంగా చూస్తున్నప్పటికీ, తను బ్రతికున్నంతకాలమైనా కొడుకును కళ్ళఎదుట చూసుకోవాలని ఆవిడ నిరంతర తపస్సు చేస్తున్నందువల్ల తన హృదయంలోని మంటను తనలోనే దాచుకుంది.

"పడుకో బాబూ చాలా ప్రొద్దుపోయింది." అంది.

గోపాలం వదనంమీద ఒక శుష్కహాసం విరిసింది. పడుకో బాబూట!...అతని శరీరం కంపించింది. తను పడుకునేవున్నాడు. గంటల తరబడి, వారాల తరబడి, నెలల తరబడి కాదు...సంవత్సరాల తరబడి. అయినా ఆవిడ పర్యాయపదంలాగ వాడుతూనే వుంటుంది రోజూ పడుకోమని. తల్లే లేకపోతే తన దుర్భర జీవితం అతిదుర్భరమయేది.

గోపాలం పళ్ళు బిగపట్టాడు...ఎలాగైనా సరే తల్లికంటే తను ముందు చనిపోవాలి. ఇందులో తన స్వార్థం వుంటే వుండవచ్చు. కాని తల్లి లేకుండా తను జీవించలేడు. తన చావు ఆవిడకు రంపపుకోత కావచ్చు. కాని రోజూ తనను చూస్తూ ఆవిడ పడుతున్న బాధ ముందు అదేపాటి?

సన్నని గురక వినిపిస్తోంది. ఆ చీకట్లో తల్లి ఆకారం గోపాలానికి లీలగా కన్పించింది. అతని మనస్సు ఆర్ద్రమైపోయింది. తన చిన్నతనంలో ఆవిడ గురక తనకిప్పటికీ బాగా గుర్తు. తనకోసం ఆ గురకను పోగొట్టుకోవాలని ఆవిడ చేసిన నిర్విరామకృషి తన హృదయంమీద చెరగని ముద్రవేసింది.

శేషమ్మ పక్కకు ఒత్తిగిలి పడుకుంది. చర్మానికి అతుక్కునివున్న బొమికలు గచ్చునేలకు పొడుచుకున్నాయి. ఆవిడ ఈ బాధ దేన్నీ గమనించలేని గాఢసుషుప్తిలో పడింది.

బయట వరండాలోని కిరణాలు గదిగోడతో పోరాడి అలిసిపోయినై. ఆ కిరణాలు గదిలోనికి రాలేవేమో?

గోపాలం ఆలోచిస్తున్నాడు.

* * *

తనకి పదోఏట 'శిశ్నవాతం' వచ్చింది.

తల్లి కళ్ళల్లో ప్రజ్వరిల్లిన బాధ తనకళ్ళలో ప్రతిఫలించింది.

"అమ్మో, కీళ్ళవాతమే!" అంది ఒదిన. ఆవిడ కంఠంలో విచారం కన్పించలేదుగాని 'ఈ ఖర్చెట్లా?' అనే సందేహం లీలగా పొడసూపింది.

అన్నయ్యని కూడా ఖర్చు విషయం విషమ పరిస్థితిలో పడేసింది. తను ఆశగా అన్నయ్యని చూశాడు. అన్నయ్య నోటనుండి వచ్చే మాటలకోసం తన చెవులు వెయ్యి చెవులయినయి. ఆ కాసేపు క్షణాలు యుగాలుగా గడిచాయి.

అన్నయ్య తనని, తల్లిని, ఒదినని మార్చి మార్చి చూశాడు. తప్పటడుగులు వేసుకుంటూ వచ్చిన మూడేండ్ల ఆనంద్ మీద ఆయన దృష్టి ఆగింది.

ఒదిన అన్నయ్యను వెర్రిగా చూస్తోంది.

"రేపే మద్రాసు వెళదాం. నిన్ను మనిషిని చెయ్యడానికి నాశక్తంతా వినియోగిస్తాను. అప్పుడుగాని నాన్న ఆత్మకు శాంతి కలుగదు" నెమ్మదిగా అన్నాడు అన్నయ్య.

అమ్మకళ్ళు చెమ్మగిల్లినై.

తనచూపు అన్నయ్య మీదికే ప్రసరించింది. తనచూపులో వ్యక్తమైన అనుభూతిని తను నిర్వచించలేడు. వెయ్యి 'కృతజ్ఞతా' పదాలుకూడా తనకళ్ళల్లో ప్రతిఫలించిన కాంతిని స్పష్టం చెయ్యలేవు.

అన్నయ్య మాటలు విన్న ఒదిన మొహం పాలిపోయింది. జీవంలేని కర్రలాగ అయింది ఆవిడ దేహం.

* * *

గోపాలం ఒక్క నిట్టూర్పు విడిచాడు గతాన్ని తలుచుకుంటూ. మొహం చెమటలు కక్కింది, దుప్పటి కప్పుకుంటే ఊపిరాడదు, లేకపోతే దోమలు రక్తాన్ని స్వేచ్ఛగా త్రాగుతాయి.

ప్రక్కగదిలోని గడియారం రెండు గంటలు కొట్టింది. అక్కడి గుసగుసలు అస్పష్టంగా గోపాలం దగ్గరకు చేరుకుంటున్నాయి. ఉండుండి వినిపిస్తున్న గాజుల చప్పుడు అతని ఆలోచనని రెచ్చగొట్టింది.

* * *

అన్నయ్య చేసినఉపకారంతను ఈజన్మలో తీర్చుకోలేడు. అన్నయ్య రెండేళ్ళ కృషి ఫలించింది. తను ఫరవాలేదనిపించుకునే స్థితిలోకొచ్చాడు. మరో రెండేళ్లు గడిచినై. తను రాటు తేలాడు మిసమిసలాడే దేహంతో ప్రతివారిని ఆకర్షించే వాడు తను కాని...

నాన్న చనిపోతూ ముట్టజెప్పిన ఎకరాలు హారతికర్పూరంలాగా హరించుకుపోయాయి. ముష్టెత్తుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎవరో దూరపుబంధువు వ్యాపారం చేస్తూ గుమాస్తాగా వేసుకున్నాడు అన్నయ్యని. అన్నయ్య తెచ్చే వందరూపాయలతో ఇల్లు గడవటమే కష్టంగా వున్నపుడు తను ముందుచదువు ఏంచదవగలడు?

చదువలేదు. అవకాశంలేదు. చదువుకోటానికి డబ్బు కావాలి. అదిలేనపుడు ఇంకా ఏమున్నా లాభంలేదు."

కాని ఆ అవకాశం లభించింది. తనని చూసిన దుర్గమ్మగారికి తనకు చేజేతులా జారవిడుచుకోడం ఇష్టం లేకపోయింది. తన తల్లితో శతవిధాల మాట్లాడి ఒప్పించింది.

తనను దత్తత చేసుకుంది.

అవును, తనను దత్తత తీసుకుంది. ఆవిడకెవరూ లేరు; కావలసినంత ఆస్తి తప్ప. తనిప్పుడు ఆ ఆస్తికి సర్వాధికారి.

తను దర్జాగా ఇంటర్మీడియట్ లో చేరాడు. ఇంటర్మీడియట్ పూర్తయింది.

తనకు పెళ్ళి చేస్తానని పట్టుబట్టింది దుర్గమ్మగారు. తను రెండ్రోజులు నిరాహార దీక్ష పూని ఆవిడని ఆ దృష్టినుంచి తప్పించాడు.

తను యింటర్ ఫస్టు క్లాసులో పాసయాడు. బి. ఏ. లో చేరుదామని ప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది. 'కీళ్ళవాతం' తిరగబెట్టింది. తను మంచం మీదనుంచి దిగటమే గగనమైంది.

దుర్గమ్మగారు సగం ఆస్తి కరిగించింది. తనలోని కీలుకీలు కోయించింది. పూర్వం మంచం మీదనైనా చలనం వున్న కాళ్ళు కర్రలలాగ అయినయి.

దుర్గమ్మగారు ఆ బెంగతోనే కొద్దిరోజుల్లో మరణించింది. తనకింత ఆస్తి! ఎందుకూ పనికిరాని, ఏం చేసుకోటానికీ వీల్లేని ఆస్తి!

* * *

గడియారం నాలుగు గంటలుకొట్టింది. గోపాలం నిద్రపట్టక మంచంమీద దొర్లుతున్నాడు. వరండాలోని కిరణాలు గదిగోడతో పోరాడి, అలిసిపోయి, గదిలోనికి ప్రవేశించాలనే ప్రయత్నం నుంచి విరమించుకున్నాయి.

పెళ్ళి! నవ్వుకున్నాడు గోపాలం. నయం తొందరపడి చేసుకున్నాడు గాదు; మరో జీవితాన్ని బలిచేయవలసి వచ్చేది.

కాలం ఆగదంటారు. నిజమే! పాతిక సంవత్సరాలనుండి అన్నీ మంచంమీదే జరుపుకుంటున్న తను జీవచ్ఛవంలాగ కాలాన్ని భారంగా నెట్టుకొస్తున్నాడు.

అతని గుండె బరువెక్కింది. కను రెప్పలు నెమ్మదిగా క్రిందికి వాలినయి. కొద్దిసేపట్లోనే అతనికి బాహ్యస్మృతి తప్పింది.

* * *

తిరిగి అతనికి బాహ్యస్మృతి కలిగేసరికి ఉదయం తొమ్మిది గంటలైంది. బద్ధకంగా ఆవులించాడు. రాత్రి.దీపకిరణాలు పరాజయం పొందినా, సూర్యకిరణాలు స్వేచ్ఛగా తనమీదకే ప్రసరించినయి. అతనిలో ఏదో చైతన్యం కలిగింది.

ఎందుకుకలుగదూ? ఇవాళ దీపావళి; తన ముప్ఫైతొమ్మిదవ దీపావళి.

"అమ్మా" పిలిచాడు.

పద్మ గబగబా వచ్చింది "లేచావా నాయనా" అంటూ. ఆవిడ అందించిన ప... పొడి అందుకుని మంచంమీద పడుక... పళ్ళుతోముకోటం మొదలెట్టాడు గోపా...

"ఎలావున్నావు బాబాయ్?" అం... పద్మ ప్రవేశించింది; ఆమె ప్రశ్నలో 'ఇం... బ్రతికేవున్నావా?' అని ధ్వనించింది.

"ఎవరూ? పద్మా...ఎప్పుడొచ్చావు? గోపాలం ఆశ్చర్యంగా అడిగాడు.

"ఒకగంటయింది."

"శంకరం కూడానా?"

"లేదు" పద్మ ముభావంగా ... విచ్చింది.

"అదేం?"

"ఏముంది...నా పుట్టింటికి నేనొచ్చా... ఆయన పుట్టింటికి ఆయన వెళ్లారు" ప... నవ్వింది.

గోపాలానికి నవ్వురాలేదు. "అదేమి... పండగపూట ఇద్దరూ ఒక్క చోటవుండక..."

"బాగుంది. నేనేంచెయ్యను? ... వాళ్ళకి ఎన్ని చెప్పి ఏంలాభం. నన్ను కూ... అక్కడికే రమ్మన్నారు మొదట."

"వెళ్ళలేకపోయావా?"

పద్మ కస్సుమంది. "నేనొచ్చా... కళ్ళల్లో నిప్పులు పోసుకుంటావేం? ... నన్నేం పెట్టిపోషిస్తున్నావు....పడు... వాడివి పడుకుని వుండరాదూ..."

కూతురు మాటలు విని జానకమ్మ ద... నుండి పరుగునవచ్చింది. కూతురు ముక్కు చీదుకుంటూ చెప్పింది. జానకమ్మ ... ప్రమాణానలేచింది.

"ఏమయ్యా గోపాలం, ఉండదల... కుంటే సరిగావుండు లేకపోతే ... ముష్టిముండవేలిచ్చానని పిల్లనెంత ... పడితే అంతమాటంటే వూరుకునేదిలేదు...

గోపాలానికి అయోమయంగా ... ఏమిటీ [illegible] తనేం చేశాడు?

"ఇప్పుడు డబ్బు విషయం ఏమొచ్చి... ఒదినా"

జానకమ్మలో నిప్పులు రగులుకున్నా... వీలైనంత వివరంగా తన అభిప్రాయ... వ్యక్తపరిచింది. గోపాలం బ్రతికుండే ... నరకంట—అతని ప్రాణానికి విలువలేదుట... విలువలేనిదానిని [illegible] ... దట...

రామారావు ఆవిడని శాంతింపచేసి ... తల్లికి పంపించేసరికి ఎప్పటిలో వచ్చిన త... బ్రతికొచ్చినంత పనైంది. గోపా... అన్నయ్యని అయోమయంగా చూశా... రామారావు అతకళ్ళల్లోకి సూటిగా ... లేకపోయాడు.

తమ్ముడు తనకింత ఆధారంగా ... న్నది అతనికి తెలియనిదికాదు. గోపా... మూడు తేలివ్వకపోతే తను పద్మ... ఏనాటికి చేసేవాడో? ఇప్పుడు చం... పెళ్ళికి సిద్ధంగావుంది. తమ్ముడి సహా... లేకపోతే ఈ పెళ్ళి జరుగదు! రామా... ఉస్సురనుకుంటూ లోనికెళ్లాడు.

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి

రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!




ఎంతో వేగముగా, ఒకసారి తోముకుంటేనే
కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 దంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి, దుర్వాసన పోగొడుతుంది.

భోజనం చెయ్యగానే కాల్గేటును ఉపయోగించి బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగిపోతుందని, దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమని, శాస్త్రీయ పరిశోధన వల్ల రుజువైంది. అంతేకాదు, నోటినుంచి దుర్వాసన వచ్చేవారు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణమిస్తుందనికూడా రుజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇవి రుజువైనవి.

కాల్గేట్‌నుంచి నురనురగుతుంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి లోపలికంటా చొచ్చుకుపోయి, అక్కడ కుళ్ళి పోయి ఉండే ఆహార పదార్థాల కణములను బయటికి గిలా చేస్తుంది. పళ్ళు చాలా మట్టుకు పోవడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ కణములే.

కాల్గేట్‌తో పళ్ళు తోముకొనడమంటే పిల్లలకు చాలా సరదా. తిందికంటే బాగుంది పళ్ళు చాలా తెల్లగా ఉండే పిప్పరమెంటు వాసనంటే వారు చెవి కోసుకుంటారు.



మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి .... ఒక దబ్బా కొన్ని నెలలు వస్తుంది।

కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే

- ✓ దంతక్షయం కాదు
- ✓ దుర్వాసన ఉండదు
- ✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి

తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం.....ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

చీకటి వెలుగులు

గోపాలం ఏదీ ఆలోచించే స్థితిలో లేడు. అతనికి బాధగా వుంది. మొహం నిండా చిక్కటి చీకట్లు వ్యాపించినై.

— శేషమ్మ కళ్ళనీళ్ళు తుడుచుకుని కొడుక్కు తలంటిపోయడానికి ఉద్యుక్తురాలైంది. చిన్నపిల్లాడిని కుంకుడురసంలోనుంచి జాగ్రత్తగా తలరుద్దింది. ఒళ్ళు తుడిచింది. తల్లి చేస్తున్న సేవను చూసిన గోపాలంమనస్సు ద్రవించింది.

సాయంత్రం ఆరుగంటలైంది. ఇంట్లో అందరూ ఆనంద్ కోసం ఎదురుచూసి, చూసి విసిగిపోయారు.

"వాడి కేంపనులున్నాయో!" అంది శేషమ్మ.

"ఎంత ఇంజనీరైతేమాత్రం పండగపూట ఏం పనులుంటాయి? అమ్మనాన్నగారి రానిచ్చిందో లేదో!" అంది పద్మ కరుగ్గా.

ఆనంద్ ఇంజనీరు రామారావు ఆర్థికపరిస్థితినిబట్టి కొడుక్కు ఇంజనీరు చెప్పించలేదు...అతనికి గోపాలం. అతని ఆస్తి అంతా దండెలు లభించాయి.

జానకమ్మ మనస్సేమీ బాగుండలేదు. ఒక్కగానొక్క కొడుకు...వాడి కిష్టమైన పండుగ... పెళ్ళయినప్పటి నుంచి తమకు క్రమక్రమంగా దూరమైపోతున్నాడు... జానకమ్మ కడుపులో కెలికినట్లయింది.

"అంతేనంటావు లే!" అంది జానకమ్మ.

"ఇంకా మరేమిటి? ఆవిడ పుట్టింటికి లాక్కెళ్ళినట్లుంది" అంది కూతుగా.

జానకమ్మ ప్రాణం "వుసూరు"మంది.

"అక్కా" అంటూ చంపకం వొచ్చింది. "అన్నిట్లోనూ నువ్వేనా కా సీ..."

పద్మ చెల్లెల్ని చూసింది. చంపకం చేతుల నిండా నూనె పులుముకుంది. చేలమీదనూనె బొట్లు రాలుతున్నాయి. పెటకొంగునమా నూనె మరకలు కన్పిస్తున్నాయి.

పద్మ నవ్వింది. "ఇంకా చెప్పాలేమిటి? ఖుజావు కనపడుతుం టేను...ఊ, పద... త్వరగా పెట్టాలి." అక్కా చెల్లెళ్ళు నిష్క్రమించారు.

మసక చీకటిపడుతోంది. హోరు ప్రళయం వొచ్చినట్లు భీకరంగా అరుస్తోంది. చీకట వెలుగుల కి దారుణసంగ్రామం. వెలుగును చూసి భయంతో దూరంగా పారిపోతోంది చీకటి; తన కబంధహస్తాల్లో చిక్కుకున్న వెలుగుని ఆవేశంగా మింగుతోంది చీకటి. చీకటి వెలుగుల సంకుల సమరాన్ని చూసి భయంతో వణుకుతున్నాయి దీపాల తోరణాలు.

గోపాలం ఎదురుగావున్న కిటికీలోనుండి చూస్తున్నాడు. ప్రపంచం చాలా అందంగా వుంటుందిట...నిజమే నేమో. తను బయటి ప్రపంచాన్ని చూసి చాలా కాలమయింది. తను పుట్టుకుడ్డిగా పుట్టినా బాగుండేది. జీవితాన్ని కొంచెం అనుభవింపచేసి, అందకుండా దూరంగా లాక్కున్నాడు దేవుడు...తనేం పాపం చేశాడో?

అప్పుడప్పుడు తనకే విరక్తి పుడుతూ వుంటుంది. ఒకసారి ఆత్మహత్య చేసుకుందామనుకున్నాడు. గాలి పీల్చకుండా గట్టిగా బిగపట్టాడు. అరనిముషమైనా అవకముందే ఆవేశంతో గదిలోని గాలంతా పీల్చేశాడు. గోపాలానికి నవ్వొచ్చింది తన బలహీనతకు.

బయట ప్రహరీగోడ మీద పద్మ, చంపకం దీపాల తోరణాలు పేరుస్తున్నారు ప్రమిదలతో. ఎంత అందంగా వున్నాయి! కొద్ది దూరంలో మేడమీద కరెంటుతో వెలుగుతున్న బల్బులు కన్పించాయి. ఎంత తేడా! ఇదే కాబోలు సహజత్వానికి, కృత్రిమత్వానికి వున్న తేడా!

గోపాలం దీపతోరణాల్ని ఆసక్తిగా చూస్తున్నాడు. నెమ్మదిగా వీస్తున్న గాలికి అటూ, ఇటూ వూగుతూ జీవితానికి అర్థం పలుకుతున్నట్లున్నాయి.

శేషమ్మ అట్లకాడకు మతాబానుచ్చి, వెలిగించి కొడుకుకు అందించింది. గోపాలం మంచానికి కవతలగా చేతితో పట్టుకుని కుతూహలంలో చూస్తున్నాడు. రవ్వలు రాలుతున్నాయి; క్రిందపడి మాడిపోతున్నాయి. ఎంత ఉత్కృష్ట జీవితం! జీవితం కొద్ది సెకండ్లే అయినా, ఆ కొద్దికాలం ఎంత వెలుగు! ఎంత ప్రకాశం!

గోపాలాన్ని చూసి పద్మ నవ్వుకుంటూ వెళ్ళింది. జానకమ్మ "కాటికి కాళ్ళు జాచుకున్నా..." అంది వినపడీ వినపడనట్లు.

గోపాలం మొహంనిండా వెలుగు వ్యాపించింది. అతనిలో వెయ్యి జ్యోతులు వెలిగినయి. పెదవులమీద చిన్న మందహాసం విరిసింది.

మతాబా ఆరిపోయింది. గదిలో చీకటి తాండవించింది — కాని గోపాలంలోని వెలుగు చెక్కు చెదరలేదు.

తల్లి అందించిన స్వీటు ఆప్యాయంగా అందుకున్నాడు. జీవితం ఈ స్వీటులాగే ఎంత తియ్యగా వుంది!

తన ప్రాణం తను చేజేతులా తీసుకోలేదు...తీసుకోడు. ఇంకా తను ఎన్ని దీపావళులు చూడాలో? తన జీవితమంతా చీకటి కానీ...ఆ చీకటినంతా మింగివేసే వెలుగు ఒక్క దీపావళినాటిది తనకు చాలు.

గోపాలం కళ్ళు విప్పారినై. ఆ కళ్ళు ఎదురుగా వున్న కిటికీని చూడటం లేదు; కిటికీలోనుండి కన్పిస్తున్న దీపాలతోరణాల్ని చూడటంలేదు; ఎదురుగా వున్న వీధినిండా వ్యాపించిన తెల్లటి వెలుగునీ, నల్లటిపొగనీ చూడటంలేదు — అతని చూపు ఏటి కిటికీ అందని ఆకాశాన్ని చీల్చుకుని అనంతంలోకి దూసుకుపోయింది.

★

ఆంధ్రప్రదేశ్‌లో—

కృష్ణా బ్యారేజి, తుంగభద్ర దిగువ కాలువ, ఎగువ పెన్నా ప్రాజెక్టు, రాంపేరు స్కీము, రాళ్ళపాడు ప్రాజెక్టు వంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయింది. వాటివల్ల కొత్తగా అనేక ప్రాంతాలు ప్రయోజనం పొందుతున్నవి...

ప్రతి యేటా కొత్తగా వాలుగు వందల గ్రామాలకు విద్యుద్దీపాలు పెట్టబడుతున్నాయి...

బొగ్గు ఉత్పత్తి 1956 లో 17 లక్షల టన్నులు కాగా ఇప్పుడు 21 లక్షల టన్నులు దాటిపోయింది...

రాష్ట్రంలో కొత్తగా నాలుగు వైద్య కళాశాలలు, రెండు ఇంజనీరింగు కళాశాలలు, అనేక సాంకేతిక విద్యా సంస్థలు స్థాపించబడ్డవి...

సామాజిక శాఖాభివృద్ధి ఉద్యమం మారుమూల గ్రామాలకుకూడా విస్తరించి దిన దినాభివృద్ధి గాంచుతూ దేశవిదేశ ప్రముఖుల ప్రశంసలను పొందుతూ వుంది...

"ఆంధ్రప్రదేశ్"

పత్రికలో—

ఈ సర్వతోముఖాభివృద్ధి కార్యక్రమం విశేషాలను సమగ్ర వ్యాసాల ద్వారా, ఛాయాచిత్రాలద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఈ మాస పత్రిక విడిప్రతి వెల 18 నయాపైసాలు. సంవత్సర చందా 2 రూ.ల 16 నయాపైసాలు. పత్రిక ప్రతులను ఏజెంట్లవద్ద నుంచి గాని, లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధాలశాఖ డైరెక్టరు కార్యాలయం, హైదరాబాదునుంచి గాని పొందవచ్చును...

ఆంధ్రప్రదేశ్ పత్రికలో ప్రచురణార్థమై సాహిత్య, సాంస్కృతిక, చారిత్రక, అభివృద్ధి విషయాలనుగూర్చి రచయితలు వ్యాసములను, కవితలను, కథానికలను, నాటికలను, తదితర రచనలను పంపవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధములశాఖ, హైదరాబాదు.

ప్రజాస్వామ్యంలో ప్రధానమంత్రి

పరిపాలనాధికారాలన్నీ ఒకేవ్యక్తిలో కేంద్రీకరింపబడితే ఆవ్యక్తినే 'చక్రవర్తి' అంటారు. మన దేశంలోఉన్నది ప్రజాస్వామ్యమైనా పరిపాలనాబాధ్యతలూ, అధికారాలూ అన్నీ ప్రధానమంత్రి ఒక్కరిచేతులోనూ ఉన్నాయి. ఆయన చక్రవర్తిత్వంక్రింద ప్రస్తుతం పరిపాలన సాగుతున్నది.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

ప్రజాహితమైన కార్యాలు అధికార పూర్వకంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ బాధ్యతలన్నీ జాతి ప్రయోజనాలన్నీ ఒకే వ్యక్తిలో కేంద్రీకరింపబడితే ఆ వ్యక్తిని చక్రవర్తిగా పేర్కొంటారు. వాల్టర్ బేగ్ హాట్ రాజరికానికి ఇచ్చిన నిర్వచనం అదే.

ఇందులో గమనించవలసింది ఒకటుంది. అన్ని అధికారాలూ బాధ్యతలూ ఒకే వ్యక్తికి చెందినప్పుడే అది రాజరికం: ఆ ఒక్కడూ నిరంకుశుడు.

భారత్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం మనది. అయితే బేగ్ హాట్ నిర్వచనపు వెలుగులో పరిశీలిస్తే మన ప్రధానమంత్రి మనకు చక్రవర్తి! ఆ నిర్వచనం ఆయనకు పూర్తిగా వర్తిస్తుంది. ఆయన మాటనుమించి మనకు వార్త లుండవు. వార్తాపత్రికలన్నీ ఆయన ప్రకటనలలో, హెచ్చరికలతో, విమర్శలతో నిండిపోతూ ఉంటాయి. పతాక శీర్షికలన్నీ ఆయనవే.

ఇటీవల ప్రభుత్వ చర్యలు చూస్తుంటే రెండు ముఖ్యాంశాలు కనిపిస్తున్నాయి. మన ప్రధానమంత్రి ఒక్కరూ, ఒక్క విశిష్ట వ్యక్తి - ఎవరిలోనూ కలసిపోలేని వ్యక్తి— ఇది ఒకటి. ఆయనమంత్రి వర్గమంతా మూడవతరగతి వ్యక్తులతో, సామాన్యులతో నిండి ఉండడం ఒకటి. వీరంతా ఆయనంత గొప్పవారు కాదు.

మన ప్రధానమంత్రిని ఒక్కసారి చూస్తే గతంలో బ్రిటిష్ ప్రధాని సర్ రాబర్ట్ వాల్‌పోల్ చప్పున జ్ఞాపకం వస్తారు. ఆయనకూడా మర్యాదలు కాకయినా, విశ్వాస పాత్రులైనందుకే 'ఛోటా'లను మంత్రివర్గంలో చేర్చుకున్నారు. ప్రధానమంత్రి ఎంత చెవిలేనంతగా రోజులు గడచిపోయాయి. లిన్‌లిత్‌గో కాలంలో మంత్రులు గిత్తల్లా పోట్లాడుకొనే వారు. అంతా సమర్థులే. గతంలో జరిగిన ఎమ్. ఓ. మత్తాయ్ గొడవ మరచిపోతారు? మొత్తంమీద ప్రధానికి ఆ గొడవతో నిఖార్సయిన ప్రజాభిప్రాయాలు తెలిశాయి. అవి ఆయనకు నచ్చకపోవచ్చు.

కాంగ్రెసు సంస్థను పునర్వ్యవస్థీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1939 ఫిబ్రవరిలో స్వర్గీయ సుభాస్ చంద్రబోస్‌కు ప్రధాని వ్రాసిన లేఖనొకటి 'న్యూ స్టేట్స్‌మన్' ప్రకటించింది.

"ప్రజలతో వ్యవహారం నిర్దిష్టమైన సూత్రాలూ, విధానాలమీద ఆధారపడి ఉంటుంది. పరస్పరం అధికారులు అర్థంచేసుకొనడంలోనూ, ప్రజల విశ్వాసం చూరగొనడంలోనూ పార్టీ వ్యవస్థ నిలుస్తుంది. ఈ విశ్వాసమూ, అర్థం చేసుకొనడమూ లోపిస్తే ప్రజాహిత కార్యాలు దుస్సాధ్యం. పార్టీ ప్రతిపక్షాలు వీటిని గోరుసు కొండంత చేసి ప్రచారం చేయడమూ. గౌరవ విశ్వాసాలు పార్టీ కోల్పోవడమూ జరుగుతుంది. ఇటువంటి పేచీలు గొడవలు నేనికభరించలేను. ఇప్పటికే వీటికిదూరంగా చాలాకాలంగా ఉంటున్నాను. రెండో సహాయంగాని, ఆసరాగానీ లేకుండా వ్యక్తిగతంగా ఒక్కడనై నేను వ్యవహరిస్తాను."

1939 లోని ఆమాటలు 1959 కి వర్తిస్తున్నాయి, నిజమౌతున్నాయి.

బ్రిటన్ ఎన్నికలలో లేబర్ పార్టీ పరాజయానికి ఢిల్లీలో కలవరంకొంత రేగింది. సమకాలిక ప్రపంచంలో ప్రగతి పథంలో ముందంజ వేస్తున్న బ్రిటన్‌లో కూడా సోషలిజం ఏమాత్రం విజయం పొందలేకపోయింది.

భారత్‌లోకూడా నేటిపరిస్థితులు అలాగే ఉన్నాయి. సహకారసంస్థలూ, భూవసతి కనీసపరిమాణాలూ, ఆహారధాన్యాల విక్రయంలో ప్రభుత్వాధిక్యం అనే ముక్కాలి సీటుపై ప్రభుత్వమూ, కాంగ్రెసూ నిలబడి ఉన్నాయి. 'కత్తి సోషలిజం' అవలంబిస్తున్న ప్రభుత్వాన్ని సహేతుకంగానే ప్రజలు విమర్శిస్తున్నమాట నిజం. ఇక కాంగ్రెసు అధినేతలు మనతో రానివారు మన వ్యతిరేకులు సంస్థను విడచిపోవాలి అని గట్టిగా నొక్కి వక్కాణిస్తున్నారు.

ఒకవైపు ఆహారధాన్యాల ప్రభుత్వ విక్రయం గుట్టుచప్పుడు కాకుండా పాతాళంలో పడిపోతున్నది! ఆహారమండలాల ఏర్పాటుకు ఢిల్లీ ఆలోచిస్తున్నది. బెంగాల్ ఒరిస్సాలకు ఒకటి, బొంబాయి మధ్యప్రదేశ్‌లకు ఒకటి రెండు ఆహారమండలాల ఏర్పాటుకు ఆలోచన జరుగుతున్నది. ప్రధానమంత్రి ప్రతిపాదనానికి 'అఖిలభారత దృక్పథం' తీసుకుంటే, రాష్ట్రమంత్రులు తమరాష్ట్రాల యోగక్షేమాలు మాత్రం ఆలోచిస్తున్నారు. అదనపు రాష్ట్రాలపై ఆంక్షలు విధించాలని వీరివాదం. అందువల్ల వీరికి బాగా లాభిస్తుంది. ప్రభుత్వ ధాన్య వ్యాపారం కొనడానికి వీరికిగల కారణమిదే.

మూడవప్రణాళికకు ఆశపాత్రంగా ఉండే ప్లానులు తయారుచేస్తున్నారు. వృధాగా ప్రజల కష్టార్జితం ఖర్చుఅవుతున్నదనే అనుమానం అందరికీ ఉండడం సహజం. ఇది ఇలా ఉండగా సాంఘిక సంక్షేమ బోర్డు కార్యకలాపాలకు మూడవ ప్రణాళికలో 80 కోట్లుమాత్రమే కేటాయించబడినట్లు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రకటించారు. ఎన్నిలక్షలమంది ఆకలి అలమటింపుల కష్టార్జితమో ఈధనం. సాంఘిక సేవకులు జీప్ కార్లలో తిరిగే అవకాశం కలిగిస్తున్నది!

ఢిల్లీలోపల, బయట లోకువస్తువుల ధరవరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రిజర్వు బ్యాంకు గవర్నర్ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ రూపాయి విలువ తగ్గిపోయిందని హెచ్చరించారు. జీవనవ్యయం తగ్గించే ప్రయత్నం ఇంతవరకూ జరగడమే లేదు. అన్నీ ఇంకిపోయినా డబ్బుపుట్టించాలి. ఎలాగో ధనంపుట్టించి ప్రణాళిక అమలు జరగాలి. ఇదే ప్రభుత్వలక్ష్యం! మనుష్యులకన్న దేశంలో ప్రణాళిక ముఖ్యం! మరి ప్రణాళిక దేనికి? డబ్బు పుట్టించడమంటే ద్రవ్యోల్బణం! కోట్లాది జనానికి కడుపులో

వాళ్లు. ఈ సంగతి ప్రభుత్వమూ, కాంగ్రెసూ కూడా పట్టించుకోవడం లేదు.

జీవనవ్యయ ప్రమాణం పెరిగిపోతున్న దంటే — తప్పదంటారు అధినేతలు. ఖర్చు ఎక్కువ కాకుండా సంపద ఎలా వస్తుందని ఎదురు ప్రశ్న!

* * *

ఈ వారంలో న్యూఢిల్లీలో ఒక ప్రముఖ పత్రికా సంపాదకుడు 'రిటైర్' అయినారు. సామాన్యంగా కొత్తగా ఆ బాధ్యతలు స్వీకరిస్తున్నవారు పాతవారిని ప్రశంసిస్తారు. మొన్న వెళ్లిపోతూ తనను తానే ప్రశంసించుకున్నాడా పత్రికా సంపాదకుడు. నేను ఇక్కడ ఏమైనాసరే ఒకమాట చెప్పదలచుకున్నాను.

స్వర్గీయ మోతీలాల్ ఘోష్, సి. పి. స్కాట్‌ల మరణానంతరం వారి జీవిత చరిత్రలు అభిమానులు ప్రకటించారు. మన దేశంలో ఇంతవరకు సురేంద్రనాథ్ బెనర్జీ, సి. వై. చింతామణి, ఎస్. ఏ. బ్రెల్వీ, కె. సి. రాయ్‌ల జీవితచరిత్రలు మనమే ప్రకటించు లేకపోయాము. పత్రికా స్వాతంత్ర్య సమరంలో ముంగుండి దీపశిఖలతో మార్గదర్శకులై నడచిన మహానీయులువారు. వారంతా భారత్ కోసం కష్టపడలేదా? కడతేరలేదా? మరేమిటీ అన్యాయం? ★

తెలుగు పాట-

శుభశ్రీ

కనపడనీ వెలుగుబాట
వినపడనీ తెలుగుపాట
గోదావరి, కృష్ణవేణి
తుంగభద్ర, పినాకినీ
పంటలతో నీ వరాల
బంగరుకల పండించగ॥


వచ్చనిపైరులతో అర
విచ్చిన పూదొంతరతో
నిచ్చలు కళ్యాణమ్ముగ
పచ్చతోరణమ్ములుగా॥

చుట్టుకొన్న కొండలనా
కట్టుకొన్న కోటల ని
ర్నిద్రమైన నీ చరితా
భద్రగళమ్ములు సాగగ॥

రాయలసీమ, కోస్తా
లోయలు తెలగాణం
భాగ్యనగర వీథిని సౌ
భాగ్యమ్మున పులకించగ॥

స్మృతిలో చిరజీవులైన
గత చరిత్ర కథినాథులు
ధైర్యస్థైర్యమ్ముల నీ
ఆర్యత్వం వెలిగించగ॥

నవయువతారామమ్మున
కవికోకిలపాడనీ
భవితవ్యం లో ఆశా
రవికే ఉదయించనీ॥



సరికొత్త పాతకథ

ఆనందకృష్ణ

"మొదటి చూపులోనే ప్రేమ ఏమిటి! ఉత్త వట్టిదేకాని! ఎవరినో చూడటమూ, పరిచయం చేసుకోవడమూ, చివరికి వివాహం చేసుకోవడమూనూ, లేకపోతే విసిగించి పోవడమూనూ. ఇవన్నీ ఎప్పటి కప్పటికి క్రొత్తవి, ఇంతలోనే పాతవి. ఇటు వంటివి ఎన్ని విన్నాం కాదు! అయినా వాడు తెలీక అడుగుతాడూ, ఆ పిల్లలో ఏమి విశేషం కనిపించి అంత వలచి చేసుకున్నాడూ అని. బి. ఏ. వరకు ఎంతమంది చదువుకోలేదూ! అయినా అమ్మా నాన్నా ఎందుకు చెప్పారో అన్నైనా విన్నాడా!



ఇటూ అటూ చూసి ఎక్కడా చోటు లేకపోవడంచేత ఆ అమ్మాయి వాళ్ళప్రక్కనే వచ్చికూర్చుంది.

తెలిసొస్తుందిలే వాడికే. మనకెందుకు!" అని అన్నాడు శ్రీనివాసాన్ని గురించి గోపాలరావు శాస్త్రితోటి.

"పోనీలేరా! వాడి గొడవ మనకెందుకు! వాడికి నచ్చింది చేసుకున్నాడు. ఎవడికి వాడి పెళ్ళాం నచ్చితే ఇంక బాధే ఉండదు కదురా! వాడికి నచ్చిన గంగలో వాడు మునిగేడు. స్నేహితుడు పిలిచాడని పెళ్ళాం లక్షణంగా షడ్రసోపేతంగా భోంచేసి తిరిగి వచ్చాం." అన్నాడు అదో విసురుగా రామశాస్త్రి. ఇంతలో వాళ్ళ నాన్నగారు ఎడ్వకేట్ భీమశంకరంగారు కోర్టునుంచి క్లయింట్ల గుంపునొకదానిని వెంటబెట్టుకొని రావడం చూచి గోపాలరావు "ఇక పదరా! కాస్సేపు టెన్నిస్ అయినా ఆడుకువద్దాము. వారుగో! మా నాన్నగారు" అన్నాడు శాస్త్రితోటి. ఇద్దరూ ఇంట్లోనుంచి వీధిలోకి పడి శాంతి నివాస్ మీదుగా హిందూ సమాజ్ టెన్నిస్ కోర్టువైపు నడిచి పోయారు.

* * *

గోపాలం ఎమ్. ఏ. ప్యాసయ్యాడు. ఉదర పోషణార్థం ఉద్యోగధారణం అన్న అవసరం లేకపోబట్టి 'మా గోపాలం బహు మంచివాడు.' అని అనిపించుకోవడం కోసం "పెళ్ళికూతురు" అన్వేషణలో నిమగ్నుడయ్యాడు. అప్పటికి ఎన్నో సంబంధాలు చూసేడు. అయినా ప్రతీమనిషికీ ఎక్కడో ఒకచోట ఏదో ఒక వంక కన్పిస్తూనే ఉండేది. మనిషి అందగాడికిందనే లెక్క. అయిదు అడుగుల అరంగుళాలపొడవు, అందుకు తగ్గ లావు, చూడగానే చురుకువాడనిపించే చామనఛాయ మొహం, "ఐ. ఏ. ఎస్. కాడుగదా ఈ పిల్లవాడు కొంపతీసి" అని భయపెడుతుంటాడు. అతన్ని గురించి అందరూ మెచ్చుకొనే మంచి లక్షణాల్లో ముఖ్యమయినది అతనికి అమ్మాయిలంటే మహా భిడియం అన్న సంగతి. యూనివర్సిటీలో అతను చదువుతున్న రోజుల్లో ఎంతోమంది అమ్మాయిలు రెండుజడలవాళ్ళూ, క్రేపుచీరలవాళ్ళూ, వాళ్ళకువాళ్ళే అవకాశమూ, చనువూ, కలిపించుకొని ఇతనితో పరిచయం పెంపొందించుకోవాలనుకొన్నా ఇతగాడి భిడియం వల్ల వాళ్ల కోర్కెలు ఎండమావులైనాయి.

ఓసారి గోపాలం కలకత్తా చూడటానికి బయలుదేరేడు, వాళ్ల చిన్నన్నగారు కలకత్తాలో ఉద్యోగం చేస్తూన్నందువల్ల, వాళ్ల చిన్నాన్నగారికైనా ఒక్కత్తే ఆడపిల్ల. పేరు గిరిజ. ఆ అమ్మాయీ బి. ఎస్ సి ఆనర్స్ చదువుతోంది. ఆ అమ్మాయి మినహాయించి అతనికి ఆటపాటల్లో కాలక్షేపం ఖబుర్లలో అతనికి అక్కడ తోడునీడ ఎవ్వరూ లేరు. అంతమంది జనుల్లోనూ ఒంటరితనం ఫీల్ అయ్యేవాడు. గిరిజ క్లాసులకు వెళ్ళినప్పుడల్లా ఇతనూ ఒక్కడే ఆ కలకత్తాలో

ఏదో ఒక భాగాన్ని చూచి వచ్చేవాడు.

ఆవేళ డల్హౌసీ స్క్వేర్ లో బస్సు ఎక్కేడు. ఆగుతూ తూగుతూ నిద్రమత్తుగా పోతున్నది సిటీబస్సు మామూలుగా. జనం ఆట్టే లేకపోయినా గోపాలరావు ప్రక్కన మాత్రమే ఒక్క సీటు ఖాళీగా ఉంది. ఎక్కడ తను దిగవలసిన "స్టాప్" దాటిపోతోందోనని అతను చాలా ఆత్రుతగా కిటికీలోనించి బయటికిచూస్తూ కనిపించిన ఇంగ్లీషు పేర్లను చదువుకొంటున్నాడు. బస్సు ఆగింది. ఆగడంతరవాయి ఒకమ్మాయి చటుక్కున చేతులో రికార్డుబుక్కులతోటి లోపలికి వచ్చింది. ఇటూ అటూ చూసి ఎక్కడా చోటులేకపోవడంచేత ఆ అమ్మాయి రావు ప్రక్కనే వచ్చికూర్చుంది. సాధారణంగా కలకత్తాలో అమ్మాయిలు అబ్బాయిల ప్రక్కన కూర్చోరు.

ఆ అమ్మాయి అలా కూర్చోవడంలో చేతులోఉన్న రికార్డుబుక్కు జారి గోపాలరావు కాలిమీదపడింది. "ఐ యామ్ సారీ" అన్నది రికార్డుబుక్కు తీసుకుంటూ. అలవాటుచొప్పున "ఫరవాలేదు లెండి" అనేసి "ఇట్ డస్ నాట్ మేటర్" అన్నాడు తను ఉన్న ఊరు కలకత్తా కదా అని తెలుసుకొని కంగారుగా. అసలే ఆడపిల్లలంటే భిడియం. అందులోను ఆ అమ్మాయి (అసలే గడుసు పిల్లలా ఉంది) తనకు తాను స్వతంత్రించి తనపక్కన వచ్చి కూర్చుంది (పాడు గొడవ), తను తెలుగులో జవాబు చెప్పేడు. (ఎరక్కపోయి) ఏమవుతుందో ఏమో! (ఏమయితేనేం? రోటిలో తలదూర్చి రోకటిపోటుకు వెరవరాదు) అసలే బెంగాలీ పిల్లలు పెంకి ఘటా లంటారు.

(తనుమాత్రం తక్కువా ఏమిటి? పదహారణాల తెలుగుబిడ్డ)

"ఓ! మీరూ తెలుగువారన్నమాట!" అన్నది ఆ అమ్మాయి పుస్తకాలు సర్దుకుంటూ ఊరుకాని ఊళ్ళో స్థలం కాని స్థలంలో జనం కాని జనంలో తెలుగుమాట వినరావడంతో అనుకోకుండా ఆప్యాయత, ఏదో కొంత ధైర్యం, ఎందుకో తెలియని సంతోషం కలిగాయి ఇరువైనాలుగేళ్ళ గోపాలరావుకి.

"మీరేమీ అనుకోకపోతే కాలీఘాట్ దగ్గర నాకు కొంచెం చెబుతారా? నాకు ఈ రూటే కొంచెం క్రొత్త" అన్నాడు రావు తనకు ఆ ఊరు తెలియదని చెప్పకోడానికి నామోషి పడుతూ.

"నేనూ అంతవరకే వెడుతున్నానండి. అదే స్టాప్‌లో దిగుతాను" కొంతసేపు మాటలు లేవు, ఎస్ప్లనేడ్, విక్టోరియా మెమోరియల్, చీరంగీరోడ్ అన్నీ దాటి పోతున్నాయి. కాళీఘాట్ సమీపిస్తోంది. ఆ అమ్మాయి లేచి నిలబడింది. రావు అనుసరించేడు, అనుసరణ అద్భుమైన తెలుగువాళ్ళ అలవాటు కాబట్టి, వాళ్ళు మాట్లాడుకున్న భావ అర్థంకాక వాళ్ళవైపే చూస్తున్నారు అయోమయంగా ఆ బెంగాలీ బాబులూ, ఛోక్రీలూ.

బస్సు దిగి "థ్యాంక్స్" అన్నాడు గోపాలం ఆమె వైపు కన్నుకొనలనుంచి కొంచెం ధైర్యంగాచూస్తు. "ఇక్కడనుంచి మీ యింటికి దారి తెలుసుగా!" ఎగతాళిగానో నిజంగానో తెలియకుండా ఆ అమ్మాయి అడిగింది.

"తెలుసు లెండి" గోపాలరావులో ఇంకా పూర్తిగా బిడియం కరిగిపోలేదు. ఈ ఇరువయ్యోశతాబ్దంలోని పందొమ్మిదవ శతాబ్దపు మనిషిని చూసి తన దారిన చక్కాపోయింది ఆ అమ్మాయి నవ్వుకుంటూ.

* * *

ఆవేళ ఆదివారం. ఊరికి దూరంగాఉన్న బొటానికల్ గార్డెన్స్‌ను చూపించటానికి గోపాలరావుని తీసుకుని బయలుదేరింది గిరిజ. పచ్చనిచెట్లు, చిరువెచ్చనిఎండ ఆహ్లాదకరమైన వాతావరణం. చూస్తూ చూస్తూ ఉండగానే ఆకాశం నల్లబడకుండానే ఉన్నపాటున హోరున వర్షం కురవడం మొదలెట్టింది. ఆ పరిసరాల్లోఉన్న జనమంతా ఉన్నపాటున మరో ఆలోచన లేకుండా ఆ గార్డెన్స్‌కు దగ్గరలోనే ఓ చిన్న అతిచిన్న హోటలులో దూరేరు.

గిరిజ ఉన్నట్టుండి "ఏమే రాధా! ఇలా వచ్చావు?" అన్నది దగ్గర్లోనే ఉన్న ఓ అమ్మాయితోటి.

"ఏమీలేదు. స్పెసిమెన్స్ కలెక్టుచేయ డానికి వచ్చాను" అన్నది గోపాలంవైపు గుర్తించనట్లుగా చూస్తూ రాధ.

"ఈయన మా అన్నాయ్! అంటే మా పెదనాన్నగారి పెద్దబ్బాయి, గోపాలరావు ఎమ్. ఏ ప్యాసయ్యాడు. బుదిమంతుడు" అన్నది రాధతో.

గోపాలంవైపు తిరిగి "నా స్నేహితురాలు. రాధ, బి. ఎస్. సి ఆనర్సు చదువుతోంది. డబ్బున్న వాళ్ళమ్మాయి" అన్న వాళ్ళిద్దర్నీ నవ్వుతూ ఒకరికొకరికి పరిచయం చేసేను.

"వీరిని చూడటమైతే ఇదివరకే నాకాన చాలాసేపు మాట్లాడేను కూడాను. అయి పరిచయంమాత్రం మాటలతో నే ఐ పోయింది. ఏ హాపీ మీటింగ్" అంట రాధ బస్సులో జరిగినదంతా చెప్పిం అంతటితో ఊరుకోకుండా ఆరణగొ ధ్వనిలోనే గిరిజనీ, రావునీ తన స్నేహి రాళ్ళు అందరికీ పరిచయం చేసింది. చయం కావడమే తడవున, గిరిజ, రాధ లిన అందంగా మేకప్ చేసుకున్న ఆ అమ యిలూ సోలార్ కుక్కర్ నిగురించి సిలక్ నెక్లేస్ గురించి, నైలాన్ చీరల్నిగురిం అప్సర చెప్పుల్నిగురించి, ఇడెను పాత్ర గురించీ శాయీసుబ్బులక్ష్మల డాన్స గురించి, కలగాపులగంగా మాటాడుకోవ ప్రారంభించేరు; మధ్యమధ్యలోఏవో సై విషయాలు. రావుకి మాట్లాడడానికి ఎక్క అవకాశం లేదు. ఒక వేళ అవకాశం వచ్చి

★ సరికొత్త పాతకథ ★

...ందరుకు చెమటపోసి తనను కొనట్టు ఊరు ...కేశాడు. ఇది కనిపెట్టి రాధ అందంగా ...వ్వుతూ "సారీ! ఈ విషయాలంటే మీకు ...టు రెస్టులేనట్టుంది. గోపాలం జవాబు చెప్ప ...డు. వర్షం తగ్గిపోయినా ఇంటి కప్పుమీది ...ంచి క్రిందికి పడుతూన్న నీటి ధారను ...స్తున్నట్టుగా నిల్చున్నాడు. రాధ ఊరు ...కుండా "పోనీ మీరు రాకూడదూ? మీరూ

చూసినట్టు ఉంటుంది. మాకు కంపెనీ కూడా ఉంటుంది." అని ప్రశ్నించింది. గిరిజ వెంటనే వాళ్ళతో పోవడానికి ఒప్పుకుంది. గోపాలం మాత్రం మనస్సులో గిరిజను ఓ అరనిముషంసేపు తిట్టుకున్నాడు.

అమ్మాయిలందరూ ఆడుతూ పాడుతూ అభిసారికల్లా, మందయానల్లా ఒక్కొక్క చెట్టే చూసుకుంటూ పోతున్నారు. రావు మాత్రం ఏదో చూపుకి వింతరకం చెట్టు లాంటిది కన్పిస్తే ఆసక్తి కనబరుస్తున్నాడు. అంతమంది అందమైన అమ్మాయిలు తెల్లని పావుల్లా అక్కడ ఉన్నా రాధ అన్న లావణ్య మాత్రమే అతని చూపును అప్పుడప్పుడు ఆకర్షిస్తున్నది.

"మీరు అన్నట్టు అర్థం కాకుండదూ? మీకు ఈ విషయాలు అంత ఇంటరెస్టింగ్ గా ఉండవు. నాకు తెలుసు. కాని ఇవి మాకు మాత్రం చాలా ఇంటరెస్టింగ్ స్పెసిమెన్స్" అన్నది రాధ గోపాలంవైపు చూస్తూ.

చిన్న నవ్వునవ్వి "అవునండి" అని మాత్రం అనగలిగేడు రావు. బొటానికల్ గార్డెన్స్ దర్శన ప్రదర్శనం సఫలమైన తర వాత అందరూ కలిసే హౌరా స్టేషన్ వరకూ బస్సులో వచ్చేరు. అక్కడనించి ఎవరికి వారే దూల్గి తీరే అయ్యేరు. గోపాలం, రాధ ఒక ప్రక్క గిరిజ మరొక ప్రక్కన కూర్చుని ఒకే బస్సులో మళ్ళీ ఎక్కేరు, తిరుగు ప్రయాణంలో. స్టాప్‌లో దిగుతూన్నప్పుడు "ఏమిటోయ్! పూర్తిగా రావడం మానేశావు? వస్తూ ఉండు" అన్నది రాధతో గిరిజ.

"అబ్బబ్బ! ఈపాడు పరీక్షలు కాదు కాని బొత్తిగా ప్రాణాలకు తీరిక తక్కువయి పోయిందోయ్. నెక్స్ట్ వీక్‌లో వస్తాలే. ఓ! వస్తాండీ రావుగారూ వెళ్ళి రానా?" అంటూ వెళ్ళిపోయింది రాధ.

ఆమె అటు వెళ్ళటం చూసి "ఒరేయ్! గిరీ—ఆ అమ్మాయి యెవరూ? స్మార్ట్‌గా ఉంది" అన్నాడు గోపాలం గిరిజతోటి.

అలా ఎందుకు అడిగేడో ఆలోచించటం గిరిజకు అనవసరమయింది. తేలికగా నవ్వేసి "కాదురా అన్నాయ్! వీళ్ళది కాకినాడ రాధా వాళ్ల నాన్నగారికి ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది: అప్పటినుంచీ సెలవులకు మాత్రం మన ప్రాంతాలకు వస్తుంటారు మన వాళ్ళేరా!" అన్నది.

ఆతరువాత చెప్పినట్టుగానే రాధమ్మ గిరిజ ఇంటికి వచ్చింది. మాట్లాడుతూన్నంత సేపూ కిటికీలవైపు, గుమ్మంవైపు, వీధివైపు అటూఇటూ చూస్తూనే ఉంది. వెళ్లిపోతూ వెళ్ళిపోతూ "మీ అన్నయ్య వెళ్ళిపోయినా డేమిటే? గిరిజా" అని అడిగింది.

"అవునే, నిన్న మెయిలుకే వెళ్లాడు. మద్రాసులో ఆల్ ఇండియా హార్డ్ కోర్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ ఉన్నాయట. వెంటనే రమ్మని ఫోన్ కాల్ వచ్చింది. వంట్లో బాగాలేకపోయినా వెళ్ళాడేవాడు" అన్నది గిరిజ.

రాధ కొంచెం ఏదోలా ఉన్నట్టు కని పెట్టింది. "ఊహుం" అంటూ అటు సేపు తిరిగి నవ్వుతుంది.

* * *

ఎండాకాలం సెలవులు. ఒకరోజు గిరిజకు ఒక ఉత్తరం వచ్చింది రాధ దగ్గర్నుంచి. తన వివాహం నిశ్చయమైందనీ ముహూర్తం పెట్టగానే ఇంకొక ఉత్తరం వ్రాస్తాననీ... పెళ్లికొడుకు గురించి మాత్రం ఏమీ వ్రాయలేదు.

* * *

"ఏమండీ! ఎంతోమందికి యెన్నో వంకలు పెట్టి వద్దన్న మీరు నన్ను చేసుకోవడానికి అంత సులభంగా యేలా ఒప్పుకున్నారండీ?"

"షేక్స్పియర్ యేమని చెప్పాడో తెలుసా? ప్రేమించిన ప్రతీవాడూ మొదటి చూపులోనే ప్రేమించలేదూ?" అన్నాడు

"అంటే మొదటిచూపులోనే ప్రేమలో పడ్డారన్నమాట." ఇంతలో వాళ్లతో చనవుగా తిరిగే రామశాస్త్రి లోపలికివస్తూ "ఎవరండోయ్! మొదటి చూపుల్లోనే ప్రణయంలో పడ్డది?" అన్నాడు నవ్వుతూ.

"ఇంకెవరూ? ఈయనే..."

"ఇంత దానికేరా శ్రీనివాసాన్ని అప్పుడు అలా అన్నావు?"

"ఎవరు ఎవర్ని ఏమన్నారేమిటండీ?" అన్నది రాధ సాకూతంగా.

శ్రీనివాసం పెళ్ళివిషయం దానిమీద గోపాలం ఎగతాళి చెయ్యటం రామశాస్త్రి అంతా చక్కగా వివరించాడు.

"నేను మా అమ్మానాన్నా చెప్పగా విన్నాను."

"అవునులెండి. వాళ్ళే మీకు నచ్చిన అమ్మాయిని మీరు చూసేలా చేసారు. అంతే" అన్నది రాధ.

శాస్త్రికి అర్థంకాక తెల్లమొహం వేశాడు.

"మీకు తెలీదులెండి. మా పెళ్ళికి కారణం మా ఆడపడుచు గిరిజ. వాళ్ల నాన్నగారికి మా నాన్నగారికి ఉత్తరం వ్రాయించింది. క్రిందటి వేసవికి నా ఆనర్స్ పూర్తి కూడా అయిపోవటంతో మా నాన్నగారు కూడా నా పెళ్లికి తొందరపడ్డారు." అన్నది రాధ ముక్తసరిగా. ఇంకా ఎంతో చెప్పవలసినది చెప్పటానికి సిగ్గుపడుతూన్నట్టుగా గోపాలానికి అంతా అర్థమయి సిగ్గుపడ్డాడు. ఇంతకీ రామశాస్త్రికి మాత్రం వాళ్ళిద్దరిది ప్రణయ వివాహం అవునో కాదో అర్థంకావటం లేదు... ★


బొమ్మల కథ
రెడ్డిగారూ— మీ సెలవు అయిపోయే సరికి ఈ ప్రాంతంలో శాఖా తెరుస్తారు. బహుశా మిమ్మల్నిక్కడ వేస్తారేమో—
అలా చేస్తే నేను మళ్ళా సెలవుపెట్టి బదిలీ చేయించుకుంటా
ముబ్బుపట్టి హోరుగాలి వీస్తోంది— జీపు కారులో రాజు, అతని స్నేహితుడు ఇన్‌స్పెక్టర్ రెడ్డి వెడుతున్నారు.
ఎందుకూ భయం! హాయిగా తిరిగ్గా మీ మాజిక్ మీదా హిప్నాటిజం మీదా పుస్తకాలు చదువుకుంటూ కూచోవచ్చుగా—
అది సాగదు— నన్ను నా మాజిక్‌ని హూష్ మాంకాళీ అని మాయం చేసే వాళ్ళున్నారు ఈ ప్రాంతాల్లో. ... చీకటికి తోడు మబ్బు మూసుకొచ్చింది— వాన పడుతుందేమో—
ఆగండాగండి— ఆ వెల్తురేమిటి? కొరివి దయ్యాలంటారు— అవా?
దెయ్యాలూ గియ్యాలూ జాంతానై అంటావుగదా— నీకు కొరివి దయ్యాలేమిటోయ్ —పద— కారెక్కు
ఏదో జాతర అయివుంటుంది గాని తేనిపోని గొడవ మనకెందుకు మనం పోదాం రాజూ. నా మాట విను—
అచ్చా— అలా వింటావూ— సరే— ఆగు— నేనూ వస్తున్నా
ఇద్దరూ ఆ వెలుగు వచ్చిన వైపుకి వెళ్ళారు — అక్కడ......
అరె! బలి! జాతర!— వాళ్ళని వెంటనే....
ష్ ష్!... తొందరపడకు వెర్రివాడా అందులోకి దూకితే ముందు నిన్ను బలేస్తారు..
1


వేలుపిళ్లై
సి. రామచంద్రరావు

దీపావళి కథల పోటీలో

మొదటి బహుమతి పొందిన కథ

రెట్టింపు బరువు వేసుకుని లారీ యాలగిరి కొండ ఎక్కి ఎస్టేటు పెద్దబజార్లో ఆగింది. పేరుకి పెద్దబజారు కాని ప్రొస్పెక్ట్ టీ ఎస్టేటు పెద్ద బజార్లో నాలుగే నాలుగుదుకాణాలు. రెండు కిరాణా దుకాణాలు, ఒక కాఫీ "క్లబ్బు" నాలుగో దుకాణంలో ఒక భాగం మంగలి షాపు, రెండో భాగం బోళ్ళ షాపు, దుకాణాల్లో మనుషులు గుమ్మంలోనుంచి బయటికి తొంగిచూసి, "సామాన్లొచ్చాయ్" అన్నారు. డ్రైవరు దిగి గాలికి లారీ ఇంజను చల్లారడానికి బోనెట్ తెరిచిపెట్టాడు. రెండోపక్క తలుపు తెరుచుకుని గోపాల చెట్టియార్ కులాసాగా నవ్వుతూ కిందికి దూకాడు. అప్పటి కప్పుడే రోడ్డుప్రక్కల కబుర్లు చెప్పుకుంటున్న పనిలేని కుర్రాళ్ళు అయిదారుగురు లారీచుట్టూ మూగారు.

"ఏరా శనిగ్రహాల్లారా, అప్పుడే నేనొచ్చి నట్టు పనికి తయారా?" అని గట్టిగా నవ్వాడు గోపాలచెట్టియార్. లాల్చీ జేబులో నుంచి ఒక కట్టబీడీలు పైకితీసి తలో నాలుగూపంచి పెట్టాడు.

"అగ్గిపెట్టికూడా ఇప్పించండి" అనువుగా అడిగాడు ఒక కుర్రాడు.

"ఓరి కుక్కా, బీడీ ఇచ్చింది కాకుండా అగ్గిపెట్టికూడా తెమ్మంటావా? తీసుకో, ఫో."

అగ్గిపెట్టెతీసి కుర్రాడిచేతులో పెట్టాడు చెట్టియార్. చెట్టియార్ తిట్లలో ఆగ్రహం కాని, అసహ్యంకాని లేదు. అతను వాళ్ళని పలకరించే తీరే అంత.

"మా సోమరిపోతు వెధవల్ని చూడండి," లారీలో ఎత్తుగా వేసిన సమానుల మీద నిశ్చింతగా నిద్రపోతున్న ఇద్దరుమనుషుల్ని చూపిస్తూ అన్నాడు చెట్టియార్, "ఒరే కడలేశా, వాళ్ళని కొంచెంలేపరా బాబూ. మిమ్మల్ని చూసి బుద్ధయినా తెచ్చుకోమంటాను."

కొందరు కుర్రాళ్ళు వర్షంపడితే సామాను తడవకుండా కప్పిన టార్పాలిన్ తాళ్ళని విప్పడం మొదలుపెట్టారు. ఒకళ్లిద్దరు. "ఇరులప్పా, కరుప్పయ్యా," అని నిద్రపోతున్న వాళ్ళనిలేపడానికి ప్రయత్నించారు. గోపాలచెట్టియార్ రేగిన బట్టతలని చేత్తో సరిచేసుకుని, తెల్లటిలాల్చీమీద జరీ కండువాని తడిమి చూసుకుని, సిల్కు అడ్డపంచె జారిపోకుండా ఇంకొకసారి బిగదీసి కట్టుకుని మందహాసంచేస్తూ, వేలుపిళ్లై దుకాణానికి దారి తీశాడు.

"నమస్కారం షావుకారుగారూ."

రోడ్డు కవతలి వైపునవున్న టీ'క్లబ్బు'లో నుంచి మునుసామి గౌండర్ చేతులు జోడించాడు.

"ఏం గిరాకీ, గౌండర్, అంతచేటు అరుస్తున్నావ్, టీనీళ్లు పోస్తావా?"

తమలపాకులు నమిలి నమిలి గారగట్టిన పళ్ళు ఎర్రటి పెదాల్లోనుంచి చూపిస్తూ వేళాకోళం చేశాడు చెట్టియార్. ఏదో విశేషం ఉండాలనుకుని రోడ్డుకిటుపక్కగా వెళ్లాడు.

"ఏమయ్యోవ్, పెద్దమనిషీ, ఈసారి కూడా బాకీ వాయిదా వేసదామని ఎత్తు వేస్తున్నావేమో, కుదరదు." చెట్టియార్ కి హాస్యధోరణిలో మాట్లాడడం అంటే ఇష్టం. నిజానికి అతను బాకీగురించి ఆలోచించడమే లేదు. చెట్టియార్ ప్రతి శుక్రవారం అపరాలూ, కాయగూరలూ, చిల్లర సామానూ లారీలో తీసుకవచ్చి, ఏడుమలై కొండల ఎస్టేట్ల బజార్లలో చిల్లర షావుకార్లకి అమ్ముతూ ఉంటాడు. సరుకులకి వారం వారం ధర వసూలుచెయ్యడం పద్ధతిలేదు. అడపా తడపా, ఎప్పుడు వీలుగా వుంటే అప్పుడు పుచ్చుకోవడమే. బాకీల్లో కొంత భాగం రాకపోయినా నష్టం లేకుండా ధరలు నిర్ణయించుకు అమ్ముతుంటాడు.

"ఎంతమాట సెలవిచ్చారూ, ఈ వారం ఇచ్చేస్తానని చెప్పిం తరవాత మాట తప్పడానికి వీలవుతుందా?" అన్నాడు గౌండర్.

"ఇదెప్పటినుంచి మొదలుపెట్టేవ్ గౌండరయ్యా? అయితే ఇప్పుడు నువ్వు ఆడి తప్పనన్నమాట." గౌండర్ వీపు చరిచాడు చెట్టియార్. అతని వేళ్ల ఉంగరాల దొంతర్లు గౌండర్ ఎముకలకి గుచ్చుకున్నాయి. వీపు తడుముకుంటూ గౌండర్ అన్నాడు.

"కొంచెం టీ తాగిపోతారేమోనని పిలిచాను."

ఈసారి చెట్టియార్ కి నిజంగా ఆశ్చర్యం వేసింది. ఈ పిసినారి గౌండర్ టీ తాగమని అడగడమేమిటి, బాకీఅడిగీ అడక్కుండానే చెల్లించేస్తాననడమేమిటి! తమాషాకి టీనీళ్లు పోస్తావా అన్నాడుకాని నిజంగా తను గౌండర్ దుకాణంలో తాగుదామనికాదు. భోజన పానాలు ఎప్పుడూ వేలుపిళ్లై ఇంట్లోనే చేస్తాడని గౌండర్ కి తెలుసుకదా.

"అబ్బే, ఎందుకూ శ్రమ. నాకోసం వేలుపిళ్లయి చేసి ఉంచుతాడుగా" అన్నాడు చెట్టియార్.

"శ్రమేమిటి, తమలాంటివారికి ఆతిథ్యం ఇవ్వడం కుదరాలేకాని. తమదయ ఉంటే ఇకనుంచి సౌకర్యాలన్నీ నేనే చూస్తాను." కొంచెంసేపు ఆగి గౌండర్ మళ్ళీ అన్నాడు.

"సెందామరై దచ్చిపోయిందిగా."

"ఆ" తన చెవులు తనే నమ్మలేక పోయాడు చెట్టియార్.

"మొన్న శుక్రవారం నే వచ్చినప్పుడు బాగానే ఉంది. ఇంతలోకే ఇంత అన్యాయమా?"

"తమరు వెళ్ళిపోయిన మర్నాడు హఠాత్తుగా పోయింది."

"నే వెళతా." లేచాడు చెట్టియార్.

"వేలుపిళ్ళయి ఇంట్లోలేడు" అన్నాడు గౌండర్.

"ఎక్కడున్నాడు?"

"పోయిన అయిదురోజులుగా ఆ వినాయకుడి గుడిదగ్గిర ఏడుస్తూ పడిఉన్నాడు. పాపం సెందామరై దచ్చిపోడం పెద్దదెబ్బ."

గౌండర్ కులాసాకి కారణం ఇప్పుడు చెట్టియార్ కి అర్థమైంది. ఆ బజార్లో వేలుపిళ్లైకి గౌండర్ కీ పోటీ. ఇద్దరికీ కిరాణా దుకాణం ఉంది. గౌండర్ టీ "క్లబ్బు" కూడా నడుపుతున్నాడు. అయినా అమ్మకంలో వేలుపిళ్లైదే పైచెయ్యి. వేలుపిళ్లై నమ్మకస్తుడనీ, న్యాయస్థుడనీ, మాటమర్యాద కలవాడనీ పేరు. గత మూడుసంవత్సరాలుగా చెట్టియార్ స్నేహం కలిశాక వ్యాపారం బాగా వృద్ధికూడా అయింది. అతనిపచ్చదనం గౌండర్ కి ఎప్పుడూ కన్నెర్రగా వుంటూనే వచ్చింది. ఇప్పుడు సెందామరైపోయి వేలుపిళ్ళయి ఏడుస్తుంటే పోటీలేకుండా వ్యాపారం వృద్ధి చేసుకోడానికి కలలు కంటున్నట్టున్నాడు గౌండర్.

చెట్టియార్ వేలుపిళ్లై దుకాణంలో అడుగుపెట్టేసరికి పనికుర్రాళ్లూ, నలుగురైదుగురు ఎస్టేటు కూలీలూ కలిసి పచ్చీసు ఆడుకుంటున్నారు. చెట్టియార్ ని చూసి లేచినుంచున్నారు.

"దుకాణం తెరవనైనాలేదే" అడిగాడు చెట్టియార్.

"యజమాని తెరవొద్దన్నారు" అన్నాడు పనికుర్రాడు.

చెట్టియార్ వేలుపిళ్లై ఇంట్లోకివెళ్లి లోపలి ద్వారంలోనుంచి కొట్టులో ప్రవేశించాడు. క్యాబేజ్ కాలీఫ్లవర్, బీన్స్, బంగాళా దుంపలూ, ములక్కాడలూ – తను పోయిన

వేలుపిళ్లై

వారం ఇచ్చిన కాయగూరలన్నీ ఎండిపోతూ పడిఉన్నాయి. విప్పినమూటల్లో పప్పూ, బియ్యం ఎలకలు చెల్లాచెదరుచేశాయి. చెట్టియార్ కి వేలుపిళ్లైని తలుచుకుంటే జాలేసింది. పనికుర్రాళ్ల మీద కోపంవచ్చింది. విసురుగా బయటకివచ్చి అరిచాడు.

"యజమాని కష్టాల్లోఉండి కొట్టుతెరవొద్దంటే గంగిరెద్దులాగా తలఊపొట్టి వచ్చేసు అనుకొంటున్నారన్నమాట. ఈ కాయగూరలన్నీ ఎలా ఎందుకూ పనికి రాకుండా పోయాయో చూడండి" ఈపాటికి చెట్టియార్ రాక విని పంచాయతీ పెద్దలు కోళందవేలూ, ఆశీర్వాదం, కొండాయి, ఇంకా ఎస్టేటు కూలీల్లో పెద్దా చిన్నా వేలుపిళ్లై దుకాణందగ్గిర గుమిగూడేరు.

"కుర్రోళ్ల తప్పానేదు. విలుపిళ్లే పనీ మిరా కొట్టుతియ్యవని పట్టుబట్టికూసున్నాడు" అన్నాడు కొండాయి.

"ఇంత గంజినీళ్లయినా పొట్టలో ఓసుకోకుండా గుడికాడ పడిగాపులు కాత్తన్నాడు సత్తాడో ఏమో," అన్నాడు కోళందవేలు.

"నిజంగానా?" అడిగాడు చెట్టియార్.

"నిజంకాపోతే అబద్ధమేటీ? ఎవురనా కూడు అట్టికత్తే సేత్తాడు. ఇంత టీతాగి సెట్టుకొత్తిన్నాడు."

"వినాయకుడిగుడి ఎక్కడో చూపించండి," అన్నాడు గోపాలచెట్టియార్.


అందరూ గుడివైపు బయల్దేరారు.

"ఈ గుడి సెప్పకానేకాదూ విలుపిళ్లేని దనలచ్చిమి వొరించింది" అన్నాడు ఎన్నాసిముత్తు.

"గుడేసేటి, సెందామరై అదుట్టం తేతేటి?" అన్నాడు కొండాయ్.

గోపాల చెట్టియార్ విని ఊరుకున్నాడు. మూడు నాలుగేళ్లగా అతను ఆనమలై ఎస్టేట్లలో వ్యాపారం చేస్తున్నాడు. గత మూడేళ్లల్లోనూ అతనికి వేలుపిళ్లైతో మంచి స్నేహంకుదిరింది. తనూ వేలుపిళ్లై మొదటిసారి కలుసుకోడం, వేలుపిళ్లై సెందామరైని తీసుకురావడం నాలుగయిదునెలల తేడాలో జరిగాయి. సెందామరైకి పూర్వం వేలుపిళ్లైకి ఇంకొక పెళ్లాం ఉండేదట. వేలుపిళ్లై ఎన్నోసార్లు చెప్పిన పాతకథంతా చెట్టియార్ తలలో మెదిలింది.

వేలుపిళ్లై పది పన్నెండేళ్ళ క్రితం వరకూ ప్రాస్పెక్టు టీ ఎస్టేటులో కూలీగా పనిచేస్తూ ఉండేవాడు. ఒకసారి ఎస్టేటు



వెలుగు వాన

కండక్టరుతో మాటామాటా వచ్చి, "నువ్వెంత, నీపనెంత." అని పని మానేసి వ్యాపారంలో దిగేడు. వ్యాపారం అంటే సందుల మీదా వీధుల మీదా కాదు. కొంపకింద ఉన్న పాలగాట్ సంతలో లక్ష్మీవారాలు అమ్ముడై పోగా మిగిలిన ఉలిపాయ, చింతపండు, కాయగూరలూ కొని ప్రొప్రైటర్స్ ఎస్టేటు కూలీలకి లాభాలకి అమ్మేవాడు. అతనంటే కీటని కండక్టరుకి ఇంకా కంటకంగా ఉండేది. అనధికారంగా లైసెన్సు లేకుండా—దుకాణం పెట్టినందుకు అధికారులకి అప్పజెప్పుతానని బెదిరించాడు. కాని, ఇప్పుడున్న దుకాణం కండక్టరుకు జాడ చూచాయగా తెలియకుండానే మాయమైపోయేది. అంగడి చిన్న చేతి సంచీలో ఇరుక్కుపోయేది. తిరిగి కండక్టరు వెళ్లిపోగానే దుకాణం తెరిచేవాడు. ఇలా సాగుతున్నా అతని కిది నచ్చలేదు. అతనిమీద అభిమానం ఉన్న కొందరు కూలీలు ఎస్టేటు మేనేజరు దగ్గరకి పోయి ఇంకొక చిల్లర దుకాణం కావాలని విన్నపం చేసుకొన్నారు. వేలుపిళ్లైకి ఆ దుకాణం నడపడానికి అనుమతి ఇమ్మని కూడా కోరుకున్నారు. ఫలితంగా వేలుపిళ్లై మునుసామి గౌండర్ కి పోటీగా పెద్దబజార్లో అంగడి ప్రారంభించాడు.


ఇప్పటి ఉత్సాహం లేకపోయిందేమో కాని. వేలుపిళ్లై వ్యాపారం అప్పుడు కూడా లాభసాటిగా లేకపోలేదు. ఏడాది తిరగకుండా అతను పెళ్లి చేసుకున్నాడు. తరువాత మూడు నాలుగేళ్లలో భార్యకి మెడ నిండా బంగారపు వస్తువులు చేయించాడు. కంచి చీరలు కొన్నాడు. అద్దాలు అతికిన పందిరిపట్టెమంచం కొన్నాడు. రెండు మూడు కుర్చీలు చేయించాడు. వేలుపిళ్లైకి సిరి అబ్బడంతో తనపేరు చిరస్థాయి చేసుకోవాలని కోరిక పుట్టింది. పేరు శాశ్వతంగా నిలిచే దానం ఏదైనా చెయ్యడానికి నిర్ణయం చేసుకుని ఎస్టేటు కూలీలతో సంప్రదించాడు. వినాయకుని గుడి కావాలని అడిగారు కూలీలు. సరే అన్నాడు వేలుపిళ్లై. ఇలా డబ్బు గుబారా చెయ్యడం వేలుపిళ్లై భార్య పవనాళ్ కి నచ్చలేదు. పవనాళ్ ఇష్టంలేందే వేలుపిళ్లై ఏపని చెయ్యడానికి వీల్లేదు. అంగడి మీద వచ్చే ఆదాయం ప్రతి సాయంత్రం పవనాళ్ లెక్కలుకట్టి తీసుకుని దాచేది. ఇంటి పెత్తనం అంతా ఆవిడదే. అసలు ఆవిడ వేలుపిళ్లై తిండి బట్ట కూడా సరిగ్గా చూడదని వదంతి. అతను గడించిందంతా నగలకీ, బట్టలకీ, పుట్టింటివాళ్ళకీ ఖర్చు పెట్టేదట. దీంట్లో ఎంత నిజముందో దేవుడికే ఎరుక! ఒక్క మాట మాత్రం నిజం. వేలుపిళ్లై పవనాళ్ ఎప్పుడూ కీచులాడుకొంటూ ఉండేవారు. ఒకటి రెండుసార్లు పవనాళ్ మొగుడిమీద కోపగించి మూటాముల్లే సర్దుకొని పుట్టింటికి పారిపోయింది. తిరిగి రెండు మూడు వారాల తరువాత వచ్చినప్పుడు వేలుపిళ్లై ఏలుకోనని భీష్మించి కూర్చున్నాడు. అప్పుడు ఎస్టేటు కూలీలు పంచాయతీ ఏర్పాటుచేసి. పవనాళ్ ని మందలించి ఇద్దరికీ రాజీ కుదిర్చారు.

పవనాళ్ తో వేలుపిళ్లై గుడి విషయం

పామొలివ్ సౌందర్య రక్షణ

మీ దేహకాంతికి క్రొత్త శోభనిస్తుంది!





భారతదేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములతో తయారైనది!

మీ దేహకాంతికి క్రొత్త శోభను చేకూర్చుకోగలరు. పామొలివ్ సౌందర్య రక్షణతో దానిని ఎంతో మృదువుగా, తాజాగా ఉంచుకోండి.

పామొలివ్ సబ్బుతో మీరు మొట్టమొదటి సారి తోముకొంటే అది చర్మమును శుభ్రపరుస్తూనే దానిని మనోహరముగా చేసినట్లు చూస్తారు. భారతదేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములు చేసిన పామొలివ్ సబ్బు ఎంతో సౌమ్యమైనది మరియు శుద్ధమైనది. దాని సమృద్ధియగు మీగడవంటి నురుగు దేహమును నిర్మలముగా చేసి మీకు క్రొత్త శోభను చేకూరుస్తుంది. పామొలివ్ సబ్బును వాడితే మీ చర్మము మృదువుగా, యవ్వనవంతముగ మరియు సొగసుగా అగుట చూస్తారు.

పూర్తిగా సౌందర్యముగా కనపడుటకు పామొలివ్ సబ్బుతో స్నానము చేయండి!

PBO.G.13 GT T.

వేలుపిళ్లై

కదిపినప్పుడు ఆవిడ విరుచుకుపడింది.

"నా ఇల్లు గుల్ల చెయ్యడానికి చూస్తున్నావు," అంది. "నా పిల్లలు చాలినన్నాళ్లు లేకపోయినా ఆనందించాలనుకొంటున్నావు" అని అరిచింది. అప్పటినుంచి కొన్నాళ్లు అతనికి వేళకి స్నానానికి నీళ్ళుపెట్టడం, భోజనపదుపాయం చూడడం మానేసింది. ఇంకొక విషయం ఏదైనా అయితే వేలుపిళ్లై పట్టు విడిచేసేవాడు. ఇది దేవుడుతో పని. వినాయకుడి గుడికట్టిద్దామనుకున్న తరువాత తిరుగులేదు. తప్పు లెక్కలు చూపించి, కొందరు ఖాతాదారులతో లోపాయకారీగా ఒడంబడికలు చేసుకునీ, తన అవసరాలు తగ్గించుకొనీ, ఆదాచేసిన డబ్బుతో గుడి కట్టడం ప్రారంభంచేశాడు. చాలా కాలం వరకూ ఈ విషయం పద్మావతి చెవిని పడనియ్యలేదు. చివరకి ఆవిడకు తెలిసినపుడు ప్రళయం బద్దలయింది. ఒకవారం రోజులు వేలుపిళ్లై టీ "క్లబ్బు"లో ఆకలి దప్పికలు తీర్చుకున్నాడు. ఆనాటినుంచీ వేలుపిళ్లై చేతిలో డబ్బులాగడం మానేసింది. అప్పటికి గుడి ఉపరిభాగం తయారైఉంది. నిజానికి దాన్ని గుడి అనడానికి వీల్లేదు. అసలు వేలుపిళ్లై సంకల్పం కూడా వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, దాన్ని ఎండావానల నుంచి కాపాడేందుకు చిన్నగోపురం కడదామని. అందుకు అనుగుణంగా ముందుగోపురం లేచింది. మధురైనుంచి నలుగురు శిల్పుల్ని పిలిపించి పని పూర్తిచేయించాడు వేలుపిళ్లై. చిన్నకొండ మీద వంద అడుగులు చదునుచేసి ఆరడుగుల చదరంలో గోపురాన్ని లేవదీశారు. మూడడుగుల ఎత్తున అరుగు; దానిమీద నలుగు రాతిస్తంభాలు; ఆ స్తంభాలమీద చిన్నగోపురం. గోపురం మీద రంగురంగుల విగ్రహాలు; శివుడు, వినాయకుడు, నంది, మూషికం, ఏనుగులు. ఆ విగ్రహాలకింద పెద్ద అక్షరాలతో "వేలుపిళ్లై ధర్మం" అని చెక్కడం. దాని పక్కన దానంచేసిన సంవత్సరం, తేదీ. రోజూ నాలుగయిదు సార్లు వెళ్లి తనపేరు చూసుకుని మురిసిపోయేవాడు వేలుపిళ్లై. ఇంతవరకూ వచ్చినతరువాత విగ్రహం ప్రతిష్ఠించడానికి డబ్బులేకపోవడం అతన్ని క్రుంగదీసింది.

విగ్రహం ప్రతిష్ఠించడం అంటే మాటలతో పనికాదు అన్నారు, అతను సంప్రదించిన బ్రాహ్మణులు. వినాయకుని ప్రతిష్ఠ శాంతి కోరుతుంది. నాలుగయిదు వేల రూపాయలైనా కావాలి. తనదగ్గిర పట్టు



★ వేలుపిళ్లై ★

...ముని పది రూపాయలైనా లేవు. విచారంతో కృశించిపోతున్న వేలుపిళ్లైకి ఎవరో ఒక ఉపాయం చెప్పారు. ఒకసారి ప్రతిష్ఠించిన విగ్రహాన్ని దొంగిలించి తీసుకువచ్చినట్లయితే శాంతి అవసరంలేదు. అందరి మంచి కోసం చేసినపని దొంగతనంలోకి లెక్కకి రాదు. పైగా, గర్భగుడిలో విగ్రహాన్ని దొంగిలించడంలేదు. ఏ పెద్ద శివాలయంలోనో బయట నిరాదరణగా పడిఉన్న విగ్రహాన్ని ఎరకుంటున్నాడు. గుండె దిట్ట పరుచుకుని కొన్నత్తూరు శివాలయం ఆవరణలో వినాయక విగ్రహాన్ని తీసుకురావడానికి నిశ్చయం చేసుకున్నాడు. దానికి మాత్రం తక్కువ అవుతుందా? ముగ్గురు నలుగురు తోడులేకుండా రాత్రిపూట విగ్రహం సంగ్రహించడం వీలయే పనికాదు. శాంతి అక్కరలేకపోయినా సాధారణంగా, శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించడానికీ, బీదసాదాకి అన్నదానం చెయ్యడానికీ వెయ్యి పదిహేనువందలకి తక్కువ కాదు. తల ఆలోచనలతో బద్దలు చేసుకున్నాడు వేలుపిళ్లై.

తనకున్న ఆస్తిఅంతా పెళ్ళాం మెళ్ళో ఉంది. నగలు తాకట్టుపెట్టి ఈ సమయంలో ఆదుకుంటే నెమ్మదిగా విడదీసుకోవచ్చు. పళనాళ్ ఒప్పుకుంటుందనే ఆశలేదు. శుభకార్యంకోసం చిన్న అబద్ధం ఆడడంలో తప్పులేదని సమాధానపడ్డాడు వేలుపిళ్లై. మంచి పొలం అమ్మకానికి ఉందనీ, కొనడానికి అప్పుగా రెండువేలు అవసరంగా కావాలనీ పళనాళ్ తండ్రి రాసినట్టు జాబు రాసి పోస్టు చేశాడు. మర్నాడు పళనాళ్ ఉత్తరం చదివి వినిపించుకున్నప్పుడు, అప్పు దగ్గర ఆపి కోపం అభినయించాడు. ఆనాడూ మర్నాడూ పళనాళ్ అతనికి తియ్యటి మాటలు చెప్పినది. అతను స్నానం చేసి వచ్చినప్పుడు వీపు రుద్దింది. తమలపాకులకి సున్నం రాసి ఈనెలు తీసిఇచ్చింది. ఎన్నో విధాలుగా అతన్ని సుముఖుణ్ణి చేసుకోడానికి ప్రయత్నించింది. బెట్టు చేసి చివరికి నగలు తాకట్టు పెట్టడానికి సమ్మతించాడు వేలుపిళ్లై.

నగలు చేత బట్టుకుని ముగ్గురు నమ్మిన స్నేహితులతో వేలుపిళ్లై కొన్నత్తూరు ప్రయాణం అయ్యాడు. దారిలో పొల్లాచీలోని మార్వాడీదగ్గర నగలు తాకట్టుపెట్టి, డబ్బు అడ్డపంచె జారిపోకుండా పెట్టుకున్న వెడల్పాటి తోలుబెల్టుకి ఉన్న రహస్యపు అరలో దాచుకున్నాడు. మళ్లీ నలుగురూ ప్రయాణం సాగించారు. కొన్నత్తూరు చేరుకునే సరికి రాత్రి పదకొండుగంటలయింది. తరాసరి శివాలయానికి పోయి వినాయకుని విగ్రహాన్ని పెకలించి భద్రపరుచుకుని బయటపడ్డారు. అంతా సవ్యంగా జరిగిపోయిందని నలుగురూ సంతోషంగా కబుర్లాడుకుంటున్న సమయానికి తమపక్కనుంచి ఎవరో దూసుకుపోయారు. వెనక కొంచెం దూరంలో కొందరు, "దొంగ, దొంగ, పట్టుకోండి" అని అరుస్తూ తరుముతున్నారు. వేలుపిళ్లైకీ స్నేహితులకీ పరిస్థితి అర్థమైంది. తాముకూడా పలాయనం చిత్తగించడం ఉత్తమం అనిపించింది. స్నేహితులు ముగురూ యౌవనంలో ఉన్నవాళ్ళు, బాగా పరిగెత్తగలిగారు. వేలుపిళ్లైకి యాభై దాటిన దేహదార్ఢ్యం సన్నగిల్లింది. దానికి తోడు చేతిలో బలువైనవినాయకుడి విగ్రహం. కొన్ని గజాలు వెళ్లేలోపలే అతనికి ఆయాసం వచ్చేసింది. పరుగు మానేసి ఇటూ అటూ పరికించి చూశాడు. వీధి మురికికాలవకి అవతలవైపున గాలికి ఎగిరిపోయేలాఉన్న గుడిసె చూచాయగా కనిపించింది. ఏమయితే అయిందని దాంట్లో దూరాడు. గుడిసె లోపలికి పోలేదు. తరుముకువస్తున్న జనం గుడిసె దాటిపోయిన కొంతసేపటికికాని అతను ఏమి చెయ్యడానికీ ధైర్యం చెయ్యలేదు. నెమ్మదిగా బీడీ అంటించి, అగ్గిపుల్ల వెలుగులో గుడిసెని పరిశీలించడానికి ఉపక్రమించాడు. ఏమీ అంతుపట్టకుండానే అగ్గిపుల్ల ఆరిపోయింది. బీడీ ఎగపీల్చి ఆ కాంతిలో ఆకారాలు గుర్తుపట్టడానికి ప్రయత్నించాడు. కొంతసేపటికి విసుగుపుట్టి గుడిసెలో అటూ ఇటూ తిరగడం ప్రారంభించాడు. గుడిసెమూలనుంచి ఆడగొంతు అడిగింది.

"ఎవరు నువ్వు?"

ఆ గొంతులో తొందరకాని భయంకాని లేవు. వేలుపిళ్లైకి కొంత ధైర్యం వచ్చింది.

"ష్, మాట్లాడకు," అన్నాడు.

ఈసారి అగ్గిపుల్ల వెలిగించి, "దీపం ఎక్కడ?" అని అడిగాడు.

"దీపంలేదు," అంది గొంతు.

వెలిగించిన అగ్గిపుల్ల ఆమె మొహందగ్గర ఉంచి అడిగాడు.

"నువ్వొక్కదానివేనా ఉంటేది?"

"అవును."

అగ్గిపుల్ల ఆరిపోయింది. వేలుపిళ్లై ఇంకొకటి వెలిగించలేదు. చీకట్లో తన కథ చెప్పాడు. రాత్రికి ఒకమూల పడుకోనిస్తే మర్నాడు వెళ్ళిపోతానన్నాడు.

"ఒకమూల పడుకొని ఉండడు. వచ్చిగా, సెందామరైకౌగిట్లో ఒదిగిపడుకుని గడిపి ఉంటాడు. ముసలాడు సరిగ్గా చెప్పడు."

(55 వ పేజి చూడండి)

పుత్రోత్సాహం

చక్ర

కన్నీరు కారుస్తున్న తల్లిలా వుంది ప్రకృతి. మబ్బులు కమ్ముకుంటున్నాయి. దారి సరిగా కనబడటం లేదు.

"వర్షం ప్రారంభమైంది.

అయినా, యిల్లువదలి బయలుదేరిన సాయి నడుస్తూనే వున్నాడు. పోగా పోగా రైలు పట్టాలు వచ్చాయి. వాటి వెంట వెళ్ళాడు. స్టేషన్ వచ్చింది. ప్లాట్ ఫారం మీద కూర్చున్నాడు.

మనస్సు గతంలోకి వెళ్ళింది...

ఆరోజు!

అందరూ తనను అదృష్టవంతుడన్నారు. ...ంతో ఆస్తి వచ్చిందన్నారు.

ముగ్గురు ఆడపిల్లల తరువాత ముగ్గురు మగపిల్లలలో రెండవవాడు సాయి. తలిదండ్రులు కడుపులు మాడ్చుకొని ఎలాగో పిల్లలను బ్రతికించుకొంటూ వస్తున్నారు.

"తిండికి బట్టకూ లోపంలేకుండా యింత ఆస్తి వుంది. నా కడుపున పుట్టినవాళ్ళల్లో నీవైనా సుఖపడు తండ్రీ!" అని తల్లి యిక మాట్లాడలేకపోయింది.

"సరే అమ్మా" అని సాయి గద్గదికంగా అన్నాడు.

"మా తండ్రికి ఎంత గ్రహింపు!" అంటూ దగ్గరకు తీసుకుంది. వెచ్చని కన్నీటిబిందువులు తలపై రాలాయి.

తండ్రి ఆర్ద్రనయనాలతో స్పష్టంగా చలించటం తాను చూశాడు.

స్వీకారం నాడు తలిదండ్రులు తమస్థానంలో పార్వతమ్మగారిని, విశ్వనాథంగారిని కూర్చోబెట్టి తనను వాళ్ళ చేతుల్లో వుంచారు.

గంభీరమైన మంత్రార్థం తెలియకపోయినా, లీలగా అంతా తెలిసినట్లే అనిపించింది సాయికి. వాళ్ళనే తమనుగా భావించి, సంతానంలేని వాళ్ళ కొరతను తను తీర్చగలనని తలిదండ్రుల కోరిక.

ఒక ఉదయం, కొత్త తల్లి, తండ్రి తనను వెంటతీసుకొని బయలుదేరారు. వాళ్ళ యిద్దరి మధ్య బండిలో తాను కూర్చున్నాడు. పండువంటి ముత్తయిదువను బండికి ఎదురు రమ్మని "యిక సాగనీ రామన్నా!" అన్నారు బండివాణ్ణి.

ఎద్దుల మెడల గంటలు, మువ్వలు శ్రావ్యంగా మ్రోగి బండి కదిలింది. అమ్మా నాన్నా కొంతదూరం బండిలో వచ్చి కన్నీటితో భారంగా ఆగిపోయారు.

బండిలోంచి దుమికి అమ్మా నాన్నా దగ్గరికి పరిగెత్తి "నేను వాళ్ళతో వెళ్ళను. మీతోనే వుంటాను. వాళ్ళ ఆస్తి వద్దు. ఏమీ వద్దు" అనాలనుకున్నాడు. కాని, "మా తండ్రికి ఎంత గ్రహింపు!"



అన్న అమ్మమాటలు జ్ఞాపకానికి వచ్చి కదల కుండా కూర్చున్నాడు.

బండి మలుపు తిరిగి ఊరుదాటి చేల మధ్యగా పోతోంది. వేణుగోపాలస్వామి వారి ఆలయం, ధ్వజస్తంభం, ఆంజనేయ స్వామివారి మందిరం పక్కనేవున్న కోనేరు, [illegible] దిగుడుబావి, ఒక్కొక్కటే వెనుక కదిలిపోయి మాయమైపోతున్నాయి.

బండి చక్రాల క్రింద [illegible] ఇసుక చప్పుడు చేస్తోంది, ఎండిపోయిన వాగులోంచి పోతోంది బండి—ఆ వాగులోని తియ్యని నీటి ఊటలు జ్ఞాపకానికి వచ్చాయి.

తానూ, తన స్నేహితులూ తిరిగి ఆడుకున్న ఆ చేలు, దూరంగా కనబడుతున్న ఆ కొండగుట్టలు!

అమ్మా నాన్నా సరే సరి—ఆ వాతావరణం, ఆ ఆలయం, మంటపం, దిగుడుబావి, మందిరం, కొండలు, వాగు, చేలు అన్నీ ఆత్మీయమైనవేనని తెలిసివచ్చి దుఃఖం కొండలు కొండలుగా ముంచుకొచ్చింది.

దీపావళి కథల పోటీలో

ఈ రోజో!

దీపాలుపెట్టి కొంచెం సేపయింది. "కాయీ" అని పిల్చారు విశ్వనాథంగారు.

కాయి వచ్చాడు.

"విను" అని వ్రాసి తెచ్చిన చిత్తుప్రతిని చదివి వినిపించారు. పాతిక వేల రూపాయలు తీసికొని "కొడుకు" అన్న సంబంధాన్ని వదులుకొంటున్నట్లు సారాంశం.

అతని నోట్లో [illegible]. కన్నీరు [illegible] లేదు.

ఆనాడు తలిదండ్రుల హృదయాల్లో పె... పెద్ద అలలు లేచి విరుచుకుపడ్డప్పటి ఘోష ఈనాడు అతని చెవులను బద్దలు చేయసాగింది.

ఇంతలో రైలువచ్చి అతని ఘోర



ప్రతీక్ష

స్మృతికి భంగం కలిగించింది. రైలు ఆగింది. రైలులో కూర్చున్నాడు. కదిలిపోయింది. పోతున్నది ఎక్కడికో, ఎందుకో అతను ఆలోచించుకోలేదు.

* * *

ముద్దు లొలికే చిన్నపిల్లల ముఖాలు చూచినా, వచ్చీరానివాళ్ల తియ్యనిమాటలు విన్నా తనకా భాగ్యం లేనందుకు తపించిపోయేది పార్వతమ్మగారు. చిన్ని కాళ్ళూ చేతులూ యాంత్రికంగా కదిలించడం మాత్రమే తెలిసినబిడ్డ, తల్లిని చూసినప్పుడల్లా పొందే ఆనందోద్వేగం ఆమెను తీరని ఆలోచనల్లో ముంచేది.

నిండు పొగురుతో పొలంనుంచి పరుగెత్తుకుంటూ వచ్చిన తల్లి దగ్గరకు పోవడంకోసం తొందరపడే లేగదూడ, సుఖంగా సగం కళ్లు మూసికొని, పాలు తాగుతూ అల్లరిచేసే కూనలను తృప్తిగా చూసుకుంటూ మాతృత్వ మాధుర్యాన్ని అనుభవించే తల్లి పిల్లీ, ఎటు చూసినా మాతృప్రేమతో, కలకలలాడే యీ విశాలప్రపంచం ఆమె కొరతను మరింత అగాధంగా చూపెట్టేది.

విశ్వనాథంగారుమాత్రం ఆ కొరత వున్నట్లు ఎప్పుడూ కనపడలేదు.

"ఇంత సంపాదించుకుంటున్నందుకు ఒక్క నలుసు ఏర్పడివుంటే యెంత బాగుండేది!" అని ఎవరైనా అన్నప్పుడు విశ్వనాథంగారు కుష్కంగా నవ్వి "ఆ నలుసులు ఏర్పడ్డ వాళ్ళను ఒకొక్కరిని చూస్తుంటే లేనివాళ్ళపనే నయం అనిపిస్తోంది" అనేవారు.

పార్వతమ్మగారికి భర్తధోరణి కష్టంగా వుండి "వారు పైకి అలాగే అంటారు లెండి" అనేది—ఎవరైనా తన భర్తకు హృదయం లేదనుకొనిపోతారేమోనని ఆమె భయం.

"కొరత ఎందుకుండదులెండి! పైకి ఏకాని"

"ఎందుకేమిటి కొరత"

"పగలంతా ఆఫీసులో కాలం గడిచే వాళ్ళకు ఏ కొరతుంటేమాత్రం ఏం వస్తుంది మనస్సుకు?"

"కాదు, కొరత వుందని లక్షసార్లు అనుకుంటే వచ్చేదేమిటి?"

"వచ్చేదేమీ లేదు కాని అయినవాళ్లల్లో బుద్ధిమంతుణ్ణి చూసి దగ్గరికి తీసుకొని ముద్దూ ముచ్చటా తీర్చుకోవచ్చు. ఒకడికి ఆధారం చూపినట్లూ అవుతుంది, వంశమూ నిల్చినట్లవుతుంది."

పార్వతమ్మగారి కళ్ళలో ఆశ మెరసింది.

విశ్వనాథంగారు మౌనం వహించేవారు.

ఉద్యోగం చేసి యిప్పుడిప్పుడే రిటైరైన విశ్వనాథంగారికి ఎంతో ఇబ్బంది వచ్చిపడింది.



పుత్రపణ

నెలనెలకు పెద్ద పెన్షన్ దొరుకుతోంది.

కొంతకాలానికి ఎలాగయితేనేం పార్వతమ్మగారి తపస్సు ఫలించి విశ్వనాథం గారు స్వీకారానికి అంగీకరించారు.

స్వీకారం నాటినుంచి సాయి పార్వతమ్మ గారిని 'అమ్మా' అనీ, విశ్వనాథం గారిని 'నాన్నగారూ' అనీ పిలుస్తున్నాడు. 'అమ్మా' అని పిల్చిన సాయిని చూసినప్పుడు నిజంగా తన కొడుకేనేమో నన్నభ్రమ పార్వతమ్మ గారికి! 'బాబూ' అని పదిసార్లు పిలిచి కన్న కొడుకును పిలుస్తున్నప్పటి మధురానుభూతి పొందేది.

అన్నం, కూరలూ వడ్డించి, దగ్గరకూర్చుని నిమిషనిమిషానికి నెయ్యి వడ్డిస్తూ, 'ఇంకా కొంచెం కొంచెం" అంటూ తినిపించేది. ప్రతిచిన్న విషయంలోను ప్రేమవాత్సల్యాలు ఆమెలో తొణికిసలాడుతూ వుండేవి.

వాళ్ళతో, వీళ్ళతో "అబ్బాయి" సద్గుణాలను గురించి అదేపనిగా చెప్పేది. తల్లి నికావాలని ఎంతగా తపించిందో అంతగా సంతృప్తినీ ఆనందాన్నీ పొందింది. పెట్టుపోతల్లో, ప్రేమలో తల్లిని మరపించింది. సాయి తన కొడుకు కాదన్న సంగతి ఆమెకు గుర్తు వచ్చేది కాదు.

కోడలు వచ్చింది.

"నువ్వు వుండు, యిలా యివ్వు. ఈ కాస్త పని నేను చూసుకుంటాను. అబ్బాయికి ఏమైనా కావాలేమో కనుక్కో" అంటూ చేతిలోని ప్రతిపనికి అడ్డుపోయేది.

ఆమె జీవితంలోకి వచ్చిన యీ తియ్యని అనుభవాలు ఆమెను పులకింపజేశాయి. కొడుకూ, కోడలూ ముచ్చట తీరింది కనుక మనుమల్నీ, మనుమరాళ్ళ ముచ్చట తీరటం ఎప్పుడా అని ఎదురు చూడసాగింది.

తన సంతృప్తితో, సంతోషంతో భర్త ఎంతవరకు అనుసరిస్తున్నాడో వెనక్కు తిరిగి చూసుకోడానికి ఆ అవ్యక్తానందంలో ఆమెకు తీరికేదీ? తనతోపాటు భర్తకూడా ఆనందానుభూతిని పొందుతున్నట్లే ఆమె నమ్మకం.

మళ్ళీ ఆమె కోరిక నెరవేరింది. ఇంట్లో నూడిదెలు, బారసాలు, నామకరణం వైభవంగా జరిగాయి. మనుమనికి ముద్దుముచ్చటలు, అన్నప్రాసన, గడపలు దాటేటప్పుడు గారెలు అరిసెలు—ప్రతిముచ్చట జరిపింది.

ఆమె పొందుతున్న ఆనందం విశ్వనాథం గారు పొందటం లేదు. భార్య కోరిక తీర్చటం కోసం దత్తుకు అంగీకరించారు. సాయి తన కన్నకొడుకు కాదు అన్న విషయం ఆయనకు ప్రతిక్షణం జ్ఞాపకంలో వుండేది. తన కష్టార్జితాన్ని అనుభవించటానికి కృష్ణమూర్తిగారి కొడుకూ, పురుషోత్తం గారి కూతురూ వచ్చారన్న కఠినసత్యం ఆయన కళ్ళముందు వికృతపరిహాసం చేసేది.

పల్లెటూరి యువకుడుగా వచ్చిన సాయి

నాగరికత వేపు పురోగమిస్తూ వుండటం విశ్వనాథంగారు పరిశీలనగా చూడటం ప్రారంభించారు. తన జీవితంలో ఎన్నడూ తాను కోరనివి సాయి వివ్వరచుకొంటున్నాడు. విలువైన దుస్తులు, వాచీ, సైకిలు, పుస్తకాలు, స్నేహితులు, పత్రికలు,...

ఆయన మనస్సు ఖర్చుకు బాధపడటం మొదలు పెట్టింది.

తన జీవితానికంతకూ మూడే మూడు కోట్లు సరిపోయాయి. ఇంకా ఉపయోగపడుతూనే వున్నాయి. రోజుకు ఒకసారి చొప్పున తీస్తే కొండంతదీ తరిగి పోతుంది. సంపాదించిన వాడికి కాని డబ్బువిలువ తెలియదు. ఇంతకూ చివరకు అగుపాజ్ఞలలో వుంటాడని నమ్మకం ఏమిటి?— పార్వతి కన్నీరు తనను యీ స్వీకారానికి అంగీకరింపచేసింది. పార్వతి కేమి తెలుసు దాని? పట్టి పిచ్చిది. ఈ లోకుల రంగులో యితరుల సంగతులు? ఏదో మేలుకోరుతున్నట్లు సలహాలు! తాను స్వయంగా వెనుక ముందులు తరచి చూసుకోడానికి లేకుండా మాటల గారడీలో పడిపోయాడు.

కోడలు తానొక రాణి ననుకొంటుంది!

ఎంత పెంచినా ఎవరి కొడుకంటుంది యీ ప్రపంచం? కన్నతల్లిదండ్రుల పేర్లే చెపుతుంది.

వొళ్ళు మండిపోయేది.

పడక-కుర్చీలో అరమూత కన్నులతో పడుకొని యీ ఆలోచనలతో సతమత మౌతుండేవారు విశ్వనాథంగారు. చివరకు, "యీ తెచ్చి పెట్టుకున్న జంజాటాన్ని వదిలించుకొంటేగాని నిద్రపట్టేట్టు లేదు" అనుకొని ఆ సాయంత్రం వెళ్లి వకీలుతో సలహాపడి తయారుచేసుకొని వచ్చిన చిత్తు ప్రతినే సాయికి ఆ రాత్రి యిల్లు వదిలిపోయే ముందు చదివి వినిపించారు.

అలా వెళ్ళినసాయి ఆరు నెలలు తరువాత ఒకనాటి అర్ధరాత్రి వేళ మామగారి తలుపుతట్టాడు. "ఇంత పొద్దుపోయి ఎవరా?" అనుకుంటూ పురుషోత్తంగారు తలుపుతీశారు. ఆయన ఆశ్చర్యానికి అంతులేదు! దుఃఖం, ఆనందం—యీ రెంటితో ఆయన కళ్లు చెమ్మగిల్లాయి.

భార్యను సంతోషంతో వణుకుతున్న గొంతుతో పెద్దగా "సాయి వచ్చాడే" అని కేక వేసి అతని చేయిపట్టుకొని అడుగులు తడబడుతూండగా తీసికెళ్లి కుర్చీలో కూర్చోపెట్టారు.

శివకమ్మగారు సరళను నిద్రలేపింది. సరళ "మీ బావగారు వచ్చారు" అంటూ చెల్లెలను లేపింది. "నాన్నగారు వచ్చారు" అంటూ కొడుకును లేపింది. అందరి ముఖాల్లో ఆశ్చర్యం, సంతోషం మెరసిపోయాయి.

సంతోషంవల్ల ఆ రాత్రి ఎవరికీ నిద్రపట్టలేదు. భళ్లున తెల్లవారేవరకు ఏవో మాటలు. బాబుకూడా చెపుతున్నాడు తండ్రికి.

అందరికంటె తక్కువ మాట్లాడిందిసరళ. ఆమె పొందిన ఆనందానికి గభీరసముద్రమంతలోతు, ఆకాశమంత విస్తీర్ణం, వెన్నెలంత స్వచ్ఛత ఆ యిల్లు క్షణంలో తేరుకొని కళకళ్లాడింది.

సూర్యుడు ఉదయించాడు. స్నానాలు, కాఫీలు అయ్యాయి సాయి పెంపుడు తలిదండ్రుల యింటికి వెళ్లాడు. పురుషోత్తం కనకమ్మగారు నవ్వుకున్నారు.

సాయితో విశ్వనాథంగారు ముక్తసరిగా మాట్లాడారు. తరువాత పార్వతమ్మగారిదగ్గర కెళ్లి కూర్చున్నాడు. ఆమెకు కన్నీరు ఆగలేదు. అతనికళ్లు చెమ్మగిల్లాయి.

"వెళ్లేముందు నాతో మాటమాత్రం చెప్పకూడదా బాబూ?"

"నాన్నగారికి మేము వుండటం యిష్టం లేదు" యిక మాట్లాడలేక వూరుకున్నాడు.

"నీవలా వెళ్లిపోవటం నాకెంతో దుఃఖాన్ని కల్గించింది: నా మనస్సు ఎంత బాధపడుతోందో నీకేం తెలుసు బాబూ..."

"నాకుమాత్రం ఎందుకు తెలియదమ్మా!"

ఇద్దరికంఠాలు దుఃఖంతో నిండి ఉన్నాయి. ఇద్దరూ మాట్లాడలేకపోయారు.

కొంతసేపు నిశ్శబ్దం.

"మళ్ళీ వస్తాను" అంటూ సాయి ఇవతలికి వస్తూండగా విశ్వనాథంగారు పిలిచి "రేపు ఆ కాగితాలు పూర్తిచేద్దాం. పైకం సిద్ధంగా ఉంది" అన్నారు.

సాయి ఏమీ పలకలేదు.

మర్రోజు ఉదయమే సాయికోసం విశ్వనాథంగారు కబురుచేశారు. రాతకోతలు పూర్తిఅయ్యాయి. పైకం ముట్టినట్లు సాయి సంతకం పెట్టేశాడు. విశ్వనాథంగారు ఇరవై అయిదు వేలు సాయిచేతికి యిచ్చారు. సాయి ఆ నోట్లకట్టలను మళ్ళీ ఆయనముందే ఉంచేసి బయటికి నడిచాడు.

పార్వతమ్మగారు భర్తను ప్రాధేయపడుతూండటం, "నోరుమూసుకుని అవతలికివెళ్లు" అని విశ్వనాథంగారు కసరుకోవటం సా వినిపించింది.

ఎక్కడికి వెళ్ళవద్దన్న మామగారిమాట వినకుండా భార్యను, పిల్లవాణ్ణి తీసికొ వూరికి ప్రయాణమైనాడు.

ఊరికి వెళ్ళేముందు విశ్వనాథంగారింటి వెళ్ళి "అమ్మా" అని పిలిచాడు. అతనిగొం జీరపోయింది. ఆమె కన్నీరు కారుస్తూం హృదయాల్లోని ప్రేమవాత్సల్యాలను వ్య పరచుకోవడానికి లేకుండా ఏదో కఠిన నం అమల్లో వున్నట్లు బాధపడ్డారు.

"ఊరికివెళ్ళుతున్నాం,అమ్మా" అన్నా

ఆమె ఏమీ మాట్లాడలేక పోయిం అతికష్టంమీద "మంచిదినాయనా" అన్న

విశ్వనాథంగారి దగ్గరికి వెళ్ళాడు. గొం పెగలేదు. "నాన్నగారూ" అన్నా ప్రయత్నపూర్వకంగా, ఆనాడు కన్నతం కన్నీటితో కపించటం జ్ఞాపకానికి వచ్చి

ఈను ఎవరికి సంబంధించినట్లు? ఎ సంబంధించనట్లు?

విశ్వనాథంగారే పూర్తిచేశారు "మంచిది, వెళ్లిరండి."

సాయి తలవంచుకొని బయటికి నడిచా

భార్యనూ, కొడుకునూ తీసికొని వూ వెళ్ళి నౌకరీ చేసుకుంటూ, స్వంతకాపు నిర్వహించుకుంటూ వెళ్ళుతున్నా పురుషోత్తంగారుకూడ కుమార్తె సంసారా ఒకకంట కనిపెట్టే వున్నారు.

అతను చేస్తున్న ఆ చిన్న నౌకరీకి చిక లేమీ లేవు, కాని, అతని హృదయం వుండుండి కుములిపోతోంది...విశ్వనాథం తనను ఎందుకు దగ్గరికి తీసినట్లు? ఎం వెళ్ళగొట్టినట్లు?

వాళ్ళు పెద్దవాళ్ళయ్యారు. తనవ వాడు కనిపెట్టుకొని వుండవలసిన సమయ తాను మొండికి పడి ఆయనదగ్గరకు రాకుండా వున్నట్లయితే బాగుండేది "పో" అని మెడబట్టి నెట్టూవుంటే, ఈ పట్టుకొని వ్రేలాడటం కూడా మంచిదేమో!

★ పత్రేపకం ★

ఈ విధమైన ఆలోచనలతో బాధపడటం తని మనస్సుకు అలవాటైపోయింది.

మనశ్శాంతికోసం బిడ్డను దగ్గరకు పిలిచి అడిగేవాడు - "నాన్నమ్మదగ్గరికి పోదామా, పాపా!"

"ఆ, పోదాం......'కూ' బండెక్కి పోదాం. అమ్మతో చెప్పతా" అని "కూ" అని కూస్తూ చిన్ని కాళ్లూ చేతులు తిప్పుకుంటూ "జిగ్ జిగ్ జిగ్" అంటూ రైలులా ఆడుతూ తల్లి దగ్గరికి పోయేది.

అతని మనస్సు కెంతో శాంతి దొరికినట్లు

(63 వ పేజీ చూడండి)

దీపావళి కథలపోటీలో
కన్సొలేషన్ బహుమతి
పొందినకథ

విధి

అవసరాల
రామకృష్ణరావు

ప్రసాదు రైలు కిటికీలోంచి పైకి చూస్తున్నాడు. కురవని కారుమేఘంలా అతని గాంభీర్యం అతనికే అసహ్యం వేసింది. నీరసంగా గెడ్డం తడుముకున్నాడు. లేనిగెడ్డం లేనిపోనిమీసం అతనికి మరీ చికాకనిపించింది. 'ఇంతదూరంవచ్చి తనుచేసిందేమిటి? ఇంకా ఎందుకీ లేనిపోని వేషాలు?' అతని దృష్టి తలుపుమీద అంకెమీద పడ్డది. అరెరె ఇది ఫస్టుక్లాసా? అని నాలుక కరుచుకున్నాడు. అంతకంటె అతన్ని ఆశ్చర్యపరిచింది మరోదృశ్యం. ఆ కంపార్టుమెంటులో తనుకాక ఉన్నది మరొక్కడే. అతడు ఫుల్ ఉలెన్‌సూట్‌లో ఉన్నాడు. రెండు తలుపులూ బార్లా తెరచిఇంచుమించు గుమ్మంలో నుంచుని ఎడంచెయ్యి కోటుజేబులో పెట్టి కుడిచేత్తో ఒక పాకెట్ బుక్ కళ్ళెదురుగా ఎత్తి పట్టుకుని దాన్లో లీనమయిపోయి చదువుకుంటున్నాడు.

ఆకర్షింపబడ్డట్టు అనుకోకుండా అతనికి అతి దగ్గిరగా వెళ్ళేడు ప్రసాదు.

అతడు తన్ని చూడనేలేదు!

"అతనికీ ప్రపంచంతో పనిలేదా?" అనుకున్నాడు.

నిజమే. అతనికి నిజంగా ఈ ప్రపంచంతోనే పనితీరిపోను తను సరిగ్గా ఆ సమయానికి అక్కడికి వెళ్ళి రక్షించకపోతే.

అంతా అరక్షణంలో జరిగింది.

రైలు కూటుమారిందోయేమో హఠాత్తుగా జెర్కియిచ్చింది. ఆకుదుపుకిఅతను ముందుకు పడ్డాడు. ఆ స్పీడులో అంతబరువుకి మరో క్షణం ఆలస్యమైతే ఇద్దరూ గాలిలో కలిసిపోయేవారే. అతడు అప్పటికప్పుడు తెలివి తెచ్చుకుని అతికష్టంమీద నిలద్రొక్కుకుని కుడిచేత్తో గట్టిగా తలుపుపట్టుకుని ఎలాగో లోపలికొచ్చిపడ్డాడు. తరువాత ప్రసాద్ లోపలికొచ్చేడు.

ఐదునిమిషాలదాకా ఇద్దరికీ గుండెదడ తగ్గలేదు. అతడు ఫ్లాస్కు తీసి ఓవల్టీనుయిస్తే త్రాగేదాకా యిద్దరికీ నోట మాటరాలేదు. అతడన్నాడు:

"అసంపూర్తిగా నాజీవితం అంతం అయిపోయివుండేది. చెయ్యవలసిన ముఖ్యమైన పని మిగిలిపోయివుండేది. నా ప్రాణానికి ప్రాణంఒడ్డి నన్ను రక్షించి భగవంతుడు మీ రూపంలో నా కర్తవ్యపాలనకి నాకు అవకాశం కల్పించాడు. చెయ్యెత్తి నమస్కరించడంతప్ప మీకు నేనేం చెయ్యలేను."

ప్రసాదుకి చెప్పలేని అభిమానం కలిగింది. ఇంచుమించు తన భావాలకి అనుగుణంగావున్న అతని మాటలకి ఆశ్చర్యకరమైన ఆప్యాయత ఏర్పడింది. నిజంగా ఇతడు తన అన్నో తమ్ముడో అనిపించింది. ఆభావానికి ప్రసాదు ఉలిక్కిపడ్డాడు.

అవును...దూరంనుంచి గమనించలేదు. దగ్గిరగావచ్చి కళ్ళల్లోకిచూస్తే తెలుస్తుంది అతనికి ధనమూ నాగరికతా ఇచ్చిన లక్షణాలు అడ్డం. తనకి పెట్టుకున్న మీసంగెడ్డం అడ్డం...అంతే. పుట్టుకతో భగవంతుడు ఇచ్చిన లక్షణాలు ఒకటే.

అతని మొహంవైపుచూస్తే తను అద్దంలో చూసుకున్నట్టుంది! అటు చూడలేక అక్కడున్న పత్రికను అడ్డంగాపెట్టుకుని చదవబోయాడు. ఆపత్రికమీద పేరుచూసి అతని గుండె ఆగిపోయినట్లయింది.!!

ఇక ఎలాంటి సందేహమూ లేదు.

తను ఎవరికోసం ఇన్నాళ్ళూ ఇన్ని మైళ్ళు ప్రయాణంచేశాడో ఆ రవి వీడే.

అతని కుడిపిడికిలి బిగిసింది. అతని రక్తం అతివేగంగా ప్రవహించింది. అతని పైపెదవి క్రిందిపెదవిని గట్టిగా నొక్కిపట్టింది. అతని తలమీద వెంట్రుకలు లేచినుంచున్నాయి. అతని చేతిలో పుస్తకం జారిపోయింది.

"అదేమిటి? మీ మొహం అలా మారిపోయిందేమిటి? ఏమయింది? మరోకప్పు ఓవల్టీను యివ్వనా?" అని అడిగాడు రవి.

'వద్దొద్దు థ్యాంక్సు. ఇంత ప్రమాదం తప్పింతర్వాత ఏమిటో త్వరగా కోలుకోలేకపోతున్నాను. నన్ను కాస్సేపు ఒంటరిగా ఉండనియ్యండి. క్షమించండి' ఎలాగో బయటికి ఈ నాలుగుమాటలూ అని ప్రసాదు దూరంగా తన సీటులోకి వెళ్ళిపోయాడు. తలపట్టుకుని కిటికీదగ్గర కూలబడ్డాడు.

'కానిప్పుడు...ఇప్పుడు ఏంచెయ్యాలి? ఏంచెయ్యమన్నావమ్మా?'

అతని మనసు రోదించింది.

టెలిగ్రాఫు స్తంభాలూ, చెట్లూ, చి



★ విధి ★

చిన్న తోట్లూ వేగంగా దూరంగా వెనక్కి వెళ్ళిపోతున్నట్టు-అతని మనస్సు అలా అలా కాలంలో దూరంలో వెనక్కి వెనక్కి వెళ్ళిపోజొచ్చింది.

జట్కా బండెక్కి గుడికెళ్ళి వస్తూంటే, చేతిలో పది రూపాయిల నోటు గాలికి ఎగిరిపోతే 'మరేం ఫరవాలేదు. ఈ మాత్రందానికి బండీ ఆపేదేమిటి ? పోనియ్యబ్బీ' అనుకున్నంత ధనిక కుటుంబంలో—

వాకిట్లో పనిచేసే బ్రాహ్మణపిల్ల మాసేసి ధర్మంజాలక కొంపది తనిలోకొస్తే అది చూసిందని అనుమానపడి. నిప్పులమీద నీళ్ళు జల్లుకొనేంత ఆచారవంతుల యింట్లో—

జన్మించింది నిర్మల.

ఆ పూర్వకాలపు ఆపూర్వ సంపదకి కామేశ్వరమ్మగారు జమీందారిణి.



అనిపిక ఏకైక వారసురాలు నిర్మల.

ఆ తల్లీ కూతుళ్ళ మానసిక ప్రవృత్తి చిత్రమైనది. అన్యోన్య అనురాగం కంటె అనన్య అహంకారం ఎక్కువగా అనిపిస్తుంది.

'తను కట్టు భాయిదాల్లో పెరిగింది. తన పిల్లా అలాగే పెరగాలి' అనుకునేది తల్లి.

'తనతోటి పిల్లలు విచ్చలవిడిగా తిరుగుతున్నారు. నేనూ అలాగే తిరగాలి' అనుకునేది కూతురు. తనకంటె ఇరవైయేళ్ళు పెద్దదైన తల్లితో జ్ఞానం వచ్చిందగ్గిర్నుంచి సరిసమానంగా వాదించేది నిర్మల.

అలా పదహారేళ్ళు మాత్రమే వాదించగలిగింది నిర్మల.

అంటే అప్పటికి కామేశ్వరమ్మగారు పోయిందని కాదు.

నిర్మలే పోయింది — ఇంట్లోంచి.

ఈ యింటి పంజరంలోని కులమింటి చిలకా, ఎదిరింటి గదిలోని సిరిపంట గోరువంకా ఒకనాడు కొన్ని వందల మైళ్ళు ఎగిరిపోయాయి!

కామేశ్వరమ్మగారు చెప్పలేనంతగా దెబ్బతింది. కొద్దిరోజుల్లో మరింత ముసలిదయిపోయింది. అయినా తనకంటె ఇరవైయేళ్ళు చిన్నదైన కూతురితో సరిసమానంగా ఆమె పట్టుదల మాత్రం ఏమాత్రం సడలలేదు.

'ఇది కుటుంబంలో మచ్చలాంటిది. కంట్లో నలకలాంటిది. బయటికిపోయింది. మంచిదే, ఏడుపెందుకు ?' అని ఆమె అంతరాత్మని దబ్బలాడింది. అంతే. ఆమె మళ్ళీ ఏడుస్తూండగా ఎవరూ చూసలేదు.

ఆస్తంతా రామానుజకూటానికి రాసిచ్చింది.

బదరీ యాత్రకి బయలుదేరింది. ఆవిడ ఇప్పుడు ఏ యాత్ర చేస్తోందో ఎవరికీ తెలీదు!

తప్పించుకున్న చిలక ఏంచేస్తుంది?

పచ్చని సూర్యకాంతిని చూసి మురిసిపోతుంది. ఆకుపచ్చని తోటలు చూసి మైమరచిపోతుంది. ఎఱ్ఱగా ఉన్న పళ్ళని చూసి పరవశించిపోతుంది. ఎఱ్ఱగా బుఱ్ఱగా ఉన్న జతగాణ్ణి చూసి వెఱ్ఱెత్తిపోతుంది!

వినిర్మలమైన ఆకాశాన్ని చూసి నిర్మల మనసు ఉఱ్ఱూతలూగింది.

'వెన్నెలంత చక్కనిదీ... వెన్న అంత చల్లనిదీ.....'

అంటూ తొడమీద తలపెట్టుకుని పడుకున్న తన కళ్ళల్లోకి చూస్తూ రామనారాయణుగారు పాడేవారు.

'ఎంత చక్కని గొంతుక! కోయిల ఎవరి దగ్గిర నేర్చుకుంది గనక ?' అనుకునేది నిర్మల.

'ఈ మనస్సు మీదే... మీకే... మీరే దీన్ని జయించారు.' అనేవారు తన హృదయంలో తలదాచుకుంటూ.

'ఎంత చల్లనివాడు! చందమామకి కులకేమిటి గనక?' అనుకునేది నిర్మల.

'చిదిమి దీపం పెట్టుకునే తెలుపు నీది. ముట్టుకుంటే అంటుకునే నలుపు వాది. చంద్రబింబం మేఘాలతో నే ఆడుకుంటుంది, ఇది సృష్టి విచిత్రం!' అనేవారు తన బుగ్గల మీద రెండు చేతులూ వేస్తూ.

'ఎంత సంస్కృతి గలవాడు! మంచి గంధం ఏం చదువుకుంది గనక?' అనుకునేది నిర్మల.

పట్టుదలగల పద్దెనిమిదేళ్ల పడుచుపిల్ల డాబా చివర్న నుంచుని 'ఇది ఎవడికోసం పైకెగురుతుందీ?' అని చిన్న ఉల్లిపొర కాగితాన్ని ఎగరేసింది. అది గాలిలో తేలుతూ అలా అలా పైకెడుతూంటే పులకించి పోయింది. కాని అది పైన ఉన్నది క్షణికమే. క్రమంగా దిగింది. తను ఉన్న చోటును కూడా దాటింది. సరాసరి భూమ్మీదకి దిగిపోయింది. అదేనా మెత్తని నేలమీద కాదు. శాశ్వతంగా ముళ్లపొదలో చిక్కుకుంది!

ఆ పట్నంలోని అన్నిటికంటె ఖరీదయిన హోటల్లో మూణ్ణెల్లపాటు అమ్మని ఒక్కసారైనా తలుచుకోకుండా, ఒళ్లెరక్కుండా కాలక్షేపం చేసింది నిర్మల. తరువాత ఒకనాటి ప్రొద్దున్న తన వొంటిమీద తెలివి కంటిమీద కునుకూ దూరంచేసి ఆయన పారిపోతే 'అమ్మా!' అని బావురుమంది. అయితే అలా బాధపడిన వేలతనానికి ఆమె తర్వాత చాలా సిగ్గుపడింది. రెండ్రోజులపాటు ఆమె విపరీతమైన మానసిన చింతకి గురయింది. వేసిన తలుపు తియ్యకుండా నిద్రాహారాలు ఎరక్కుండా రెండ్రోజులపాటు ఆమె అలా ఆలోచిస్తూనే ఉంది.

రేగినా అణగారని మనస్సుతో తడారినా తపనతీరని కళ్లతో పడినా పారపడని నిశ్చయంతో ఆమె లేచి నిల్చొంది.

'నేను చావను. చావడానికే నేను పుట్టలేదు. చచ్చిపొమ్మని నాకు సలహా యిచ్చే అధికారం ఎవరికీ లేదు. నన్ను సర్వనాశనం చేసినవాణ్ణి చంపి మరీ చస్తాను...ఈ చక్కని చుక్కకి ఆటకట్టు, ఈ పచ్చని మొక్కకి గాలిపెట్టు...ఈ మోసానికి విడికెవడిచ్చాడు అధికారం? వీణ్ణి అంతంచేసి తీరతాను.'

'ఏమిటి నీ ధైర్యం, నీ కెవరు బంధువులున్నారని?'

'ప్రపంచంలో ఎవరికీ లేని బంధువు నాకుంది. అందరికీ అందరాని ఆత్మబంధువు నాకుంది. 'పగ' అనే ప్రత్యేక బంధువు నాకుంది...అదొక్కటే చాలు...ప్రతీకారం చేసితీర్తాను! దానికోసమే బతుకుతాను!'

'ఆడదానివి...లేచివచ్చిందానివి ... ఇది లోకం, అడవి కాదు!,'



దీపావళి దీప్తులు

చిత్రం: వీరిశెట్టి అచ్యుతరావు.

'ఇది లోకం. నిజమే...కాని ఇందులో ఉన్నవాళ్లు అడవి మనుషులే...ఆవు కడుపున మనిషి పుట్టేడన్నా నమ్మేంత ఆటవికులే...వారి పూర్తి సానుభూతి సంపాదించడం అదో బ్రహ్మవిద్యా?'

'పెళ్లికాకుండా గర్భం దాల్చినదానివి... మరి ప్రకృతి నీకు విధించిన ఆ శిక్ష మాట?'

'అది శిక్ష కాదు, భగవంతుడు నాకు పెట్టినభిక్ష. ఎండు మోడులాంటి నా బతుక్కి అదొక పచ్చని చిగురు. కారు మబ్బులాంటి నా బతుక్కి అదొక తెల్లని మెరుపు. చేదుమందులాంటి నా బతుక్కి అదొక తియ్యని తలపు...ఈ మాత్రం ఆధారం నాకు చాలు...పగకోసం బ్రతుకుతాను. ప్రతీకారం చేస్తాను.'


'ఇదేం రకం బతుకు?'

'నాకు ఎవ్వరి సానుభూతీ అనవసరం. ఎవ్వరి ప్రశ్నలకూ జవాబు యిచ్చే అవసరం నాకు అనవసరం. అయినా అడిగేవు కాబట్టి చెబుతాను: ఇదీ ఓరకం బతుకే...ఏం, తప్పేం? నా బతుక్కి ఒక అర్థముంది. గమ్యంలేని బతుకులకంటె ఇది రమ్యమయింది కాదా? ఏం, నాకేం?'

నిర్మల నవ్వింది. ఆ నవ్వు చూసుకుని ఆమెకు మరింత ధైర్యమొచ్చింది. దానితోనే ఆమె బతికింది. అంతే. వంటపని చేసేది. విస్తరాకులు కుట్టేది. చిన్న చిన్న కుట్టుపనులు చేసేది. పిడకలు చేసేది. పిండి విసిరేది. ఆమె కొడుక్కి ఏడాదూ :

(65-వ పేజీ చూడండి)





సిసింద్రీ అనేమాటవుంది. అపిల్లవాడికేమి! వాడు సిసింద్రీ—అంటారు. ఆపిల్ల సిసింద్రీలాగావుంది అంటారు. ఇట్లా సిసింద్రి అనేమాట తెలుగు నుడికారంలో చక్కని పలుకుబడి అయిపోయింది. అయితే ఈమాట ఎక్కడపుట్టిందో! ఎట్లావుటిందో మాత్రం చాలామందికి—అంటే ఇప్పటి తెలుగు పిల్లలకు—తెలియదు. అంతేగాక దీపావళి పండుగకు, ఈమాటకు సంబంధం వున్నదనికూడా తెలియదు. ఇప్పుడు ఇక్కడ ముందు ఈ సిసింద్రీ సంగతి ఏమిటో చెప్పి తర్వాత దీపావళి సంగతి చెబుతాను.

సిసింద్రీ అనేది దీపావళిరోజుల్లో కాల్చే ఒకానొక బాణసంచా... కాగితాన్ని సన్నగా గొట్టంలాగాచుట్టి, అందులో టపాకాయమందుపోసి, తయారుచేస్తారు. ఇది తోటా అనే బాణాసంచా వరుసలో అడుగుపెట్టుకు చెందింది. చిన్నపిల్లలు కాల్చడంకోసం ఏర్పడింది. పరుసు చిన్నదే అయినా, దానికివుండే పొగరు, తలాకి, బుస్సుమని కాలేతనము పెద్దవి. అందుచేతే దాన్ని సిసింద్రీ అన్నారు. ఈ సిసింద్రీ జల్లీ తొడగరు. తొడిగితే అది జల్లి అవుతుంది. జల్లీని కొంచెం పెద్దవాళ్ళు కాల్చేందుకు తయారుచేస్తారు. చేస్తారు కాదు—చేసేవాళ్ళు.

ఈ సిసింద్రీని పూర్వం బందరులో తయారుచేసేవాళ్ళు. అసలు దానిపుట్టుకే బందరులో. సిసింద్రీ, జల్లీ, తోటా, ధరణం, టంకం, చక్రం, చేలీ, సేతు, ఇవి అన్నీ ఈ సిసింద్రీజాతికి చెందినవే. అయితే పెద్దవి. సిసింద్రీలేని జల్లీ—అంటే పైనవుండే తొడుగు—వీటిఅన్నింటికి వుంటుంది. చేతలోను, ప్రమాణంలోను భేదంవుంటుంది, అట్లాగే పొగరు, వేగం, ధాటీ అన్నీ కూడా ఎక్కువే. వీటిని ఒక్క బందరులోనే చేసేవాళ్ళు. ఇందుకు ప్రత్యేకమైన నైపుణ్యం, శిల్పం, వున్నవాళ్ళు అవసరం. వాళ్ళు బందరులోనే వుండేవాళ్ళు. వాళ్ళు చాలా వరకు మహమ్మదీయులు. కొన్నితరాల అభ్యాసంచేత, అది వారిలో, నిల్చిపోయింది. ఇప్పుడే చచ్చిపోయింది. పూర్వం ఆదరించేవాళ్లు వుండేవాళ్లు. ఇప్పుడులేరు. ఇప్పుడు తాటాకు టపాకాయలు కాల్చడం అంటేనే భయం. ఆరోజుల్లో బందరులో, ఈ తోటాలతో దేవదానవ యుద్ధంలాగా, కౌరవ పాండవయుద్ధంలాగా, లడాయీలు జరిగేవి. ఇప్పుడు అవికూడా అయిపోయాయి. ఆ లడాయీలను గురించి ఎవరన్నా చెబుతుంటే, నిజంగా ఇవిజరిగినాయా? కథా—అబద్ధం—అనేవాళ్ళు కూడా వుంటారు. కాని ఆ లడాయీలు జరిగాయి. జరగ్గా చూచిన వాళ్ళు కూడా వున్నారు. ఇది చారిత్రిక కథ. అయినా సిసింద్రీసంగతి ఏమిటో తేలింది.

2

ఈ లడాయీలు ప్రతియేడు దీపావళి వెళ్ళిన మర్నాడు జరిగేవి. మొదట్లో బందరులోనే జరిగేవి. బందరులో వాటిపని అయిపోయినతర్వాత గుంటూరు, నెల్లూరువంటి ప్రాంతాలకు తరలివెళ్లాయిగాని, ఆఖర్న దశలోకూడా బందరులో జరిగినట్లు, ఇతరత్రా జరిగేవికాదు. ఇప్పుడు మేము బందరు తోటాలడాయిని చూచామని చెప్పేవాళ్ళు చివరిరోజుల్లోని, ఒకటి రెండు లడాయీలను చూచినవాళ్లేగాని, అసలు లడాయీలను చూచిన వాళ్లుకాదు. అసలు అవి



కళ-

దీపాల గొప్పతనం 20 వ శతాబ్దం ప్రారంభం నాటికే సడలబట్టింది. ఇరవయ్యో శతాబ్దం లోకూడా మొదటి సగం, పదిహేను సంవత్సరాలు బాగానే జరిగింది. ఆ తర్వాత, సర్వసత్ సంప్రదాయాలు చితికిపోయినట్లు, ఇదీ చితికిపోయింది.

ఆరోజుల్లో అంటే లోటా లేక తాటా కాదాయిలాలు బాగా జరిగేరోజుల్లో, పండగ నాడు సాయంత్రం ఏలదాయి జరిగేచోట అంటే—బందరు కురుక్షేత్రం రాబర్ట్సన్ పేట-వరమనిష్పన్నరంగా వుండేది. బజారులు బజారు సద్దుమణిగివుండేది. పోరాటంలో పాల్గొనే పెద్దలంతా అమ్రోజాన పెంచ

జి. సాంబశివరావు

నాడే ఇంటికిపోయి పిల్లలచేత పువ్వువత్తులు కాల్పించేవాళ్ళు. అసలు బందరులో ఈ పండగ జరిగినట్లు ఆరోజుల్లో మరెక్కడా జరిగి వుండేది కాదనీ, అవైభవాన్ని కొద్ది మాత్రంగా ఎరిగివున్న పెద్దలు చెబుతో వుంటారు. పుణ్యస్త్రీలు ఎవరిఇండ్లలో వాళ్ళు దీపాలు వెలిగించి, తులసి దగ్గర దీపం పెట్టి, ఇంట్లో లక్ష్మీపూజచేసి, అప్పుడు వీధిఅరుగులమీదకువచ్చి, లక్ష్మ్యష్టకాన్ని చదువు కుంటూ కూర్చునేవాళ్ళని, మగవాళ్ళు, తక్కిన చిన్నకార్లూ, అంతా పువ్వొత్తులు, తాటాకు టపాకాయలు మొదలైన బాణాసంచా కాల్చడం అప్పుడే మొదలుపెట్టే వాళ్ళనికూడా చెబుతారు. అప్పుడే దీపావళి ప్రారంభం అయ్యేది.

3

ఈ లక్ష్మ్యష్టక పఠనాన్ని గురించి ఒకకథవుంది. పూర్వం ఇంద్రుడికీ, రాక్షసులకు యుద్ధం జరిగింది. అందులో ఇంద్రుడు ఓడిపోయినాడు. పారిపోయినాడు. అప్పుడు ఈ రాక్షసులను జయించడం ఎట్లాగా అని ఆలోచనచేశాడు. శక్తిని ఉపాసించి, ఆమె అందరు సంపాయిస్తే గాని లాభం లేదని తెలుసుకున్నాడు. ఇప్పుడు ఇంద్రుడు సర్వ సంపత్తు కోలుపోయివున్న వాడుగదా! అందుచేత, శక్తిఅయిన మహాలక్ష్మి రూపిణి అనుకొని ఆరాధించాడు. శక్తి సంపాయించుకున్నాడు. రాక్షసులతో తిరిగి యుద్ధంచేసి, ఓడించి, తన స్వర్గాన్ని తాను మళ్ళీ పాలించాడు. ఈ సందర్భంలో ఇంద్రుడు శక్తి రూపిణి అయిన లక్ష్మిని స్తుతించినట్లు ఒక స్తోత్రం వుంది. అది ఇట్లా వుంది:

నమస్తేస్తు మహామాయే
శ్రీపీఠే సురపూజితే
శంఖచక్రగదాహస్తే
మహాలక్ష్మి నమోస్తుతే. 1

నమస్తే గరుడారూఢే
కోలాసురభయంకరి
సర్వపాపహరే దేవి
మహాలక్ష్మి నమోస్తుతే. 2

సర్వజ్ఞే సర్వవరదే
సర్వదుష్ట భయంకరి
సర్వపాపహరే దేవి
మహాలక్ష్మి నమోస్తుతే. 3

సిద్ధి బుద్ధిప్రదే దేవి
భుక్తి ముక్తి ప్రదాయిని
మంత్రమూర్తే సదా దేవి
మహాలక్ష్మి నమోస్తుతే. 4

ఆద్యంతరహితే దేవి
ఆద్యశక్తే మహేశ్వరి

దీపావళిలడాయి

యోగజ్ఞే యోగసంభూతే
మహాలక్ష్మి నమోస్తుతే.
స్థూల సూక్ష్మే మహారౌద్రే
మహాశక్తే మహోదరే
మహాపాపహరే దేవీ
మహాలక్ష్మి నమోస్తుతే. 6
పద్మాసనస్థితే దేవీ
పరబ్రహ్మ స్వరూపిణి
పరమేశి జగన్మాత
ర్మహాలక్ష్మి నమోస్తుతే. 7
శ్వేతాంబరధరే దేవీ
నానాలంకారభూషితే
జగత్ స్థితే జగన్మాత
ర్మహాలక్ష్మి నమోస్తుతే. 8

ఫలశ్రుతి

మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం
యఃపఠేత్ భక్తిమాన్నరః
సర్వసిద్ధి మవాప్నోతి
రాజ్యం ప్రాప్నోతి సర్వదా.
ఏకకాలే పఠేన్నిత్యం
మహాపాప వినాశనం
ద్వికాలంయఃపఠేన్నిత్యం
ధనధాన్య సమన్వితః
త్రికాలం యఃపఠేన్నిత్యం
మహాశత్రు వినాశనం
మహాలక్ష్మీర్భవేన్నిత్యం
ప్రసన్నావరదా శుభా.

ఇట్లా ఈ స్తోత్రాన్ని చేసి, మహేంద్రుడు దీపావళి కడచనిన మర్నాడు రాక్షసులను యుద్ధానికి ఆహ్వానించి, ఆయుద్ధంలో వారిని ఓడించి, మళ్ళీ స్వర్గాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. ఇదే సంప్రదాయాన్ని అనుసరించి, బందరులోగూడా, కొన్ని వందల యేళ్ళపాటు, దీపావళినాడు ప్రతి ఇంట్లో మహాలక్ష్మీపూజ జరిగింది. ఆమర్నాడు లడాయి జరిగింద.

4

ఈ లడాయి చాలా విచిత్రమైంది. ఇది బందరులోనే ఎందుకు జరిగేది, తక్కిన చోట్ల ఎందుకు జరిగేదికాదు—అంటే—అందుకు పై ప్రకరణంలో కారణం తప్ప, మరోకారణం చెప్పతగింది ఏదీ కన్పించదు. కాని కొందరు ఇట్లా అంటారు. తూటాలు అనేవి బందరులోనే నిర్మితిని పొందేవి. వర్తకులు వాటిని అమ్ముకోవడం కోసం ఈ ప్రదర్శనలు—అంటే లడాయిలు ఏర్పాటుచేసేవాళ్లు—అని. కాని ఇది సబబుగాతోచదు. మరికొందరు ఇట్లా అంటారు. తూర్పు ఇండియా కంపెనీవారు కొత్తగా దేశంలో కాలుపెట్టి బందరులో

పోటకటుకున్నారు. అప్పుడే ఈ బాణా సంచా తతంగంగూడా బందరులో ప్రవేశించింది. ఈ తూటాలను ఆరోజుల్లో యుద్ధాలలో—ఇప్పటి చేతిబాంబులకు మల్లే—వాడేవాళ్లు. రానురాను ఆ యుద్ధాలు సమసిపోయి, బ్రిటిష్‌పరిపాలనం స్థిరపడిపోయిన అనంతరం, ఈ చిల్లర లడాయీలకు అవి ఉపయోగపడుతూ వుండేవి—అని.

కవి సామ్రాట్టులు, విశ్వనాథవారు తమ "వేయిపడగలు"లో ఈ వృత్తాంతాన్ని ఇంకోవిధంగా ఉల్లేఖించారు. "పూర్వమింగ్లీషువారి సైన్యముల బారులు యభేద్యముగా నిలుచుండి తెలుగు సైన్యములను బారద్రోలుచుండగా వారి సైన్యములను దేశీయులు చెల్లాచెదురుచేయలేకపోయి, యీ తూటాలను గనిపెట్టి వారిమీద ప్రయోగించుచుండిరట. ఈ తూటాలు బుసబుసలాడి గిరికీలుకొట్టి నిప్పులుమిరియుచు నెగరిమీద బడునో తెలియరాక భూగోళీల జగాభ్రమించగా శత్రు సైన్యములు వీనిముందు నిలువలేక పోయెడివట. ఈ తూటాల పుట్టుకయిది."

ఇది ఇంకోకథ. ఇంగ్లీవారితో మనవాళ్లు జరిపిన యుద్ధములలో, ఇట్లా చేతిబాంబుల క్రింద—ఇప్పుడు మనం నేలటపాకాయలు, గోడపాకాయలు అని వాడుతున్న రకం బాణాసంచాను-పెద్దపెద్దవిగా నిర్మించి, అందులో రాళ్లు, ఇనుప ముక్కలు వేసి, మందుతోగూడా దిక్కని పొట్లంకట్టి, వాడేవాళ్లని కొందరు చెబుతారు. ఎవరు ఏమిచెప్పినా, ఈ తూటా అనే దినుసు మాత్రం ఇప్పటిది కాదన్నది నిర్వివాదాంశం. ఇంగ్లీషువాళ్లు ఈ దేశంలో కాలుపెట్టక ముందునుంచీ ఈ తూటా చలామణీవుంది. బందరులో కొన్ని వందల ఏండ్లుగా ఈలడాయి సాగింది. ఇక్కడే ఎందుకు సాగింది. మరి ఇంకోచోట ఎందుకు సాగలేదు—అంటే—చెప్పడం ఇప్పుడుగూడా కష్టమే.

5


బందరులో ఈ లడాయిలు జరగడం ఒక ఎత్తు. ఈ లడాయికి కావలసిన తూటా సామాగ్రిని సిద్ధంచెయ్యడం ఇంకో ఎత్తు. ఈ పని దాదాపు పాలుమాసునా సాగుతూ వుండేది. ఇందుకు కొన్ని మహమ్మదీయ కుటుంబాలు అంకితం అయివుండేవి. ఇది అందరికీ చేతనయ్యేపని కాదు. గొట్టం కట్టడం దగ్గరనుంచి, మందు కూరి, మూతవేసే దాకా, ఇది అంతా మహా నైపుణ్యాన్ని వాంఛించే పని. ఇందులో గొట్టం తయారు చెయ్యడం ఒక ఎత్తు. అది మొదలు నుంచి చివరి దాకా సమాన బలం-కలది, సమానపటుత్వం కలది, అయివుండాలి ఈ గొట్టం చేసిన తర్వాత దానికి జల్లీని తగిలించేవాళ్ళు. ఇది ఒక రకమైన నారితో తయారయ్యేది. పల్చగా, అంటిస్తే అంటుకుపోయేట్లు వుంటుంది. ఈ జల్లీని తొడగడం ఇంకో ఎత్తు. ఆ తర్వాత మందుకట్టించడం. ఇక్కడే పనివాని నైపుణ్యం అంతా కన్పించాలి. మందును కట్టించడంలో ఏ మాత్రం దోషం వున్నా, తూటా చేతులో పగిలి పోతుకుంటుంది. గొట్టంలో ఎక్కడా, వదులు అని గాని, ఖాళీ అని గాని, లేకుండా వుండేటట్లు ఈ మందును ధట్టించాలి.

ఆ పని ఈ మహమ్మదీయ కుటుంబాలలో పసిపిల్ల బాలాదికీ వెన్నతో పెట్టిన విద్యగా వుండేది ఒక కొయ్యసుత్తి పుచ్చుకొని, నెమ్మది నెమ్మదిగా, మందును తూటాలో కూరేవాళ్లు. ఇందులో ఏమి దోషం జరిగినా, ఆ తోటా అక్కడికి అక్కడే పేలుతుంది. అందుచేత ఈ పనిని కత్తిమీద నడకలాగా చెయ్యవలసి వుంటుంది. పసిపిలలకు గూడా, ఈ ధట్టించడంలో మంచి శిక్షణ వున్నందువల్ల ఎటువంటి ప్రమాదం జరక్కుండానే ఈ తూటాలు తయారయ్యేవి. ఒకసారి తయారైన తూటా, పగిలింది అంటే, ఆ తయారు చేసిన వాడికి అది పెద్ద అప్రతిష్ఠ; తలకొట్టేసినంత పని.

ఎట్లా ఈ తూటాలు తయారయేవి. కాల్చేవాళ్ళు, వాటిని నోట్లోగూడా పెట్టుకొని కాల్చేవాళ్లు. అవి అంత నిరపాయంగా వుండేవి. ఈ తూటాలు కాల్చడంలో పూర్వం బందరులో వైశ్యులు, బ్రాహ్మణులు మహా చతురులుగా వుండేవాళ్ళు. అదీగాక శ్రీమంతులేగాని, ఈ తూటాలను కొని కాల్చే స్థితిలో వుండేవాళ్ళు కాదు. ఆ రోజుల్లో బందరులో ఈ రెండు కులాలవారే శ్రీమంతులవడం చేతను, ఇటువంటి లడాయీలలో హుషారు చూపించే వాళ్ళవడం చేతను,
రెండు కులాలలో వాళ్ళే చాలా వరకు ఈ
లడాయీలలో పాల్గొంటూవుండే వాళ్ళు
ఒక్కొక్క కుటుంబం ఈ దీపావళి వచ్చిం
దంటే పదిహేను వందలేసి రూపాయ
చొప్పున డబ్బు ఖర్చు పెట్టి ఈతూటాలు కొ
వాళ్ళు. ఇప్పటి కాలంలో గుఱ్ఱపు పందెము
మీద, చీట్ల ఆటల మీద ధనం పెట్టి, ఆస్తుల
పోగొట్టుకున్న వాళ్ళు వుంటున్నట్లే,
రోజుల్లో, బందరులో ఈ లడాయిమీ
డబ్బు పెట్టి ఆస్తులు పోగొట్టుకున్న వాళ్ళూ
వున్నారు.

6

లడాయి జరిగిందంటే
ధర్మయుద్ధంలాగా జరిగే
దాన్ని చూడానికి బందరులో పసిపి
బాలాది వచ్చేవాళ్లు. చుట్టుప్రక్క గ్రామా
నుంచి ఇక చెప్పనే అవసరంలేదు. ఈ లడా
యిని తన చిన్నతనంలో చూచివున్న మహా
కథకులు, మల్లాది రామకృష్ణశాస్త్రి గా
అమావాస్య మర్నాడు కుండుదగ్గర (బం
రులో రాబర్సన్ పేటచానును కుండు అ
వాళ్లు.) చల్లని అగ్నివర్షం కురుస్తున్నట్ల
వుండేద అన్నారు. ఈ లడాయిలో చా
మందికి ఒళ్లు ఎక్కడో అక్కడ కాల
తప్పదు గనుక, ప్రతి ఇంట్లోను అముదము
దనుబాలు కలిపి నవనీతం తయారుచేసి వుం
వాళ్లు. లడాయిజరిగిన తర్వాత ఒకపక్క పె
నాలో, చేతులకు నవనీతం రాచుకొని వాళ్ల
రాచుకుని కట్టుకట్టుకొని వాళ్లు, ఆరోజుల్ల



"సెటు భయమైతే నేనే కాలుస్తా!"
ఫోటో: పి. గురుమూర్తి.

★ దీపావళి తూటాలడాయి ★

కొందరులో ఆట్టేసుంది కన్పించే వాళ్ళు కాదు.

తీర్థం పుచ్చుకునికూడా కొందరు ఈ లడాయీలలో పాల్గొనడానికి వచ్చేవాళ్లు. అటువంటివాళ్ల సంఖ్యసకృత్తు వాళ్లుకూడా ఒళ్ళు మరిచిపోరాడే వాళ్ళుకాదు. కాలం కలిసిరాక, కర్మంచాలక, ఎవరన్నా ఒళ్లు మరిస్తే, వాళ్లను లడాయిలోంచి వెళ్ళగొట్టే వాళ్లు. బహిష్కరించే వాళ్లు.

తీర్థం అంటే సారాయి. దాన్ని సేవించి లడాయిలోకి వచ్చినవాళ్లకు చేతులు కాలితే వైద్యం ఇంకోవిధంగా చేసేవాళ్లు. పుచ్చకాయల్లాగా పగిలిన చేతులమీద ఇంతసారా పోసి కట్టుకట్టేవాళ్లు. దానికి అదే మందు. పాల్లవ కులంవాళ్లేగాక, మొదటికులం వాళ్లలోకూడా కొందరు తీర్థం పుచ్చుకు లడాయిలోకిరావడంవుండేది. వాళ్లకికూడా అదే వైద్యం.

7

ఈ లడాయిని తెలుగు కవులు అంతగా వర్ణించలేదు. బందరు నుండి బయలుదేరిన కవులలో కూడా చాలమంది ఈ మహోత్సవాన్ని గుర్తి పట్టించుకోలేదు. తెలుగు దేశంయొక్క విశ్వరూపాన్ని దర్శించిన వారికిగాని ఇది అందదు. అది శ్రీ విశ్వనాథ కవిసామ్రాటులకే అందింది. ఆయన యుద్ధాన్ని, ఈ మహోత్సవాన్ని వేయి పడగలలో, సుబ్బన్నపేటలో జరిగినదని ఇట్లా వర్ణించారు: "సుబ్బన్నపేటలో (బందరు అనుకోండి) అనాదనుండియు దీపావళి పండుగ మహోత్సవముగా జరుగుచుండెను. ప్రతి పండుగకు మూన్నాళ్లు రాత్రులందు తూటాల లడాయి జరుగును. కవీరుకక్షి యొకటియు, పంసాగులకక్షి యొకటి యేర్పడి ప్రతిపండుగయు సాగుచుండెను. ఇందులో తూటా లెవరికన్న నెవరెక్కువ కాల్పిరో వారిదే గెలుపు. రెండు పక్షముల వారు రెండువైపుల నిలుచుండి యొకరిమీద నొకరు తూటాలువిసురుకొందురు. అందులో నపాయమున్నది. ఒడళ్ళు కాలిపోవును. నేర్పుకలవారు శత్రువులు విసిరినవానిని మరల దీసికొని విసురుదురు. సేగులు, టంకాలు, ఫిరంగులు యథేచ్ఛముగ మండుచు రంగమంతయు యుద్ధభూమివలె నుండును. వానితో చెలగాటమన్నచో శౌర్యవంత మన్నమాట. ఆ మహాగ్నిమధ్యమున జనులు నిర్భయులై సంచరించుచు నొకకక్షివారి నొకకక్షివారు తిరుగుచు తూటాలతో కొట్టుకొంచు విరవిహారము సలుపుదురు. సేగు తూటానుండి సరిగా వర్గగజము పొడుగున నగ్నిజ్వాలలు వచ్చును. నాలుగుగజములదాక నిప్పురవ్వలు పడుచుండును. స్త్రీలు, శిశువులుకూడ బోయి యది దర్శించెదురు."

బందరు లడాయిలోను రెండుకక్షులవాళ్లు ఉండేవాళ్ళు. ఇవి శత్రుత్వంతో వచ్చిన కక్షులు కావు తూటాలడాయికోసం ఏర్పడ్డ కక్షులు. ఒక కక్షికు చింతగుంటపాలెపు వారిది నాయకత్వం. ఇంకో కక్షికు గొడుగుపేట పెద్దల ఆధిపత్యం. చిల్లరవీధులంతా ఈ రెండుకక్షుల్లోకు చేరిపోయేవాళ్ళు. కొందరు ముఖముల్లో లాగూలు, చొక్కాలు వేసుకునేవాళ్ళు. కొందరు చట్టలు విరిచికట్టి గోదాలో దిగేవాళ్ళు. ముఖముల్లు నల్లముఖముల్లు. నిప్పురవ్వలు పడి, తామరాకుమీద నీటిబొట్లు జారినట్లు, జారేందుకు వీలయిన ముఖముల్లు. వస్తాదులకు వెనుక రాజులకు వెనుక అనపపుమనుష్యులు, కత్తులు పట్టుకు నడిచేవాళ్లువున్నవిధంగా తూటాలసంచీతో కుర్రవాళ్ళు; యోధులు ముందు, వీరు వెనుక. ప్రతిఒక్కరిదగ్గరా ఒక చిన్న కత్తి; తూటాను కోసి, అంటించాలి. ఈ కత్తితో తూటాను కోసి, అంటించేవాళ్ళు. అంటించి విసిరేవాళ్ళు. కొంతమందికి మెడలో నే తూటాలతో సంచులు వుండేవి. వచ్చిన తూటాను అదిమిపట్టుకు నేందుకు, చేతుల్లో కొందరు లాఠీలను కూడా ధరించేవాళ్ళు. (ఇది జీర్ణదశలో సంగతి అని కొందరు అంటారు.)

ఈ లడాయిలు చూడానికి వేలాది ప్రజలు వచ్చేవాళ్లుగదా; ఎవరు విసిరిన తూటాగాని, ఆజనంమీద పడేదికాదు. ఒకవేళ అట్లా పడితే, లక్ష్యశుద్ధిలేనివాడెవడో లడాయిలోకి వచ్చాడని అర్థం. అప్పుడు వాణ్ణి పట్టుకొని బయటకు పంపించేసేవాళ్ళు. లక్ష్యశుద్ధివున్నవాళ్ళే లడాయిలో పాల్గొనేవాళ్లు. ఆగోలలో అందరికి అది వుండేది. వుండటంలోకూడా అట్లాఇట్లా కాదు. తూటాను కోసి, అంటించి, చేతితో అట్లా హాయిగా దాన్ని వదిలితే, అది వెళ్ళి, అవతలికక్ష్యలో ఎవరిని తగలాలంటే వారి నేతగిలేది. ఎక్కడ తగలాలంటే అక్కడే తగిలేది. "ఇదిగో, ఈ తూటా నీ ముక్కును తగులుతుంది" అని వేస్తే, తగిలేది. అవతలి వాడు సమర్థుడయితే, ఆ వస్తున్న తూటాను అమాంతం పట్టుకొని, ఎదురుపక్షంమీదకే విసిరేవాడు, ఈ వస్తున్నతూటాను, వడుపుగా పట్టుకొని, అవతలి పక్షంవాళ్ళమీద విసరడంలోనే, లడాయిలోవున్న నైపుణ్యం కొస్తను అందుకొనేది.

ఇదిగాక, పంజాలా మూడవని తూటాలు, రెండు కాళ్ళలోను రెండు తూటాలు, నోటిలో ఒకతూటా, పట్టుకొని, కాల్చడం

దీపావళిలడాయి

వుంటేది. ఇది ప్రదర్శనంకోసం చేసేపని. ఫలాకు శాణ్యము, ప్రదర్శకుని ఉపజ్ఞ ఇందు లోకన్పిస్తాయి. లడాయి అంతా చెరుకుకు ఆటలాగా సాగేది. ఇవతల వాళ్ళు కూతవు పోయినట్లు తూటాలు విసరడం, అవతల వాళ్ళు, తప్పించుకోవడం, లేదా, ఆ వచ్చిన తూటాలను, వస్తున్నట్లే పటుకొని (తిప్పి విసరడం, – ఇట్లా సాగేది. ఇదే లడాయి పర్దా. ఇంతకుమించి లడాయీలు జరిగేవి కావు. అవి శివగంగ సంబరాలకోసం నిల్వ వుండేవి. ఇక్కడమాత్రం అంతా ధర్మ యుద్ధమే సాగేది.

రానురాను ఈ విద్యగూడా శీర్ణించిపో

(66-వ పేజి చూడండి)

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

4-11-1959 బుధవారం మొదలు
10-11-1959 మంగళవారం వరకు

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ సమయంలో జరిగే కొన్ని సంఘటనలు తాత్కాలికంగా మీ మనస్సుకు బాధాకరంగా ఉంటవి. కాని ఈ అనుభవంతో ముందుముందు మీరు చాలా మేలు పొందగలుగుతారు. ఎటూ తేలకుండా ఉంటున్న కొన్ని పనులు ఒక నిశ్చయానికి వస్తవి. వృత్తి ఉద్యోగాలకు సంబంధించిన ప్రయత్నాలు ఒకనిర్ణయానికి వస్తవి. మధ్యమనుష్యుల మాటలను నమ్మి మీ మిత్రులతో అనవసర కలహాలు పెట్టుకోవద్దు. ధనాదాయం పెరగటంతోపాటు ఖర్చులున్నూ పెరుగుతూ ఉండటంవల్ల మీ మనస్సుకు ఆందోళన కలుగుతుంది. అధికారులవల్ల జరుగవలసిన పనులు సుఖంగా నెరవేరక ఆలస్యం జరుగుతుంది. దూరమందున్న బంధుమిత్రుల వద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. ఆయుధములు, అగ్ని మొదలయినవాటివల్ల బాధ కలిగే సూచనలున్నవి. కుటుంబంలోని వారి ఆరోగ్యం సరిగా ఉండదు. ఈ సమయంలో ఇతరులకు సహాయం చేయవలసినభారం పైన పడుతుంది. 6, 7 లలో బంధుదర్శనం, ఇష్టవస్తు ప్రాప్తి, కార్యసిద్ధి.

*　*　*

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ శక్తిసామర్థ్యాలకు తోడు సమయానుకూలత కూడా చాలాముఖ్యమనే విషయం మరచిపోవద్దు. ఒకప్రక్క మనస్సుకు సందేహాలు కనుపిస్తున్నా, ధనవిషయంలో చిక్కులు ఉంటున్నా మీ బుద్ధిబలంతో సర్వము నిర్వహించుకుని గౌరవంతోపాటు ధనాదాయం కూడా పొందగలుగుతారు. అయితే ప్రతిచిన్నపనిలోను ఇతరులతో పోటీ చేయవలసివస్తూ ఉంటుంది. అందువల్ల మధ్యమధ్య నిరుత్సాహం కలిగే సూచనలున్నవి. సుఖం కూడా లోపిస్తుంది. స్నేహితులకు సహాయంచేస్తారు. ధర్మకార్యాలు, పుణ్యకార్యాలు మొదలయిన వాటి నిమిత్తం విశేషంగా ధనవ్యయం చేస్తారు. ఈ సమయంలో ప్రయాణాలు సుఖంగా జరుగగల అవకాశాలు లేవు. గౌరవం లభిస్తుంది. విలాసవినోదకార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ సమయంలో దైవబలంవల్ల మీరు తలపెట్టిన పనుల చాలాభాగం ఒకరూపం పొందగలవు. 4, 5 తేదులలో మనశ్చంచలం, సంఘకార్యాలు, తలవని తలంపుగా ధనప్రాప్తి.

*　*　*

మిథునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

అవతలివారి గుణగణాలు తెలుసుకోకుండా అందరినీ సులభంగా నమ్మటం ప్రమాదకరమనే సంగతి ఈవారం మీరు అనుభవంలో తెలుసుకోగలుగుతారు. ముఖ్యంగా మీవృత్తి వ్యాపారాదులకు సంబంధించిన వివరాలు ఇతరుల చెవికి పోకుండా చూచుకోవటం అవసరం. తూర్పు ఉత్తరదిక్కులనుంచి లాభకరమైనవార్తలు తెలియగలవు. క్షణంకూడా విశ్రాంతిలేకుండా కార్యక్రమాలు ఉంటవి. అయితే మీ శ్రమకు తగినట్లు ఫలితం పొందగలుగుతారు. కొత్త మనుష్యులను నమ్మి చేయు కొన్ని పనులు సక్రమంగా నెరవేరకపోగా నష్టసూచనలు కూడా కనుపిస్తవి. వారం మధ్యలో అకస్మాత్తుగా ఖర్చులు వచ్చిపడటంవల్ల మీ ప్రయత్నాలకు ఆటంకం కలిగేటట్లు తోస్తుంది. కాని తగు పెద్దమనుష్యులు సహాయంచేయుటంవల్ల జయప్రదంగా నెరవేరుతవి. క్రొత్త మార్గాలలో ధనార్జన ప్రయత్నాలకు ఈ వారం అంతగా అనుకూలించదు. 5, 6, 7 లలో వృథా కలహాలు, పొరపాట్లు చేయటం, నీచులవల్ల మోసం.

> **గ్రహస్థితి**
>
> కన్యలో శుక్ర రాహువులు, తులలో రవి కుజులు, వృశ్చికంలో బుధ గురువులు, మీనంలో కేతువు, ధనుర్మకర కుంభాలలో చంద్రుడు.

*　*　*

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

మానసికంగా అనేక సమస్యలను ఎదుర్కొంటూఉంటారు. పైకిమాత్రం దర్పంతో అందరిని సమాధానపరచి మీ గౌరవానికి, మీ మాటకూ భంగం రాకుండా కాపాడుకోగలుగుతారు. ఉన్నతస్థితియందున్న మిత్రుల ఆదరాభిమానాలు లభించటం మాత్రమే కాక అన్నివిధాలా సహాయంకూడా లభిస్తుంది. మీ మనస్సు మాత్రం ప్రతి చిన్న విషయాన్ని గురించీ సందేహిస్తూ ఉండటంవల్ల కొన్ని సందర్భాలలో అవకాశం జారవిడచి అనంతరం చింతిస్తారు. ఈవారం ఆరంభంలో మీకు అనారోగ్యం కనుపించినవెంటనే నెమ్మదిస్తుంది. బంధుమిత్రులవల్ల నిష్ఠూరాలు రాగల సూచనలున్నవి. విశేషంగా త్రిప్పట, ధనవ్యయంతో కూడిన పనులు అధికంగా ఉంటవి. వ్యవహార పత్రాలు మొదలయినవి వ్రాసే సందర్భాలలో జాగ్రత్తగా ఉండండి. చండీ స్తోత్రపారాయణం చేసుకోవటంవల్ల మనోధైర్యం, కార్యసిద్ధి, ధనలాభం కలుగుతవి. 4, 5, 6 లలో మితిమీరిన ఖర్చులు. అసౌఖ్యం.

*　*　*

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం మీ వృత్తిలో కొంత అభివృద్ధి కనుపిస్తుంది. సాధారణంగా ఇతరులతో ఇంతకుముందునుంచి ఉన్నటువంటి కలహాలు తొలగిపోయి మనస్సుకు ప్రశాంతి కలుగుతుంది. మీకు రావలసిన డబ్బు సమయంలోవచ్చి మీరు అనుకున్న పనులు ఆటంకం లేకుండా సంతృప్తికరంగా జరుగుతవి. బంధుమిత్రుల ఇండ్లలో శుభకార్యాల నిమిత్తం మీరు కొంతవరకు శ్రమపడవలసివస్తుంది. ప్రయాణాలు చేయటం ప్రస్తుతం లాభకరంగా కనుపించకపోయినా ముందుముందు చాలా అనుకూలం ఉంటుంది. పదిమందిలో గౌరవం, హోదా లభిస్తవి. కుటుంబంలోనివారి ఆరోగ్యం కొంత లోపిస్తుంది. పూర్వం మీతో వ్యతిరేకభావంతో ఉంటున్నవారు ఈ సమయంలో మీ సహాయం కోరటం జరుగుతుంది. మీ అజాగ్రత్తవల్ల డబ్బుగాని వస్తువులుగాని నష్టపోయే అవకాశాలున్నవి. నూతన ప్రయత్నాలకు అనుకూలమైన సమయం. 9, 10 తేదులలో విలాసవినోదాల నిమిత్తం ఖర్చులు, చోరభయం, వృత్తిలో అనుకూలత.

*　*　*

కన్య: (ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

మీరు ఎదటివారితో ఎంత ఉదారంగా ప్రవర్తించినా ఫలితం ఉండదు. మీవల్ల సహాయం పొందినవారుకూడా మిమ్మల్ని గురించి చెడుగా ప్రచారం చేయటానికి ఆరంభించవచ్చు. అందువల్ల మీకు ఏవిధంగాను అపకారం కలుగదు. ఖర్చులు పెరుగుతవి. ఈ సమయంలో క్రొత్త మనుష్యులవల్ల అన్నివిధాలా సహాయం లభిస్తుంది. క్రొత్త పనులలో ఆదాయం పొందవలయునని ప్రయత్నిస్తారు. అయితే ఫలితం తృప్తికరంగా ఉండదు. స్థిరాస్తులకు సంబంధించిన పనులకు ఈ వారం అంతమంచిదికాదు. ధనవంతులు, గౌరవనీయులు అయినవా

★ రాశి ఫలాలు ★

స్నేహం లభిస్తుంది. కొన్ని ముఖ్యసందర్భాలలో మనస్సులో ఆందోళన కలుగుతూ ఉండటంవల్ల పనులు నిలచిపోతవి. వృత్తికి సంబంధించిన శుభవార్తలు వస్తవి. ధన వ్యయం అధికంగా కనుపిస్తున్నా అప్పటికప్పుడు ఆదాయంకూడా లభించటంవల్ల డబ్బు ఇబ్బంది అంతగా కనుపించదు. 9, 10 తేదులలో కలహప్రసంగాలు, ఆదాయంలో భంగసూచనలు, తలవని తలంపుగా శుభ వార్తలు తెలుస్తవి.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ప్రస్తుతం మీ ఆరోగ్యంగురించి శ్రద్ధ వహించటం అవసరం. మనస్సుకు శరీరానికి కూడా బొత్తుగా తీరుబాటు కనపించక పోవటంవల్ల ఇష్ట సంబంధమైన బాధలు కనుపిస్తవి. ఆదాయం కొంతవరకు బాగానే ఉంటుంది. ప్రతివిషయంలో ముందు విశేషంగా శ్రమ, సందేహాలు కనుపిస్తవి. సమయంలో ఇతరుల సహాయసంపదలు లభించటంవల్ల మీ పనులు సంతృప్తికరంగా జరుగుతవి. బంధుమిత్రులనిమిత్తం ధనవ్యయం చేయవలసి వస్తుంది. శుభ పుణ్యకార్యాలలో పాల్గొనటం, అందువల్లకూడా ధనవ్యయం చేస్తారు. అధికారులతో పరిచయం కలుగుతుంది. మీ కార్యక్రమాలు ముందు మీరు అనుకున్నవిధంగా గాక మధ్యమధ్య కొన్ని మార్పులు కలుగుతూ ఉంటవి. అయితే చివరకు ఫలితంమాత్రం సంతృప్తికరంగా ఉంటుంది. మిమ్మలనుగురించి ఇతరులకు ఉన్నటువంటి సందేహాలు తొలగిపోయి మీతో నిష్కపటంగా ప్రవర్తిస్తారు. 6, 7, 8 తేదీలలో మిత్రలాభం, వృత్తి ఉద్యోగాలలో గౌరవం, ధనలాభం.

* * *

వృశ్చికం :

(విశాఖ 4 వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

ఈవారం మీరు స్వశక్తితో కార్యసిద్ధి పొందగలుగుతారు. ఆరంభంలో భయసందేహాలు మిమ్మలను కొంతవరకు బాధిస్తవి. కాని దైవానుగ్రహంతో అన్ని పనులు చక్కగా జరిగి సంతృప్తికరమైన ఫలితాన్ని ఇస్తవి. అయితే ఈ సమయంలో పై వేషభావలను చూచి ప్రతివారిని సులభంగా నమ్మటంవల్ల మోసపోయే అవకాశాలున్నవి. డబ్బుకు సంబంధించిన లావాదేవీలలో జాగ్రత్తగా మెలగటం మంచిది. అకస్మాత్తుగా ఇతరులమధ్య వచ్చిన తగాదాలలో మీకు సంబంధంలేకపోయినా నిష్ఠురాలు, నీలాపనిందలు మొదలయినవి వచ్చే అవకాశాలున్నవి. సుబ్రహ్మణ్య స్తోత్రపారాయణం చేసుకోవటంవల్ల [illegible] మనశ్శాంతి లభిస్తవి. కుటుంబంలోనివారి ఆరోగ్యంలో లోపం కనుపించగల అవకాశాలున్నవి. వ్యవహారరంగంలో అనుకూల వాతావరణం కలుగుతుంది. 9, 10 అదృష్ట సూచనలు, మిత్రలాభం. శుభవార్తలు.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

మీరు మనస్సులో అనుకున్న ప్రతి చిన్న విషయము కార్యరూపంలోకి వచ్చేలోగా అనేకమార్పులు చెందుతూ చివరకు సంతృప్తికరంగానే జరుగుతుంది. అందువల్ల ఫలితంలో వ్యత్యాసం కనుపించకపోయినా మనశ్శాంతి తగ్గుతుంది. మీకు ముందుగా మాట చెప్పినవారు సమయంలో సహాయం చేయజాలరు. కాని క్రొత్త మనుష్యుల పరిచయంవల్ల మీ పనులు నెరవేరుతవి. ఇతరుల బాధ్యతలు మీరు తొలగించుకుందామనుకున్నా సాధ్యం కాకపోవటంవల్ల శరీరశ్రమ, ధనవ్యయము తప్పనిసరిగా భరించవలసివస్తుంది. ఇండ్లు, భూములు మొదలయినవి కొనే ప్రయత్నాలు జరుగుతవి. కాని సంపూర్తిగా నెరవేరగల అవకాశాలు లేవు. సాటివారిలో గౌరవం, పేరు ప్రతిష్ఠలు పెరిగి ముందు ముందు ఉన్నత స్థితికి రాగల సూచనలు ఆరంభమవుతవి. కుటుంబంలో శాంతి, సౌఖ్యము లభిసవి. వారం మధ్యలో బంధువులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. 4, 5 లలో భారమైన పనులు, సంచారం, శిరోబాధ.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

ఈ వారం మీ ఆలోచనలు క్రమక్రమంగా ఒక నిర్ణయానికి రావటం జరుగుతుంది. అందుకు తగినట్లు ఆర్థికంగా కూడా అభివృద్ధికలిగి మీ పనులకు ఒక మార్గం ఏర్పడుతుంది. ఒకరిద్దరు వ్యక్తులు మీ గౌరవానికి భంగం కలిగించటానికి ప్రయత్నిస్తారు. అంతమాత్రంచేత కలిగే చిక్కు ఏమీ ఉండదు. వృత్తివ్యాపారాదులలో మీరు పడిన శ్రమవల్ల సంతృప్తికరమైన ఫలితం లభిస్తుంది. సంఘ కార్యాలలో పాల్గొనటంవల్ల మధ్య, మధ్య మీ పనులలో ఆలస్యం కనుపించినా మొత్తంమీద గౌరవం నిలబెట్టుకోగలుగుతారు. మీరు ఎదురు చూస్తున్న వార్తలు సకాలంలో రావటం వల్ల మీ ప్రయత్నాలకు మార్గం లభిస్తుంది. ఈ సమయంలో ప్రతిపనీ ముందు ముందు లాభించగల మార్గంలో ఉంటుంది. తాత్కాలికంగా శ్రమ తోస్తుంది. ఈ వారం ఆరంభంలో తటస్థపడే మనుష్యులతో చాలా జాగ్రత్తగా వ్యవహరించటం అవసరం. 9, 10 తేదీలలో కుటుంబంలో శుభ కార్యాలు. ధనాదాయం, తలవని తలంపుగా కలహ ప్రసంగాలు.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ప్రస్తుతం మీకు అనేక ముఖ్య విషయాలలో విజయవంతమైన సమయం. మొదట కొంత శ్రమ కనుపించినా మీ శక్తి సామర్థ్యాలను వినియోగించుకుని సంఘంలో ఉన్నతస్థితిని పొందగలుగుతారు. వృత్తిలో అభివృద్ధికరమైన మార్పులు వస్తవి. అధికారులవల్ల అనుకూలత కలుగుతుంది. కుటుంబంలో సుఖసౌఖ్యాలు లభిస్తవి. శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. మీతో ఇంతకు ముందు ప్రతికూలభావంతో ఉంటున్న వ్యక్తులు ఈ సమయంలో మీకు అన్నివిధాలా అండగా నిలిచి సహాయం చేస్తారు. సాధారణంగా ఏ సందర్భంలోనూ క్రొత్త మనుష్యులతో చేరి లావాదేవీలు జరపటం అంత మంచిది కాదు. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించగలవు. సంపూర్ణంగా దైవబలం ఉన్న ఈ సమయంలో మీ బుద్ధిబలం కూడా తోడుకావటంవల్ల అన్నిరంగాలలోనూ నిరాటంకంగా ముందుకు పోగలుగుతారు. వారాంతంలో సాటివారితో అభిప్రాయభేదాలు వస్తవి. 4, 5, 6 లలో ప్రయాణ సూచన, దైవకార్యాలు, పనులలో నిదానం.

* * *

మీనం,

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఒకప్రక్క మానసికంగా ఆందోళన కనుపిస్తున్నా మరొకప్రక్క మిమ్మల్ని ప్రోత్సాహపరిచి ముందుకు తీసుకుపోగల అవకాశాలున్న కనుపిస్తు ఉండటంవల్ల శ్రమను లెక్క చేయకుండా సక్రమమైన ఫలితాన్ని పొందగలుగుతారు. మధ్య మధ్య ఇతరుల మాటలు మీ ప్రయత్నాలకు ఆటంకము కావచ్చు. ఈ సమయంలో మీరు ధైర్యంతో వ్యవహరించటంవల్ల పర్యవసానంలో మీ ఆలోచనలు సంపూర్ణంగా ఫలిస్తవి. మీ ఆరోగ్యం ఇంతకుముందుకన్నా మేలుగా ఉంటుంది. వృత్తి ఉద్యోగాలలో తగినంత ప్రోత్సాహం లభిస్తుంది. ఆదాయం మాత్రం సాధారణంగానే ఉంటుంది. కాని ఆడంబరం, పేరు ప్రతిష్ఠలు బాగా పెరుగుతవి. వస్త్రాలు ఆభరణాలు మొదలయిన విలువగల వస్తువులు కొంటారు. వాహనాలు ఎక్కుట దిగుట మొదలయిన సందర్భాలలో జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ ముఖ్యమైన పనులలో ఇతరులు జోక్యం కలిగించుకోకుండా చూచుకోనండి. 8, 9, 10 లలో త్రిప్పట, అధికశ్రమ. సాటివారిలో గౌరవం. ★

వనితాలోకం



అతిశయం మితిమీరుతున్న అతివల మాటతీరులు -

(బస్తీకి వెళ్ళొచ్చి బడాయిలు చూపించడం కొంతవరకు సహజం. పల్లెటూళ్ళలో ఇటీవల విపరీతాలూ, విడ్డూరాలూ ఎన్నో కనిపిస్తున్నాయి. అందులో అతివల అతిశయం ఒకటి. అక్కడే పుట్టి అక్కడే పెరిగి తీరా ఓ ఆర్నెల్లో, ఏడాదో బొంబాయిలో ఉండివచ్చిందనుకోండి—ఆవిడ ఇక తెలుగురానట్టే మరచిపోయినట్టే ఎబ్బెట్టుగా మాట్లాడుతుంది. ఓకావిడ కొన్నాళ్లు మద్రాసులో ఉండి పుట్టింటికివెళ్ళి ఏదో సందర్భంలో 'ఇంతిముందనే చెప్పి అయింది. ఇవన్నీ నాకయ్యేదానికి లే' అన్నదటయాసగా. వెంటనే తల్లిదండ్రులు చీవాట్లు పెట్టారు. లేనిపోని బడాయిలు తెచ్చిపెట్టుకొనే అతివల అతిశయంగూర్చి రచయిత్రి చాలా చక్కగా చిత్రించారు.)

పోయినసారి దసరాబొమ్మల కొలువు పెట్టి—పేరంటం పిలవటానికెళ్లాము నేనూ, మా చెల్లాయి. ఆయింటి మెట్లుఎక్కుతూండగా చెల్లాయెందుకనో నన్నాపి చిన్నవార్నింగ్‌లాటి దొకటిచ్చింది. "ఆవిడదోరకంగా మాట్లాడుతుందీ!" అంటూ! 'ఓహో' అనుకున్నా అప్పట్లో ఆ 'అదో రకానికి' అర్థం తెలీని నేను! లోపలికెళ్లే సరికి ఆవిడేదో పన్లోవున్నారు కాబోలు—

పవని నిర్మలప్రభావతి

వాళ్లతమ్ముడు 'కూచోండి' అంటూ చెప్పి లోపలికెళ్లాడు. మరో ఐదునిముషాల్లో ఆవిడొచ్చింది. చెప్పొద్దూ—కొవ్వనాయి కళ్లా చెవులు పీకెల్కి, కళ్లు చేపల్ని పోల వున్నా చాలా అందంగానే వున్నదావిడ. ఆవిడా మాకెదురుగా సోఫాలో కూచో బోతూముంజేతిని ఓవిధంగా వంచి, మాపుడు వేలును గడ్డంకిందుగా మాకు నాటిగా చూపిస్తూ, (ఒక్కముక్కలో చెప్పాలంటే చిన్నపిల్లలు గన్ కాలుస్తున్నట్టుగా పెద్దారె అలా) "మ్మ్రరు—మ్మ్రగు..." అంటిలా, నోరూ ఓవిధంగా తిప్పుతూ అతి నింపాదిగా! నే నదిరిపడ్డాను. ఆ శబ్దాలేమిటో, అదేభాషో, భాషేగనుక అయితే దానర్థమేమిటోనని బుర్ర పేజీలు తిరగేస్తోంది. బహుశా బాగా అలవాటేమో మా చెల్లాయి ఠపీమని జవాబిచ్చింది. "ఫలానావారింటి వాళ్లం" అంటూ. నాకవగాహనయింది. "మీరు ఎవరింటివారు?" అని అడగబోయిందన. మాట అదిరి! సరే ఇక రెండో ప్రశ్న మరీ ఘోరమనిపించింది.

"మ్మ్రగు-చలా-బగా-పడ్తారట-కాదూ?" అంది అల్లాగే తడబడ్తూ, తలతిప్పుతూ నన్నుద్దేశించి.

చచ్చాను! పడటం—! అందులోనూ చాలాబాగపడటం... నేను! ఏమిటీ మిస్టరీ? అసలేమాట్లాడ్డం ఏ ఇంగ్లీషువాళ్లో 'గ్రమాటిక్' తెలుగుమాట్లాడేనట్టుగావుంది. దానికి తోడు అభినయం చూస్తుంటే చిరెత్తు కొస్తోంది. అదిచాలక అర్థంకాని ఆప్రశ్న మరింత చికాకనిపించింది. నాముఖంలో భావాలు కనిపెట్టి కాబోలు చెల్లాయి విడదీసిందా సమస్య..." అక్కయ్యాకాదండీ— మా మరో చెల్లెలు బాగాపాడుతుంది... బొట్టుంచుకోండి!" అంటూ మే మొచ్చిన కారణాన్ని కూడా జవాబులోనే ఇచ్చింది.



ఆనందదీపావళి

చిత్రం: పీసశెట్టి అచ్యుతరావ్

"ఒంట్లో బాగుంటే...రాటానికి...ట్రై చేస్తాన్ ..." అల్లాగే ముఖంతిప్పుతూ మెల్లిగా చెప్పిందావిడ బొట్టుతీసుకుంటూ! నే తేరుకునేసరికి మా ఇల్లు రానేవచ్చింది. చెల్లెల్నుంచి ఆవిడ్నిగురించిన భోగట్టా సేకరించాను. నెల్లూర్లో పుట్టి. పెరిగి, ఫిఫ్త్ ఫారమ్‌దాకా అక్కడే చదువుకుని, రెండేళ్ళక్రితం వాళ్ళ నాన్నగారికి ట్రాన్స్‌ఫరవడం మూలానా ఇక్కడికి వచ్చారుట వాళ్ళు. సుమారు ఆరునెలలుగా భర్తదగ్గర బొంబాయిలో వుంటోందిట. దసరాల కిక్కడికి కొచ్చిందన్న మాట!


నా ఆశ్చర్యం ముంచుకొచ్చింది. ఆంధ్ర దేశంలో పుట్టి, ఆంధ్రలో పెరిగి, స్వచ్ఛమైన ఆంధ్రురాలై వుండీ, తెలుగు అలా తడబడ్డోంనా? తడబడినా నోరూ, పెదవులూ, ముఖమూ, తలా తిప్పవలసినంతగా అవసరపడ్డోంనా తెలుగులో మాట్లాడ్డానికి? మరి ఈ అభినయమేమిటి ఈ పదాల కటింగ్ ఏమిటి? అంటే నాకప్పట్లో తోచిన ఒకేఒక సమాధానం అదంతా సభ్యత లేక నాగరికతకు చిహ్నం అని!

ఆ తర్వాత చాలాకాలంవరకూ అలా మాట్లాడేవారిని ఇంచుమించు కలుసుకోలేదనే చెప్పాలి. కానీ ఈమధ్య పైచెప్పిన రకం అంటువ్యాధి చాలామందికి సోకింది. యువతుల కట్టూబొట్టూ లానే మాటల్లో కూడా ఓ ఫాషన్ తయారయ్యింది. ఎందువల్ల? అనేదానికి ఫలానా కారణమని తేల్చి చెప్పలేము కానీ, అది అనుకరణ అని—అలా మాట్లాడ్తే ఓ విధమైన అందమూ, గొప్పతనమూ వస్తాయనే (దుర) అభిప్రాయం వల్లనేమో ననుకుంటాను.

కొన్ని థియేటర్స్‌లో పిక్చర్ బిగిన్ చేసే ముందు కలర్ ఫిల్ము ఒకటి—ఎలక్స్ టాయిలెట్ సోప్‌ను గురించో అడ్వర్‌టైజ్ చేస్తూ చూపిస్తారు ఓ పదినిముషాలు. ఆ పదినిముషాల్లోనూ ఓ హిందీతార తనచర్మసౌందర్యాన్ని గురించి, పెదవులకదలికతో, మాటలతీరుతో, ముఖభంగిమలతో పదజాలానికి ఏమాత్రమూ సంబంధంలేని—ఓ నాలుగు ముక్కలు చెబుతుంది తెలుగులో! తెలుగు తారలూ ఆ పద్ధతిని అనుకరిస్తున్నారీమధ్య. (ఖర్మ తెలుగు స్వచ్ఛంగా వచ్చీకూడా!)

సరే ఇంకేం? అది అలా అలా వనితలమీద విరుచుకుపడ్డది. ఎవర్ని చూచినా కొత్త చదువుకున్నవాళ్ళూ—నలుగురిలో తిరగడం నేర్చుకున్నవాళ్ళూ అయితేసరి—ఇక వాళ్లు మాట్లాడేదిగు తప్పనిసరిగా తమాషాగా వుంటుంది. బ్రహ్మప్రయత్నంమీద మూతీ, ముక్కూ ఓ ముప్పైఆరువంకలుతిప్పి, మెడ స్క్రూ లూజ్ అయిందేమో ననిపించేంత చెటుగా మాట్లాడేస్తున్నారు—ఓ చిన్న వాక్యంకూడా! అలా మాట్లాడేవాళ్ళకెలా వున్నా, చూచేవాళ్ళకనీ, వినేవాళ్ళకనీ అవస్థగావుంటుంది. చూచి చూచి విసుగెత్తుతుంది. స్వచ్ఛంగా మాట్లాడగలిగి వుండీ కూడా భాషరానివాళ్ళలా ఆ అవస్థ ఎందుకు చెప్పండి? పోనీ ఆముఖభంగిమలవల్లా, నోటి కదలికవల్లా, అదనంగా ఏదైనా అందం వస్తోందా అంటే అదిశూన్యం. మరింత వికృతంగా తయారౌతుంది ముఖం. నేనుదహరించినావిడ చూడండి. చూడ్డానికి ఎంతో బావుంటుంది. కానీ నోరువిప్పితే చూళ్ళేననిపిస్తుంది ఆ 'యాక్షన్'. మనలో 'రియాక్షన్' పుట్టుకొస్తుంది. పట్టి పట్టి మాట్లాడ్తుంటే మనకంఠం పట్టుకున్నట్టుగా వుంటుంది. ఒక్కోమాటా అలావిడదీసి.

(54-వ పేజీ చూడండి)



ఉబుసుపోకకూ - ఉల్లాసానికి ఆల్చిప్పలతో అందమైన బొమ్మలు

నిప్పాణి జమున

రాతియుగంనుండి ఇప్పటివరకు మానవునకు, కప్పచిప్పలకు, గవ్వలకు సంబంధం వుంది. ఆదికాలపు మానవులు వీటితో ఆభరణాలు చేసుకొని అలంకరించుకొనేవారు. కాని నాగరికత అభివృద్ధిపొందినకొద్దీ వాటి ప్రాముఖ్యత అలంకరణలో నీరసించింది. మొన్న మొన్నటి వాకా గవ్వలనుఆలుచిప్పలను అచ్చంగిల్లాలు, పచ్చీసులు ఆడుకోడానికి వుపయోగిస్తున్నారు. కాని 1958 లో వాటికి వేరే రూపం, క్రొత్త గౌరవంలభించింది.

ఇప్పుడువాటితో రకరకాల బొమ్మలు చేయడం నేర్చుకున్నారు. ఆదికాలపు స్త్రీలలాగేయిప్పుడు వాటితో ఆభరణాలు చేస్తున్నారు. అలంకరించుకొంటున్నారు కాని ఈ నగలు ఆలుచిప్పల రూపంలో ప్లాస్టిక్‌తో చేస్తున్నారు.

ఇక వీటితో బొమ్మలు చేయడం ఎలాగో చూదాం. ఇది చాల సులభమైన పని. కాని ఫలితం చాల విలువైనది. బీచిలోకాని, కాలవకట్టలపైగాని రకరకాలఆలుచిప్పలు, గవ్వలు దొరుకుతాయి. వాటిని తీసుకొచ్చి శుభ్రంగా కడిగి ఆరబెట్టాలి. తరువాత వాటితో ఏ బొమ్మ రూపం చేయాలో ఆలోచించాలి. అప్పుడు వాటికి అవసరమైనవిధంగా చిప్పలనుబండమీద అరగదీసి బెజ్జాలు పెట్టాలి. మొదట నునుపైన చిప్పలు ౫, ౬, తీసుకొని మొదళ్ళ కన్నాలుపెట్టి వాటిని ఒక తీగలోకి గుచ్చాలి. వాటి నలాగే వుంచి జాగ్రత్తగా వెనుకవేపు లక్కతో అతికించాలి. ఇప్పుడు క్రిందభాగంలంగా తయారయింది. ఇక మధ్యభాగానికి వద్దాం. ఈ ప్రదేశంలోని, నిలువుగావున్న తీగకు ఒక అడ్డతీగ 'క్రాస్'గా విగించాలి. అప్పుడు 'ఛస్' భాగాన మనకిష్టమైన రూపంలో అనగా ఓణీలాగ వుండాలంటే



"ఉబుసుపోకకూ - ఉల్లాసానికి ఈ లలితకళ చాలా ఉపకరిస్తుంది."
—ఫొటోలు : నిప్పాణి గిరిధర్.

వెడల్పుగ పొడుగుగ
వున్న చిప్పను అతి
కించాలి. ఒకటిగా
అతికించడం కష్టం.
అందుచేత వెను
వైపు కూడా ఒక
చిప్పనుపెట్టి రెండు
జాయింటు చెయ్యా
(అంటేతీగనుండ
వేపు ఓణీలాగవున్న
చిప్ప, తీగకు వెను
వేపు విడదీసి చిప్ప
పైనా మరొక చిప్ప
అతికించాలి. వెను
వైపు చిప్ప ఎల
వున్నా ఫరవాలేదు
ముందుదానికి సపో
కోసమే. కానిముం
వైపు చిప్ప క
కాన్ని మిం
కూడదు.) ఇప్పు
పైభాగం అంటే
సంగతి చూద్దా
తలకు ఒకే పక గ
వుపయోగించవచ్చు
అలాటి సమయంల
పైన మిగిలిన నిలు
తీగను కొంచెము
కువంచి గవ్వ ము
గాడిలో యిరికిం
అతికించాలి లేకుం
పైన చెప్పినట్లే
రెండుఆలుచిప్ప
అతికించవచ్చు.
చేతులు. అడ్డతీగ
హృదయ భాగా
అతికించగా అ

ఆల్చిప్పలతో అందమైన బొమ్మలు


ఇటు కొంచెం తీగ మిగిలి వుంటుంది. వాటికి మధ్యలో పొడుగాటి చిన్ని గవ్వలు అతికించాలి. అప్పుడు ...లు వస్తాయి. ఇక అరచేతులకు రెండు చిన్ని విడదీసిన చిప్పలు తీసుకొని వాటి నిండా లక్క పూసి కొంచెం బిగుసుకుంటున్న సమయంలో అరచేతుల భాగంలో మిగిలిన తీగకొనల సందులో గుచ్చాలి. ఈ చేతులను మన యిష్టమొచ్చిన భంగిమలో ముందే తీగను వంచి తరువాత చిప్పలు, గవ్వలు అతికిస్తే సులభం. ఇప్పటికి తల, చేతులు, హృదయభాగం, లంగా వచ్చాయన్నమాట. క్రింద లంగాలాగ వస్తుంది. కనుక పాదాలవసరం లేదు. అంతగా అవసరం వచ్చే బొమ్మలకు పాదాలాకారంలో గల రెండు చిప్పలను బోర్లవేసి పైన లక్క రెండు చుక్కలు వేసి బిగుసుకొనే సమయంలో లంగా చివరిభాగానికి సరిగా అతికించాలి. కాని ఇవి కొస్త దెబ్బతగిలితే వూడిపోతాయి. అందుకని నిలువు తీగలో కొంత భాగం లంగాకు క్రిందకూడ మిగిల్చి దాన్ని ఏ చెక్కముక్కలో, గట్టి అట్టలో గుచ్చి అడుగున మెలి తిప్పిస్తే బొమ్మ శాశ్వతంగా నిలబడుతుంది.

ఇప్పుడు పై చెప్పినదాని సారాంశం ఏమిటంటె రెండు పొత్తటి తీగలు తీసుకొని రెంటిని 'ప్లస్' ఆకారంలో బిగించాలి. నిలువు తీగలో క్రిందభాగం ఎక్కువ వుండాలి. మనిషి తలనుంచి నడుంవరకుకంటే నడుంనుంచి అడుగువరకు ఎక్కువ పొడవు కదా! అందుకు. తరువాత పై చెప్పిన విధంగా గవ్వలు, ఆలుచిప్పలు అతికించాలి. ఆఖరున అతికించిన లక్కకు కొంచెం సెగ జూపి సమంగా వుండేట్లు వేలితో నొక్కాలి.

ఇక లంగా, అరచేతులు పొందికైనచోట్ల గవ్వలలోని డిజైన్లు ఏరుకుని అతికిస్తే బాగుంటుంది. పైన హృదయభాగంలో ఓణీలాగ ఆలుచిప్ప అతికించాలన్నాను. ఒకవేళ, దాన్నరు బొమ్మ చేసేపద్ధతిలో నిజమైన గుడ్డ ఓణీ ముసుగు వేయాలనుకున్నప్పుడు ఆ భాగంలో పచ్చీసు ఆటల్లో వుపయోగించే అర్ధగోళాకారపు చిన్న గవ్వలు రెండు అతికించి పైన గుడ్డతో ఓణీ వేస్తే బాగుంటుంది.

తరువాత మనకు నచ్చిన 'జపాన్' రంగులు తీసుకొచ్చి (డబ్బా 80న.పై.లు) రంగులు వేసుకోవచ్చు. తయారైనవాటిని బీరువాలో పెడితే చూడముచ్చటగా వుంటుంది.

గమనిక: కటింగ్ ప్లేయర్, ఆకురాయి, బెజ్జాలు వేసే డ్రిల్లరు వుంటే ఆలుచిప్పలు ఎక్కడైనా సరిగా లేకుంటే అరగతీసి కావలసిన రూపం తీసుకొని డ్రిల్లరుతో కన్నాలు పెట్టవచ్చు. ప్లేయరు తీగను వంచడానికి వుపయోగం. ఉబుసుపోకకూ, ఉల్లాసానికీ ఈ లలితకళ యెంత ఉపకరిస్తుందనుకున్నారు! మన తెలుగు మహిళలు ఈ కళను చక్కగా ఆదరిస్తారని—అందుబాటులోని ఈ అందచందాల బొమ్మలతో అలంకరిస్తారని ఆశిస్తాను ★



ఆల్చిప్పలతో చుప్పిన సీతాకోక చిలుక-నిజమైంది అనుకునేరు!



ఈ మురిసే ముగ్ధాంగనను చూడండి



వైజయంతంనుంచి వెలసింది భువికి అందాల అచ్చర!

అతిశయం మితిమీరుతున్న అతివలమాటతీరులు

(50-వ పేజీ తరువాయి)

అలా నోటికదలికా, మాటలఉచ్చారణకూ, సంబంధం లేకుండావుంటే ఏమిటో చిరాకేస్తుంది. ఉదాహరణకి "మీ రేం చేస్తున్నారు?" అని అడిగే ప్రశ్న మామూలుగా సరళంగా అడిగితే—మనమాట ఎలావున్నా, ఎదుటివారికెంత సులభంగా అర్ధమౌతుందీ—వింతగాకూడా వుండదు. అలాకాక 'స్టయిలిష్'గా "మ్మీరు ఏమీ చ్చేస్తున్నారూ?" అంటే మన నోరు ఎన్ని వంకలు తిరగాలో చూడండి. దానికితోడు కళ్ళూ, తలాకూడా తిప్పారంటే, వినేవాళ్ళ తలా, కళ్ళూ నిజంగానే తిరిగిపోతాయ్!

పైరకంగా 'స్టయిలిష్'గా మాట్లాడేవారు రకరకాలుగా వున్నారు. కొందరు మాట్లాడుతుంటే ఆమాటలు ఎంతనింపాదిగా వుంటాయంటే, వాళ్ళరోజుకు ఎన్ని మాటలు మాట్లాడగల్గుతారా ఈలెఖ్ఖన అనిపిస్తుంది. మాటలలో ఒక్కొక్కముక్క విడదీసి ఐదు నిముషాల కొకముక్క ప్రకారం ప్రసారితం కావాలంటే నిత్యజీవితంలో ఇంట్లో ఎలా అవుతాయో అన్ని పనులూ అనిపిస్తుంది. కానీ ఇంట్లో మామూలుగా మాట్లాడేవాళ్ళే కొందరు బయట—నలుగురిలో మాట్లాడేటప్పుడు అంతంలేని గొప్పకోసం ఒక్కొక్కముక్క విడదీసి తడబడ్తూ మాట్లాడుతుంటారేమో!

ఇలా ఎంతసేపూ ఆడవాళ్ళని దుయ్యబడ్తారే—మగాళ్ళల్లోమాత్రం అలా పట్టిపట్టి మాట్లాడేవాళ్ళు లేరా? అంటారేమో! లేకేం వున్నారుకానీ, అంతస్పష్టంగా, ఎబ్బెట్టుగా కన్పించరు. దానిక్కారణం—వాళ్ళు సాధ్యమైనంత సరళంగా, ఎదుటివారికి అర్థమయ్యే బాణీలో మాట్లాడటానికి ప్రయత్నిస్తారనుకుంటాను. పైగా అంతపరిశీలనగా చూడనూలేదు. వనితల్ని గురించి వ్రాయదల్చుకున్నాను. రాస్తున్నానంతే! అయినా మా కోలాయర్ ఫ్రెండ్ వుండేవారు. ఆయన మాంఛి తెలివిగలవాడూ, అందులోనూ ఎల్. ఎల్. ఎమ్. ఫస్టుక్లాస్‌లో పాసైన పెద్దమనిషి. అదేంఖర్మమో తీసుకున్న ప్రతికేసూ నల్లబుర్రఖా తొడుక్కున్నాడి. తెలీకవచ్చిన ప్రతిక్లైంటూ అజన్మాంతం కళ్ళనీళ్ళు పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుండేది. ఏమిటీ-చిత్రం అని భోగట్టాచేయగా తేలినసారాంశమేమిటో తెలుసా? కోర్టులో వాదించే సమయంలో ఆయన తాను ఎంత స్టయిలిష్‌గా అచ్చు ఇంగ్లీషు వాళ్ళ మల్లే మాట్లాడగలనా అనీ, ఇంగ్లీషులోని ఎంతపెద్ద పదజలాన్ని ఉపయోగించగలనా అనే ఆలోచనతో. ఇంగ్లీషులో 'ఇడియమాటిక్' మాటలు ఏరుకోడంలోనూ, వాటికనుగుణ్యంగా ముఖభంగిమలను మార్చటంలోనూ నిమగ్నుడయ్యేవాడుట. ఇంకేం? కేసుదారి కేసుది.

ఆ లాయర్ గారిలాగే మనమూ మన నోరెంత బాగా తిప్పగల్గుతున్నామూ— ఎంత తమాషాగా (మరో మాతృభాష వాళ్ళలా) మాట్లాడుతున్నామూ అనేది దృష్టిలో వుంచుకుంటె ఎంత అసహ్యంగానో వుంటుందా సంభాషణ. ఏదెనా డబ్బింగ్ పిక్చర్లో, నోటి కదలికకూ, మాటలకూ సంబంధంలేకుంటే, చూస్తున్నంతసేపూ మనకేమిటో వెలితిగా, బాధగా వుంటుంది—ఆ మూడుగంటల్లోనే. అదే నిత్యజీవితంలో అడుగడుగునా మాట్లాడే మాటల్లో ఆ వెలితి కన్పిస్తే ఎంత అసహ్యంగా వుంటుందో చూడండి. తెరమీద తళుక్కుమనే తార కాబట్టి కాస్సేపు చూస్తాం - భరిస్తాం. ఎటొచ్చీ వాస్తవిక జీవితంలో ఆ అనుకరణ రాణించదు సరికదా - ఎబ్బెట్టుగానే వుంటుంది.

మరో సంఘటన జరిగిందిమొన్న, పెద్ద డ్యాన్సు ఏర్పాటు జరుగుతోందా రోజు. అక్కడ డ్యాన్సు జరుగుతోంది స్టేజిమీద. కాని దానికంటె ఎక్కువగా నన్నాకర్షించింది మరో దృశ్యం. నాముందు కూచున్న నలుగురు యువతులు. బహుశా ఏదో ఉద్యోగాలు చేసేవనితల్లావున్నారు - వారి గోరణి చాలా తమాషాగావుంది. స్టేజిమీద వేసే డాన్సర్ కంటె - ఎవరో తనకు తెలిసిన అమ్మాయి బాగా వేస్తుంది అనే సారాంశం కల తెలుగు మాటలను - ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ ఉచ్చారణతో చెబుతోంది మొదటి యువతి. అందుకు అవునన్నట్టుగా ఒకటి రెండు ఉదాహరణలు చెబుతూ, కళ్ళూ, ముఖమూ, తలా తిప్పుతూ అభినయంపట్టారు మిగతా ముగ్గురూ; అలా అలా కళ్ళూ, తలా, నోరూ, పెదవులూ, ఒకటేమిటి మాటల కటింగ్స్‌తోబాటు సర్వావయవాలూ తిరిగిపోతున్నాయి నలుగిరికీ! నాకనిపించిన భేదమల్లా ఒక్కటే! డాన్సరు స్టేజిమీద రాగ, తాళ, భావయుక్తంగా ముఖకళలు మారుస్తూ, పాటకు నాట్యం చేస్తోంది. మాటల్లో వీళ్ళు నలుగురూ అంత పనీ చేస్తున్నారు. నాకో పిక్చర్ చూస్తున్నట్టుగా అనిపించి - ఉన్నంతలో ఆనందించి మరీ లేచొచ్చాను.

ఇంతకూ నేచెప్పొచ్చే దేమిటంటే - ఁ వాళ్ళకు పెటనిసామ్యులూ - వగైరా అంటూంటారే వాటిల్లో, నడకా, నవ్వూ, మాటలూ కొన్ని. నడకా, నవ్వూ గురించి ఇదివరకే వ్యాసాలు ప్రచురితమైనాయి. ఇకపోతే మాట్లాడ్డంలో కూడా అందంవుంది అంటాను. అందరి గొంతులూ వీణ మీటినట్టూ ఫిడేలు వాయించినట్టూవుంటాయా అంటారేమో! వుండవు - ఆ మాటకొస్తే ఎవ్వరికీ వుండవు - అది వాళ్ళు మాట్లాడే తీరునుబట్టి మనం వూహించుకొనే ఊహావాదం మాత్రమే! కానీ గొంతెలావున్నా, స్వచ్ఛంగా, సరళంగా మాట్లాడితే ఆదెంతో అందంగానూ, వినసొంపుగానూ వుంటుంది. అంతేకానీ ఏదో ఫాషనని అనుకుని, ఎవరినో అనుకరించబోయి, పట్టిపట్టిమాట్లాడ్డమో, కళ్ళూ, నోరూ గిరగిరా తిప్పెయ్యడమోచేస్తే, సహజమైన అందమూ కంఠస్వరమూ కూడా మారి వికృతం అనిపిస్తాయి. మన మాతృభాషగాని భాషలోగానీ, కొత్తగా నేర్చుకుంటున్న భాషలోగానీ మాట్లాడాలంటె నిజంగానే కొంత తడబడ్తాం. అదెవ్వరూ కాదనరు. కానీ మాటలు రావటం మొదలెట్టిందగ్గర్నుంచీ మాట్లాడేమాతృభాషలో పట్టిపట్టి మాట్లాడామంటే అంతకంటే అవమానం, అసహ్యం మరోటిలేదు. ఎంత నాగరికతవున్నా ఎంత ఫాషనబుల్ గావున్నా మనభాషలో మనం మాట్లాడేటప్పుడు - ఏ ఇతరభాషనో అనుకరించబోయి మన భాషను ముక్కలుగా తుంచడం ఎవరో, ముక్కూ, మొహం ఎగరేసారని, మన నోరూ, తలా త్రిప్పడం కేవలం వెర్రితనం. అందరు ఆడవాళ్ళని ఇలా మూకఉమ్మడిగా విమర్శించావని పాఠకులు నామీద విమర్శాశరపరంపరలు కురిపించకండేం. అందర్నీ అనలేదు. అలా అసహ్యంగా మాట్లాడేవాళ్ళనిగురించి—నా స్వానుభవాల్ని వివరిస్తూ ఆ 'కొందర్నీ' విమర్శించానంతే!

తీరా వ్యాసం రాసి తలెత్తేసరికి- ఎదురుగా 'ఆవిడ' సినీ ఆత్మలా ప్రశ్నిస్తున్నట్టుగావుందినోరూ కళ్ళూగిరగిరా తిప్పేస్తూ "మ్మీరు-మ్మీరు - నాదా- వ్యాసం- రస్తున్నారూ?" అంటూ! "క్కాదూ - క్కాదూ మీలాటిచలా-మందినిగురించి!" అంటోంది జవాబుగానా ఆత్మ! ★

★ వేలుపిళ్ళై ★

(29-వ పేజీ తరువాయి)

గోపాల చెట్టియార్‌కి ఇంత విచార సమయంలో కూడా నవ్వొచ్చింది. తన చుట్టు [illegible]ల అంతా వేలుపిళ్ళై గురించీ, సెందామరై గురించీ ఏవేవో మాట్లాడుతున్నారు. అతనుమాత్రం ఏమీ వినడంలేదు. మళ్ళీ అతని ఆలోచనలు వేలుపిళ్ళై ఎన్నో సార్లు తనకి చెప్పిన స్వీయకథమీదికి మళ్ళాయి.

సెందామరైని తీసుకువచ్చి ఇంట్లో పెట్టుకునే ధైర్యం లేకపోయింది వేలుపిళ్ళైకి. పొల్లాచీలో చిన్న ఇల్లు కుదిర్చి ఉంచాడు. రెండు రోజులకీ మూడు రోజులకీ ఏదో సాకుమీద పొల్లాచీవెళ్తూ ఉండేవాడు. ఒక్కొక్కప్పుడు కొండకింది పోతున్న ఏ లారీ డ్రైవరు చేతిలోనో రూపాయో అర్థో పెట్టి రెండో కంటికి తెలియకుండా పోయి వచ్చేవాడు. ఇది క్షేమంకాదని అతనికి తెలుసును. కాని దానిగురించి ఆలోచించి బుర్ర పాడుచేసుకోలేదు. జరిగినన్నాళ్ళయినా సుఖం అనుభవించాలిగదా!

వేలుపిళ్ళై మోసంచేసి నగలు చేజిక్కించుకున్నాడని తెలుసుకోడానికి పవనాళ్‌కి ఆట్టేకాలం పట్టలేదు. ఈసారి అతనికి వంట చెయ్యడం మానెయ్యడమే కాకుండా ఏడుపులూ పెడబొబ్బలూ మొదలుపెటింది. దారినపోయే వారందరితోనూ ఫిర్యాదు చేసింది. చుట్టుపక్కలవాళ్లు చూడకుండా మొగుణ్ణి అడపాతడపా చీపురుతో మొత్తింది. ఇది జరిగిన రోజునే వేలుపిళ్ళై పరారి అయిపోయేడన్నారు. నిజానికి అతను సెందామరైతో పొల్లాచీలో కులుకుతూ కూచున్నాడు. వారం రోజుల తరువాత తిరిగి ఎస్టేటుకి వచ్చినప్పుడు పవనాళ్ ఇంట్లో లేదు. అంగడిలో మిగిలిన కాస్తా కూస్తా మూటగట్టుకుని పుట్టింటికి పోయింది. వేలుపిళ్ళైకి నెత్తిమీంచి పెద్ద బరువు దింపినట్టయింది. "ఈ ముండ తిరిగి రాకపోతే బాగుణ్ను," అనుకున్నాడు. ఆ తలపులో సౌఖ్యాన్ని అనుభవించకుండానే దుకాణం పరిస్థితి అతని కళ్ళముందు నిలిచింది. అమ్మడానికి కొట్లో ఒక్క సామానులేదు. పందిరి పట్టెమంచం మినహాయించి ఇంట్లో ఒక్క వస్తువులేదు.

"ఆ శుక్రవారం నేను తటస్థపడకపోతే ఏం చేసేవాడో," అనిపించింది గోపాల చెట్టియార్‌కి ఇప్పుడు. పైన మబ్బులు కమ్ముకు వస్తున్నాయి. ఉండుండి చిన్న తుంపరకూడా పడుతున్నట్టుంది. చెట్టియార్ నడక వేగం హెచ్చించాడు.

"గుడి ఇంకా ఎంతదూరం?" అన్నాడు.

"ఇదో వచ్చేసేం. అమలుపు తప్పితే అగుపిస్తది," అన్నాడు కొండాయి.

చెట్టియార్ తిరిగి వేలుపిళ్ళై గురించి ఆలోచించడం మొదలుపెట్టేడు.

ఆ శుక్రవారం తను బాకీలు వసూలు చేసుకోడానికి వాల్‌పాకై వెళుతున్నాడు. లారీ రేడియేటర్‌లో నీళ్ళు మరుగుతున్నటనిపించి, మాగద్దాముని దారిలో ప్రాస్పెక్టి ఎస్టేటు బజారులో ఆగాడు. అదే తను వేలుపిళ్ళైని మొదటిసారి కలవడం. వేలుపిళ్ళై తనూ బీడలు వెలిగించి కొండరోడ్డు పక్కన తూముమీదకూర్చుని పాత స్నేహితుల్లాగ గంటల తరబడ కబుర్లాడుకోవడం చెట్టియార్‌కి బాగా జ్ఞాపకం ఉంది. తన కథంతా చెప్పాడు వేలుపిళ్ళై. చెట్టియార్‌కి జాలిపుట్టింది. వేలుపిళ్ళై మీద అభిమానం కలిగింది, నమ్మకం కుదిరింది.

"మంచి ముండాకొడుకు," అనుకున్నాడు చెట్టియార్. బట్టతలమీదపడ్డ వర్షపు చినుకుని ఎడంచేత్తో తుడుచుకుంటూ.

"పిళ్ళైకి సామాను అప్పిచ్చి వ్యాపారం నిలబెట్టడంతో స్నేహం మొదలయినా, సెందామరై వల్లేకదా ఇన్నిసార్లు నేను కొండమీద కొచ్చేది."

పాతజ్ఞాపకాలు ఇంకా అతన్ని వెంటాడాయి.

సెందామరైని కలవకముందు చెట్టియార్ అప్పుడప్పుడూ బాకీలు వసూలుచేసుకోడానికి కొండమీదికి వచ్చినప్పుడు పిళ్ళై ఇంట్లో భోజనంచేసి పోతూండేవాడే కాని, ఇప్పటిలాగ ప్రతివారం సామాన్లతో తనూ ప్రత్యక్షమయ్యేవాడు కాదు.


"దిట్టమైనముండ, అందర్నీ మంచిచేసుకుంది."

సెందామరై గురించి ఆలోచించకుండా ఉండలేకపోయాడు చెట్టియార్.

సెందామరై దుకాణంమీద నవ్వులొలకబోస్తూ కూర్చోవడం, చిన్నా పెద్దా వేళాకోళాలాడుతూ గంటలతరబడి కొట్టుముట్టూ మూగిఉండడం, ముసలితొక్కులు సహితం సెందామరై చేతివేళ్ళని తాకుతూ బీడీలు అందిపుచ్చుకోడానికి అక్కర్లేకపోయినా కొనుక్కోడం—అంతా అతని కళ్ళకు కట్టినట్టయింది.

"నిజంగా దీని తెలివితేటలవల్ల నెగ్గుకొచ్చింది కాని పవనాళ్ అలావిరుచుకు పడినందుకు ఇంకోకతె తట్టుకోగలదా?" అనుకున్నాడు.

సామానుతో పుట్టింటికి పోయింతరువాత పవనాళ్ యథాప్రకారం రెండువారాలకో మూడువారాలకో తిరిగి వేలుపిళ్ళైదగ్గరకి వచ్చెయ్యలేదు. రెండుమూడు నెలలకికూడా రాలేదు. ధైర్యంచేసి వేలుపిళ్ళై సెందామరైని ఎస్టేటుకి తీసుకొచ్చాడు. ఈవిషయం విన్న పవనాళ్ ఒకనాడు తండ్రిని వెంటబెట్టుకొని దెబ్బలాటకిదిగింది. వేలుపిళ్ళైగుండె జారిపోయింది. సెందామరై పంచాయతీ ఏర్పాటు చేయించమంది. చెప్పకుండా



చిత్రం: కె. రామకృష్ణరావు, బందరు.

వేలుపిళ్లై

చెయ్యకుండా పారిపోయిన పవనాల్ ని వేలుపిళ్లై ఏలుకోవలసిన అవసరం లేదని పంచాయతీ తీర్పు చెప్పింది. విడాకుల సందర్భంలో ఆనవాలు ప్రకారం ఇరవై అయిదు రూపాయలు పరిహారం కూడా వేలుపిళ్ళై మొదటి భార్యకి ఇవ్వనక్కర్లేదని చెప్పింది. పవనాల్ పుట్టింటికి పారిపోయినప్పుడు తీసుకుపోయిన సామానులే విడాకుల పరిహారానికి చెల్లుబెట్టింది.

"సెందామరై ముండ చెప్పించిన తీర్పు కాటికికాళ్లు చాచుక్కూచున్న ముసలాళ్లకూడా అది ఆడింది ఆట, పాడిందిపాట." అనుకున్నాడు చెట్టియార్.

"అయినా పవనాల్ గయ్యాళిముండ దాని కవ్వలసిందే."

చెట్టియార్ సెందామరైకి పక్షపాతం చూపించకుండా ఉండలేకపోయాడు. బిగువైన రవికలోనుంచి పొంచి చూసే సెందామరై చనుకట్టూ, ఆప్యాయత ఒలకబోసే పెదిమల సొంపూ, మంచి చెడ్డలు ఆలోచించనివ్వని వెచ్చని కౌగిలింతా, మగతనాన్ని కలతపెట్టే పొంగు యౌవనం అతనికి జ్ఞాపకం వచ్చాయి. ఈ సమయంలో ఇటువంటి ఆలోచనలు రావడం అతనికి సిగ్గువేసింది.

"అడిగో ఏలుపిళ్లే" అన్నాడు కొళంద వేలు, దూరంగా కనిపిస్తున్న వినాయకుడి గుడిమెట్లమీద ఆనుకునికూచున్న వేలుపిళ్ళైని చూపిస్తూ.

మాసిపోయిన గుడ్డలూ, చింకితలా, దట్టంగా పెరిగిన గడ్డం, చిక్కిపోయిన శరీరం— వేలుపిళ్ళై ఆకారం చెట్టియార్ ని భయపెట్టింది. సెందామరై పోవడం వేలుపిళ్ళైని ఇంత కదిలించివేస్తుందని అతను ఊహించనైనా లేదు. సెందామరై మీద కోపం వచ్చింది.

"కృతఘ్నురాలు" అనుకున్నాడు.

"పిచ్చెత్తేలాఉంది యీడికి" ఆశీర్వాదం వేలుపిళ్ళైని చూపిస్తూ, అన్నాడు.

"పిచ్చేమరి నిచ్చేపంలాటి పవనాల్ ని తగిలేసేడు. ఈ ముండకోసం రేత్తిరీ పగలూ ఒకే ఏడ్తున్నాడు. పోద్దాం," అన్నాడు కొళందవేలు.

"ఎర్రిమాలోకం. ఊరంతా గోలెడతన్నా దానియిసయం ఈడికాడికిరానేదు"

అన్నాడు ఎన్నాసి ముత్తు.

కొండాయి, ఎన్నాసి ముత్తు చెయ్యి రహస్యంగానొక్కి, "ముందూ వెనకా చూసుకోనక్కర్లేదూ" అన్నట్టు గోపాల చెట్టియార్ ఉన్నాడని కళ్ళతో సంజ్ఞ చేశాడు. చెట్టియార్ ఇదికనిపెట్టాడు.

"అయినా అది ఒచ్చినాకొనేకాదూ ఏలంపిళ్లే ఒక్క ఎలుకు ఎలిగేడూ. అణ్ణికూడా బాగా నూస్కునేది" అన్నాడు ఎన్నాసి ముత్తు చెట్టియార్ కి వినబడేలా.

"నిజంగా పిళ్ళైని దద్దమ్మనిచేసి ఆడించిందీముండ" అనుకున్నాడు చెట్టియార్.

చుట్టుపక్కల ఆవేశంలో అతను మునిగి పోయాడు.

"ఈ దొంగముండ వచ్చిపోయినందుకు అమాయకుడు ఇల్లా ఒళ్ళూ గుల్ల చేసుకుంటుంటే చూస్తూ ఊరుకోలేను. దానిసంగతి బయటపెట్టేస్తాను" అనుకున్నాడు.

"మీరందరూ ఇంటికిపొండి, పిళ్ళైని నేను తీసుకొస్తాను" అన్నాడు తక్కినవాళ్ళ వైపు తిరిగి.

చెట్టియార్ నిచూసి భోరున ఏడ్చేడు వేలుపిళ్లై.

"పెద్దవాడివి నువ్వే ధైర్యంగా ఉండకపోతే ఎలాగ" గుండెలమీద ఒరిగిన వేలుపిళ్లై ముసలిచెంద్రుకలు నిమురుతూ చెట్టియార్ అన్నాడు.

"అదిలేకుండా నేను బతికేంలాభం" ఏడ్చాడు వేలుపిళ్ళై.

"ఛా, ధైర్యంగా ఉండాలి" అన్నాడు చెట్టియార్.

"దేవుడు నన్నుకూడా తీసుకుపోతే బాగుణ్ను. ఒక్కణ్ణి చేసిపోయాడు."

"ఆడదానిగురించి ఇంత వేలనైపోకూడదు పిళ్లై." అన్నాడు చెట్టియార్.

"అది అందరిలాటి ఆడదికాదు."

ముక్కు చీదుకున్నాడు వేలుపిళ్లై.

"పిళ్ళై—". అన్నాడు చెట్టియార్.

అతని గొంతు ధ్వని మారింది. గంభీరంగా అన్నాడు. వేలుపిళ్లయి ఏడుపుమానేసి ఆశ్చర్యంగా చూశాడు.

"నువ్వు ఉట్టి అమాయకుడివి. సెందామరై గురించి ఇంత బాధపడవలసిన అవసరం లేదు. తనగుణం తెలిస్తే—"

"చెట్టే నువ్వుకూడా ఇలా మాట్లాడుతున్నావా?" వేలుపిళ్ళయి అడ్డు తగిలాడు," కూలీ వెధవలమాటలు నమ్ముతున్నావా?"

"కాదు, పిళ్ళయి, నిజంగా సెందామరై—"

"పోయిన నాలుగయిదు రోజుల్నుంచీ ఈ వెధవలంతా నాకు చెప్పొచ్చిందిదే. నీకు కూడా బోధించేరన్నమాట. దొంగ వెధవలు, నీతిలేని వెధవలు."

వేలుపిళ్లయి తుపుక్కున ఉమ్మిఅన్నాడు.

"అది బతికుండగా ఒక్కవెధవకీ నోరెత్తడానికి గుండె లేకపోయాయి. ఇప్పుడు వాగుతున్నారు. చూడలేని వెధవలు."

"పిళ్ళయి—," ఏదో అనబోయి ఊరుకున్నాడు చెట్టియార్.

"నీకేం నూరిపోసేరో నాకు తెలుసును, సెందామరై నాకళ్ళు కప్పి వలుచురితోటి పోయేదట! నువ్వు నమ్మతావా, చెట్టీ," దీనంగా అడిగాడు వేలుపిళ్లయి.

"నమ్మను."

తన జవాబు తన్నే ఆశ్చర్యపరిచింది.

"దాన్ని ఆడిపోసుకున్నవాళ్ల నోరు పడిపోతుంది," అన్నాడు వేలుపిళ్లయి.

చెట్టియార్ ఆలోచనలోపడి మౌనంగా కూర్చున్నాడు. కొంతసేపు ఊరుకుని వేలుపిళ్ళై అన్నాడు.

"అది నా ఇంట్లో అడుగుపెట్టేకానేకాదు చెట్టీ నా దశ తిరిగింది. అంతకు ముందు నేనెసుఖం ఎరుగుదును?

"నిజమే", అన్నాడు చెట్టియార్.

వేలుపిళ్ళై పవనాల్ తో నరకయాతన పడ్డాడు. ప్రయోజకుడయి ఇంత సంపాదిస్తూ నాలుగూ అనుభవించలేకపోయాడు. సెందామరై అతని సంసారాన్ని చక్కదిద్ది ఒక దారికి తెచ్చింది. దుకాణం మీద కూర్చుని వ్యాపారం వృద్ధి చేసింది. అందర్ని మంచి చేసుకుని అతనికి నలుగురిలో ఒక స్థానం సంపాదించిపెట్టింది. అతనికి అవసరాలన్నీ తీర్చింది. సెందామరై పోయినందుకు వేలుపిళ్ళై పడుతున్నవేదన చెట్టియార్ కి ఇప్పుడు అర్థమైంది.

"పోనీ అది అటువంటిదే అనుకో, దాని జోలి వీళ్ళకెందుకూ?" మళ్ళీఅందుకున్నాడు పిళ్ళై, "నాలాటి ముసలాడికి వయసులో వున్నది దొరికిందని వీళ్ళ కడుపుమంట."

నిజంగా వేలుపిళ్ళై పైకి కనిపించేటంత అమాయకుడా అన్న అనుమానం కలిగింది చెట్టియార్ కి. సెందామరైగురించి తను చెప్పదలుచుకున్నది అతనికి తెలియదా? తెలియజెప్పడానికి అందరికీ ఎందుకు ఇంత ఆరాటం? దానివల్ల వేలుపిళ్ళైకి కలిగే లాభం ఏమిటి? ఇప్పుడు నిజం తెలుసుకోడంవల్ల అతను సెందామరైతో అనుభవించిన శాంతి, భోగాలు కొకపోతాయా? పాపం, సెందామరై మాత్రం ఏం చేస్తుంది? యాభై అయిదేళ్ళ ముసలాడితో కాపురంచేసి సుఖపెట్టింది. వేలుపిళ్ళై కృతజ్ఞుడై ఉండాలి. అంతకి మించి సెందామరై గురించి గోపాల చెట్టియార్ ఆలోచించతలుచుకోలేదు.

"పిళ్ళై, ఆకలేస్తూంది, ఇంటికి పోదాం పద," అన్నాడు. వేలుపిళ్ళై లేచి నుంచున్నాడు. ఇద్దరూ బజారువైపు నడక సాగించారు.

గులాబి మొక్క

షేక్ అబ్దుల్ రషీద్

"గేటుదగ్గర గులాబి మొగ్గ ఏమైంది?" రౌద్రంతో అడిగాడు సీను. ఇంట్లో తనభార్య తనకు తెలియదంది. కొడుకు సూర్యం మాత్రం, "నాన్నా! ఆకోటిగాడు లేడూ! మొన్న నిన్న దవడమీద రాతితో కొట్టి పారిపోయాడు చూశావూ! వాడికి తెలుసట ఆ మొగ్గ ఎవరు తీసుకెళ్ళింది. వాణ్ణి అడుగుదామా, నీవడిగితేనే చెప్తాడుట!"

"వాడా! రౌడీవెధవ, వాణ్ణి ఎవడడుగుతాడు. ఈసారి కనబడితే డొక్క చీరేస్తాను." అన్నాడు సీను.

"వాడితో, పగపెట్టుకుంటే మొగ్గ కోసిందెవరో ఎలా తెలుస్తుంది?" పోనిద్దురూ! పోయి వాణ్ణి అడగండి" అంది సీనుభార్య.

సీనుకు ఆ గులాబిచెట్టంటే ప్రాణం. లేకలేక ఒక్కమొగ్గపూస్తే, అది ఏదౌర్భాగ్యుడో కోసుకెళ్లాడు. సీను చివరకు ఒప్పుకొన్నాడు కోటిగాడితో మాట్లాడ్డానికి.

"ఒరేయ్! సూర్యం! ఏడిరా వాడు! ఆ కోటిగాడు! పిల్చుకురా" అన్నాడు సీను.

"ఇప్పుడే పిలుస్తానాన్నా! ఇక్కడే గేటుమీద కూర్చొని ఊగుతున్నాడు" అంటూ పరుగెత్తాడు సూర్యం. నిముషంలో పిల్చుకొచ్చాడు కోటిగాణ్ణి.

"ఏరా కోటీ! ఎవ్వరా మొగ్గ తుంచింది?" అడిగాడు సీను.

"కోటీ! ఏంటండీ, నాపేరు కోటేశ్వరరావు!" అన్నాడు కోటి కాలర్ సర్దుతూ.

"సరేలేవోయ్! ఇంతకూ ఎవరాగాడిద లేత మొగ్గ తుంచింది?"

"వాడేనండి రాజు, మీ ఇంటి ప్రక్కన సందులో ఉన్న ఇన్‌స్పెక్టరు కొడుకు."



"ఆ! వాడా! దొంగవెధవ! కంచరగాడిద! ముళ్ళపంది! వాణ్ణి ఎముకలు విరగ్గొట్టి అవతల పడేస్తాను. ఇప్పుడే వాడికండలు చీరి పారేస్తాను. చెప్పు! ఏడీవాడు?" అన్నాడు సీను.

"ఏంటండీ! మీరు పెద్దోళ్ళు అంత తొందరపడితే ఎట్లా? మనం వాణ్ణి కొడ్తేలాభంలేదు. వాళ్లకు మంచి తోటఉంది. మనం రాత్రి 11 గం॥లకు భోంచేసి, వాళ్ళ తోటలోనికి గోడదూకిపోదాము. అక్కడి చెట్లన్నీలాగేసి వచ్చేద్దాం! అదే వాడికి శాస్తి!" అన్నాడు కోటి.

"భలేవాడివోయ్ కోటీ! అహా! కోటేశ్వరరావు, అలాగే నీవు సరిగ్గా పదిమ్ముప్పావ్‌కు ఇక్కడికిరా" అని వీపు తట్టిపోయాడు సీను. సీనుచాలా హుషారుగా ఉన్నాడు. అహా! కోటి యెంతమంచివాడు. నిజంగా కోటి సాటిలేనిమేటి. ఆ రాజుగాడికి శాస్తి అవుతుంది. మొక్కలు, పూలు పెరికి పారేసి, వేళ్లతో సహా లాగిపారేస్తాను అని సీను అనుకున్నాడు. అలా అనుకుంటూ కుర్చీలో కూలబడ్డాడు.

* * *

సాయంత్రం ఏడుగంటల పాత్ర అయింది. సుష్టుగా భోంచేసి లేచి, ఒకసారి తనకండరాలు కదలించి, చేతులు విదిలించాడు. సరిగ్గా 10-45కు కోటివచ్చాడు. ఇద్దరూ కలసి అలాపోయారు. ప్రక్క గొందిలో తిరిగి ఒక గోడను ఆనుకుంటూ కొంతదూరంపోయి మరొకసందులో తిరిగి మెల్లిగా నడుస్తున్నారు. కోటిపిల్చుకుపోతున్నాడు. చీకటిగా ఉంది. ఏమీ కన్పట్టంలేదు. అటు, ఇటు కొంచెం త్రిప్పికోటి ఒక గోడదగ్గర ఆగాడు.

"ఇదేనండీవాళ్ల దొడ్డి! మీరు లోపలకి దూకండి. నేను బయట కాపలా ఉంటాను. ఏం భయంలేదు. అందరూ నిద్రపోతున్నారు" అన్నాడుకోటి. సీను గోడదూకి, తోటలో ప్రవేశించాడు. అక్కడ పూలు, మొక్కలు, నాశనంచేశాడు. ఒక మామిడిమొక్కను వ్రేళ్ళతో సహా లాగేశాడు. మరొక క్రోటన్, మరొకమల్లె, కొమ్మలు విరిచి అవతల పారేస్తున్నాడు.

దీపావళి! దీపావళి!
దివ్వెదివ్వె దీపావళి!
అంధకార రాశిని
బంధించే దీపావళి!
దీపావళి! దీపావళి!
దివి వెలసిన తారావళి!

మంచిమంచి మతాబాలు
మహోత విష్ణుచక్రాలూ
తారల చుంబించులాగు
వరలే తారా జువ్వలు!
దీపావళి! దీపావళి!
దివి వెలసిన తారావళి!

ముల్లోకా లుర్విహింసల
మునుపు నరకాసురు బాధించి
విజయమంది సత్రాజితి
వెలిగించిన దీపావళి!
దీపావళి! దీపావళి!
దివి వెలసిన తారావళి!

క్రొత్తల్లుళ్ళకు విందులు
క్రొత్తక్రొత్తవగు దుస్తులు
అచ్చటముచ్చటలతోడ
అలరారే దీపావళి!
దీపావళి! దీపావళి!
దివి వెలసిన తారావళి!

వేకువనే స్నానమాడి
పోటీచేసి పిల్లలంత
కొల్లలుగా టపాసులను
ఉల్లాసంగా కాల్చ
దీపావళి! దీపావళి!
దివి వెలసిన తారావళి!

దీపావళి! దీపావళి!
దశ దిశలను దీపావళి!
అంధకార రాశిని
బంధించే దీపావళి!

★ శ్రీనివాస కాశ్యప ★

ఇంతలో దగ్గిర కిటికీ తెరుచుకొని లైటు వెలిగింది!"

"ఏమిటండీ! ఇంతరాత్రి ఏమిటి చేస్తున్నారు? అంది ఓకంఠం అటు చూశాడు సీను తనభార్య. అరె! ఏమిటి విడ్డూరం! అనుకొని, "నీ

గులాబి మొక్క

వెలా వచ్చా విక్కడికి?" అడిగాడు సీను

"మీరు పిచ్చా! ఏంటండి - ఇది మన ఇల్లుకదూ! మీరున్నది మన పూలదొడ్డి అయ్యొ! మన దొడ్డి లోని పూలు, మొక్కలన్నీ నాశనం చేశారే?" అంది ఆమె

సీను తలపట్టుకొని క్రిందికి కూలి ఆకాశంలోకి చూస్తున్నాడు సీను భార్య చన్నీళ్లకోసం లోపలికి పోయింది. ★

మా తాతయ్య అనుభవం

పి. సురేశచంద్రరావు

పండువెన్నెలపిండారబోసినట్లుంది.

శుభ్రంగా భోంచేసి మేమంతా బంగళామీద మా తాతయ్యవద్దకు చేరుకున్నాం. అప్పుడే భోంచేసి చుట్ట త్రాగుతూ, రైలుబండిలా గుప్పు, గుప్పున పొగ వదులుతూ, తాతయ్య నులక మంచం మీద కూర్చొని ఉన్నాడు. మేమందరమూ తాతయ్య చుట్టూ చేరేం. గోపిగాడు "తాతయ్య ఒకకథ చెప్పవూ" అని తాతయ్య నడిగాడు. "వెధవాయా! నిన్న ఇలానే వేధించి, కథ మొదలెట్టే సరికి మధ్యలో నిద్రపోలా?" అన్నాడు తాతయ్య. గోపిగాడు తాతయ్య మీద కెగబ్రాకుతూ "ఇవాళ అసలేనిద్రపోను తాతయ్యా! చెప్పవా" అని వేధించసాగాడు. "సరే. సరే మంచి కథను చెప్తాను. జాగ్రత్తగా వినండి" అంటూ మొదలు పెట్టాడు తాతయ్య. "అనగా, అనగా ఒకరాజు, ఆరాజుకు"......

తాతయ్యని మధ్యలో ఆపుతూ కిట్టిగాడు "ఎప్పుడు రాజుకథలేనా? ఇంకో మంచికథ చెప్పుతాతయ్యా" అంటూ నసగసాగాడు. మాగోల భరించలేక కథ ప్రారంభించాడు తాతయ్య.

అది ఒక పెద్ద అడవి. కాకులు దూరని కారడివి. చీమలు దూరని చిట్టడివి అంటారే అలాంటిది. దాని నానుకునే ఒక చిన్న గ్రామం. ఆగ్రామంలో చాలామంది రైతులే. వారికి అడవిజంతువుల బెడద చాలా ఉండేది. కుందేళ్లు, నక్కలు పొలాల్లోపడి, పైర్లను నాశనం చేయడం, పెద్దపులులు, చిరుతలు, ఎలుగుబంట్లు రాత్రిపూట ఊళ్ళో చొరబడి మనుష్యుల్ని, పశువుల్ని తీసుకుపోతుండేవి. కాబట్టి వారందరూ చాలాజాగ్రత్తగా ఉండేవారు.

ఆ ఊళ్ళో ఒకరైతు ఉండేవాడు. మంచి భూవసతిగలవాడు. తనభార్య, ఒకసంవత్సరం నిండిన పసిపాపతో హాయిగా ఉండేవాడు. కాని ఆరైతు, అతనిభార్య అతిభయస్తులు, పిరికి వారు. వారు సాయంత్రం కాస్త చీకటిపడగానే, తలుపులన్నీ బిగాయించుకొని, ఇంటిబయటకు వచ్చేవారుకాదు. వారి పాపాయంటె ఇద్దరికీ ఎంతో ఇష్టం.

ఆరోజు ధాన్యం ఇంటికివచ్చింది. రైతు ముందుగదిలో ధాన్యంవద్ద పడుకున్నాడు. అతని భార్యలోపల బాబుతోసహా పడుకున్నది ఓపెద్ద మంచంమీద. రాత్రి పదకొండు గంటల ప్రాంతం అవుతున్నది. చంద్రమ్మ ఏదోచప్పుడు వినిలేచింది. ఆమె మంచంమీదే పాపాయికి ప్రక్కగా ఓపెద్ద ఎలుగుబంటి నిలబడి ఉంది. భయంతో 'కెవ్వున' కేక వేస్తూ యంత్రంలా ఆమె బయటకు పరుగెత్తి, భర్తను లేపింది. ఆరైతు లేచి ఏమిటని అడిగాడు. ఆమె భయంతో వణికిపోతూ "ఎలు...గు బంటండీ...మన...అ...బ...బ్బాయిని" అనసాగింది. ఆరైతు పరిస్థితిని గ్రహించాడు. కాని అతనికి తన భార్యకన్న ఇంకా ఎక్కువ భయం "ఆఁ...అలాగా...మరింకా ఎలా?" అంటూ గడ, గడా వణికిపోవ సాగాడు. అతనిభార్య ఓమూలకిచేరి తనలో తను ఏడవసాగిందే కాని గట్టిగా అరవలేకపోయింది. లోపలికి వెళ్లడానికి ఇద్దరకుధైర్యంచాలలేదు. ఇలా ఐదునిమిషాలు గడిచిపోయినవి ఆరైతుభార్య చివరకి కొడుకుమీది ప్రేమ చంపుకోలేక గట్టిగా "నా కొడుకో! కొడుకా! ఇదెక్కడి ఎలుగుబంటి దాపురించిందిరా నీ ప్రాణానికి" అంటూ అరవసాగింది. ఈ కేకలు విని ఇరుగుపొరుగు వారందరూ కఱ్ఱలు కత్తులూ, లాంతర్లు పట్టుకొని ఆరైతుఇంటిలోకి వచ్చేసరికే పాపం! ఆరైతుభార్య మూర్ఛపడిపోయింది. ఆరైతు తన వ్రేలితో యంత్రంలా గదివైపు చూపించాడు. వారందరూ ఒకరినొకరు కూడబలుక్కొని లోపలికి చొచ్చుకొని పోయారు."

"వింటున్నారా అబ్బాయిలూ" అన్నాడు తాతయ్య మధ్యలో. శ్రద్ధతో వింటున్న మేమందరం "చెప్పు తాతయ్యా! భలేగా ఉంది భలె, భలే" అన్నాం మేమంతా ఆపుకో

★ మా తాతయ్య అనుభవం ★

కు.

తాతయ్య నవ్వుతూ తిరిగి ప్రారంభించాడు.

"ఈ గోలంతా చూసిన ఆ ఎలుగుబంటు మంచం దిగి, ఒళ్లు విరుచుకొని, తోకాడిస్తూ "భా, భా" అని అరుస్తూ బయటికి పరుగెత్తింది. మొదట అర్థంగాక పోయినా, తరువాత అందరూ 'ఘొల్లు' మని నవ్వారు. ఆ రైతు ఒక్కసారిగా తేరుకొని లోపలికి వచ్చాడు. అతని భార్యకూడా మెల్లిగా కళ్లు తెరచి చూచింది. వాళ్ళలో ఒకడు "భళే! భళే బహుధైర్యస్తుడవయ్యా నీవు" అని హేళన చేశా డా రైతును. అందరూ మళ్లీ ఒక్కసారి ఫక్కుమని నవ్వారు. "అరే! అలా నవ్వుతా రెందుకయ్యా జరిగింది చెప్పండి" అన్నాడతను లేని గాంభీర్యం తెచ్చిపెట్టుకొంటూ. "మన కరణంగారి పెద్దనల్లకుక్క లేదూ! మీరు తలుపులు పెట్టుకోవడం మరిచారేమో! లోపలి కొచ్చిందంతే" అని నవ్వసాగారు వారంతా. ఆ రైతు మొహం ఇంతైంది. ఏడవలేక ఒక్కసారి గట్టిగా నవ్వేశాడు. ఆమె గభుక్కున లేచి, పాపాయిని గుండెకదుముకొంది. అందరూ ఏదో చెప్పుకుంటూ, నవ్వుకుంటూ ఎవరియిళ్ళకి వారు వెళ్లిపోయారు. మనంకూడా నిద్రాదేవత ఇంటికి వెళ్ళిపోదామా" అంటూ తాతయ్య కథ చెప్తున్నాడు. ఇంతలో అవ్వ అక్కడికొచ్చి 'ఏమండీ ఏదో బ్రహ్మాండమైన కథ చెప్పేస్తున్నారే! రోజూ కథ చెప్తుంటే నిద్రపోయే పిల్లలు ఇవాళ ఇంత జాగ్రతగా వింటున్నారు" అంది. "అహా! ఏం లేదు చిన్నప్పుడు తమరెంత ధైర్యస్థులో, మీ ధైర్యసాహసాలు నన్నెంత కంగారుపెట్టాయో చెబుతున్నాను" అన్నాడు తాతయ్య చమత్కారంగా. నేను చాలా, చాలా ఆశ్చర్యపడిపోతూ "ఇంతకూ ఆ రైతువు నీవేనా తాతయ్యా" అన్నాను. తాతయ్య అవునన్నట్లుగా తలఊపుతూ చిన్నగా నవ్వాడు.

ఇంతలో మాఅమ్మ కేకలేస్తూ పైకి వచ్చింది. ఇంత రాత్రయినా నిద్రంటూ మీకు లేదురా? వాయిలూ? అంటూ మమ్మల్నందరినీ కిందికి తీసుకెళ్లింది. గోపిగాడు మాత్రం తాతయ్య ఒడిలో గాఢ నిద్రలో మునిగిపోయాడు. ★

★ పుత్రేషణ ★

(36 వ పేజీ తరువాయి)

-ంది.

అలాగే కొన్ని నెలలు గడిచాయి. ఆత నికి పెంపుడు తలిదండ్రులను చూడాలనిపించి ప్రయాణమై వెళ్లాడు. ఏదో పనివుండి వచ్చానని చెప్పి ఒకరోజు వుండి బయలు దేరాడు.

వెళ్ళుతూన్న శాయికి దొడ్డివాకిలి దగ్గర "శాయీ" అన్న పార్వతమ్మగారు మెల్ల దిగా పిలచిన పిలుపు వినపడింది. ఆశ్చ ర్యంతో వెనక్కు చూసి, దగ్గరకెళ్ళి "ఎందు కమ్మా" అని అడిగాడు.

"వారి స్వభావం అలా మారిపోయింది. అయినా నీవు కనిపెట్టివుండకపోతే ఎలా? ఇంద్రికి నా ప్రాణం వుండేవరకు ఏదో వంక పెట్టుకొని వస్తూ పోతూ, అప్పుడప్పుడు పిల్ల లను కళ్ళకు చూపిస్తూవుండు... నీవు నా కడుపున పుట్టావనే అనుకున్నాను" పైట కొంగుతో కళ్ళు అద్దుకుంది.

ఇంతలో విశ్వనాథంగారి పిలుపు వినిపిం చింది. ఆమె దుఃఖాన్ని మింగి "ఆఁ, వస్తు న్నాను" అని పెద్దగా అని, శాయితో "పిలు స్తున్నారు, పోతాను. దీనితో (పది రూపా యలు యిస్తూ) పిల్లలకేదైనా పట్టుకెళ్ళు. ఇవ్వాలన్నా నాదగ్గర ఏముంటుంది? నీకు తెలియందేముంది?" అని ప్రేమపూర్ణ నయ నాలతో చూసి, లోపలికి వెళ్ళింది.

శాయి ఆశ్చర్యానికి అంతులేదు. విశ్వ నాథంగారి చేతిలో అన్ని వేలు ఆడుతున్నా, ఆమెకు ఒక్క రూపాయి కూడా కళ్ళతో చూసే ప్రాప్తం లేదు. అలాంటిది ఎలా మిగి ల్చిందో!

తన వ్యక్తిత్వాన్ని, కోరికలను, సుఖాన్ని త్యాగంచేసి, అలాంటి భర్తతో సర్దుక పోతోంది, "వస్తితో గంప ఎండిపోవలసిందే నన్నట్లు! భర్త మరీఅన్యాయంగా క్రూరంగా ప్రవర్తించినప్పుడు అస్పష్టంగా బాధపడు తూనో, కన్నీరు తుడుచుకుంటూనో, దొడ్లోకో, వంటింట్లోకో వెళ్ళేది. ఎదురు మాట్లాడటం ఎప్పుడూ లేదు.

ఒకవేపు ప్రేమ, జాలీ లేని కేవలం డబ్బును చూడగల్గే హృదయంలేని విశ్వనాథం గారు: గండవవేపు డబ్బు ముఖం ఎరుగని ప్రేమ, జాలి నిండిన హృదయంతో పార్వ తమ్మగారు—కఠినశిల, తియ్యని నీటిచెలమ— ఒకరిని ఆశ్రయించి ఒకరు!— అని ఆశ్చర్య పడుతూనే త్వరత్వరగా నడిచి రైలును అందుకుని వూరికి చేరుకున్నాడు.

కొన్ని నెలలు గడిచాయి.

ఒకరోజు ఆ వూరివాడు కనిపించి పార్వ తమ్మగారికి శరీరమంతా నీరు కనిపించిందని చెప్పాడు. అది వినగానే వూరికి బయలుదేరి వెళ్ళి తల్లి పరిస్థితిని చూశాడు.

"నా గతి యిలా అయింది నాయనా" అని కంటనీరు పెట్టుకొని, భర్తచేత ఉపచర్యలు చేయించుకొంటున్న తన పాపపు జీవితాన్ని నిందించుకొంది. కోడల్ని పంపమని కోరింది.

శాయి విశ్వనాథంగారి వేపు చూశాడు. ఆయనే అన్ని పనులూ చేసుకుంటూ వెళ్ళు తున్నాడు. వంటమనిషిని పెట్టడం ఆమె మానుకోటం జరిగాయిట. ఒక్కనాడైనా అటు వస్తువు యిటు పెట్టి యెరుగని ఆయన యింత ఓపికను ఎలా తెచ్చి పెట్టుకున్నాడో! ప్రతిపనిలోను తడబడటం, కాలికో చేతికో దెబ్బతాకటం జరుగుతుంది. స్వవిషయంలో శ్రద్ధ తీసుకోడానికి ఆయనకు సమయం ఏది?

తన మీద ఎందుకో ఆయన కాక కక్ష! నిజానికది కక్ష కాదు — లోభబుద్ధియొక్క పరిణామం — ఆ తత్వాన్ని యిక మార్చుకో వాలన్నా ఆయన మార్చుకోలేరు కాబోలు అనుకున్నాడు జాలిగా.

విశ్వనాథంగారి దగ్గరికెళ్ళి "మీ కోడల్ని పంపుతాను. అమ్మను కొంచెం జాగ్రత్తగా చూస్తుంది" అన్నాడు.

విశ్వనాథంగారు "నీ యిష్టం" అన్నారు.

శాయి ఊరికి వెళ్ళి భార్యను పంపాడు. ఆమె తండ్రి యింట్లో దిగి పిల్లలను సవతి తల్లికి వొప్పగించి అత్తగారి దగ్గరికి వెళ్ళింది.

రాత్రింబవళ్ళు పిలిచినప్పుడల్లా సిద్ధంగా పలుకుతోంది మలమూత్రాలని అసహ్యించు కోకుండా సేవచేస్తోంది. ఒళ్ళు తుడిచి, ఉతి కిన బట్టలు తొడిగి, తలదువ్వి, వేళకు పథ్య పానాలు అందిస్తోంది అతిశ్రద్ధగా

ఒకరోజు పార్వతమ్మగారు కోడలిని దగ్గ రికి పిల్చి హృదయానికి హత్తుకుని కళ్ళ నిండా నీళ్లు నింపుకొంది. కొడుకును భర్త వల్ల పొందలేకపోయిన దానికన్నా ఎంతో కష్టపడు తున్నట్లు, ఆ విషయంలో తానేమీ చేయ లేకపోయినందుకు బాధపడుతున్నట్లు ఆమె విషాదముఖభంగిమ తెలుపుతోంది.


ఆ సమయంలో విశ్వనాథంగారు మంచి నీళ్ళకోసం లోపలికివచ్చి వాళ్ళ యిద్దరిని చూసి "ఏమిటి?" అన్నట్లు ఆశ్చర్యంతో భార్యవంక చూశారు.

"ఏమీ లేదు, మన పెంపకం ఎంత నవ్వు బాట్ల వ్యవహారమయిందీ చివరకు!..." అని చాలా నీరసంగా దుఃఖం నిండిన కంఠంతో అన్నది.

"సిద్ధంగా కూర్చున్న వాళ్ళకు అన్నీ నవ్వుబాట్ల వ్యవహారాలుగానే ఉంటాయి."

"అలా కూర్చోనివాళ్ళకే యిది నవ్వు బాట వ్యవహారమయింది" అని గబగబా అనేసింది

"ఏమిటీ ధోరణి?" కోపంగా అరిచారు



పుత్రేషణ

విశ్వనాథంగారు.

"ఒంట్లో సరిగాలేని వారి మాటల కేం లెండి మామగారూ" అని సర్ది, "ఊరు కోండి అత్తయ్యా" అని బ్రతిమలాడింది సరళ.

"సరిగాలేనివాళ్లు కళ్ళు మూసుకొని పడుండాలికాని అధికప్రసంగం ఎందుకు?" అంటూ విసురుగా వెళ్ళారు.

పార్వతమ్మగారి శరీరమంతా కంపించి, చెమటలు పోశాయి. గుండెదడ, కళ్ళు తిరగటం తెలుసుకొని సరళ ఆమెను ప్రక్క మీద పడుకోబెట్టి మెల్లిగా విసిరింది.

బహుశా జీవితంలో యిదే ఆమె భర్తతో ఉద్రేకపడి వ్యతిరేకించి భరించలేని స్థితిలో వాగ్వాదానికి దిగిన క్షణం.

రాయికి ఆయన అన్యాయం చేశారు. ఆ అన్యాయం రాయితో ఆగలేదు; తనకూ జరిగింది; ఆయనకూ జరిగింది తెలుసుకోలేదు గాని. ఆయనకు నచ్చచెప్పడం తనవల్ల కాదు గదా, బ్రహ్మతరంకూడ కాదు.

ఈ జబ్బు తనప్రాణం తీస్తుందని ఆమె ఎప్పుడో అనుకుంది. తనను ఆ స్థితిలో అసహ్యించుకోకుండా మలమూత్రాలలో పడి కుళ్ళిపోకుండా కాపాడేవాళ్ళు ఎవరుకి సరళ వచ్చింది కాబట్టి సరిపోయింది. కన్న కడుపుకే చెయ్యటం అంతంత మాత్రం. అలాంటప్పుడు దగ్గరకు తీసినట్లు తీసి, కన్న తల్లిదండ్రులకు దూరంచేసి, చివరకు "నీ కర్మానికి నీవు పో" అన్నట్లు, గోవువంటి రాయిని వెళ్లగొట్టటం ఎంత సిగ్గుమాలిన పని! ఇలా తలచుకొన్నకొద్దీ అసలే వృద్ధురాలైన ఆమె హృదయం వ్యాధిచేత, యీ ఆందోళనచేత మరింత దుర్బలమై తట్టుకోలేక పోయింది.

జీవితమంతా విశ్వనాథం గారితో గడిపినా ఆమెకు భర్తహృదయం యింత వికృతంగా క్రూరంగా ఎన్నడూ కనిపించలేదు. ఆయన ప్రకృతిలోని హాలిన్యాన్ని నిర్లక్ష్యంగా ఉపేక్షించి సర్దుకపోవడానికి తగ్గశక్తి ఆమెలో పూర్వం వున్నట్లుగా యిప్పుడు లేదు.

తన దీనస్థితిని చూడగానే వెన్నలా కరిగిపోయిన సరళను పంపినరాయి! కడుపున పుట్టిన కొడుకుమాత్రం యింతకంటే చేయగలిగిందేముంది? ఏమాత్రం అసహ్యించుకోకుండా కన్నబిడ్డకంటే ఎక్కువగా చేస్తున్నది సరళ!...ఇలా ఆలోచించినకొద్దీ వాళ్లమీద వాత్సల్యం పొర్లిపోయి వాళ్లకు జరిగిన అన్యాయం వేయి పడగలెత్తి ఆమె మనస్సులో ఆడసాగింది.

ఇంట్లో వాళ్లున్నంతకాలం యిల్లు కలకలలాడుతూ ఎంత సంతోషంగా ఉండిందో, రాయిని అలా తరిమి వుండకపోతే తన సంసారం నలుగురిలో ఎంత నిండుగా, గంభీరంగా వుండేది! ఈ వ్యాధి తనకు అసలు వచ్చేదా?

ఈ ఆలోచనల వొత్తిడి ఆమె రక్తంలో, హృదయచలనంలో, మెదడు మీద విపరీత పరిణామాణాలను తెచ్చింది. భర్త ఔదార్యానుభూతి లేకపోవడంవల్ల మరింత ప్రమాద పరిస్థితి ఏర్పడి అప్పుడప్పుడు తెలివి తప్పిపోసాగింది. సంధిప్రేలాపనలో రాయిని పిలిచేది. మాతృప్రేమనువొలికించేది. మనుమణ్ణి ముద్దులాడేది. జోలపాటలు పాడేది. ముచ్చట్లు ఏవేవో చెప్పేది.

డాక్టరు ఏమీ చేయలేక పోతున్నాడు. ఏ మందుకూ తగిన సమాధానం లేదు.

విశ్వనాథంగారు ప్రక్కనే వుండి ఆమె సంధిప్రేలాపన వింటూండేవారు. ఆయనను ఎన్నడూ ఎరుగని ఏదో పిరికితనం పట్టుకుంది. మిగిలివున్న తన జీవితం కళ్ళకు కట్టినట్లయ్యింది.

...ఆమె కళ్ళు మూస్తుంది. ఇంట్లో రాయీ పిల్లలూ వుండరు. భయంకర నిశ్శబ్దంలో తాను క్రూరమైన వృద్ధాప్యంలో కుస్తీపడుతూంటాడు. తను కూడబెట్టినధనం, నౌకరూ వుంటారు. అప్పుడు సుఖాన్నీ, విశ్రాంతినీ, శాంతినీ ఇచ్చేశక్తి ఆ ధనానికి ఎక్కడిది?...

ఇంతలో పార్వతమ్మగారికి తెలివి వచ్చి "రాయి వచ్చాడా అమ్మా?" అని అడిగింది.

"రాలేదు అత్తయ్యా."

"తపస్సుచేసి తెచ్చుకున్నాను. వెనుక జన్మలో చేసిన ఏ మహాపాపమో మళ్ళీ దూరంచేసింది" అని ఏడుస్తోంది.

డాక్టరు ఇంజక్షను ఇవ్వడానికి ప్రయత్నించాడు. పార్వతమ్మగారు డాక్టరువేపు-బ్రతికించాలని చేసే ప్రయత్నాన్ని అసహ్యించుకొంటున్నట్లు చూసి, చేతిని దగ్గరకు లాక్కుంది.

మళ్ళీ సంధివచ్చి వెక్కివెక్కి ఏడుస్తోంది.

విశ్వనాథంగారి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. దిగులు, భయం చుట్టుముట్టాయి. ఆమె ప్రాణాన్ని తీస్తున్నది తానేనేమోనన్న సందేహం పట్టుకొంది.

ఆమె చూపు తప్పిపోతోంది. కోడలి చేతిని తడుముతూ "వచ్చాడా అమ్మా, అబ్బాయీ?" అంటోంది.

"రాలేదు" అనటానికి సరళకు భయం వేసింది.

విశ్వనాథంగారు కన్నీరు కారుస్తూ తడబడుతున్న అడుగులలో గదిలోకి వెళ్ళి చేతి నిండా పైకం తీసుకొని వాకిట్లోకి వచ్చి నిలబడి చూస్తున్నారు, రాయిదగ్గరికి ఎవరినైనా పంపించాలని-ఎంత ఖర్చయినాసరే.

ఆకాశం నల్లని మేఘాలతో నిండివుంది. గాలి కసరుగావుంది. చెట్లకొమ్మలు విరిగి పడుతున్నాయి. కుండపోతగా వాన కురుస్తోంది. భయంకరమైన ఉరుములు, మెరపులు, అప్పుడప్పుడు పిడుగులు పడుతున్న చప్పుడు చెవులు బ్రద్దలుచేస్తున్నాయి.

ప్రకృతి ఉగ్రచండికలా వుంది. ముక్కు బయటపెట్టేలా లేదు. ఒక్క పురుగైనా బయట కనపడటంలేదు. తన డబ్బు ఇక ఎందుకి ఆశకొలుపుతుంది?

ఆయన కళ్ళనుండి ధారలు ధారలుగా కన్నీరు కారుతున్నాయి.

వర్షంలో భూమీ, ఆకాశం ఒకదానిలో ఒకటి కలిసిపోతున్నట్లుగాఉన్నాయి. కొన్ని చెట్లు అటూ ఇటూ వూగి పక్కకు పడిపోతున్నాయి.

ఎవరో దూరంగా వస్తున్నట్లుంది!

అతన్ని గాలి అటూ ఇటూ విసరి పడగొడుతూ వుంది. పడుతూ లేస్తూ కాళ్లు నిలదొక్కుకుంటూ వస్తున్నాడు. ఒళ్లు విరగగొట్టినట్లు హూనం హూనం అయినట్లుంది పాపం. ఎవరో!

చూపు ఆనడంకోసం విశ్వనాథంగారు కన్నీటిని తుడుచుకుంటూ చూస్తున్నారు.

ఒళ్ళంతా గాయాలతో, బురదతో తడిసి ముద్దయి గజగజా వణుకుతూ వస్తున్న అతను ఒక్కసారి మిగిలివున్న శక్తినంతనూ కూడగట్టుకొని గడపలోకివచ్చి పడ్డాడు.

తొట్రుపాటుతో, రెండుచేతులూ చాచి అతన్ని చేతుల్లోకి తీసుకుని విశ్వనాథంగారు స్త్రీలా ఆర్ద్రకంఠంతో పెద్దగా పార్వతమ్మగారి గదివేపు తిరిగి "వచ్చాడు, అబ్బాయి వచ్చాడు" అన్నారు.

ప్రాణం దిమ్మెరపోయిన రాయి దిబ్బడపడ్డ చెవులలోకి దీనంగా పార్వతమ్మగారి గొంతు ఆగేపనిగా అతినీరసంగా వినపడుతోంది-"ఏడీ అబ్బాయి? ఏడీ అబ్బాయి?" అని.

రాయి మెల్లిగా రెప్పలు విప్పి విశ్వనాథంగారి వేపు చూశాడు.

భీతిగ్రస్తంగా నిస్సహాయంగా అశ్రుపూరిత నయనాలతో, చూస్తున్న ఆయన వదనంలోకి దయ, ప్రేమ, ఆశ ప్రవేశించి విద్యుత్కాంతిలా ఉజ్వలంగా ప్రకాశించ ప్రారంభించాయి.

తల్లి పాదాలపై వ్రాలటానికై రాయి లేచాడు తూలుతూ, సోలుతూ.

వాత్సల్యమూర్తి అయిన పార్వతమ్మగారి దగ్గరికి నడుస్తున్న రాయిని పడిపోకుండా పట్టుకొని నడుస్తున్నారు, హృదయంలో కోమల దయాభావం మేల్కొన్న విశ్వనాథంగారు.

బయట ఆకాశంలోని భయంకరమైన కారుమబ్బులు ఒకదానికి ఒకటి దూరంగా జరిగి ప్రశాంత నక్షత్రాలను ప్రకాశింపనిస్తూ క్రమక్రమంగా మాయమయ్యాయి. ★

★ విధి ★

(39-వ పేజీ తరువాయి)

సమూ రానియ్యలేదు.

ప్రసాదు కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు. నిశ్చింతగా పేపరు చదువుకుంటున్న రవి వైపు కసిగా చూశాడు.

మెయిలు వేగం కొంచెం తగ్గించింది. చెట్లూ టెలిగ్రాఫు స్తంభాలూ కొంచెం నెమ్మదిగా వెనక్కి వెడుతున్నాయి. గుడ్డ ఉయ్యాలలో పాపని వేసి ఊపుతున్న పుడు గుడ్డని పక్కకి తొలగించి పనివాడు అమ్మతో దోబూచులాడుతున్నపుడు నిర్మలమ్మ.

'విన్నావా బాబూ...నువ్వు జన్మించిన కారణం యిదే...నువ్వు చెయ్యవలసిన పని యిదీ...నీ తల్లిని నాశనంచేసిన నీచుణ్ణి చిత్రవధ చెయ్యడానికి నువ్వు పుట్టేవు, తెలుసాక!' అనేది. వాడు అన్నీ తెలిసిన పరమాత్మలా ఆఁ ఊఁ అంటూంటే పొంగిపోయేది.

వాడు కొంచెం పెద్దవాడై బడిలోకి వెడుతున్నపుడు.

'ప్రసాదు బాబూ, నువ్వు కష్టపడి పెంచుకుంటున్న చామంతి మొక్కని గున్న పోతు ఒకటివచ్చి మేసేస్తే ఏంచేస్తావురా?' అని అడిగేది.

'ఏంచేస్తానా? మక్క విరగదంతాను. వరికి పోకులేకుండా చేస్తాను' అని వాడు అంటూంటే మురిసిపోయి 'ఏదేది మళ్ళీ చెప్పూ' అని పదే పదే చెప్పించుకునేది.

ప్రసాదుకి ఇరవైయేళ్ళు యింకా రాకుండానే నిర్మలమ్మకి పెద్ద జబ్బు చేసింది. రాత్రి ప్రాణం పోతుందనగా మధ్యాహ్నం ప్రసాదుని పిలిచింది.

'ఎవర్నీ గనికి ఆశించక ఎవరికి అణిగి ఉండక బ్రతికిన నాలుగురోజులూ మనిషిలా బ్రతుకు బాబూ! నేను వెళ్ళిపోతున్నాను. నేను ఆశించిన ప్రతీకారం నా కళ్ళతో చూడలేక పోయాననే విచారం కూడా నాకిప్పుడు లేదు. నీ అంతటివాణ్ణి నిన్ను చెయ్యగలిగాను. నీమీద నాకు నమ్మకముంది...చాలు...ప్రాణం పెట్టే భర్త ఒడిలో ప్రేమించే పిల్లల సమక్షంలో కళ్ళకు చుట్టుకునే మనవల కనుసన్నల్లో కాలం చేద్దామని ప్రతి స్త్రీకి ఉంటుంది' కాని బతుకుకోసం ప్రతిక్షణం పోరాడి సగం జీవితంలో సమస్తం చాలించుకోవాలని ఎవరికీ ఉండదు గదా! చెప్పిన చరిత్రనే చెప్పి నిన్ను విసిగించను. మీ అమ్మ చితి ఆరకముందే బయలుదేరు. పగతీర్చిపో. పగ తీర్చుకో. మామూలుగా కాదు. జ్ఞాపకముంచుకో ఒక్క దెబ్బతో ప్రాణం తీస్తే నా ఆత్మకి శాంతి కలగదు. ప్రతిక్షణం దుర్భరంగా అనుదినం దుస్స్వప్నంగా నిమిష నిమిషానికి క్రుంగి పోయేలా సర్వనాశనం చెయ్యి.'

'అలాగే నమ్మా, అక్షరాలా నువ్వు చెప్పినట్టే చేస్తానమ్మా! మా అమ్మని అన్యాయం చేసిన వాణ్ణి ముక్కముక్కలు చేసి పగ తీర్చుకుంటానమ్మా' నిర్మలమ్మ నిండుగా నవ్వింది. ఆ నవ్వు ఆమెకి ధైర్యాన్నిచ్చింది. ఆ ధైర్యంతోనే ఆమె ప్రాణాలు విడిచింది.

'బాబూ, నువ్వు పెరుగుతున్న కొద్దీ నా మనస్సు ఆ దుర్మార్గుడి గురించి ఆరాలు తీస్తూనే ఉంది. నన్ను సర్వనాశనం చెయ్యకముందే అతనికి పెళ్ళయిందని ఒక కొడుకున్నాడనీ తెలిసింది. వాళ్ళు చాలా గొప్ప వాళ్ళని పెద్ద వ్యాపారస్థులనీ అన్ని వివరాలూ తెలిశాయి. నా కొడుకు చిరిగిన బట్టలతో చిక్కిన దేహంతో ఎందుకు అలమటించాలి? ఆ మోసగాడి కొడుకు కోరినవన్నీ కనుసన్నలతో పొంది ఎందుకు సుఖించాలి? క్షమించరాని ఈ అన్యాయానికి నువ్వు పుట్టుకతో చేసుకున్న తప్పేమిటి? ఆయన ఇప్పుడు జబ్బుతో ఉన్నాడని విన్నాను. చచ్చేదాకా సాధించు, నువ్వు వెళ్ళేసరికే ఆయన చనిపోయారా – ఆయన కొడుకుని...ఆ పాముపిల్లని...వివరాలన్నీ జ్ఞాపకముంచుకున్నావుకదూ...చిత్రవధ చెయ్యి...మీ అమ్మకిచ్చిన ఈ మాట జీవితాంతం మరువకు'

రైలు ఏదో స్టేషనులో ఆగింది. మళ్ళీ బయలుదేరింది. ప్రసాదు చేతకానితనంతో జుత్తు పీక్కున్నాడు. స్థిరనిశ్చయంతో తను బయలుదేరారు. ఆ ఊరు చేరుకుని కనుక్కుంటే తెలిసింది. ఆ దుర్మార్గుడు అంతకు ముందు రోజే చనిపోయాడని...ఆయన కొడుకు కూడా ఎక్కడికో బయలుదేరేడని విని పరిగెత్తుకు స్టేషనుకు వచ్చాడు. బయలుదేర బోతూంటే రైలు ఎక్కేడు...ఆ తరవాత జరిగిందానికే అతనికి మరీ విచారంగా ఉంది. 'అమ్మా! చేజిక్కిన శత్రువుని శిక్షించడం పోయె...ప్రాణానికి ప్రాణం అడ్డి రక్షించానమ్మా – దీనికి నువ్వు క్షమిస్తావా?'

ఎంత పని చేశాడు!

పోనీ తనేం చెయ్యనక్కరలేదు. అలా ఊరుకుంటే ఎంత బాగుణ్ణు! అతడు రైలు క్రింద పడిపోను. ఏ కాలో చెయ్యో విరిగి ఉండును. జీవితాంతం క్రూరశిక్షకి గురై ఉండును.

'ఏమిటండి బాబూ గంటలకొద్దీ ఆ ఎడతెగని ఆలోచనలు! పోనీ మీరు ఇక్కడికి రాకపోతే నేనే అక్కడికి వస్తాను లెండి'

అని ప్రసాదు దగ్గరగా వచ్చాడు.

'జరిగిందానికి విచారించి ఏంలాభం? ఇప్పుడు మాత్రం ఏం పోయింది!'

అనుకున్నాడు ప్రసాదు.

'మిమ్మల్ని చూస్తే ఎంతో ఆత్మీయుల్ని చూసినట్లుంది. మీతో కష్టం సుఖం చెప్పుకోవాలనిపిస్తోంది. నాన్నగారు డబ్బు సంపిస్తే చదువు మిషతో పట్నంలో సినిమాలు చూడ్డం తప్ప ఎలాటి బాధ్యతా ఎప్పుడూ ఎరగను. చిన్నప్పుడే మా అమ్మ పోయిందిట. అమ్మ ఎలా ఉండేదో చెప్పడమే గాని నే నెప్పుడూ చూడలేదు. కాని జీవితంలో ఒక్కరోజయినా మా అమ్మ లేదని నేననుకోలేదు. అలా పెంచేరు నాన్న. అలాంటినాన్న కూడా నాకిప్పుడు లేరు. ఆయన ఆఖరిక్షణాల్లో అయినా నేను అక్కడ ఉండలేకపోయాను. కాని వెళ్ళిపోతూ నాన్న నాకో చిత్రమయిన విషయం తెలియజేశారు. నాకు ఒక తమ్ముడున్నాడట! ఇప్పుడు వాణ్ణి కలుసుకోడానికే ఈ ప్రయాణం' ప్రసాదు పెదవులు వణికేయి.

'ఎంత కర్తవ్యమేనా నెత్తిన ఉంది, ఎలా నిర్వహిస్తానో తెలీదు'

ఏమిటా కర్తవ్యం? అమ్మనీ తన్నీ సర్వనాశనంచేసినా నాన్న పగతీరలేదా? సంఘంలో తన పేరుకీ ప్రతిష్ఠకీ భంగకరంగా తనుకూడా బ్రతికుండడం నాన్నకి యిష్టంలేదా? ఇంత అన్యాయాన్ని ఇంకా భరించవలసిందేనా? ఇక నీ ఆటలు సాగవు.

పిక్‌నిక్ వెళ్ళిన బృందం నాయకుడు అందరినీ కూర్చోబెట్టి ఇలా అన్నాడు.

'విహారానికి ముఖ్యంగా ఇంత ఆదర్శమైన ప్రదేశంలేదు. ఏం అంతా అలా ఉన్నారు-సుఖంగా కూర్చోండి.'

ఒక యువకుడు 'మీరు చెప్పిన మాట నిజమైతే ఈ క్షణంలో పట్టిబాధిస్తున్న చీమలన్నీ చీమలు కావన్నమాటే' అన్నాడు బాధతో.

★ విధి ★

సమయం ఆసన్నమైంది. ప్రతీకారం చేసి తీరతాను. పగతీర్చుకుంటాను. అమ్మకి ఆదర్శశాంతి చేకూరుస్తాను.

ప్రసాదుకళ్ళు క్రూరంగా మెరిశాయి.

'సరేలెండీ, మీరు నామాటే విన్నట్టు లేదు' అతడు దూరంగా వెళ్ళిపోయాడు. ఇక ప్రసాదు ఆలశ్యం చెయ్యలేదు. అతని వైపు చూశాడు. రవి మళ్ళీ ద్వారందగ్గర నుంచున్నాడు. తలుపు తెరచేఉంది. అటు తిరిగి తీవిగా సిగరెట్టు కాలుస్తున్నాడు.

ఇదే సమయం...ఒక్కతోపు తోసేసే! ప్రసాదు జ్వరం వచ్చినట్టు ఒణికిపోయాడు. లేచినుంచున్నాడు. రెండడుగులు ముందుకి వేశాడు.

'పోన్లెండి...పుస్తకంలో మా నాన్న రాసిన ఉత్తరం ఉంది, చూడండి' అన్నాడు రవి. ప్రసాదు అప్రయత్నంగా ఉత్తరం తీసి చదివాడు.

'బాబూరవీ...ఇవాళ మళ్ళీ నాకు హార్ట్ ఎటాక్ వచ్చింది. ఈసారివస్తే బతకనని డాక్టరు చెబుతూంటేవిన్నాను. ఈఉత్తరం చివరదాకా రాసేజ్ఞానమయినా ఇమ్మని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

లోకందృష్టిలో నేను పెద్దవ్యాపారస్థుణ్ణి. చాలా గొప్పవాణ్ణి. కాని గొప్ప వదుల్లోనే కుడికుండాలు ఎక్కువసుమా... కాముందుల్లోనే కామాంధులు ఎక్కువసుమా...

ఈగొప్పతనానికి అట్టడుగున నేను చాలా బీదవాణ్ణి. గట్టిగా గాలివిస్తే ఒణికిపోయేంత పిరికివాణ్ణి. ఉన్నలోపాన్ని కన్నకొడుకు ముందు కూడా చెప్పుకోలేనంత బలహీనుణ్ణి. నేనుచేసినతప్పు యిప్పుడైనా చెప్పుకోగల్గుతున్నాను. నన్ను క్షమించవద్దు. కనీసం సానుభూతిఅయినా చూపించగలవా నాయనా!

నీకు సుమారు ఏడాదిన్నర ఉన్నప్పుడు — నాకులే భగ్నమండిపోయేంత పవిత్రమైన కుటుంబంలోంచి ఒక అమాయకజ్యోతిని నా కాలంనాటి కన్నుతెలియని అంధకారంలో ఆహుతిచేశాను. ఆ పవిత్రురాల్ని పరమనాశనం చేశాను బాబూ...

మనసు గట్టిపడే మధ్యకాలంలో నామనసు ప్రతిక్షణం నన్ను నిలదీసింది. నా ఆవేదన ఏళ్ళుగడిచినకొద్దీ ఎక్కువైపోయింది. పశ్చాత్తాపంతో నా హృదయం బ్రద్దలైపోయింది. కాని ఏంలాభం? ఆ శోకవిధాలఅల్పుణ్ణని నీకు ముందేచెప్పుకున్నాను. ఎన్నిసార్లు ప్రయత్నించినా ఆమెను చేరడానికి నాకు ధైర్యం చాలేదికాదు. గొప్పవాళ్ళు చెప్పుకునే దొంగసమాధానాలతో చాతకానివాళ్ళు చూపెట్టే సాకులతో తాత్కాలికంగా సరిపెట్టుకుని ఊరుకునేవాణ్ణి. కాని నామనస్సాక్షి నన్ను ఊరుకోనియ్యలేదు. ఈ నిస్సహాయస్థితి ఎక్కువై నా ఆరోగ్యం దెబ్బతింది. రాత్రుళ్ళు పట్టేదికాదు. ఆఖరికి ఆవిడ చనిపోయిం— తెలిశాక నామనసు మరీ పాడయిపోయింది. క్షణక్షణం క్షీణించేవాణ్ణి. నా దుర్మార్గానికి భగవంతుడే నాకు శిక్ష విధించాడు. బాబూ నేను చెయ్యలేనిపని నీమీద పెడుతున్నాను. నీతండ్రిమాట మన్నిస్తావా? మీ తమ్ముణ్ణి వెంటనేవెళ్ళి కలుసుకో. ఈ తండ్రిని ఎంత మాత్రం క్షమించవద్దనిచెప్పు. నేను బతికుండగా వాడికష్టాలు వాడివే అయ్యాయి. నా ఆస్తిలో సగం వాడిపేర రాస్తున్నాను. నేను చనిపోయాకైనా వాణ్ణి సుఖపడనీ బాబూ రవీ...ఈ ప్రపంచంలో డబ్బు, ఆడవాళ్ళూ, ఇలాంటివాటికి మించినవి చాలాఉన్నాయి. వాటికోసం బతికేనా నీ బ్రతుకు ధన్యమౌతుంది. మేమిద్దరం లేకపోయినా మీరిద్దరూ ఉన్నారు. కలుసుకుని సుఖపడండి'. ప్రసాదు రెండుచేతులూ పైకెత్తి నమస్కరించాడు. గబగబా తలుపు దగ్గరకి వెళ్ళేడు. రవి రెండు భుజాలమీదా చేతులు వేశాడు. ఇటుతిప్పేడు.

'అన్నయ్యా! అని కౌగలించుకుని వెక్కివెక్కి ఏడ్చాడు. ★

దీపావళి లడాయి

(46-వ పేజీ తరువాయి)

యింది. 1910-11 తర్వాత, ఈ లడాయిలో స్వచ్ఛతపోయిందని అంటారు. ఆ తర్వాత జరిగిన లడాయీలన్నీ నామమాత్రపు లడాయీలు. పోటీనిచూస్తేనే, బ్రహ్మాండంగా వుండేది! ఆ పూర్వపు లడాయీలు ఎట్లా వుండేవో! ఈ చివరి రోజుల్లో బందరులో తాలింఖానాలు వెలిశాయి. ఆతాలింఖానాల వాళ్ళు ఈ లడాయీలలో పాల్గొనేవాళ్లు. చల్లబజారు దగ్గర, కోటవారి తుళ్ళదగ్గర చిన్న లడాయీలు; కుండదగ్గర పెద్దలడాయి, మొత్తంమీద ఈ లడాయీలు కూడా పూర్వంలాగానే రాత్రి ఏతొమ్మిది, పది గంటలకో ప్రారంభమై, ఒంటిగంట, రెండింటికి ఆఖరైపోయేవి. ఈ చివరి రోజుల్లోవస్తాదులు చెడ్డీలు, మటలాగూలు వేసుకునేవాళ్లు, చేతుల్లో తోళ్ళతో చేసిన త్రాణాలను తొడుక్కునేవాళ్లు. తూటా, వరణం, సేరు, టంకం, ఈ వరసలో తూటాలు వుండేవి. ఇందులో ఒకదానికంటె ఒకటి పెద్దది. వీటిని ఈ జీర్ణదశలో కూడా చేర్పుతో కాల్చేవాళ్లు కొందరు వుండేవాళ్ళు. ప్రతి తాలింఖానా వెనుక, డబ్బుపెట్టేసాహుకార్లు - అన్ని కులాలవాళ్ళు - వుండేవారు. రాను రాను, వస్తాదులుగూడా లడాయీలలోకి దిగడంమాని, సైన్యాల్లో కిరాయిసైన్యంలాగా, ఎవరినో ముందుకు త్రోసి, చూస్తూనుంచునేవాళ్ళు లడాయి రాను రావణ యుద్ధంలాగా జరిగేది.

మరి చివరిరోజుల్లో లడాయీలలో అల్లరి పనులుగూడా ప్రారంభమైనాయి. కొందరు పనులేనివాళ్ళు గాడిదలతోకలకు టాటాకులుకట్టి, నిప్పుముట్టించి బరిలోకి తోలేవాళ్ళు. బందరు వాసాలకు టాటాకులు కట్టి, ముట్టించి, వాటిని బాగా కఱ్ఱలాగా త్రిప్పుకుంటూ వచ్చేవాళ్ళు. వీళ్లను బరిలో వాళ్ళు, తూటాలు పెటికొట్టి, గెంటివేసేవాళ్ళు. ఇటువంటి చిలిపి పనులు ప్రారంభం అయినతర్వాత లడాయి అర్థంలేనిదై పోయింది. అంతవరకు దూరంగావుండి, ఈ లడాయిలు ఏదో మహోత్సవంగా గౌరవించిన పోలీసు అధికారులు, చేయిచేసుకుంటూవచ్చారు. దానితోపాటె లైసెన్సులు, మొదలైన గోలలు కూడా వచ్చి పడ్డాయి. అవివచ్చి పడగానే, లడాయిలో పోకపోయింది. దీపావళి హావళి అయిపోయింది. లడాయిస్థానంలో బడాయి బలిసింది. ★

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

[గత వారం తరువాయి]

రిక్షాను రెండు చేతులలో బలవంతంగా పట్టుకుని, కష్టంగా కాళ్ళు మెల్లిగా నేల మీదమోపి నిల్చుని, పొడవైన చేతులు ఊపు గుంటూ 'ఏంమిత్రమా...కుశలమా...నీదర్శ నంకన్న భగవద్దర్శనమే సులభమనిపిస్తోంది!" విచిత్రంగా నవ్వాడు చక్రవర్తి. చేతులు చాపిన రిక్షావాడి చేతులో నాల్గణాలు రాల్చాడు—రాజారావు

'పదపోదాం!

'ఎక్కడికి!' రాజారావుని చూసి ఆశ్చ ర్యంగా ప్రశ్నించాడు.

'మిత్రమా నీలో మార్పు రావాలి.... నాయకుడి మాటకు ఎదురు ప్రశ్న? - పైగా అటువంటి అశుభమైన ప్రశ్న నడు...నడు... గెంటాడు శివరాంను చక్రవర్తి.

'ఇంటిదగ్గర అమ్మ తాతయ్య నా కోసం ఎదురుచూస్తొంటారు భోజనానికి!"

'అది నీ వయస్సు వచ్చినవాడు అనవచ్చు నా మిత్రమా?...మమ్మలిని బ్రతికుంపగా హత్యచేస్తున్నావన్నమాట!" చక్రవర్తి విరగ బడి నవ్వాడు.

నీ భోజనం ఏమైపోదు...ఎప్పుడు తీసుకు వచ్చేవు మీ వాళ్ళను!" రాజారావు శివరాం భుజంపట్టుకుని చక్రవర్తికి కనుసైగచేశాడు.

రెండు రిక్షాలు పిలిచాడు చక్రవర్తి ఒక దాంట్లో తాను హాయిగా తన పొడుగాటి చేతులు కాళ్లు యిముడ్చుకుని కూర్చున్నాడు చక్రవర్తి. తక్కినదాంట్లో రాజారావు శివ రాం ఎక్కారు. రిక్షాలు ఆబడ్‌లోని బార్ కేఫ్‌లోకి నడిచాయి.

శరీరంలోని వత్తాన్ని, లోపలి బనీనును, బాహ్యంగా కనిపింపచేసే ఉల్లిపొర కాగితం లాంటి చొక్కాలో రాజారావు ఆరోజు చాలా వింతగా కనిపించాడు శివరాంకు.

'నీకోసం ఎన్నిసార్లు వచ్చినా యిల్లు తాళమే కదుస్తామి! బ్రతికి ఉన్నావో లేదో అనే అనుమానం కలిగింది!

'మా పాపాల చిరంజీవిగురించి మరేమి టెంగపెట్టుకో నక్కర్లేదు!" చక్రవర్తి అన్నాడు.

శివరాం కాస్సేపు చెప్పాడు తన కార్య కలాపాలు తెరిగిపోయాయని, ఆఫీసులో పని ఎక్కువైపోయిందని, ఇంతలోకి గృహములో కష్టాలు కలిగి ఆ చింతలో మునిగిపోయావని కలుసుకుందామని ప్రయత్నించినా ఏదోపని అడ్డంవచ్చి కలుకోకపోవడం జరుగుతోందని మామూలు ధోరణిలో నవ్వేశాడు శివరాం.

'నువ్వు నన్ను కలుసుకోకపోతున్నా, నా వ్యవహారాలు, నువ్వు ఎక్కడుండేది అన్నీ నాకు తెలుసు......ఇప్పుడు నువ్వు ఒక అమ్మాయి యింటినుంచి వచ్చావా లేదా?" రాజారావు ప్రశ్నకు శివరాం నిర్ఘాంత పోయాడు.

'అవును...మా నాటకాలలో వేషం వేస్తుంది' సర్దుకుంటూ సమాధానం ఇచ్చాడు శివరాం.

"ఎవరు?...రాణి!—" చక్రవర్తి రాజా రావుకు సైగచేశాడు.

'ఇందులో క్రొత్తవిముంది...ఎల్లుండి నాటకం ఉంది రిహార్సల్సు చేసుకోడానికి. నవ్వాడు శివరాం.

"ఏమైనా ఫరవాలేదు...జీవితంలో ఆడ దాని స్నేహం చైతన్యం కలిగిస్తుందిలే... నీలో మార్పురావాలి మిత్రమా...త్వరలో నే రావచ్చు అని నాఆశ." అంటూ చక్రవర్తి ఎదురుగా సెర్వరుఉంచి వెళ్లిపోయిన మంచి నీళ్ళగ్లాసు ఖాళీచేశాడు.

"ఏమిటి మారిపోతున్నావు?" శివరాం ప్రశ్నించాడు రాజారావును అతని వింత దుస్తులు చూసి.

'ఏదిశాశ్వతం?...అందుకే బ్రతికివున్నంత కాలం నిర్లక్ష్యంగా, ఇష్టం వచ్చినట్లు బ్రతక మన్నారు...యీమధ్య జగతి మిధ్య అనే సిద్ధాంతము బాగా అలవడిపోయింది. గతం మరచి భవిష్యత్తు ఆలోచించక, ప్రస్తుతం చక్కగా గడపగలిగినవాడే ధన్యుడు!"

రాజారావు మాటలకు చక్రవర్తి తిప్పట్లు కొట్టేశాడు.

'అందుచేత...మంచివాడవు...నువ్వు డాగతించుకుని, ప్రస్తుతం మాతో ఇక్కడే పానీయాలు సేవించి, భవిష్యత్తు గురించి ఆలోచించక, మమ్మల్ని నవ్వెల్సి చెయ్యి మిత్రమా" చక్రవర్తి శ్లోకంలా వల్లించాడు మాటలు శివరాంవైపు తిరిగి.

బ్రాందీ రెండుగ్లాసుల్లో సోడా లోకలిసి ఎర్రగా నిండింది. బుడగలు గ్లాసుమట్టం నుంచి పైకితేలి ఎగురుతున్నాయి. రెండు సోడాబుడ్లు దిష్టిబొమ్మల్లా నల్లగా టేబిలుమీద నిలుచున్నాయి.

'అయ్యగారికి మంచి విస్కీ ఒకటి తెచ్చిపెట్టు...రాజారావు సెర్వరుకు కనుసైగ చేశాడు.

శివరాం విస్కీ తాగేడు సగం.

సిగరెట్టు ముట్టించాడు.

సిగరెట్ల పొగలతో గది అంతా నిండిపోయింది.

ప్రక్కగదులోని జనం త్రాగుతూ తూలుతూ తేలుతూ పలుకుతున్న ధ్వనులు గాలిలో గందరగోళము చేస్తున్నాయి.

రాజారావు చక్రవర్తి, శివరాంకు తెలియని సన్నివేశాల గురించి మాట్లాడుకుంటున్నారు.

తల తిరుగుతున్నట్లనిపించింది శివరాంకు విస్కీ పూర్తిగా తాగెయ్యగానే. "ఇందులో ఏమన్నా కలిపేరా ?" శివరాం అయోమయంగా అడిగాడు. మాటలు తేలిపోయాయి. సిగరెట్టు పొగలు కళ్ళముందు సరదాగా నృత్యం చేస్తున్నాయి.

"ఎంత మాటన్నావు మిత్రమా...మిత్రద్రోహమా ?...అటువంటి కథలు పంచతంత్రంలో ఉంటాయి...మన జీవితంలో కాదు!..." చక్రవర్తి నవ్వాడు. మనవాడు స్వర్గం చూస్తున్నాననుకుంటా! రాజారావు మత్తుగా ఆలోచిస్తున్న శివరాంను చూసి చక్రవర్తితో పలికాడు.

శివరాంకు అర్థమయింది మిత్రులు విస్కీలో కలిపి మత్తుద్రావకం యిచ్చారని.

రాజారావు బంగాళదుంప ముక్కలప్లేటు శివరాం ముందుకు తోశాడు తినమని.

నవ్వుతూ అందుకున్నాడు.

"ఎల్లావుంది స్వామీ...ఏమన్నా కలలు వస్తున్నాయా ?"

రాజారావు నవ్వాడు.

"అది తీసుకుంటే...నిత్యం అమ్మాయిలు కలలే తలలో !"

చక్రవర్తి పకపక నవ్వాడు.

శివరాం మౌనంగా నవ్వాడు.

"స్వామికి మనమీద కోపంవచ్చింది!" రాజారావు శివరాంవైపు చూశాడు. ★

(ఇంకావుంది)

దీవాలీ ఫిర్ ఆగయీ సజనీ అనే 'ఖజాంచీ' చిత్రంలోని కమ్మని పాటను ఆనందంతో నేను పాడుకుంటున్నా. పక్కింటి అమ్మాయి పాఠం చెప్పుకుంటూ "ఘర్ ఘర్ మె దివాలీ హై, మేరా ఘర్ మె అంధేరా" అనే విషాదకరమైన 'కిస్మత్' లోని గీతాన్ని ఆలాపిస్తోంది. 'టక్'న నా "దివాలీ ఫిర్ ఆగయీ"కి బ్రేక్ పడింది.

ఒకటే ఆనందం, యింకొకటే విషాదం; ఏమిటీ వింత ప్రకృతి! సుఖదుఃఖాలూ, చీకటి వెలుగుల మయమేనా మనుష్యజీవితం! అయితే ఎప్పుడూ ఇంతేనా అని అనిపించింది. పోయినదీపావళికి 'ఝుమ్మ'ని నాట్య ప్రదర్శన లిస్తున్న నాకు యీ వచ్చే దీపావళికి 'గమ్మని' యింటిదగ్గర కూర్చుని విధి విలాసాన్ని తలుచుకొని సంభ్రమాశ్చర్యాల్ని వెలిబుచ్చవలసిన అవసరం కలిగింది. ఏం కూర్పు!...

నా పాట 'టక్క'న ఆగిందో లేదో, అవతల 'టక్ టక్' మని తలుపుపై చప్పుడు; టకటకమని నడిచివెళ్లి 'టక్క'మని గడియ తీసి చూసేటప్పటికి, మా పనిపిల్ల—"ఎవరో మెద్రాస్ నుంచి వచ్చేరంట, సినిమా డైరక్టరు సి. పుల్లయ్యగారంట." అంది.

సి. పుల్లయ్యగారనగానే నాకళ్లముందు తళుక్కున మెరపు మెరసినట్లు "లవకుశ" చిత్రం ధగాలున మెరిసింది.

(73-వ పేజీ చూడండి)



పండుగరోజుల్లా

రేలంగి వెంకట్రామయ్య



నా చిన్నప్పుడు మా ఊళ్ళో ఒకాయ ఉండేవాడు. ఇప్పుడుండడం లేదు లెండి. ఆయనా, పండగొచ్చినప్పుడల్లా ఆ పోదూ బీదవాడికేం పండగలేరా యీ కాలంలోనూ అనేవాడు; కొంచెం అటూ యిటూగా—అంటే బుర్రమీసాల్లో ఒక్క ఫైన్ పాయింటు తేడాగా అచ్చు ఆయనలాగే ఉన్న ఇంకో ఆయన—ఈన డ్రామా కంపెనీలకి వినకనించి డబ్బిచ్చేవాడులెండి—ఆయనా ఇలాగే అనేవాడు. ఆ! యేం పండగలు పాడాయ్ బాడాయ్. ఉత్తిదండగలు. ఈనాము లీనాములంటూ కొల్చుకు తీల్చుకు తినేస్తారు జనం అని.

అదే తేడా. మొదటాయన డబ్బుల్లేక తఖరారై పండగల్ని ఆడిపోసుకుంటే, రెండో ఆయన డబ్బులు ఉండి పండగల మీద మండిపడేవాడు.

ఇంతే తేడా. సరిగ్గా వాళ్ల బుర్రమీసాల పోకల్లీ పోకడలలోఉన్న తేడావే అంటే నమ్మండి. అన్నట్టు ఆ తేడా ఏమిటో చెప్ప లేనుగదూ—అసలు మనికి రాయడం బాగా అలవాటులేదుగదండీ; కోయడంతప్ప.

కోతిలా కొందరు కోసినంత గొప్పగా కుదరవనుకోండి. మా నాగేశ్వర్రావు బావ గారుగాని, రంగారావుఅన్న గారుగాని మరి ఎప్పుడేనా శతదినోత్సవాలకి వెళ్తూ రైల్లో వరదాకి పేకాడేటప్పుడు కోతపైకోతలు ఎలా కోస్తారు మరీ. ఓరి బాబో మీరు చూడలేదు మరి. ఝుమాఝుమాగా ఆడేసి, బలేధుమా గా—ఓడిపోతారులెండి.


అప్పుడు, బావా నువ్విలా జరుగు. నేన్నీ యాటాడి పెడతానంటాడు నాగేశ్వర్రావు బావ; ఒక్కోసారి రంగారావన్న గారు.

ఆ సీట్లో ఓడిపోయి మళ్ళీ యీ సీట్లో వన్నుద్దరించడం యెందుకయ్యా. నా ఆట నేను; నీ ఆట నువ్వూ. ఆ. అంతే మరి. అంటాను; అంటానా, అంటే వింటారా? వినరుగా.

వట్టి బావా. నీకు ఆట తెలీదు. నువ్వు తప్పకో అంటారు — అంతసేపూ నాదగ్గర ఓడిపోయిన వాళ్ళు!

అప్పుడు నాకోపం వస్తుంది. వస్తుందని తెలుసు వాళ్ళకి. నాకూ తెలుసు. గయ్యమని లేచి తెయ్యమని ఆడిపోతానట అప్పుడు. హా. నేనేం రాజనులోచనా, పద్మినినా కమలా లక్ష్మణుకా నా లేపోతే వైజయంతి మాలనా తెయ్యమని ఆడిపోడానికి.

అయినా వాళ్ళలా అంటారుమరి. గడుసు వాళ్లు. ఏం జేస్తాం.



అసలిలా ఏం జేస్తాం మరి తమ్ముడయ్యా అని సర్దుకు ఊరుకోవలసినవి ఎన్నో వున్నాయి. ఏం జేస్తాం మరి. అవంతే. మన కిష్టంవున్నా లేపోయినా అంతే. అసలింకోటి



...నాకోపం వస్తే గయ్యమనెగిరి. తెయ్యమని ఆడతానంటారు..."

అలాసర్దుకోడం నేర్చుకుంటే అన్నిబాగానే వుంటాయి. చిన్నప్పుడు మా నాన్నగారు చెప్పేవారు—మనకి నచ్చనివన్నీ చెడ్డవను కోకురాఅబ్బీ అని మరి పోసేవారు నచ్చిడి మూరినట్టు.

మనకి నచ్చనిది చాలా చెడ్డదీ అని అర్జెంటుగా అనేసుకుంటే, ఇంకొన్నేళ్ళకు మళ్ళీ అర్జెంటుగా చెంప లేసుకోవాలేమో? ఏమో. ఎవడికి తెలుసూ తెలిసేదాకానూ! కొన్నేళ్ళకి తెలుస్తుంది—ఇందాక మనం చెడ్డదనుకున్నది పాపం నిజంగా మంచిదే నోయ్ రేలంగీ అని. అప్పుడే అందులో తమాషా తెలుస్తుంది.

నబ్బుందనుకోండి. నబ్బంటే నాకు చాలా యిష్టం. డబ్బంటే కూడా అంతేలెండి. అన్నిటికన్నా ఎక్కువ శ్రద్ధగాఉంచు తాను మరి. ఎందుకో తెలుసా. నేను అమ్మాయిగొన్నాళ్లు ప్యోమింగ్‌పూల్‌లో ఈతకి వెళ్లే వాణ్ణి. ఈతలయ్యాక స్నానంకోసం అని నబ్బు షవర్ బాత్ రూములో అట్టిపెట్టి వెళ్లే వాణ్ణి. మళ్లీ వచ్చేసరికి సబ్బు గల్లంతు! మర్నాడూ అంతే. మరిలా అయితే ఎన్ని రోజులు, ఎన్నిసార్లు ఇలా మనం కొనగలం చెప్పండి మరి...ఒద్దు. చెప్పొద్దు. ఊరికే అడిగా. నే చెప్పేది వినండి...

ఈ సబ్బుకి ఒక సైనికదళాన్ని కాపలా పెట్టమని కొందరు సలహాలిచ్చారు. అలా కాదూ,మఫ్టీ డ్రెస్సులు వేసుకున్న డిటెక్టివు వాళ్లని— డిటెక్టివుల కసలు యూనిఫారా లుంటాయా? ఏమో నాకు తెలీదు. కుట్టించు కుంటే ఉంటాయేమో. ఊఁ! మఫ్టీ డిటెక్టివు వాళ్లని చుట్టూరా కాపలా పెడదా మన్నారు కొందరు. ఒంటి స్తంభం మేడలో పెడతేనో బాలానాగమ్మలోలా? అన్నారు ఇంకోరు. అదేంకాదు రేలంగీ పెద్ద ఇనప గొలుసులికి కట్టేయ్ సబ్బుల్ని అన్నాడు ఒక ఎక్స్‌పర్టు. నువ్వేంచేసినా లాభంలేదయ్యా. తారాబలం ప్రకారం ఇప్పుడు సబ్బులు పోయితీరాల్సిందే ఘటన అలా వుంది అన్నాడు ఇంకో ఎక్స్‌పర్టు.

పండగరోజూ

ఇంతలోకే శ్రీమతి ఉత్తరం వచ్చేసింది.

అయ్యా కేలంగిగారూ, యిలా ఖిలాసా తారీఖున మీ నవ్వులు రెండు పోయివుంటాయి. అవి అభిమానంకొద్దీ మేం మీతో చెప్పకుండా పట్టికెళ్ళిపోయాం మన్నూరు. అంచేత మీరు ఏమీ అనుకోవద్దని మా ప్రార్థన. కావాలంటే రిజిష్టరు పోష్టులో నవ్వులు పంపేస్తాము.

ఇట్లు ఇద్దరు ఫానులు.

పి. ఎస్.: అభిమానం నవ్వులమీద కాదు; మీ మీద అని గ్రహించవలెను.

అనీ చివర్న, మీరు నవ్వుతునిసంతోషిస్తారని మా ఆశ అనికూడా రాశారు.

మిష్టరీవిచ్చిపోయిందిగదండీ నాకుఆవేళ మరి పొట్టచెక్కలయ్యేలా నవ్వు వచ్చింది. కాని అర్జెంటుగా ఆగిపోయింది. మరి వాళ్లు రెండు నవ్వులేపట్టుకువాళ్ల వూరికిపోయారు కాదో నవ్వు సంగతో? నాలుగు అయిదూ అయితేగానీ ఆగే నవ్వుల సంగతో?

అప్పుడు నే నేంచేశాను? అర్జెంటుగా నా ఫ్రెండ్స్ ఇద్దరికీ ఈ లెటరు రాసేశాను.

ప్రియమైన ఫేనులారా రెండే నవ్వులు పోయాయి, అవి మీవంటి ఇద్దరు అభిమానంతో (నవ్వులమీదకాదు నామీద) తీసుకువెళ్ళి వుంటే నేను ధారాళంగా సంతోషించి సర్వపతేవాణ్ణి. లాఫ్ ఫర్ కాక, కమీజ్ తోడుక్కునివుంటే కాలరెత్తుకుని మా నాగేశ్వరరావునీ, రామారావునీ, అంజలీదేవిని, సావిత్రినీ కూడలగొట్టేదును. కాని...కాని... (ఏడుపుసీనులో డైలాగుల్లా ఉన్నాయి కదూ మాటలు?) కాని, ఇక్కడ నవ్వులకీ, గల్లంతయిపోడం మహాచెడ్డ అలవాటైపోయింది. కథః మీరెండు నవ్వులతో నే దియేుండ్ పడలేదు. అయితేగానీ ఇంట్రవల్ కూడా కాలేదు. నవ్వులు ఖులాసాగా పోతునే ఉన్నాయి. అందువల్ల నేను మీరు చెప్పినట్టు పూర్తిగా ప్రసన్నఁనందపడటంలేదు. లెక్క ప్రకారం మొత్తం పోయినవవ్వుల్లో రెండు నవ్వులవంతు సంతోషపడతాను. మిగతాది మీలాంటివాళ్ళు పడగలరు. చిత్తగించవలెను అని రాశాను లెటరు.

తరవాత వాళ్లూ నేనూ మంచిఫ్రెండ్సయిపోయామనుకోండి. ఫ్రెండ్సంటే జ్ఞాపకం వచ్చింది. పండగ పండక్కీ స్టుడియో ఫ్రెండ్సు కొందరు బక్షీసుకొస్తారు. ఏదో మనకి తోచిన కానుకిచ్చి వాళ్లని సంతోషపెట్టి మనం సంతోషపడతాం. ఓసారి నేను సంతోషపడుతూఉంటే నవ్వు పోల్లాపడుతున్నావు కేలంగి అన్నాడు ఓ ఫ్రెండు. ఆకథ యేమిటనగా - ఏమిటనకపోయినా నేనే చెప్పేస్తున్నాను.

ఓవల్లటతను దర్జాగా వచ్చాడు. ఇలా ఫలానా స్టుడియోలో లైట్ బాయిస్ తరఫున వచ్చానండి. పండక్కూ దా అన్నాడు. సరే మీ రెండరయ్యా అన్నాను. పదిమందయ్యా అన్నాడు. బక్షీసు తీసుకుని వెళ్ళిపోయాడు. నేను సంతోషపడబోతూ ఆగాను.

అంతలోకే ఇంకో అతనూ, అతనితో తొమ్మండుగురూ వచ్చారు.

మీ రెవరు అన్నాను.

ఫలానా స్టుడియో నించి వచ్చామండి లైట్ బాయిస్ మి అన్నాడు.



...నవ్వుకి పెద్దపెద్ద గొలుసులువేసి కట్టెయ్యమన్నారు కొందరుమిత్రులు'

ఓహో. ఎందరూ? అన్నాను. అంటూనే మళ్ళీ జ్ఞాపకం వచ్చింది.

అరే! ఇప్పుడేకదయ్యా మీఫలానా స్టుడియో నుంచె మీ తరఫునే ఒకతనూ.. వచ్చి— అన్నాను.

ఎవరండి? అవల్లటతనేనా? అన్నాడు నాయకుడు.



'వాళ్ళు నన్నుబాగాఎరుగుదురట.

వల్లటతనే అన్నాను నేను—వీళ్ళందరూ ఓహో అనుకుని సారీ అని వెళ్ళిపోతా రనుకుని.

కాని వాళ్లు ఓహో అనుకున్నారా? లేదు. సారీ అన్నారా? లేదు. [illegible] అన్నారు. [illegible] క్కడికి వచ్చాడండీ? [illegible] రెండేళ్ళలో ఇలా అయింది.

అయితే అతను మీ హీరో కాడా? విలనా అన్నాడు నేను ఆశ్చర్యపడి.

అతనితో వాళ్ళకి ఆటే పరిచయం లేదుట అతని గురించి వినడమే తప్ప దర్శనం కాలే దట. వాళ్ళకి.

సరే మీరు అర్జెంటుగా మీరూటు మ కుని వెళ్ళండి. లేపోతే మీరిలా తరుముతూ ఉంటారు. అతను పరిగెడుతో నే వుంటాడు అని చెప్పి నాకు తోచినది (వాళ్ళకి అదే తోచిందో లేదో తెలీదు) వాళ్ళకిచ్చి పంపేశాను.

మొత్తానికి ఆ ముందొచ్చిన పెద్ద మనిషి, నిజంగా చాలా పెద్ద పెద్ద మనిషి అయివుండడు. ఏమంటారు? ఇలా అక్రమంగా, పని వాళ్ళ డబ్బు పండగపూటా చెక్కేయ్యడం న్యాయంకాదు.

ఇలాగే ఇంకోసారి సంతోషపడుతూ పోల్లాపడి, మళ్ళీ పోలా పడ్డందుకుకూడా సంతోషపడ్డరోజొటుంది.

పండగ నాళ్ళలోలుండగా ఒకతను వచ్చి కష్ట (సుఖాలు లేవు) ములు ఏకరువుపెట్టి ఒక్క ఇరవై అడిగాడు. రెండిరవైలు ఇచ్చినా పుచ్చుకో నేవాడిలాగున్నాడే. ఒక్కటిచాల్లె. సరే పదేవుంది తీసుకో అన్నాను.

ఒప్పుకున్నాడతను.

కాని పది నిముషాల తరవాత ఎవళ్ళో గట్టిగా పీక్కెట్లు కొట్టాడుకుంటున్నట్టు గోల అయి ఏమిటా అని అలా వీధిలోకి కారెళ్ళ చూశాం.

ఇందాకతనూ యింకో ముగ్గురూ వాదిస్తున్నారు. నవ్వుకుంటున్నారు.

వాట్ బ్రదర్స్. ఏమిటి మీటింగన్నాను.

ఇంక వాళ్ళేం గొడవ చెయ్యకుండా సంగతి చెప్పేశారు.

నా దగ్గిర ఇందాకా డబ్బు తీసుకున్న తను పందెం కాశాడుట. కేలంగి దగ్గర్నించి పది రూపాయలు పావు గంటలో తెస్తాను. పందెం ఎంతా అని. పదీ అన్నారుట వాళ్లు. వాళ్ళు నన్ను బాగా ఎరుగుదురట. సరే ఇతను పదీ తెచ్చి చూపించి, పందెం డబ్బు ఇమ్మంటున్నాడు వాళ్ళని. వాళ్ళేమో పందెం కావింది నవ్వు లేపోయిన పదేనూ, కావలిస్తే మాకు అందులో వాటా పెట్టమని అంటున్నారు. అదీ కథ.

నేను నవ్వేసి ఏమనుకుంటావూ అని అలో [illegible]న్నాను. ఏమీ అనుకోవద్దని చెప్పాడు

సరేవాళ్ళ మేకప్పూ అదీ చూస్తే, వాళ్ళ దగ్గిర చాలా డబ్బు నిలవ వున్నట్టు కనబళ్ళే. ఇన్కమ్‌టాక్సు ట్రబులుతో చికాకు పడేవాళ్ళలా కూడా కనబళ్ళే. అంచేత నాకూ ఏమీ కష్టంతోచలా. భలే పసేశారు భలే వాళ్ళే అని నవ్వేశాను.

ఆ [illegible] పండగ, ఆరోజూ తమాషా తల్చు

కోడంతో భలే ఖులాసాగా గడిచిపోయింది.

అన్నట్టు నేను పండగల గురించి కదూ మొదలు పెట్టా. సారీ (బ్రదర్ అర్ సిస్టర్. మరిచిపోయా. నాకు మరుపు జాస్తి అని నేస్తాలు అంటారు. అసలు మరుపు, ఒంటికి చాలామంచిదని ఎవరో గొప్పాయన చెప్పాడు. ఎందుకో ఇదిమాత్రం నాకు గుర్తు ఉండిపోయింది. పండగల దేముందీ.

నీ వాడికి రోజూ పండగే. అసలు పండగంటే తెలిసినవాడికి బతకడమే ఓ పెద్ద పండగ. నవ్వుతూ పేలుతూ, పక్కవాడు తిన్నాడని దైన్యం ఉంటే సాంగ్స్ కూడా పాడుతూ హాయిగా బతకడం, లైఫ్ ఎంజాయ్ చెయ్యడం ఎంత గొప్ప పండగనీ! ఇందాక చెప్పలే. డబ్బులేనివాడికి పండగేవిటీ అని ఒకాయనా, డబ్బున్నవాడికి పండగ ఉట్టి దండగ అని ఇంకోఆయనా (ఇద్దరూ మీసాల వాళ్ళే) అన్నారనీ. అలాటివాళ్ళకి అస్సలు పండగంటే ఏమిటో తెలీదు. వాళ్ళకి టైమూ ఉండేది కాదు లెండి. డబ్బులేని మీసాలాయన నేమో మీసాలు మెలేసి వాటిమీద నిమ్మకాయలు నిలబెడతాననే వాడు. ఆయనగారిదగ్గర ఉన్న కొంచెం డబ్బూ ఆ నిమ్మకాయలు కొనడానికే అయిపోయుండాలి. రెండో ఆయనేమో, ఇతన్ని చూసి వేళాకోళం చేస్తూ అది వినడానికి, విని నవ్వడానికి, కూడా వుండేవాళ్ళలో అడిగిన వాడికి డబ్బులివ్వకా అడగని వాడికిచ్చీ ఎవర్నీ సంతోష పెట్టకుండా తనుపడకుండా జాగర్తగా కాలక్షేపం చేశాడు.

మామూలురోజుల్లో పండగనాడు సంతోషపడే ప్రమాదంరాకుండా ఏంపండగలూ ఉట్టి దండగలు అని తిట్టుకుంటూ కాలక్షేపం చేసేవాడు

దానేముంది. సంతోషంగా పండగ చేసుకోవాలి అనుకుంటే చేసుకోవచ్చు. గంజిలోకి కొరుక్కు తినడానికి పచ్చిమిరపకాయ దొరికితే, కొందరు చాలా సంతోషించి పండగ చేసుకోగలరు. దొరక్కపోయినా,— పోనీ అది దొరికితింటే నోరుండేది అనుకుని చాలా సంతోషంతో పొంగిపోగలరు కూడా. నేనూ మా సుబ్బారావూ మెడ్రాసు వీధుల్లో జాట్కావునులో మినర్వాహాలు నించి ఆకలితో నడుచుకుంటూ ఆరు మైళ్ళ దూరంలో ఉన్న ఆళ్వారుపేట రూముకి అర్ధరాత్రి వేళ (అరవ సినిమా డైలాగు లాఉండదు కదూ). చేరాక, అప్పుడు బార్లీనీళ్లు తాగితే చాలా పెద్ద పండగలాఉండేది మరి. యాడవాలనుకునే వాడు పరమాన్నంలో పంచదారెక్కువైందని ఎవర్నో తిట్టి, ఏడుస్తూ యాడవగలడు. లేపోతే—అయ్యో టెంకపెట్టుకోడానికి ఏమీలేదు గదరా (బేదరా అని దానికోసం టెంకపెట్టుకు దుఃఖపడగలడు.

అంచేత అంతా మనలో ఉంది. నామటుకు నాకు ఆ రోజూ పండగే. ఈ రోజూ పండగే. ఏరోజూ పండగే. నాన్ పండగరోజూ పండగరోజూ కొంచెం తేడా ఉంటే బావుంటుందని (అంటే నాన్ పండగరోజున తీరుబాటుగా ఇంకొంచెం తక్కువ సంతోషపడమని కాదు) బాగుంటుందని ఎవరైనా చెప్తే రైట్. అదో పెద్ద పండగా.

[ప్రసిద్ధ హాస్యనటుడు రేలంగి, మిత్రులతో ఖులాసాగా కబుర్లు చెబుతూన్నపుడు ఒక రోజున పండగలమాట వచ్చి అన్న మాట వరసలన్నీ వింటూ ఎస్. పార్థసారధి వ్రాసుకున్న [వకారము.] ★

★ దీపావళి ప్రభావం ★

(70-వ పేజీ తరువాయి)

ఉత్తరరామాయణాన్ని మనం ఉవ్విళ్లూరేటట్లు చలనచిత్ర కావ్యంగా రచించిన అపర 'వాల్మీకి' వచ్చినట్టయింది. పూజ్యభావం నాలో పులకరించింది. లోపలకు దయచేయమన్నా.

అయితే వచ్చినవారు నేననుకున్న 'వాల్మీకి' మునివర్యులు కారు. వారి శిష్య పరమాణువులు శ్రీ కురుమద్దాలి రామచంద్రరావుగారు.

శిష్యులనగానే కాషాయాలూ, కమండలం వున్నాయనుకున్నారేమో, కాదు కాదు. చీనిచీనాంబరాలు—అంటే సిల్కు చొక్కా సిల్కు పంచె. చేతిలోది కమండలం కాదు, కోడక్ హేండ్ కెమెరా.

వచ్చీ రావడంతోనే ఆయన అన్నారు. "శ్రీ సి. పుల్లయ్యగారు పంపితే వచ్చేను. ఆయన "గొల్లభామ" అనే చిత్రాన్ని తీస్తున్నారు. దాన్లో నువ్వు "మోహిని" అనే ముఖ్యపాత్రధరించాలి. డాన్సులూ గీన్సులూ చాలా వున్నయ్... లవ్వూ గివ్వూ చెప్పనక్కర్లేదు. ఏడుపులు పెడబొబ్బలూ విపరీతం. కథా కమామిషూ చాలా వుంది. ఏదీ, రెండుఫోటోలు తీసుకోవాలి. 'పోజ్'. మిగతా విషయాలు మా అబ్బాయిగారితో మాట్లాడుతాను."

నాకు ఒకవైపు సంతోషం, ఒకవైపు నిరుత్సాహం, ఒకవైపు చెప్పడానికి సిగ్గు. తల క్రిందకిదించుకొని చిరునవ్వుతో సమాధానం యిచ్చేను.

"క్షమించండి. ప్రస్తుతం వీలుపడదేమో"

"ఏం" అని ఆయన నోరు వెళ్లబెట్టేరు.

"అబ్బే, ఏం లేదు. నాకు ఏడో మాసం వెళ్ళి ఎనిమిదో మాసం" అని ఆగేను.

"అహా" అని ఆయన కాస్త గుడ్లు తేలవేసి గుటకలు మ్రింగి, ఆలోచనల్లో పడి, ఆఖరికి అయిదు నిముషాల తర్వాత అమాంతంగా అన్నారు. "సరే. ఏం ఫర్వాలేదు. డిశంబరు వరకూ ఆగుతాం. నువ్వు మాత్రం సిద్ధంగా వుండమ్మాయ్" అని రెండు ఫోటోలు తీసుకొని వెళ్ళిపోయేరు.

నాకు నిరుత్సాహం కొంత తొలగింది. నాలో ఆలోచనలు దొర్లిపోతూ వున్నాయ్. మా ఆయన వచ్చేరు.

జరిగిందంతా చెబుదామని నేను నోరు తెరిచేటప్పటికి మా ఆయన "ఔను. నాకంతా తెలుసులే. 'హ్యాన్ లక్ ప్లక్స్ ద రీజ్ వన్ టు చెక్' అని వెనకటికొకాయన అన్నాడులే" అని అన్నారు.

"ఏమిటీ లక్కూ, ప్లక్కూ, చెక్కూ" అని పకపక విరగబడి నవ్వేను.

"అంటే, అదృష్టం తన్నుకొస్తుంటే ఆపేవాడెవడూ, అని అర్థం. 'సిరి రా మోకాలొడ్డువారెవరు' అన్నట్టు. నువ్వు చిరచిర కొరకొరలాడక సిద్ధంగా వుండు. డిశంబరు నెలాఖరుకు వెళ్ళొచ్చు. ఈలోగా దీపావళీ ఆప్రాంతాల్లో నువ్వు ప్రసవించవచ్చుగా" అని అనేసరికి నాకప్పుడే ప్రసవవేదన ప్రారంభం అయినట్టయింది.

నాటకాలాడ్డం, నాట్య ప్రదర్శనాలివ్వడం మానేసి నాలుగు మాసాలైంది. చక్కగా గృహకృత్యాలు చేసుకుంటూ, సంసార సాగరాన్ని యీదుతూ, అపూర్వమైన అనుభూతుల్ని అనుభవిస్తూ, జీవితంలోని సుఖదుఃఖాల్ని, ఒడిదుడుకుల్ని చవిచూస్తున్న నాకు సినిమా అనేసరికి ఉత్సాహం అంతగా కనిపించలేదు. "గృహమే స్వర్గసీమ" అనే ధోరణిలో పడివున్నానేమో మరి.

రోజులు దొర్లేయి. 1945 దీపావళి కళాకాంతు లీనుకుంటూ వచ్చిపడింది.

ఇంటింటా ఆనందతాండవం – నావంట్లో మాత్రం అనారోగ్యంతో నీరసం.

దీపావళికి ప్రతి యిల్లూ వెయ్యి జ్యోతులతో కళకళలాడిపోతూవుంది. చూచేవారికి మా యింట్లో దీపాలశోభ తక్కువై కనబడుతూవుంది. అయినా, నిజమైన గృహదీపం – మాఆశాజ్యోతి, నా గర్భకుహరంలో ప్రకాశవంతమై వెలుగొందుతూ వుంది. ఆ దీపావళికి నా గర్భంలో నిత్యం ఒక చలనం. రెండు హృదయాల స్పందనం. దీపావళి నాటి రాత్రంతా టపాకాయల మోత. పక్కింటి కుర్రాళ్ళ పాట "దుబ్బూ దుబ్బూ దీపావళీ, మళ్ళీవచ్చే నాగుల చవితీ"

నాలుగు రోజులు అయేయి. నాగులచవితి వచ్చేసింది.

నవంబరు తొమ్మిది. తొమ్మిది గంటలకు ప్రసవవేదన. పది గంటలకు పుత్రోదయం. మూలానక్షత్రం. నా భవిష్యత్తుకు మూలాధారమైన నా ఆశాజ్యోతి నిరంజన్ కుమార్ 'క్యా క్యా' అంటూ ఉదయించేడు.

మాతృమూర్తిగా ఆనందమయ జీవితాన్ని సాగిస్తున్నా.

స్వరలహరి

శంకర్, జైకిషన్

పదేళ్ళ క్రితం ఒకరోజున సావదాలి అంశ ఒకటి ఆర్కె స్టూడియోలోని ఆర్కెస్ట్రా ముందు దిగి, సరికొత్త రూపురేఖలు తీర్చిదిద్దుకొని కొత్త మార్గాలలో సంగీతప్రియుల హృదయాలలో విహరించబోయింది. ఆ అంశ పేరు చైతన్యం, ఉత్సాహం, లేక శంకర్, జైకిషన్. ఈ పదేళ్ళుగా వాళ్ళు కట్టిన లలిత స్వరవల్లరి, వాళ్ళు చేసిన ఉత్సాహకరమైన అల్లరి దేశంలో కూనిరాగాలనుంచి, గానసభలవరకూ పాడే వినే వారందరికీ ప్రాణతుల్యం అయిపోయింది. వాళ్ళు కట్టిన పాటలన్నీ 'హిట్'లు అయ్యాయి. హిట్‌లలో ప్రతి 'బిట్టూ' ఒక్కొక్క హిట్టు అయింది. అందువల్ల శంకర్ జైకిషన్‌ల చిత్రాలు — ఇంతవరకు విడుదల అయినవి 40కి మించక పోయినా వాళ్లు వినిపించిన మూడు నాలుగు వందల పాటలలోనూ మంచివి, మాకు నచ్చినవీ అంటూ ఏరి జాబితా వేయబోవడంకన్న గ్రామఫోను కంపెనీల కేటలాగులను చూసుకోవచ్చు ననిపిస్తుంది.

ఒక్కమాటలో చెప్పాలంటే (సింధు) భైరవి అని ఊరుకోవచ్చు.

ఆ రాగాన్ని ఆరాధించి వీరు సాధించినన్ని నవస్వరసరాలు, మరెవ్వరూ ఏ రాగమునుండీ సాధించలేదు. భైరవిలో వారు చేసిన పాటలలో చాలా మంచివని ఎన్నిక చేయతగ్గవి ఇరవై పైచిలుకు ఉన్నాయి.

వీటిలో బాధని పలికే పాటలున్నాయి. ఉత్సాహాన్ని వెదజల్లేవి వున్నాయి. ఆరోగ్యం కలిగించేవి వున్నాయి. వీటన్నిటా ఆశ్చర్యం కలిగించే పనివాడితనం ఉంది. ఇంకో విశేషం ఉంది. శంకర్ జైకిషన్‌ల పాటలు అన్నిటికీ ప్రాణం లయ. ఊపిరి ఉత్సాహం. విచారాన్ని తెలిపే పాటలను కూడా చురుకయిన తాళంమీద నడిపే సాహసం, నడిపి శ్రోతని ఒప్పించగల నైపుణ్యం ఉన్నాయి. ఫలానా ఫలానా సందర్భాలలో ఆయా విధాల మనస్థితిగతులను వ్యాఖ్యానించడానికి ఈయా విధాలయిన రాగాలూ తాళాలూ పనికివస్తాయనో, ఈయా రాగాలను తాళాలనూ దగ్గరకు రానివ్వరాదనో కొందరు చేసే సంగీతాలంకార మాత్రాలూ నియమ నిబంధనలూ ఇక్కడమటుకు వీరు చెప్పినట్టు విని పనిచేస్తాయి. వాళ్ళకి లలితసంగీత రచనలో రాగతాళాల మీద అటువంటి ప్రభుత్వం ఉంది.

నౌషద్, రామచంద్ర, బర్మన్ ప్రభృతులందరూ ఒక్కొక్కరు ఒకొక్క వాద్యం మీద ప్రత్యేకాభిమానం చూపి ప్రయోగాలుచేస్తే, శంకర్ జైకిషన్‌లు ప్రతివాద్యం మీదా ప్రత్యేకాభిమానం చూపి అన్నిటినీ అద్భుతంగా వాడారు.

శంకర్ జైకిషన్‌లపాటలలో అన్నివాద్యాలకు విశేష ప్రాముఖ్యం వుంది. మాండలిన్‌తో చాలా ప్రయోగాలు చేశారు. అకార్డియన్ మాండలిన్, ఫ్లూటూ మాండలిన్, క్లారినెట్ మాండలిన్ కలుపుతూ పూరించిన కొత్తనాదాలు ఒళ్ళు ఝల్లుమనిపిస్తాయి. ముఖ్యంగా తొలిసారి విన్నపుడు. ఇక ఇంకా ఆలోచనకు అందని వాద్య సమ్మేళనాలు కూడా కొన్ని వున్నాయి.

ఇలా వాద్యాలను కలిపి విడదీసి, చిత్రవిచిత్ర గతులలో ముందుకూ వెనక్కూ, పైకీ కిందకీ కుడికీ ఎడమకూ పరుగులెత్తిస్తూ చేసే పాటలలో — కనీసం చాలా వాటిలో అసలు పాటల వరసలు, మంచివాడి మాటలా సూటిగా, పటిక కలిపిన నీటిలా తేటగా, ముఖేష్ కంఠంలా అమాయికంగా, మహాకవి రచనలా నిరాడంబరంగా ఉంటాయి. యావద్భారతంలోనూ ఈ మధ్య సోవియట్ రష్యా అంతటాకూడా నోనోటా వినబడిన పాట ఆవారా హుం నాలుగయిదు స్వరాలలో టూకీగా తెమిల్చి కట్టినది. దాగ్ చిత్రంలో తలత్ పాడిన ఐ మెరే దిల్ కహీ ఆలాపన పాటే. శ్రీ 420 చిత్రంలో మన్నాడే లతా పాడిన ప్యార్ హువా ఇక్‌రార్ హువా, ఇటీవలి కన్హయా చిత్రంలో ముఖేష్ ముఖతః వచ్చిన రుక్కు జావో-జానేవాలే రుక్కుజా ఈకోవలో వే.షరారత్ లో లతా పాడిన తేరా తీర్ చే పీర్, అదేవరసలో కొద్దిగా స్వరాల వరస మార్చి పోసిన తెరెజలువా (ఉజాలాలోలతా) పాటలూ ఇలాటివే.

బర్సాత్ లో లత ముఖేష్ పాడిన చోడ్

దీపావళి ప్రభావం

రెండు నెలలు గిర్రున తిరిగేయి. చేసిన వాగ్దానాలు బుర్రలో గింగుర్లు పెట్టేయి. డిశెంబరు దాటిపోతూంది. ఆలస్యమైతే మంచిది కాదు. ఇటి సందిగ్ధ సమయంలో నా సినిమా రంగప్రవేశం జరిగింది.

1945 నాటి దీపావళి నా సినిమారంగ ప్రవేశానికి నాంది ప్రస్తావనలు పాడింది. నేటికి పద్నాలుగు దీపావళులు దేదీప్యమానంగా గడిచిపోయేయి. ప్రతి దీపావళీ తన ప్రభావాన్ని నాపై చూపెడుతూ వస్తూనే వుంది.

దీపావళి ముందు ఆనందరసానుభూతి.

దీపావళి నాడు భయాందోళనలతో నిస్తబ్ధత.

దీపావళి అనంతరం శుభసంతోష కార్యసిద్ధి.

ఇలా నా జీవితరంగం పైనే కాకుండా వ్యాపారరంగంలో కూడా తన ప్రభావం నా మీద వదలనంటుంది, దీపావళి.

చిత్ర నిర్మాణంలో అడుగుపెట్టి అశ్వినీ పిక్చర్స్ అనే సంస్థను స్థాపించడం 1949 అక్టోబరు నెలలో, దీపావళి ముందు. అలా వ్యాపార రంగంలోకి 1949 దీపావళి నన్ను తీసుకు వెళ్ళింది.

1950 దీపావళి నా గౌరవప్రతిష్ఠల్ని యినుమడింప చేసే సంఘటనల్ని తీసుకొచ్చింది. అక్టోబరు 24వ తేదీని "సౌత్ యిండియన్ ఫిల్ముఛేంబరు" నన్ను వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకొంది. వస్తూ వస్తూ ఆనాటి దీపావళి నాపై యీపదవి గిరవాటు వేసిపోయింది.

మా సంస్థకు కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన 'సువర్ణసుందరి' చిత్ర నిర్మాణానికి అంకురార్పణ 1955 దీపావళి ముందు జరిగింది. నవంబరులో మొదటిపాట రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది.

అలాగే 1957 దీపావళిముందు హిందీ సువర్ణసుందరి నిర్మించాలన్న నిర్ణయంజరిగి, నవంబరు నెలలో మొదటిపాట రికార్డింగ్ జరిగింది. దీపావళీసహస్ర కిరణాలు సోకిన యీ చిత్రాలు తమ రజతోత్సవశోభ దేశమంతా వెదజల్లేయి.

ఇలాగే ప్రతి దీపావళీ ఒక ప్రత్యేకత తీసుకొస్తూ వుంది. పద్నాలుగు దీపావళులు తమ ప్రభావాల్ని చూపెట్టేయి.

పదిహేనవ దీపావళి పరుగెట్టుకుంటూ వచ్చేస్తూంది. ఈనాటి 1959 దీపావళి నాకు దివ్యమైన దీపావళి.

నా కలలు కల్లలు కాకుండా ఫలింపజేసిన దీపావళి!

మా కళాసేవకు నీరాజనం అందించిన దీపావళి!

మా ఆయన నిరంతరకృషికి నిండు నివాళులందించిన దీపావళి!

అక్టోబరు 8వ తేదీని ఆయనకు అఖిల భారత ఎవార్డు సంగీత దర్శకత్వంలో లభించడంతో నా జీవితాశయం ఫలించింది.

పద్నాలుగేండ్ల తరువాత యీనాటి దీపావళి మరువలేని మధురమైన దీపావళి.

"లోకాని కుత్తుత్త దీపావళి, నాకు మాత్రము దివ్యదీపావళి" అనే గీతం బసవరాజు అప్పారావుగారు నా కోసమే వ్రాశారేమో.

ఔను. "లోకానికుత్తుత దీపావళి,
నాకుమాత్రము దివ్య దీపావళి." ★

గయే బాలం, ఆహ్‌లో రాత్ అంధేరీ (ఏక్‌ఖేవ్), పూనంలో లత పాడిన అయీ అయీ రాత్ సుహానీ, బసంత్ బహార్‌లో లత, మున్నా డే పాడిన నైనమిలే చైన కహాఁ మొదలయినవి ఈ తరహావే.

మూడు లక్షల 70 వేల మందిని [illegible]ల్ని చేసేలా పాడలేనివాళ్ళూ, రానివాళ్ళు రాద నేవాళ్ళూ కూడా హాయిగా పాడుకోడానికి ఇటు వీలుగానూ, అటు అందంగానూ కూడా ఉండేలా తీర్చిన పాటలు ఇవి.

పరళీస్వరాలూ, జంటలూ, స్వరజతులూ వగైరాలలో స్వరగతులు ఎంత తేలికగా కనిపిస్తాయో అంత అందంగానూ వినిపిస్తాయి. ఆ మెట్టి పాఠాల స్వరక్రమంలో అపురూపమైన సౌందర్యం ఉంది. ఆ అందాన్ని పుణికి పుచ్చుకుని ఇందులో నిలపబోవడమే గొప్ప విషయం; ఆ పని చేయగలగడం మరీ గొప్ప విషయం. వీటి ముఖ్ డాలు (పల్లవి), కూడా చిన్నవిగా ఉంటాయి. పాటవరస లాగే మాటవరసలూ తేలికగా కుదరడంవల్ల ఇవి మరింత రాణించాయి. అనన్య సాధారణమైన మరొక గొప్ప విశేషం ఉంది. శంకర్ జైకిషన్‌ల పాటలలో ఆర్కెస్ట్రా బిట్‌లు కూడా అసలు పాటలంతగా మనసుకు హత్తుకోవడం. ఆవారా హుఁ, ప్యార్ హువా, రుకుజావో వంటి పాటలలో వాద్యసమ్మేళనంలో వరసలు కూడా పాటతోపాటు సమానంగా శ్రోతలను తమ వశం చేసుకున్నాయి. ఇవి శ్రోతలనే కాక, తమ సృష్టికర్తలను కూడా తమ వశం చేసుకుని ఉండాలి. ఒక పాట పల్లవిని కొద్దిగా సర్దో, తిరగామరగా వేసో కొత్తపాట చేయడం, ఒక పాట తాలూకు ఆర్కెస్ట్రాలో స్వర ఖండకొవ్వాన్ని మరోపాటకి తొడిగి ముస్తాబు చేయడం ఈ శిల్పంలో భాగం. ఈ సంగతి మనం పసిగట్టి పోల్చుకోగలిగినా, ఆ పాట సరికొత్తబాటలో కట్టిన పాటలాగే మనకి మధురంగా మనోహరంగా వినిపిస్తుంది. ఇలా కొన్ని వరసలు, వరసలు మారి కొత్త కొత్త అవతారాలు ఎత్తినమీదట, హఠాత్తుగా ఒకచిత్రాన సరికొత్త వరస, సరికొత్త శిల్పం ఆవిర్భవిస్తాయి. మళ్ళీ కొన్ని చిత్రాలపాటు ఆరాగ సుధను మధిస్తునే ఉంటారు. ఆ వరసలో స్వరాలకు పురి బిగించి సడలించి, జరిపి, సాగదీసి ఆడుకుంటూ పాడుకుంటూ కొత్త వరసలు చేస్తునేవుంటారు. శ్రుతిమించుతుందని వారూ వీరూ అనుకోకుండానే మళ్ళీ 'ప్లేటు' మారుస్తారు.

ఇలా చూస్తే స్థూలంగా వీళ్ళ సంగీతంలో మైలురాళ్ళు — కొత్త అధ్యాయాలు ఆరంభించిన శీర్షికలు — బర్సాత్ నుండి (అదే తొలిచిత్రం.) ఆవారావరకు ఒక ఘట్టం.

తరవాత 'పూనమ్' చిత్రంలో పాటలు కొత్త బాటలు తొక్కాయి.

తరువాతి ప్రకరణం 'ఆహ్' చిత్రంతో ఆరంభం కాగానే అంతా ఒహో అన్నారు. ఆపైన దేశాన్ని ఊపేసింది చోరీ చోరీ.

దాని తరువాత మైలురాయి పరారత్.

ఈ విధంగా ఒకటి రెండు రాగాలు, (ఇంకో రెండు కలిసినవికూడా ఉండవచ్చు) తీసుకొని వాటిమీద కూలంకషంగా చర్చించి, వాటిని సమగ్రంగా విమర్శచేస్తూ వాటిలోని స్వరాల సహప్రముఖ ద్యుతులను చూపిస్తూ, మరొకవంక, ఆ చేసే పాటలు అన్నీ అందంగా ఆహ్లాదకరంగా, సర్వజనరంజకంగా ఉండే విధంగా — సినిమా తీసినవాడికి లాభసాటి అయే విధంగా కూడా తీర్చి దిద్దగలగడం అపారమైన ఉత్సాహం, సృజనాత్మక ప్రతిభ ఉన్న ఏ కొద్దిమందికో చెల్లుతుంది.

* * *

కొద్దిపాటి స్వరాలతో ఒకే స్థాయిలో పాట చేసుకుపోవడంలో ఎంత పనివాడితనం చూపించారో, సంక్లిష్ట స్వరక్రమంతో, ఒకటి రెండుసార్లు వక్రస్వరాలతో పాటలు కట్టడంలో, స్థాయీ భేదాలతో శ్రుతి భేదాలతో భావస్ఫోరకమైన విన్యాసాలు చేయడంలోకూడా అంతటి శిల్పాన్నీ ప్రదర్శించారు. ఇలా క్రింది గాంధారంమీదినుంచి పైషడ్జమానికి లతాకంఠంతో తారాజువ్వలా లేచినపాట తూ ప్యార్ కా సాగర్ హై? ... "తూ క్యాఁ ముఝ్‌కో పుకారే (మయూర్ పంఖ్) ఈ తరహా పాటలలో చెప్పుకోతగ్గది. అలాగే చోరీ చోరీ చిత్రంలో రసికబలమా పాట వింటున్నపుడు ఆ స్వరాలలో బిగువు మహాూర్త కాలంపాటు హృదయాన్ని, శ్రోతజ్ఞానానికి సంబంధించిన సమస్త ప్రపంచాన్నీ స్తంభింపచేసివేస్తుంది. మైనషే మెహఫిల్ చిత్రంలో సజన్ సంగ్ కాహే వింటున్నప్పుడుకూడా మనసు ఆనందోద్వేగంతో పరవశం చెందుతుంది.

స్థాయి మారుస్తూ చేసిన మంచిపాటలలో ఆహ్‌లోని ఏ శ్యామ్ కీ, ప్రేమలేఖలలో ఏకాంత మా సాయం(తము) బూట్‌పాలిష్‌లో రఫీపాడిన నన్నే మున్నే బచ్చేకూడా చెప్పుకోతగ్గవి. సప్త స్వరాలమీదా పెద్దపెద్ద అంగలువేస్తూ షడ్జ పంచమ షడ్జమాలను స్పృశిస్తూ షికారు వెళ్ళి వచ్చేపాట—అతి తేలికఅయిన శైలిలో కట్టినది, దాగ్‌లో ఏ మేరీ దిల్ కహీ ఔర చల్. ఇంచుమించు ఈ ఫక్కీలోనే సాగిన మరి రెండు పాటలు. 'పతిత' చిత్రంలో తలత్ పాడిన అంధేజహాఁకే అంధేరాత్ మే, అందులోనే హేమంతకుమార్, లత పాడిన యాద్ కియా దిల్ నెకహాఁ హై తుమ్.

ఎకార్డియన్‌పై శంకర్ జైకిషన్‌లకు గల పలుకుబడి అంధేజహాఁకే పాటలోను, పతిత చిత్రంలోని పైరెండుపాటలలోనూ ఆవారా హుఁపాటలోను బాగా కనిపిస్తుంది. వయొలిన్, మాండలిన్‌లు ఎందులో బాగా వాడారు అన్న ప్రశ్నకి జవాబు ఇంచుమించు ప్రతి పాటా ధాటిగా చెప్పగలదు.

అనుకరణ అనేది అన్నిటినీ మించిన అభివందనం అయితే, కల్యాణ్‌జీవీర్‌జీ (ప్రస్తుతం ఆనంద్‌జీ), దత్తారాంల పాటలు ఈ విషయంలో ముఖ్యంగా వయొలిన్ బిట్‌ల ప్రయోగంలో శంకర్ జైకిషన్‌ల ప్రజ్ఞకు, ఆ వాద్యాలమీద వారి సార్వభౌమత్వానికి ఎన్నోసార్లు జోహార్లు చేశాయి అని చెప్ప



స్వరలహరి

కోవాలి. ఒక్కొక్కసారి ఏది ఎవరిదో కూడా చెప్పడం సాధ్యం కానంతగా విరి శైలిని వారు అనుకరిస్తారనిపిస్తుంది. ఎందు కంటే. అకార్డియన్ మాండలిన్, టాప్ తరయొలిన్‌లు, వేణువులను ప్రయోగించడంలో శంకర్ జైకిషన్‌లది విశిష్టమైన శైలి. ఆ శైలిమీదవాళ్ళ ముద్ర స్పష్టంగా ఉంటుంది. దానిమీద వాళ్ళ జెండా ఎగురుతూ ఉంటుంది.

శాస్త్రీయమైన ఫణితిలో కూడా అవసరాలను బట్టి శంకర్ జైకిషన్‌లు చేసిన పాటలు చాలా ఉన్నాయి. బసంత్ బహార్ లో రఫీ పాడిన చరణోమే అటు పెద్దలను ఒప్పించి, ఇటూ లలిత సంగీత ప్రియులను అలరించిన పాట. బూట్ పాలిష్‌లో మన్నాడే పాడిన లపక్ ఝపక్. రసిక బలమా, న్యూఢిల్లీలో మురళీ బైరన్ భయీ, పతితా చిత్రంలో లత పాడిన 'చంద్రమా మస్త్ బరా', మొదలైనవి నిండుగానూ హాయిగానూ కుదిరాయి.

అన్నిటికన్న మిన్నగా శంకర్ జైకిషన్‌లకు పాటలిచ్చిన కామధేనువు భైరవిరాగమే. సినిమా పరిభాషప్రకారం బాక్సాఫీస్ హిట్‌లు అయినపాటలూ, ఆయా చిత్రాలు కూడా హిట్ కావడానికి కారణాలయిన పాటలూ ఈరాగంలో చేసినవాటిలో చాలా వున్నాయి. వాటిలో ఎన్నతగ్గవి: లత పాడిన బర్సాత్ మే, ఛోడ్ గయే బాలం, బిచ్ డేహుయె పరదేశీ, ఆవారా హూఁ. సునో ఛోటీసీ గుడియాకీ లంబి కహానీ (లత), తుమా నేయాన మానే (లత), మయూర్ పంఖ్ లో తాజ్ మహల్ పై చేసినపాట కుహియోంకే చాంద్ ముస్కరాయిరే (లత), తుంహారె హైతుంసే (రఫీ ఆశాబృందం), హాయ్ తూ హి గయా (లత), తూ నేహాయ్ మేరె జగమ్ (లత), కైసీకహీకి హైరాత్ (లత), ఏ మేరె దిల్ కహీ ఔర్ చల్ (తలత్), జుల్ఫోంకే సగరీ మే కిసికా కోన్ సహారా హై (లత), రామయ్యా వస్తావయ్యా (రఫీ ముఖేష్, లత (రాజాకి ఆయేగీ భరాత్, జారె జారె, దో దిన్ కేలియే, ఉన్సె ప్యార్ హోగయా, ఝూమ్ ఝూమ్ కె ఎసుహానీ (ఇవన్నీ లత పాడినవి.) ముఝుకో యారో మాఫ్ కరీనా (ముఖేష్), మన్ భావను (లత, ఆశా).

* * *

ఇద్దరిలోనూ ఎవరి ప్రభావమో చెప్పలేము గాని (వాళ్లూ చెప్పలేరు). లయ, శంకర్ జైకిషన్‌ల సంగీతానికి ప్రాణం. మామూలుగా ఒక ఘట్టంలో పాత్రల మనస్థితినిబట్టి, సాఫీగా ప్రవహించే తరహాలో పాట అవసరమని అంతా అనుకుంటే, తాళానికి ఎప్పుడూ పక్క తాళం వేసే ఈ సంగీత దర్శకు లిద్దరూ పాటకి ఉత్సాహగతిగల తాళం పెట్టాలని అంతపనీ చేసి ఒప్పిస్తారు. పాటకూడా ఉత్సాహమైనదైతే చెప్పనక్కరలేదు. కట్‌పుత్లీలో పాటలు, లయప్రయోగానికి మచ్చుతునకలు. బసంత్ బహార్ లో జజారెజా (లత) పాట ఎదురుతాళంమీద పుంజుకున్నప్పుడు వినేవాడి ప్రాణం ఝల్లుమని తేలిపోతుంది. ఈ జంటలో జైకిషన్ తబ్లావాద్యంలో ప్రవీణుడు కాబట్టి ఇందులో కొంత ఘనత ఆయనకు దక్కాలి. హుషారైన తాళంమీద పరుగులెత్తే పాటల్లో పూనమ్ చిత్రంలోని దిన్‌సుహానీ, జామెజా మెదిలెత్రా, టుమ్మక్ టుమ్మక్ ఎన్నతగవి. చివరిపాట. మన తెలుగు జానపద గేయం సీతమ్మ పెళ్ళికూతురాయెనే ఛాయలో కట్టినది.

సాఫీగా, నిండైననదిలా ప్రవహించే మెత్తని పాటలలో "బాదా" చిత్రానికి చేసిన ఆనీల్ గగన్ పే (లత హేమంత్) బసంత్ బహార్‌లో లత పాడిన మైపియా తేరితు మానేయానమానే చాలా గొప్పగా ఉంటాయి. కాని ఇలాటి పాటలు శంకర్ జైకిషన్‌ల సంగీతంలో తక్కువ.

* * *

శంకర్ జైకిషన్‌లూ, మన్నాడేకి చాలా మంచిపాటలు ఇచ్చి అతనివల్ల పాటలూ, పాటలవల్ల అతనూ బహుళ జనాదరణ పొందడానికి దోహదం చేశారు. మన్నాడే పాడినవాటిలో వీరు చేసిన మంచి పాటలు లపక్ ఝపక్ (బూట్ పాలిష్), దిన్ అలిబెలీ (బేగునా) తూ ప్యార్ కీ సాగర్ హై (సీమ), ఏ రాత్ భీఘీ భీఘీ (చోరీ చోరీ), సైన్‌మిలే సైన్‌సహే, సుగున సబే (బసంత్ బహార్) చాలా మంచి పాటలు.

లతామంగేష్కర్ కీర్తి పరిళ్లడానికి శంకర్ జైకిషన్‌ల పాటలు ఎంత తోడ్పడ్డాయో; వీళ్ల పాటలు రాణించటానికి—వీళ్ల స్వరాలను కంఠస్వరంలోకి అనువదించడంలో లత చూపిన ప్రజ్ఞ అంత దోహదమూ చేసిందనవచ్చు. కొందరు లతాభిమానులు, అసలామె లేకపోతే వీళ్లకి ఇంత దక్కని పాటలు కుదిరేవి కావంటారు. బర్సాత్, పూనమ్ చిత్రాలలో పాటలన్నీ లతావే పాడింది. వాటిలో పురుషకంఠాలు వినబడవు అన్నిపాటలూ చాలా బాగున్నాయి. అన్నీ చాలామందికి వచ్చాయి.

శంకర్ జైకిషన్‌ల సంగీతానికి అందరికన్నదగ్గర చుట్టరికం ఉన్నవాడు ముఖేష్. అతను వెనకబడుతున్నాడని అంతా అనుకుంటున్న రోజుల్లో ఈ జంట చేసిన సంగీతం, అదృష్టంలా, మహాదశకాలంలా వచ్చి అతన్ని పైకెత్తేసింది. ముఖేష్ కంఠం గారడీలు చెయ్యలేదు. చెయ్యదు. మెత్తని మంద్రస్వరం మంద్రమంద్రంగా అలా ప్రవహిస్తు పోతుంది. శంకర్ జైకిషన్‌లు దాని విలువ తెలిసి దానికోసమే అనిపించే విధంగా చేసిన పాటలు అతనికీ వాళ్లకీ కూడా పేరు తెచ్చిపెట్టాయి. ఖండాంతరంలో కూడా మంచిపేరు గడించి పెట్టాయి.

మొత్తంమీద శంకర్ జైకిషన్‌లు చేసిన పాటలలో వాళ్ళ సంగీత రచనా చాతుర్యాన్ని, వాద్యసమ్మేళనా శిల్పాన్ని చూపుతూ సర్వజన మనోహరంగా రూపొందిన మంచి పాటలు చాలా ఉన్నాయి. వాటిలో ఎన్నతగ్గ మరికొన్ని పాటలు:

రాజ్ హార్‌లో ఆయే బహార్ (రఫీ), బసంత్ బహార్ లో చరణోమే (రఫీ), మైపియా తేరీ తుమా నేయా నమానే (లత), కట్‌పుత్లీలో తోయె లాహి గయా మొహె భూలోగయె, ఇత్ నే బడే జహాఁమే (లత), బేగునాలో నీల్ గగన్ పర్ (మన్నాడే, లత), బాద్లాలో ఆనీల్ గగన్ తేరే (హేమంత్, లత), నగీనాలో 'తూ నే' (లత) చోరీచోరీలో రసిక బలమా, ఆహ్‌లో ఏశామ్ముకీ (లత), రాత్ అంధేరీ (ముఖేష్), నయాఘర్ లో జారెజారె (లత), కాలిఘటాలో ఉస్‌కే సితమ్ కే లూట్ లియా (లత), యాహూదీలో ఆశూంకి ఒగ్ లేకే (లత), న్యూఢిల్లీ లో మురళీ బైరన్ భయీ (లత), హాలాకులో ఇజిప్షియన్ పద్ధతిలో చేసిన ఆజాకే ఇనిజారమే (రఫీలత). చోటీ బహన్‌లో జావుకహాఁ బత యెదిల్ (ముఖేష్), కన్హయలో రుక్ జావో (ముఖేష్). మైన షేమహల్‌లో సుజనసంగ్ కాహె (లత) లవ్ మారేజ్‌లో కాహె ఝూమ్ ఝూమ్ (లత).

* * *

శంకర్ జైకిషన్‌లు ఇద్దరూ వాళ్ళపాటలలాగే నిత్యోత్సాహభరితులై, చైతన్యవంతులై ఉంటారు. వాళ్లలోని శక్తిచైతన్యాలను పాటలనిండా నింపి, వాటిని విని వాటిద్వారా కొత్త పాటకి ఉత్సాహం సంపాదించుకుంటారు ఇద్దరిలో ఎవరే పాట చేశారూ ఎవరే భాగం కూర్చారు అన్నది అసలు తగ్గ ప్రశ్న కాదు, వెతికితగ్గ సంగతి కాదు. గర్వించతగ్గ స్థాయిన సజీవ సంగీతానికి సేవచేస్తున్న ఈ సృజనాత్మక ప్రతిభావంతు లిద్దరిలోను శంకర్ తెలుగువాడన్న మాటమటుకు మనం గర్వంగా చెప్పుకు సంతోషించవచ్చు. అంతకు మించి వాళపనిని వాటాలు వేయబోవడం తగదు. వాళ్లే అన్నారు ఒకసారి:

"ఇప్పుడే కాదు ఎప్పుడూ మా యిద్దరిలో ఎవరే పాట చేసినా దానికి శంకర్ జైకిషన్‌ల మకుటం ఉంటుంది. ఒకవేళ మా యిద్దరిలో ఒకడు ముందు గతించి, రెండోవారు సంగీత రచనలు కొనసాగించినప్పుడుకూడా ఆ రచనల కర్తలు శంకర జైకిషన్‌లు అనే ఉంటుంది." ★

బహుమతి రు. 75 గెలుచుకోండి

మీ కేం కావాలి?

సినిమా ప్రేక్షకుల అభిరుచులను తెలియచేసే ప్రశ్నావళి

ప్రజాభిప్రాయం అంటే ఏమిటన్న ప్రశ్నకి—ప్రజలేమనుకుంటున్నారన్న దానిమీద ప్రజలేమనుకుంటున్నారో అదే ప్రజాభిప్రాయం అని ఒకాయన చమత్కరించారు. సినిమాకి సంబంధించినంతవరకూ, ...లో, లక్షలాది ప్రేక్షకులకోసం తయా...లు చాలమటుకు వందలాది రూపాయలు ...గడించకపోవడానికి ఒక కారణం సినిమాలు ...లేమనుకుంటున్నారో తీసే ప్రజలకు తెలి...పోవడమేనని కొందరి నమ్మకం. చలనచిత్రాలే...ను; ఏవి అయినా నిజంగా ప్రజాదరణ పొందా...ట బాగా వుండడం ముఖ్యం అన్న సూత్రం అలా...ంచగా, స్థూలంగా ప్రేక్షకులు ఏమి అనుకుంటున్నారు...దికూడా తెలియడంవల్ల, ఉభయత్రా శ్రేయ...మైన పద్ధతులు రావడానికి అవకాశం వుంటుంది. ...ంశం దృష్టిలో ఉంచుకొని ఈ క్రింద ఒక ప్రశ్నా...ి ఇస్తున్నాము. పాఠకులు సహృదయంతో ఈ ...లను పరిశీలించి వాటికి సమాధానాలు ఇచ్చి ...కరించగలరని ఆశిస్తున్నాము. వీటికి మీరిచ్చే సమాధానా లన్నిటినీ సమీకరించి, సమన్వయించి ఫలితాలను సాధ్యమైనంత త్వరలో ప్రచురిస్తాము.

ఈ క్రింద ఒకొక్క అంశంక్రింద రెండునుండి పన్నెండువరకూ చిన్నచిన్న ప్రశ్నలున్నాయి. వాటిలో మీ అభిప్రాయానికి సరిపోయేదానిపక్కన ఒక X మార్కు గుర్తు పెట్టండి. ఏ ప్రశ్న అయినా మీకు యిష్టంలేకపోతే వదలిపెట్టవచ్చు. ఈ గుర్తులు పెట్టాక, ప్రశ్నావళి దిగువ కూపనులో మీ పేరూ ఇతరవివరాలూ వ్రాసి ఆంధ్ర సచిత్ర వారపత్రిక సినిమాపోటీకి అని స్పష్టంగా కవరుపైన వ్రాసిపంపండి.

ఈ ప్రశ్నావళి పూర్తిచేసి పంపేవారు పాల్గొనదగు పోటీ ఒకటి దీపావళి కానుకగా ఏర్పరచాము. అందులో నెగ్గినవారికి బహుమతి 75 రూపాయలు.

మీ అభిప్రాయాలకు సంబంధించిన ఈ ప్రశ్నావళిని పూర్తిచేసి పంపినవారికి మాత్రమే ఆ పోటీలో పాల్గొనే అర్హత ఉంటుందని గమనించ ప్రార్థన. పోటీ వివరాలు వెనుకపుటలో చూడండి.

ఈ కాగితాన్ని నింపినమీదట చింపి, దీనినే ఆంధ్ర సచిత్రవారపత్రికకు పంపాలి. విడికాగితాలపై వ్రాసినవి అంగీకరించబడవు. కూపన్లు పంపడానికి ఆఖరు తేదీ **16-11-59.** ★

I మొత్తం మీ కుటుంబంలో వారి సంఖ్య:
1. అయిదుగురి లోపు.
2. అయిదూ పదిమంది మధ్య.
3. పది పైన.

II మీ కుటుంబానికి ముఖ్య జీవనాధారం
1. వ్యవసాయం
2. వ్యాపారం
3. ఉద్యోగం (నెలకు 200 పైబడి)
4. ఉద్యోగం (నెలకు 200 లోబడి)

III మీరు నెలకు చూసే సినిమాలు (సుమారుగా)
1. నెలకు ఒకటి
2. రెండు
3. మూడు
4. మూడు పైన

IV సినిమాకు వెళ్ళేటపుడు
1. మీ యింట్లో ఆడా మొగా పిల్లాజెల్లా అంతా కలసి వెళ్తారు.
2. ఎవరిమటుకు వారు ఎవరికి తోచినపుడు వారు వెళ్తారు.
3. ఆడవాళ్ళు విడిగా ఇరుగుపొరుగువాళ్ళతో కలసివెళ్తారు.

V ఊళ్లోకి సినిమా వచ్చినపుడు:
1. విడుదల అయీ అవగానే మీరు వెళ్తారు.
2. జనం తగ్గిన తరువాత వెళ్తారు.

VI మీకు ఒక సినిమా చాలా బాగుందని తోచినపుడు:
1. అది రెండుసార్లు చూస్తారు.
2. రెండుకన్న ఎక్కువసార్లు చూస్తారు.

VII ఊళ్ళో మంచిచిత్రం ఆడుతోందని అంతా అంటూంటే
1. మీ చేతిలో డబ్బు లేదని వదిలేస్తారు.
2. చేబదులు చేసి అయినా వెళ్ళి చూస్తారు.

VIII మీరు సాధారణంగా వెళ్ళే తరగతి
1. పదణాలూ, అంతకు లోపూ
2. పదణాలూ, ఆపైనా

IX మీరు సినిమాకి వెళ్ళడానికి
1. హాలు దగ్గరగా ఉంటే తరచు వెళ్తారు.
2. హాలు అందంగా వుండి, సదుపాయాలు బాగుంటే చాలునని వెళ్తారు.

X మీరు చూసే చిత్రాలు ఎక్కువగా
1. తెలుగువి.
2. హిందీవి.
3. ఇంగ్లీషు

మీ కేం కావాలి?

XI మీరు ముఖ్యంగా సినిమాలో కోరేది
1. పెద్ద తారాగణం
2. మంచి కథ
3. సంగీతం
4. చురుకైన సంభాషణలు
5. హాస్యం
6. ఉపన్యాసాలు
7. కత్తియుద్ధాలూ, సాహసకృత్యాలు.
8. డాన్సులు, సెట్‌లూ బాగుంటే వెళ్తారు
9. 15,000 అడుగుల పైగా పొడవు ఉండాలి
10. మీరు డైరెక్టరు పేరుచూసి వెళ్తారు.
11. కంపెనీ పేరుగాని నిర్మాత పేరుగాని చూసి వెళ్తారు.
12. పై అంశాలలో ఏ కొన్ని ఉన్నా తప్పకుండా వెళ్తారు.
13. ఏ ఒక్కటి వున్నా వెళ్తారు.

XII మీకు యిష్టమైన చిత్రాలు
1. సాంఘిక చిత్రాలు
2. పౌరాణికాలు
3. జానపదాలు
4. చారిత్రకాలు

XIII చలనచిత్రం సాధారణంగా
1. సుఖాంతంగా వుంటే యిష్టం.
2. దుఃఖాంతంగా వుంటే యిష్టం.

* * *

1. మొదటి నుంచీ చివర దాకా హాస్యప్రధానంగా వుంటే మీకు నచ్చుతుంది.
2. కష్టాలు, ఉద్వేగభరిత సన్నివేశాలూ లేకపోతే మీకు తృప్తి కలగదు.

XIV ఈ క్రింది అభిప్రాయాలతో మీరు ఏకీభవిస్తారా!
1. ఇప్పటి చలనచిత్రాల తరహాలో వాతావరణంలో త్వరగా మార్పు రావటం అవసరం.
2. మన చలన చిత్రాలు నానాటికీ అసహజంగా తయారవుతున్నాయి.

XV మీరు సినిమా చూసే ముందు
1. మీ స్నేహితుల అభిప్రాయాలు తెలుసుకుని వారు బాగుందంటే వెళ్తారు.
2. బాగులేదంటే ఎందుకు బాగులేదో చూసి తెల్సుకుందామని వెళ్తారు.
3. పత్రికల అభిప్రాయాలనుబట్టి వెళ్తారు.

XVI చిత్ర ప్రచారానికి చేసే ప్రకటనలు అనే వాటిలో మీరు శ్రద్ధగా చూసేది
1. గోడలమీద అంటించే పోస్టర్లు
2. పెద్ద పెద్ద బానర్లు
3. పత్రికలలో ప్రకటనలు
4. కరపత్రాలు.

సినిమా పోటీ బహుమతి 75 రూ. లు.

ఈ క్రింద ఏడు ప్రశ్నలున్నాయి. ఒక్కోదానికి రెండేసి జవాబులు ఉన్నాయి. వాటిలో మీకు రైటని తోస్తుందో నిర్ణయించుకొని ఎ రైటనుకుంటే ఈ క్రిందగళ్ళలో ఎ క్రింద, బి అన బి క్రింద ఇంటూ X గుర్తుపెట్టి పూర్తిచేసి పంపండి. ముందే నిర్ణయించబడిన ఒక సమాధానం ఒక సీ కవరులో మా కార్యాలయంలో భద్రపరచివుంది. ఆ జవాబు సరిగ్గా వచ్చినవారికిగాని, దానికి దగ్గరగా మొదటి ఎంట్రీకిగాని 75 రూపాయల బహుమతి ఇస్తాము. మీ రిచ్చే జవాబులు మీ అభిప్రా అయివుండనక్కరలేదు. మీకు తోచినట్టు చేయవచ్చు. దీనికీ, "మీ కేం కావాలి?" ప్రశ్నావళి పు దీనితో జోడించి పంపడం మినహాగా దీనికీ దానికీ ఏమీ సంబంధంలేదు. అది పూర్తిచేసినవారే దీనిలో పాల్గొన

		ఎ.	బి.
1. సినిమా హిట్ అవడానికి ఇవి చాలాముఖ్యం.	ఎ. మాటలు, బి. పాటలు................		
2. చలన చిత్రాలు విధిగా అందించవలసినది.	ఎ. విజ్ఞానం, బి. వినోదం		
3. ప్రేక్షక బాహుళ్యానికి ఎక్కువ ఆనందం కలిగించేది.	ఎ. హాస్యం, బి. లాస్యం................		
4. ఒక చిత్రం సాంకేతికంగా రాణించాలంటే ముఖ్యమైనది—	ఎ. ఛాయాగ్రహణం, బి. శబ్దగ్రహణం.......		
5. చిత్రం విజయవంతం కావడానికి ముఖ్యకారణం.	ఎ. ధనం, బి. జనం......................		
6. ఇటువంటి ఘట్టాలు ఎక్కువ ప్రజాదరణ పొందుతాయి.	ఎ. సుఖవంతమైనవి. బి. దుఃఖవంతమైనవి...		
7. ఒక చిత్రానికి డబ్బురావడానికి ఎక్కువగా బాగుండవలసినది.	ఎ. నాయికపాత్ర, బి. నాయకపాత్ర.....		

పేరు

వయసు

చిరునామా

(2 వ పేజీ తరువాయి)

...మె॥ ప్రశ్నలకు వ్యాసములో సమాధానములు దొరకనందువల్ల నా ఆశ అడియాశ ...గని ఎంతగానో నిరుత్సాహం చెందితిని.

వ్యాసము కొంచెము అసంపూర్తిగనున్నదని రచయితగార్కి నామనవి.

ఎ. ఆర్. జి. బోయిన, కలకత్తా.

ఈ వ్యాసం చాలా బాగుంది. పూలమొక్కలోనిరకాలను, పెంపకాలను చాలా చక్కగా వివరించారు. ఈ వ్యాసానికి పూలమొక్క బొమ్మలు ప్రత్యేక ఆకర్షణ.

బచ్చు వీరరాజు, ముక్కామల.


* * *

ఆంధ్రపత్రిక గొలుసుకట్టు

ఇది పజిల్ కాదు, క్విజ్. ముడికట్టు కాదు, గొలుసుకట్టు. ఇందులో 'అ' నుంచి 'అం' వరకు 13 వరసలు ఉన్నాయి. ఈ వరస మూడువరసలలోను ఉన్న ఖాళీలను, ఇక్కడ ఇచ్చిన ఆధారాల సహాయంతో అడ్డంగా పూర్తిచెయ్యండి. అంటే నిలువుగా పూర్తికావలసిన మాటలు లేవన్నమాట. అడ్డంగులన్నీ పూర్తిచేస్తే చాలు. అలా అన్నీ పూర్తిచేసిన తరువాత, ఆయా వరసల్లో ఉన్న 1, 2, 3, 4 అలా 11 వరకు ఉన్న గళ్ళలోవున్న అక్షరాలను కలిపితే కృష్ణదేవరాయలు "ఆముక్తమాల్యద" లో అన్న ఒక ప్రసిద్ధవాక్యం వస్తుంది.

ఆధారాలు

అ—దకం ఆకారవంతమైతే అవతి ఇవ్వవచ్చు.
ఆ—కలశం పగిలి చెల్లాచెదరైతే ముక్క తప్ప ఏం మిగులుతుంది?
ఇ—ప్రతిదానిలో ఒకటి భాగానికి కలిపితే దాని గొప్పదనం తెలుస్తుంది.
ఈ—కపట తపం.
ఉ—ఎక్కువ చెయ్యి.
ఊ—వ్రాసేదాన్ని వెనక్కి తిప్పితే చుట్టూ నీళ్లు.
ఎ—తటాకమందు పూలను! వస్త్రమాత్రం కావాలి.
ఏ—త్యాగరాజు పాటతో తొలగినది.
ఐ—ఒక ముక్క చెప్పు!
ఒ—కలుకుటలో మింగేవి ఉన్నాయి.
ఓ—కొయ్యని తిరగేసి బలవంతంతో వ్రాసుకోవచ్చు.
ఔ—పాము లేకొన్న ఉంటే వాటిలో ఊరు కనిపిస్తుంది.
అం—మంచిది!



4-వ ముడికట్టుకు జవాబులు

1 అం	2 శే	వా	3 సి		4 ముం	దూ	5 క	ము
	షె		6 రా	7 బం	ధు		ల	
8 కం	ఠ			ధూ			9 వ	స
10 చె	ట్టు		11 మూ	కం	12 దం		13 రం	భ
		14 జా	రు		15 ద	ప్ప		
16 అ	17 రా		18 డ	19 బా	గ		20 మ	21 జా
22 యా	వ			వి			23 నో	ము
	త్రి		24 వే	స	25 ము		ర	
26 అం	డ	జ	ము		27 వి	య	ము	ము

★ ఉత్తరాలు ★

"మా యింటి చిన్న తోట" లో 'పోర్టులకా' (గడ్డి గులాబీ) అనే అందమైన పూల మొక్కను గురించి వ్రాశారు. అయితే ఆపూలు క్షయవ్యాధి కలిగించు సూక్ష్మ జీవులకు నిలయమని విశ్వసించబడుతోంది. నాకు తెలిసినంతవరకు చీరాల, విజయవాడ లలో దానిని పీకిపారేస్తున్నారు. పత్రికల్లో ఈవిషయమై కొన్ని లేఖలు వచ్చాయికూడా. తమ పత్రికద్వారా ఈ విషయమై హెచ్చరిక జరగడం అవసరమని ఈలేఖ వ్రాస్తున్నాను.

టి. యల్. నారాయణ,
చివ్వలూరు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor S. Sambhu Prasad

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

